అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదివారం 24-3-2024
సంపుటి : 10 సంచిక : 83 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + వెబ్‌లో (సోపతి) వెల : 8.00



ఇంకెన్నాళ్ళు..?

బిల్లుల ఆమోదంలో రాష్ట్రపతి, గవర్నర్ జాప్యం

- పెండింగ్ బిల్లులపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన కేరళ ప్రభుత్వం

వివరాలు 2లో



ఎన్ని సిత్రాలో..!

ఆశ్చర్యం కలిగిస్తున్న ఎలక్టోరల్ బాండ్ల విరాళాలు

- ప్రత్యర్థి పార్టీలకూ నిధులు సమకూర్చిన రాజకీయ నాయకులు, వారి సంస్థలు
- 'ప్రత్యేక చర్యల ప్రభావం'తో మరికొన్ని కంపెనీలు
- ఆసక్తిగా మారిన హైదరాబాద్ కంపెనీల విరాళాలు
- 'క్విడ్ ప్రోకో'పై సర్వత్రా చర్చ

రాజకీయ పార్టీలకు విరాళాలనందించే ఎలక్టోరల్ బాండ్ల పథకంపై పూర్తి వివరాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) పూర్తిగా బహిర్గతపర్చటంతో పలు ఆసక్తిర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఒక సంస్థ, కంపెనీ, వ్యాపారవేత్త.. ఇలా ఎవరైనా తమకు నచ్చిన, తాము మెచ్చిన సిద్ధాంతం కలిగిన రాజకీయ పార్టీలు, నాయకులకు విరాళాలు ఇవ్వటం సాధారణం. ఇక, ఒక రాజకీయ నాయకుడు, వారికి చెందిన కంపెనీలు, సంస్థలు ఇచ్చే విరాళాల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తాము ఏ పార్టీలో క్రియాశీలంగా ఉంటారో.. ఆ పార్టీకే విరాళాలు అందిస్తారు. కానీ, ఎలక్టోరల్ బాండ్ల విరాళాలను బట్టి చూస్తే ఇందుకు భిన్నంగా కూడా కనిపిస్తున్నది.

న్యూఢిల్లీ : రాజకీయ నాయకులు, వారి సంస్థలు ప్రత్యర్థి పార్టీలకు సైతం విరాళాలు ఇచ్చిన ఘటనలు బాండ్ల వ్యవహారంలో కనిపించాయి. మరికొన్ని సంస్థలు 'ప్రత్యేక చర్యల' ప్రభావంతో రాజకీయ పార్టీలకు విరాళాలు సమకూర్చాయి. చూడగలిగితే ఎన్ని చిత్రవిచిత్రాలో...!

హైదరాబాద్ కంపెనీల నుంచి బీజేపీ, బీఆర్ఎస్‌కు అధిక విరాళాలు

ఉదాహరణకు.. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సంబంధం ఉందని హైదరాబాద్‌కు చెందిన అరబిందో ఫార్మకు చెందిన పి. శరత్ చంద్రారెడ్డిని.. 2022లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కస్టడీలోకి తీసుకున్నది. ఆ తర్వాత ఐదు రోజులకే అరబిందో ఫార్మా.. బీజేపీకి రూ. 5 కోట్లను విరాళంగా అందించింది. అలాగే, ఇదే వివాదాస్పద లిక్కర్ కేసులో శరత్ అప్రూవర్‌గా మారిన తర్వాత మరో రూ.25 కోట్లు బీజేపీకి చేరాయి. ఆశ్చర్యం కలిగించే విషయం ఏమిటంటే.. హైదరాబాద్ కేంద్రంగా ఉండే కంపెనీల్లో ఎక్కువ బీజేపీ, బీఆర్ఎస్‌కే విరాళాలు అందించాయి. ఒక్క 'మేఘా' గ్రూపే బీజేపీకి ఏకంగా రూ.664 కోట్ల నిధులను అందించింది. రాజకీయ నాయకులుగా మారిన మరికొందరు వ్యాపారవేత్తలు.. పార్టీలతో ...3లో

ఆప్ కార్యాలయానికి సీల్



నేతలు, కార్యకర్తలు కార్యాలయానికి రాకుండా ఆంక్షలు

- మంత్రులకు తమ అధికార నివాసాల్లోకి సైతం అనుమతి నిరాకరణ
- పోలీసుల చర్యపై ఆప్ మంత్రుల మండిపాటు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టైన తర్వాత ఆప్ నేతల నిరసనలు మిన్నంటాయి. కేంద్ర ప్రభుత్వంపై, ప్రధాని మోడీ లక్ష్యంగా ఆప్ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకు పడుతున్నారు. ఎక్కడికక్కడే ఆందోళనలు జరుగుతున్నాయి. ఆప్ మంత్రులను అధికార నివాసాల్లోకి సైతం వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆ పార్టీ నేత, మంత్రి సౌరభ్ భరద్వాజ్ ధ్వజమెత్తారు. లోక్‌సభ ఎన్నికల వేళ ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకోవడం సరికాదని మండిపడ్డారు. 'మిస్టర్ మోడీ మమ్మల్ని కాల్చేయండి' అంటూ సౌరభ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'ఢిల్లీలో రౌడీయిజం మొదలైంది. ఇక్కడ శాంతి భద్రతలు అమల్లో లేవు. మీరు మమ్మల్ని పార్టీ ఆఫీసుకు కూడా వెళ్లకుండా ...6లో

ప్రతిపక్ష నాయకుల అరెస్టు దుర్మార్గం

కాంగ్రెస్ అకౌంట్లను సీజ్ చేయడం అప్రజాస్వామికం



- కేజ్రీవాల్‌ను బేషరతుగా విడుదల చేయాలి
- సీఎంలను అరెస్టు చేయడం మోడీ ప్రభుత్వ నిరంకుశ చర్య : వామపక్ష నేతలు ఎస్ వీరయ్య, అజీజ్‌పాషా, గోవర్ధన్, చలపతిరావు
- వామపక్షాల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిరసన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలోని ప్రతిపక్ష నాయకులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అరెస్టు చేయడం దుర్మార్గమని వామపక్ష పార్టీల నాయకులు విమర్శించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలకు నాయకత్వం వహించే ముఖ్యమంత్రులను అరెస్టు చేయడం ...13లో

కవితకు మరో మూడు రోజుల కస్టడీ



- ఇంటి భోజనం, కుటుంబ సభ్యులు కలిసేందుకు కోర్టు అనుమతి
- బెయిల్ పిటిషన్ దాఖలు

వివరాలు 13లో..

రూపాయి రికార్డ్ పతనం

దేశ చరిత్రలోనే తొలిసారి



మోడీ పాలనలో భారత కరెన్సీ విలవిల

- ఒక్క పూటలోనే 48 పైసలు క్షీణత
- 83.61 చేరిన రూపాయి

13లో..

తెలంగాణ నుంచే కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం



- ఏప్రిల్ మొదటివారంలో తుక్కుగూడలో బహిరంగసభ
- అదే వేదికపై కాంగ్రెస్ మ్యానిఫెస్టో విడుదల

13లో..

మిగిలింది హైదరాబాదే..



- మిగతా ఎంపీ సీట్లకు బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన
- సికింద్రాబాద్‌కు పద్మారావు గౌడ్
- నల్లగొండ కంచర్ల కృష్ణారెడ్డి
- భువనగిరికి క్యామ మల్లేశ్
- ఖరారు చేసిన అధినేత కేసీఆర్

13లో..

భగత్‌సింగ్ స్ఫూర్తితో.. అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమిద్దాం

- డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్
- ఆర్టీసీ క్రాస్ రోడ్డులో భగత్‌సింగ్ సందేశ్ ర్యాలీ



నవతెలంగాణ - ముషీరాబాద్

బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా.. దేశ స్వాతంత్య్రం కోసం పోరాడి ప్రాణాలను అర్పించిన విప్లవ వీర కిశోరాలు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ పోరాట స్ఫూర్తితో.. అసమానతలు లేని సమాజం కోసం యువత ఉద్యమించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ 93వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య పార్క్ నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్డు వరకు భగత్‌సింగ్ సందేశ్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన అనంతరం వెంకటేశ్ మాట్లాడుతూ.. భారతదేశ విముక్తి కోసం 23 ఏండ్ల వయసులోనే ప్రాణాలర్పించిన గొప్ప విప్లవ వీర కిషోరాలు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ అని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భగత్‌సింగ్ ఆలోచనలకు విరుద్ధంగా మతాన్ని రాజకీయ సాధనగా వాడుకుంటూ.. మతోన్మాద విధానాలతో ప్రజల మధ్య విభజన సృష్టిస్తోందని తెలిపారు. తినే తిండిపై, కట్టే బట్టపై ఆంక్షలు పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే రచయితలు, మేధావులు, విద్యార్థులు, యువత, ప్రగతిశీల శక్తులు, దళితులు, మైనార్టీలపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు జరుగుతున్నాయని చెప్పారు. చరిత్రలో భగత్‌సింగ్ జీవిత చరిత్రను కనుమరుగు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు.

భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో అన్యాయాలు, అక్రమాలు, అవినీతి అంతంపైనా, మతోన్మాదానికి వ్యతిరేకంగా విద్యార్థులు, యువత ఉద్యమించాలని సూచించారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్‌ను, గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు నిరంతరం నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అశోక్ రెడ్డి, లెనిన్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హష్మీబాబు, జావిద్, శ్రీనివాస్, నాగేందర్ ప్రశాంత్, చరణశ్రీ, సహన, డీవైఎఫ్ఐ మాజీ నాయకులు విజయ్‌కుమార్, మహేందర్, శ్రీనివాసరావు, జేకే శ్రీనివాస్, అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో మార్పు ఖాయం

- 'ఇండియా' విజయభేరి తథ్యం
- 'దిండిగల్' సభలో ఫోరం నేతలు

చెన్నయ్ : ప్రజాస్వామ్య విలువలను మంటగలిపి అత్యంత నిరంకుశంగా పాలన సాగిస్తున్న కేంద్రంలోని అధికార బిజెపి ఈ ఎన్నికల్లో మట్టికరవడం ఖాయమని, 'ఇండియా' ఫోరం పార్టీలు విజయభేరి మోగించడం తథ్యమని పలువురు నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. తమిళనాడులోని దిండిగల్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఆర్ సచ్చిదానందన్‌కు మద్దతుగా 'ఇండియా' ఫోరం శనివారం భారీ ర్యాలీ నిర్వహించింది. ఒట్టెంఛత్రంలో నిర్వహించిన ఈ ఎన్నికల ప్రచార సభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు పి షణ్ముగం, రాష్ట్ర మంత్రులు ఐ పెరియస్వామి, ఎ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు. కేంద్రంలో ప్రభుత్వ మార్పు ఖాయమని, 'ఇండియా' ఫోరం అధికారంలోకి రాగానే ఉపాధి పథకం కింద పనిదినాలను ఏడాదికి 150 రోజులకు పెంచుతామని పెరియస్వామి తెలిపారు. రాష్ట్ర రవాణా సంస్థ నష్టాల్లో ఉన్నా కూడా ఇక్కడి ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలోని డిఎంకె ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పిస్తోందని తెలిపారు. మరో మంత్రి ఎ చక్రపాణి మాట్లాడుతూ..స్టాలిన్ ప్రభుత్వం అమల్జేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సీఏఏ వంటి వినాశకర చర్యలతో ప్రజల మధ్య చిచ్చు రాజేస్తున్న మోడీ సర్కార్‌ను గద్దె దింపి ప్రజాతంత్ర శక్తులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ

- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తున్నదనీ, సీబీఐ, ఈడీ, మీడియా కేంద్ర ప్రభుత్వం చేతుల్లోఉన్నాయని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం నాడిక్కడి తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ నుంచి బీఎస్పీకి చెందిన పలువురు కార్యకర్తలు, నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
31-31-21, 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Daba Gardens, Visakhapatnam-530020.

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC/1091/2018 Dt.28.02.2024

Union Bank of India, (e-AB) Gudivada Branch, Krishna District.
Versus
Sri. YS Prasad

To, (CD-1) Sr. YS Prasad, S/o Y Venkata Ratnam, Flat No. 207, Maruti Estate, Nagarjuna Homes, Nizampeta Road, Kukatpally, Hyderabad, Telangana.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/70/2018** an amount of **Rs.79,38,567/-** (Rupees seventy nine lakhs thirty eight thousand five hundred and sixty seven only) along with pendentallite and future interest @10.20% p.a compounded with monthly rests from 05-01-2018 till realization/ date of payment and the costs of **Rs.1,05,000/-** (Rupees one lakh and five thousand only) become due against you (Jointly and severally / Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **09.05.2024 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay: (a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings. (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below: 16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money. 16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.
(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 28th February 2024)

(AVASARALA ANIL)
RECOVERY OFFICER
DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM.

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
31-31-21, 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Daba Gardens, Visakhapatnam-530020.

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC/1135/2018 Dt.06.02.2024

Union Bank of India, (e-AB) Gudivada Branch, Krishna District.
Versus
Sri. P.Srinivasa Raju & another

To, (CD-1) Sri. P Srinivasa Raju, S/o Sri. P Bhaskara Raju, Flat No. 14A, Ram Mohan Enclave, Near RTC Workshop, Bhavanipuram, Vijayawada, Krishna District. **(CD-2) Sri. KVSS Satyam,** H.No. 3-12-25/A, Ganesh Nagar, Ramanthapur, Hyderabad, Telangana.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/688/2014** an amount of **Rs. 51,68,759.80 Ps** (Rupees fifty one lakhs sixty eight thousand seven hundred fifty nine and eighty paisa only) (due under following Loan accounts viz. for Loan A/c No.014613100001237 an amount of **Rs.23,58,843/-** with pendentallite and future interest @11.75% p.a with monthly rests and for Loan Account No.014613100002005 an amount of **Rs.28,09,916.80 Ps** with pendentallite and future interest @13.50% p.a with monthly rests from 01.12.2014 till realization/date of payment and the costs of **Rs. 1,23,615/-** (Rupees one lakh twenty three thousand six hundred and fifteen only) become due against you (Jointly and severally / Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **22.02.2024 at 10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay: (a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings. (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below: 16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money. 16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.
(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 6th February 2024) Next Hearing Date: 09-05-2024.

(AVASARALA ANIL)
RECOVERY OFFICER
DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM.

ఉల్లి ఎగుమతులపై నిషేధం పొడిగింపు



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ఉల్లి ఎగుమతులపై నిషేధాన్ని పొడిగించింది. గతేడాది డిసెంబర్‌లో మార్చి 31 వరకు నిషేధం విధించిన విషయం తెలిసిందే. ప్రపంచ ఉల్లి ఎగుమతుల్లో భారత్ అతిపెద్ద దేశంగా ఉంది. నిషేధం తర్వాత ఉల్లి ధరలు కొంత తగ్గాయి. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఉల్లి ఎగుమతులపై నిషేధం అమలులో ఉంటుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. కాగా ప్రస్తుత సీజన్‌లో ఉల్లి ఉత్పత్తుల ఎగుమతులపై నిషేధం ఎత్తివేస్తారని వ్యాపారులు ఊహించారు. తాజా నిర్ణయంపై వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహారాష్ట్రలో అత్యధికంగా ఉల్లి ఉత్పత్తి జరుగుతుంది. ఎగుమతి ఆంక్షలతో అక్కడ 2023 డిసెంబర్‌లో క్వింటాల్ ఉల్లి ధర రూ.4,500 నుంచి రూ.1,200 పడి పోయింది.ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉల్లి ఎగుమతులపై నిషేధం ప్రకటించకపోతే.. అధిక ధరలతో ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని ప్రభుత్వ వర్గాలు భావించాయని సమాచారం. బంగ్లాదేశ్, మలేషియా, నేపాల్,యుఎఇ దేశాలు భారత్ నుంచి అధిక ఉల్లి దిగుమతు లు చేసుకుంటున్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో భారత్ రికార్డు స్థాయిలో 2.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉల్లిపాయలను ఎగుమతి చేసింది.

ఎఐ టూల్స్‌తో సామ్‌సంగ్ ఉత్పత్తులు

న్యూఢిల్లీ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ కొత్తగా ఎఐ టూల్స్‌తో టివి, స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాలను ఆవిష్కరించింది. ముంబయిలోని జియో వాల్డ్ ప్లాజాలో వీటిని ఆ కంపెనీ సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ డిఎక్స్ డివిజన్ సిఇఒ జాంగ్ హీ హన్ విడుదల చేశారు. అదే విధంగా ల్యాప్‌టాప్ సీరిస్‌లో గెలాక్సీ బుక్ 4ను అందుబాటులోకి తెచ్చింది. ఇంటెల్ కోర్ 5 ప్రాసెసర్, 8జిబి ర్యామ్ వేరియంట్ ధర రూ.70,990గా కంపెనీ పేర్కొంది.

అమెజాన్‌లో ఉత్పత్తులు ప్రియం

న్యూఢిల్లీ : ప్రముఖ ఇ-కామర్స్ వేదిక అమెజాన్‌లో పలు ఉత్పత్తులు ప్రియం కానున్నాయి. అమెజాన్‌లోని విక్రేతలపై రుసుంను పెంచడమే ఇందుకు కారణం. ఏప్రిల్ 7వ తేదీ నుంచి కొత్త రేట్లు అమల్లోకి వస్తాయని అమెజాన్ పేర్కొంది. ఇంటి అలంకరణ ఉత్పత్తులపై 9 శాతం ఉన్న విక్రేతల ఫీజును 13.5 శాతానికి చేర్చింది.లగ్జరీ బ్యూటీ ఐటమ్స్‌పై 5 శాతంగా ఉన్న ఛార్జ్‌ను 10 శాతానికి పెంచింది. స్లీప్‌వేర్ కేటగిరీలోని ప్రొడక్ట్స్‌కు సంబంధించిన విక్రయ రుసుంను 11 శాతం నుంచి 19 శాతానికి చేర్చింది. నిర్వహణ వ్యయాలు, వడ్డీ రేట్‌లు, ద్రవ్యోల్బణం. తదితర వాటిని దృష్టిలో ఉంచుకుని ఫీజులు పెంచాల్సి వచ్చిందని ఆ సంస్థ పేర్కొంది.

టెన్త్ పరీక్షల సిబ్బందిలో ఆరుగురిపై వేటు

- ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు కృష్ణారావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా శనివారం నాలుగోరోజు మ్యాథమెటిక్స్ పరీక్షను నిర్వహించామని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు తెలిపారు. ఈ పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు 4,95,293 మంది దరఖాస్తు చేస్తే, 4,93,652 (99.67 శాతం) మంది పరీక్ష రాశారని పేర్కొన్నారు. 1,641 (0.33 శాతం) మంది గైర్హాజరయ్యారని వివరిం చారు. ప్రయివేటు విద్యార్థుల్లో 6,069 మంది దరఖాస్తు చేసుకుంటే, 5,301 (87.35 శాతం) పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. 768 (12.65 శాతం) మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. నాలుగోరోజు ఒక్క మాల్‌ప్రాక్టీస్ కేసు కూడా నమోదు కాలేదని వివరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పదో తరగతి పరీక్షల సిబ్బందిలో ఆరుగురిపై వేటు వేశామని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఇద్దరు డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఒక కస్టోడియన్‌తోపాటు హైదరాబాద్ జిల్లాలో ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్‌మెంటల్ అధికారిని విధుల నుంచి తొలగించామని పేర్కొన్నారు. ఈ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని తెలిపారు.

టెట్ ఫీజుపై పునరాలోచన

- అభ్యర్థుల వ్యతిరేకతతో తగ్గించే అవకాశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) పూర్తిస్థాయి నోటిఫికేషన్‌ను విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసింది. అయితే టెట్ దరఖాస్తు ఫీజును భారీగా పెంచడం గమనార్హం. ఒక పేపర్ రాస్తే రూ.వెయ్యి, రెండు రాయాలనుకుంటే రూ.రెండు వేలు చెల్లించాలని విద్యాశాఖ ప్రకటించింది. గతంలో ఒక పేపర్‌కు రూ.200, రెండు పేపర్లు రాస్తే రూ.300 ఉన్న విషయం తెలిసిందే. టెట్ దరఖాస్తు ఫీజును భారీగా పెంచడంపై ఉపాధ్యాయ అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో టెట్ దరఖాస్తు ఫీజుపై విద్యాశాఖ అధికారులు పునరాలోచన చేస్తున్నట్టు తెలిసింది. తగ్గించే అవకాశముందని సమాచారం. ఈనెల 27 నుంచి ఆన్‌లైన్‌లో టెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుంది. వాటి సమర్పణకు తుది గడువు వచ్చేనెల పదో తేదీ వరకు ఉన్నది. మే 20 నుంచి జూన్ మూడో తేదీ వరకు టెట్ రాతపరీక్షలను ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహిస్తారు. ఇతర వివరాల కోసం https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.

గ్రూప్-4 పోస్టులకు హారిజాంటల్ విధానం అమలు

- టీఎస్‌పీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్-4 పోస్టులకు సంబంధించి మహిళలకు జీవో నెంబర్ మూడు ప్రకారం హారిజాంటల్ విధానాన్ని అమలు చేయనున్నట్టు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ప్రకటించింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో 8,180 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం 2022, డిసెంబర్ ఒకటిన నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే. ఆ పోస్టులకు సంబంధించిన వివరాలను టీఎస్‌పీఎస్సీ (http://www.tspsc.gov.in) వెబ్‌సైట్‌లో పొందుపరిచామని వివరించారు. నోటిఫికేషన్‌లోని ఇతర అంశాలను మార్పు చేయలేదని స్పష్టం చేశారు. గతనెలలో గ్రూప్-4 ఫలితాలను ప్రకటించిన విషయం తెలిసిందే. త్వరలోనే ధ్రువపత్రాల పరిశీలనకు వివరాలను టీఎస్‌పీఎస్సీ ప్రకటించనుంది.

నేను అలాంటి సీఎంను కాదు

- రేవంత్‌రెడ్డి ఎక్స్‌లో ట్వీట్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి మాదిరి కాకుండా... తాను సామాన్య జనానికి సైతం అందుబాటులో ఉన్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్(ట్విటర్)లో పోస్టు చేశారు. "నేను..చేరలేని దూరం కాదు. దొరకనంత దుర్గం కాదు. సామాన్యుడి మనిషిని నేను.సకల జన హితుడను నేను" అని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వచ్చిన వారి బాధలను నేరుగా వినడంతోపాటు సంబంధిత శాఖలకు సూచనలు కూడా చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులను ఆయన నేరుగా కలుసుకున్నారు. రెవెన్యూ ఉద్యోగి దయాకర్ తనకు 317 జీవో కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను సీఎం రేవంత్ దృష్టి తీసుకరాగా, పార్లమెంటు ఎన్నికల కోడ్ ముగియగానే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అగేవ్ డిస్టిలరీస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : 843, బంజారా అవెన్యూ, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ.

"ఫామ్ నెం. ఐఎన్‌సి-25ఎ"

పబ్లిక్ కంపెనీ నుంచి ప్రయివేట్ కంపెనీగా మార్చేందుకు వార్తాపత్రికలో ప్రచురించాల్సిన ప్రకటన

కేంద్ర ప్రభుత్వ రీజినల్ డైరెక్టర్ ఎదుట, సౌత్ ఈస్ట్ రీజియన్ (ఎస్ఇఆర్) హైదరాబాద్, తెలంగాణ.

కంపెనీల చట్టం 2013 విషయంలో సెక్షన్ 18, సెక్షన్ 13 మరియు 14 ప్రకారం కంపెనీలు (వ్యవస్థాపన) రూల్స్, 2014లోని నిబంధన 41తో చదవవగిన

మరియు

అగేవ్ డిస్టిలరీస్ లిమిటెడ్ విషయంలో,(సిఐఎన్ : యు01403టిజి1994పిఎల్‌సి017083) యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం: 843, బంజారా అవెన్యూ, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ. .....దరఖాస్తుదారు

ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి దరఖాస్తుదారు యొక్క ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 18, సెక్షన్ 13 మరియు సెక్షన్ 14 కింద మరియు కంపెనీలు (వ్యవస్థాపన) రూల్స్, 2014లోని నిబంధన 41తో చదవవగిన మరియు ప్రస్తుతమున్న పబ్లిక్ కంపెనీని ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చాలనే ఉద్దేశంతో రీజినల్ డైరెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాలని యోచిస్తున్నది. పబ్లిక్ కంపెనీ నుంచి ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చాలనే ఉద్దేశం నిమిత్తం తేదీ: 04.03.2024న నిర్వహించిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు ప్రత్యేక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.

కంపెనీ ప్రతిపాదించిన మార్పు / కంపెనీ స్టేటస్ పట్ల ఎవరైనా ఇబ్బంది ఎదుర్కొంటున్నట్లయితే తమ అభ్యంతరాలను వ్యక్తపరుస్తూ లేదా అభ్యంతరాలు లేదా వ్యతిరేకతకు గల కారణాలను తగిన నిరూపణతో స్పష్టంగా తెలియజేస్తూ అఫిడవిట్‌ను జతచేస్తూ రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా సంబంధిత రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్(ఎస్ఇఆర్), 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, తట్టిఅన్నారం గ్రామం, బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068 చిరునామాకు నోటీసు ప్రచురణ తేదీ నుంచి పద్నాలుగు రోజుల్లోపు పంపవలెను మరియు దరఖాస్తు యొక్క కాపీని పిటిషన్‌ను వ్యతిరేకించడానికి గల కారణాలను వివరిస్తూ దిగువ పేర్కొన్న అప్లికెంట్ కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా వద్ద అందజేయాలి.

అగేవ్ డిస్టిలరీస్ లిమిటెడ్ కొరకు,
సం./-
యేటూరు సిరీశ్ రెడ్డి
డైరెక్టర్
డిఐఎన్ : 00089125

తేది : 24.03.2024
ప్రదేశం : హైదరాబాద్

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
31-31-21, 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Daba Gardens, Visakhapatnam-530020.

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC/741/2019 Dt.28.02.2024

Union Bank of India, (e-AB) Gudivada Branch, Krishna District.
Versus
Sri. YS Prasad

To, (CD-1) Sr. YS Prasad, S/o Y Venkata Ratnam, Flat No. 207, Maruti Estate, Nagarjuna Homes, Nizampeta Road, Kukatpally, Hyderabad, Telangana.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/83/2018** an amount of **Rs. 61,93,713/-** (Rupees sixty one lakhs ninety three thousand seven hundred and thirteen only) along with pendentallite and future interest @10.20% p.a compounded with monthly rests from 03-01-2018 till realization/date of payment and the costs of **Rs.98,000/-** (Rupees ninety eight thousand only) become due against you (Jointly and severally /Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **09.05.2024 at 10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay: (a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings. (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below: 16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money. 16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.
(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 28th February 2024)

(AVASARALA ANIL)
RECOVERY OFFICER
DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM.

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
31-31-21, 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Daba Gardens, Visakhapatnam-530020.

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC/53/2018 Dt.06.02.2024

Union Bank of India, (e-AB) Gudivada Branch, Krishna District.
Versus
Sri K.V.S.S Satyam & another

To, (CD-1) Sri. K.V.S.S. Satyam, S/o Sri. Rama Rao, H No. 3-12-25/A, Ganesh Nagar, Ramanthapur, Hyderabad, Telangana. **(CD-2) Sri. P Srinivasa Raju,** S/o Sri. P Bhaskara Raju, F.No. 14A, Ram Mohan Enclave, Near RTC Workshop, Bhavanipuram, Krishna District.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/70/2015** an amount of **Rs. 29,95,998.80 Ps** (Rupees twenty nine lakhs ninety five thousand nine hundred ninety eight and eighty paisa only) along with pendentallite and future interest @11.75% p.a compounded with monthly rests from 27-01-2015 till realization/date of payment and the costs of **Rs.56,000/-** (Rupees Fifty six thousand only) become due against you (Jointly and severally /Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **22.02.2024 at 10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay: (a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings. (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below: 16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money. 16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.
(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 06th February 2024), Next Hearing Date: 09-05-2024.

(AVASARALA ANIL)
RECOVERY OFFICER
DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవల్-2) బిల్డింగ్ నెం.క్యూ2, అరం క్యాపార్క్స్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు, **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తెలిసినది, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో అమల్గమేట్ చేయబడినది, ఆ తరువాత శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి ఆర్థిక సహాయం పొందియున్నారు. మేము అనేక పర్యాయాలు ఆర్థిక సహాయంవారు పొందారని సూచించాము, రుణగ్రహీతలు/ హామీదారులు సదరు వాయిదా తేదీల ప్రకారం వడ్డీ& అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో డిఫాల్టుగావించబడినారు. అందుకుగాను **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి కోరికపై రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీచేయబడిన మార్గదర్శకాలు/ఆదేశాలను అనుసరించి ఖాతా అనునది నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ పేర్కొన్న సదరు తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేసి, SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా చెల్లించు తేదీ వరకు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితో నోటీసులో పేర్కొనబడిన మొత్తాలపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులను కోరబడినది. రుణగ్రహీతల వారు గతంలో తెలిసిన చిరునామాలపై నోటీసులు జారీచేయబడినవి. కానీ,అవి వారికి బట్వాడా కాకుండా తిరిగి వచ్చినందున, దానికి సంబంధించి బహిరంగ ప్రకటన రూపేనా ఇందు మూలంగా తెలియజేయబడుచున్నది. సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్(8) యొక్క నియామాలపై రుణగ్రహీతల శ్రద్ధ వహించగలరు.

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారుల పేరు :	ఎన్‌పిఏ తేది / రుణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బాకీపడిన మొత్తం
1) మెసర్స్ పద్మావతి ఆర్ట్ ప్రింటర్స్, దాని యొక్క ప్రొప్రైటర్ పి.కిషోర్ గౌడ్ ప్రాతినిధ్యం వహించునది.ఆర్/ఓ.ఇంటి నెం.1-1-517/బి/1/1, గాంధీనగర్, ముషీరాబాద్, హైదరాబాద్-500020, 2) పి.కిషోర్ గౌడ్, తండ్రి: పి.శ్రీనివాస్, వయస్సు 42 ఏళ్లు ..ఆర్/ఓ.ఇంటి నెం.1-1-517/బి/1/1, గాంధీనగర్, ముషీరాబాద్, హైదరాబాద్-500020, 3) టి. నిరంజన్ , తండ్రి: టి. జంగయ్య, వయస్సు 58 ఏళ్లు, ఆర్/ఓ.ఇంటి నెం.ప్లాట్ నెం. 97/ఎ, ఎం.సి.హెచ్.నెం.669, రోడ్డు నెం. 14, జూబ్లీహిల్స్,హైదరాబాద్-500033. రెండో చిరునామా:-ప్లాట్ నెం.356,రోడ్డు నెం.23,జూబ్లీహిల్స్,హైదరాబాద్-500033. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధ వారసులు.	14-12-2012 Rs. 17,50,000/-	08-03-2024 Rs. 13,24,28,781/-

సెక్యూర్డ్ అసెట్స్ యొక్క ఆస్తి చిరునామా : HMYTNTF1203310006: **స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్ "ఎ"**: హైదరాబాద్‌లోని బాకారం, న్యూ గాంధీనగర్ వద్ద సర్వే నెం.80లోని ప్లాట్ నెం.5 పై ఇంటి నెం.1-1-517/బి/1/1 గల గ్రౌండ్, మొదటి మరియు రెండో అంతస్తుల్లోని మొత్తం, ఒక్కో అంతస్తు 1900 చ.అడుగుల విస్తీర్ణంతో మొత్తం 5700 చ.అడుగుల విస్తీర్ణంగల ప్లింత్ ఏరియాతోపాటు, 232 చ.గజాలు లేదా 193.95 చ.మీటర్ల విస్తీర్ణం గల ఆర్‌సిసి ల్యాండ్ యొక్క. **సరిహద్దులు: తూర్పు వైపు**: ఇంటి నెం.1-1-519, **పడమర వైపు**: ఇంటి నెం.1-1-519/11, **ఉత్తరం వైపు**:ఇంటి నెం.1-1-514/5, **దక్షిణం వైపు**: ఇంటి నెం. మున్సిపల్ రోడ్డు.

పై చెప్పిన ఇట్టి పరిస్థితుల్లో, ఇందుమూలంగా పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు(వర్తించునట్లుగా)కు ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల్లోగా తదుపరి వడ్డీ& వర్తించబడు చార్జీలతోపాటు పైన పేర్కొన్నట్లుగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడినది. విఫలం చెందినచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు దాని క్రింద వర్తించబడు రూల్స్ క్రింద రుణగ్రహీతలు మరియు తాకట్టుదారుల యొక్క సెక్యూర్డ్ అసెట్స్ స్వాధీనంచేసుకొనుటతోపాటు సెక్యూర్డ్ అసెట్స్‌పై ఈ ప్రకటన తేదీ యొక్క 60 రోజులు ముగిసిన తర్వాత ఏదైతే తదుపరి చర్యలు తీసుకోబడుతాయి. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, నోటీసు పై పేర్కొన్న అతని సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల రూపేనా రుణగ్రహీత బదిలీ చేయలేరు.

తేది: 15-03-2024, ప్రదేశం: బాకారం | సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవల్-2) బిల్డింగ్ నెం.క్యూ2, అరం క్యూపార్క్స్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ మార్పు చేసుకొని శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్ అనునది శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనమైన, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయం పొందియున్నారు. మేము అనేక పర్యాయాలు ఆర్థిక సహాయంవారు పొందారని సూచించాము, రుణగ్రహీతలు/ హామీదారులు సదరు వాయిదా తేదీల ప్రకారం వడ్డీ& అసలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో డిఫాల్టుగావించబడినారు. అందుకుగాను శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి కోరికపై రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీచేయబడిన మార్గదర్శకాలు/ఆదేశాలతో అనుసరించి ఖాతా అనునది నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ పేర్కొన్న సదరు తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేసి, SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా చెల్లించు తేదీ వరకు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితో నోటీసులో పేర్కొనబడిన మొత్తాలపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగిచెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులను కోరబడినది.

రుణగ్రహీతల వారి యొక్కగతంలో తెలిసిన చిరునామాలపై నోటీసులు జారీచేయబడినవి కాని అవి వారికి బట్వాడా కానందున, దానికి సంబంధించి బహిరంగ ప్రకటన రూపేనా ఇందు మూలంగా తెలియజేయబడుచున్నది. సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయానికి సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్(8) యొక్క నియామాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించగలరు.

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారుల పేరు	ఎన్‌పిఏ తేది / రుణ మొత్తాలు రూ.	డిమాండ్ నోటీసు తేది / బాకీపడిన మొత్తాలు
1) నిరంజన్ టి, తండ్రి జంగయ్య వయస్సు సుమారు 58 సం॥లు నివాసము ఇ.నెం. 8-2-248/ఎ/బి, రోడ్డు నెంబర్.3 చట్నీస్ రెస్టారెంట్ దగ్గర, బంజారాహిల్స్ హైదరాబాద్ - 500034, 2. టి . వినయశ్రీ, భర్త పి. నిరంజన్ నివాసము ఇ.నెం. 8-2-248/ఎ/బి, రోడ్డు నెంబర్.3, చట్నీస్ రెస్టారెంట్ దగ్గర, బంజారాహిల్స్ హైదరాబాద్ - 500034, ...రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/చట్టపరమైన వారసులు	13-11-2010 Rs. 80,00,000/-	14-03-2024 Rs. 6,86,05,188/-

సెక్యూర్డు అసెట్ యొక్క ఆస్తి చిరునామా: **NRTFHYR09E00073** : స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్"ఎ" : శ్రీమతి టి. వినయశ్రీ భర్త టి. నిరంజన్ పేరున రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్, 15632/05 తేది. 17.10.05 ప్రకారం, **ఐటెమ్‌నెం.1.** రంగారెడ్డి జిల్లా, రంగారెడ్డి సబ్‌జిల్లా శేరిలింగంపల్లి మున్సిపాలిటి, కొత్తల బేగంపేట గ్రామం, సర్వే నెం. 57,61, ఆర్‌సిసి బిల్డింగ్ యొక్క 261.5 చ.గ.లు లేదా 218.614.చ.మీ.ల మొత్తం విస్తీర్ణంలో 46.చ.గ.లు లేదా 38.45.చ.మీ.ల భూమి యొక్క దామాషా అవిభాజ్య వాటాతో పాటు 1130చ.అ.గ. లు విస్తీర్ణం (కామన్ ఏరియాతో కలిపి) ప్లాట్‌నెం. 60, 61 పై 1వ అంతస్తులో ప్లాట్ నెం. 101 భాగం యావత్తు సరిహద్దులు : **తూర్పు కారిడార్, పడమర : ఖాళీ ప్రదేశం, ఉత్తరం : ఖాళీ ప్రదేశం, దక్షిణం** : స్టేర్‌కేస్. దానికి అనుబంధంగా ఉన్న అన్ని ఫిక్చర్స్ మరియు ఎలక్ట్రికల్ ఫిటింగ్స్‌తో పాటు **NRTFHYR09E00073** స్థిరాస్తి యొక్క వివరణ: **ఐటెమ్‌నెం.2.** రంగారెడ్డి జిల్లా, రంగారెడ్డి సబ్‌జిల్లా శేరిలింగంపల్లి మున్సిపాలిటి, కొత్తల బేగంపేట గ్రామం, సర్వే నెం. 57,61, ఆర్‌సిసి బిల్డింగ్ యొక్క 261.5 చ.గ.లు లేదా 218.614.చ.మీ.ల మొత్తం విస్తీర్ణంలో 46.చ.గ.లు లేదా 38.45.చ.మీ.ల భూమి యొక్క దామాషా అవిభాజ్య వాటాతో పాటు 1130 చ.అ.గ. లు విస్తీర్ణం (కామన్ ఏరియాతో కలిపి) ప్లాట్‌నెం.60,61 పై 2వ అంతస్తులో ప్లాట్ నెం. 201 భాగం యావత్తు సరిహద్దులు : **తూర్పు** : కారిడార్, **పడమర** : ఖాళీ ప్రదేశం, **ఉత్తరం** : ఖాళీ ప్రదేశం, **దక్షిణం** : స్టేర్‌కేస్. దానికి అనుబంధంగా అన్ని ఫిక్చర్స్ మరియు ఎలక్ట్రికల్ ఫిటింగ్స్‌తో పాటు. **NRTFHYR09E00073** : స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్ "బి" శ్రీమతి శ్రీ వినయశ్రీ భర్త టి. నిరంజన్ పేరున రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్, 10556/2006 తేది. 08.05.2006 ప్రకారం, రంగారెడ్డి జిల్లా, రంగారెడ్డి సబ్‌జిల్లా శేరిలింగంపల్లి మున్సిపాలిటి, కొత్తల బేగంపేట గ్రామం, సర్వే నెం. 57 & 61, ఆర్‌సిసి బిల్డింగ్ యొక్క 261.5 చ.గ.లు లేదా 218.614.చ.మీ.ల మొత్తం విస్తీర్ణంలో 42.చ.గ.లు లేదా 38.45.చ.మీ.ల భూమి యొక్క దామాషా అవిభాజ్య వాటాతో పాటు 1070చ.అ.గ. లు విస్తీర్ణం (కామన్ ఏరియాతో కలిపి) ప్లాట్‌నెం. 60, 61 పై 2వ అంతస్తులో ప్లాట్ నెం. 202 భాగం యావత్తు సరిహద్దులు : **తూర్పు** : ఖాళీ ప్రదేశం, **పడమర** : కారిడార్ , **ఉత్తరం** : ఖాళీ ప్రదేశం, **దక్షిణం** : స్టేర్‌కేస్. దానికి అనుబంధంగా ఉన్న అన్ని ఫిక్చర్స్ మరియు ఎలక్ట్రికల్ ఫిటింగ్స్‌తో పాటు.

పై చెప్పిన ఇట్టి పరిస్థితుల్లో, ఇందుమూలంగా పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (వర్తించునట్లుగా)కు ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల్లోగా తదుపరి వడ్డీ& వర్తించబడు చార్జీలతోపాటు పై పేర్కొన్నట్లుగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడినది. విఫలం చెందినచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు దాని క్రింద వర్తించబడు రూల్స్ క్రింద రుణగ్రహీతలు & తాకట్టుదారులు యొక్క సెక్యూర్డ్ అసెట్స్ స్వాధీనంచేసుకొనుటతో సెక్యూర్డ్ అసెట్ పై ఈ ప్రకటన తేది యొక్క 60 రోజులు ముగిసిన తదుపరి ఏదైతే తదుపరి చర్యలు తీసుకోబడుతాయి. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతిలేకుండా, నోటీసు పై పేర్కొన్న అతని సెక్యూర్డ్ అసెట్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల రూపేనా రుణగ్రహీత బదిలీచేయలేరు.

తేది: 23-03-2024, ప్రదేశం: శేరిలింగంపల్లి | సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నేను గాని ఒక వీల గాని వేస్తే...!

ఆరెస్బీ



మంచి జోరుమీదున్న గిరీశాన్ని చూసి

వెంకటేశం : ఏంటండోయ్! బాగా హుషారుగున్నారు. కొంపదీసి మా అక్కయ్య కేసులో గెలిపించారా మా నాన్నని?

గిరీశం : (శిష్యుని నమ్మకానికి ఒకింత గర్వంగా ఫీలైనా, ఆ కేసు గెలిపిస్తే అవధాన్లు మావగారు తనని తన్ని తగలేస్తాడనే విషయం వాడికి తట్టనందుకు సంతోషిస్తూ) గెలిచినంత పనీ అయ్యేదేనోయ్! మీ నాన్న కొన్ని పేపర్స్ పారేశాడో, నువ్వేమైనా చుట్ట పీకల కోసం అమ్మేసుకున్నావో తెలీడం లేదు. కాని ఒక విషయం మా బాగా జరిగిందోయ్ మైడియర్ బ్రదిన్లా! మొన్న కోర్టుకెళ్లి లాయర్లతో మాట్లాడేటప్పుడు నా ఇంగిలీషు ఇలక్వెన్సీ చూసి వారంతా ధంగయిపోయినారంటే నమ్ము. నాకు వాక్స్థానంలో బృహస్పతి ఉన్నాడని చిన్నప్పుడే జ్యోతిష్యులు చెప్తే నమ్మలేదు గాని, మొన్న జిల్లా జడ్జీగారే నా దగ్గరకొచ్చి అచ్చం భాష్యం అయ్యంగార్నే చూసినట్టుందని అంటే అప్పుడు నా శక్తేమిటో నాకు అర్థమైంది.

వెంకటేశం : కోర్టు దస్తావేజులన్నీ ఒక పెద్ద భోషాణంలో పెట్టి తాళమేసుకుంటాడు మా నాన్న. పైగా ఆ తాళాణ్ణి తన మొలతాడుకి కట్టుకుంటాడు. దాన్ని కదిలించడం బ్రహ్మరుద్రాదులకు సైతం అసాధ్యమైన విషయం. అసలు విషయాన్ని దాటేయడంలో మీరు ఘనాపాటీలే సుమండీ!

గిరీశం : అక్కడికే వస్తున్నా. మొన్నొక పెద్దాయన తానే మళ్లీ గనుక ముఖ్యమంత్రి అయ్యుంటే దేశాన్ని చైతన్యంతో నింపి పారేసేవాడినన్నాడు. విన్నావా? పైగా కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి అగ్గి పుట్టించే వాడినన్నాడు. ఆ 140 కోట్ల మంది సంగతెలా ఉన్నా, నాలుగు కోట్ల మందికి మాత్రం ఆ ఛాన్స్ మిస్సయిపోవడంపై కొద్దిగా బాధ కలిగినా ఒక రాష్ట్రంలో గెలుపోటములు భారతదేశ చైతన్యంపై చూపే ప్రభావం తలుచుకుంటే గొప్ప ఆనందం కలిగింది.

(ఇంతలో వనదేవతలా చంకలో బిందెతో బుచ్చెమ్మ ఆ పెరటిలోకి ప్రవేశించింది)

బుచ్చెమ్మ : అవునండీ గిరీశంగారూ! చైతన్యమంటే ఏమిటండీ? పెద్ద కళ్లను చక్రాల్లా తిప్పుతూ అడిగింది.

గిరీశం : అడగవల్సిన ప్రశ్నే అడిగారు వదినా! అదొక కదంబ కన్ఫ్యూజన్ మాల. రాజకీయ సంబంధి. మీకా ఇహం పట్టదు. పరలోక సంబంధ అంశాలపైనే దృష్టి నిలిపిన మీ బోంట్లకు అర్థం చేయించడం కష్ట సాధ్యమే! అయినా ప్రయత్నిస్తాను.

(ఈలోపు ఎక్కడ్నించో మధురవాణి ఊడిపడ్డది)

మధురవాణి : పోనీ నాకు చెప్పండి. నేను ఇహలోక సంబంధ విషయాలనే పట్టుకుంటూ ఉంటాను.

గిరీశం : ఇదేంటి? అవధాన్ల గారింట్లోకి ఇలా జొరబడ్డావేమిటి?

మధు : ఒకానొకరు జొరబడటమే గాక తిష్ఠ కూడా వేశారని తెల్సి వచ్చా! ఏం తప్పా?

గిరీశం : కేంద్రంపై అగ్గి పుట్టించడం, తద్వారా పుట్టిన చైతన్యాన్ని దేశవ్యాప్తీకరించడం పరస్పర సంబంధ విషయాలు. చింతమడకలో ప్రారంభమైన ఒకనొక జీవితం చివరికి భూమి గుండ్రంగా ఉందన్న విషయం అర్థం చేసుకోవడం ఆత్మజ్ఞానం పొందడం. ఉన్నవి కొన్ని ఊడ్చుకుపోయి, వారి వద్ద ఉన్న 'నిల్వల'తో సహా కొందరు అనుచరులు పచ్చటి ప్రదేశాల్లోకి జారిపోవడం కూడా ఆత్మజ్ఞానాన్ని ప్రకోపింపజేసే క్రియే. వాస్తవ జగత్తు జారిపోతూండగా కేంద్రంపై పోరు పార్ట్‌టైమ్ జాబ్ కాదన్న జ్ఞానం వచ్చి ఉంటే అదీ చైతన్యం. ఏదో 'ఆశ'తో మొదటి ఐదేళ్లుగా తెల్ల జెండాలతో ఎదురేగి, 2016 నవంబర్ 8న బాజాలు కొట్టి , 30 జూన్ 2017 అర్ధరాత్రి సంబరాల్లో పాల్గొని ఆ తర్వాత నోట్ల రద్దు దుర్మార్గం, జీఎస్టీమోసం అంటూ మొత్తుకోవడమే చైతన్యం. ఈడీతో చతుర్లాడితే, అది తనింట్లోకే దూరి తన తనయను నోటగరుచుకుపోవడం అర్థం కావడం కూడా చైతన్యమే. గెలుపోటములు యుద్ధంలో తప్పవనే కర్మయోగ సూత్రాలుగాక ప్రకృతి విరుద్ధంగా 'విరిగింది పెరగడానికే' నంటూ ఐదో వేద ప్రవచనాలు సాగించడం చైతన్యం. డబ్బు ఎరవేసి పోగేసిన మంద మళ్లీ సదరు 'ద్రవ్యాకర్షణే' లొంగ దీసుకుంటూంటే చేష్టలుడిగి కూచోవడం కూడా చైతన్యమే. అయిందేదో అయిపోయింది., మీ భవిష్యత్ బంగారమే! జనం పిచ్చోళ్లు .. మోసపోయి ఓట్లేశారు. త్వరలో మా నాన్నే రాజు! మనందరం ఆయన ఆజ్ఞలు శిరసావహించే జీతగాళ్లమే" అని యువరాజు చెప్తూంటే బాలవాక్కు బ్రహ్మవాక్కని ముసిముసి నవ్వులతో వినీ విననట్టు నటించడం కూడా చైతన్యమే. విపక్షాలనే కాదు, స్వపక్షీయులను సైతం 'కేశ' సమానంగా పరిగణించిన 'చరిత్ర' రాజుది. ఎన్నో గ్రంథాల అధ్యయనం మూలంగా 'సింపేస్తే సిరిగిపోదు, సెరిపేస్తే సెరిగిపోదు' అనే ముళ్లపూడి వారి మాటలు చదివి ప్రశాంత చిత్తంతో ఉండటం కూడా 'చైతన్యం'లో అంతర్భాగమే!

మధురవాణి : జరగాల్సిన నష్టం జరిగిపోయిన తర్వాత అంతకంటే చేయగలిగేదేముంది?

ఢిల్లీ లిక్కర్ కేసులో కేంద్రం లీలలు

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసును బీజేపీ ఇటు రాజకీయంగా, అటు విరాళాల సేకరణ రెండు రకాలుగా తనకు అనుకూలంగా మలుచుకుంటున్నది. ఈ ఆరోపిత స్కామ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఇప్పటికే కీలక నాయకులను అరెస్టు చేసింది. అయితే, ఇదే కేసుతో సంబంధమున్న ఒక వ్యక్తికి చెందిన హైదరాబాద్ సంస్థ నుంచి బీజేపీకి ఎలక్టోరల్ బాండ్ల ద్వారా పెద్ద ఎత్తున విరాళాలు వచ్చి చేరటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గురువారం సాయంత్రం బహిరంగపరచిన ఎలక్టోరల్ బాండ్ల డేటా ఈ కేసులో ఆసక్తికర వివరాలను తెలియజేస్తున్నది.

ఎలక్టోరల్ బాండ్ల డేటాలో ఆసక్తికర అంశాలు

- దీనితో సంబంధమున్న హైదరాబాద్ సంస్థ నుంచి ఎలక్టోరల్ బాండ్ల ద్వారా విరాళాలు
- బాగానే లబ్ది పొందిన కాషాయపార్టీ
- 2022లో ఈ ఆరోపిత స్కామ్‌లో 'అరబిందో' డైరెక్టర్ శరత్‌ను అరెస్టు చేసిన ఈడీ
- ఆ తర్వాత ఐదు రోజులకే రూ.5 కోట్ల విలువగల బాండ్లు కొనుగోలు చేసిన ఆయన సంస్థలు
- ఆ మొత్తాన్ని ఎన్‌క్యాష్ చేసుకున్న బీజేపీ



న్యూఢిల్లీ : ఈ కేసుకు సంబంధముండి, అప్రూవర్‌గా మారిన ఒక వ్యక్తికి చెందిన సంస్థల నుంచి ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బీజేపీకి సమకూరిన విరాళాలు ఇప్పుడు కీలకంగా మారాయి.

ఈడీ అరెస్టు చేసిన ఐదు రోజులకే ఒక కంపెనీ (దీని డైరెక్టర్ కవిత సహ నిందితుడు) నుంచి బీజేపీకి రూ.5 కోట్లు విరాళంగా వచ్చి చేరాయి. ఈ కేసులో సదరు వ్యక్తి ఇప్పటికే అప్రూవర్‌గా మారారు.

బీజేపీకి రూ.34 కోట్లకు పైగానే..

హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త పి. శరత్ చంద్రారెడ్డి తన తండ్రి పివి రామ్ ప్రసాద్ రెడ్డి స్థాపించిన అరబిందో ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్లలో ఒకరు. నవంబర్ 10, 2022న మద్యం కుంభకోణం కేసులో ఈడీ ఆయనను అరెస్టు చేసింది. అటు తర్వాత ఐదు రోజులకే.. అంటే నవంబర్ 15న అరబిందో ఫార్మా రూ.5 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసింది. వాటన్నింటినీ, ఆరు రోజుల తర్వాత.. అంటే నవంబర్ 21 బీజేపీ ఎన్‌క్యాష్ చేసుకున్నది. మొత్తమ్మీద కంపెనీ రూ.52 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేయగా.. అందులో ఏకంగా రూ.34.5 కోట్లు ఒక్క బీజేపీకే వెళ్లటం గమనార్హం. అలాగే, అరబిందో ఫార్మా కంపెనీ బీఆర్ఎస్‌కు రూ.15 కోట్లు, టీడీపీకి రూ.2.5 కోట్లు విరాళంగా సమర్పించింది.

2021-22లో ఆప్ ప్రభుత్వం కొన్ని నెలలపాటు లిక్కర్ పాలసీని అమలు చేసినపుడు, ఢిల్లీలో మద్యం లైసెన్స్ ప్రక్రియలో కిక్‌బ్యాక్‌లను తరలించటంలో శరత్ కీలక పాత్ర పోషించారని ఈడీ ఆరోపణలు చేసింది.

తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు వ్యక్తుల్లో శరత్, కవితలు ఉన్నారు. ఈడీ వీరిని 'సౌత్ గ్రూప్'గా పేర్కొన్నది. సౌత్ గ్రూప్‌నకు చెందిన వ్యక్తులు గతంలో పార్టీ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న విజయ్ నాయర్ ద్వారా ఆప్‌నకు సుమారు రూ.100 కోట్ల కిక్‌బ్యాక్‌లు ఇచ్చారని ఈడీ ఆరోపించింది. ఢిల్లీలో మద్యం వ్యాపారంపై నియంత్రణ సాధించేందుకు ఈ మొత్తాన్ని చెల్లించారనీ, 2022లో జరిగిన గోవా అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆ డబ్బును ఆప్ వినియోగించిందని కేంద్ర ఏజెన్సీ ఆరోపించింది.

గతేడాది జూన్ 1న, ఢిల్లీ కోర్టు శరత్‌ను ఈ కేసులో అప్రూవర్‌గా మార్చటానికి అనుమతించింది. సౌత్ గ్రూప్‌లోని మరో ఇద్దరు సభ్యులు వైసీపీ ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి , ఆయన కుమారుడు రాఘవలు, ఢిల్లీకి చెందిన వ్యాపారవేత్త దినేష్ అరోరా కూడా ఈ కేసులో అప్రూవర్లుగా మారారు. కాగా, మాగుంట శ్రీనివాసులు రెడ్డి వైసీపీకి కొన్ని రోజుల క్రితమే రాజీనామా చేసి ఇటీవలే టీడీపీలో చేరారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేనలు కలిసి పోటీ చేస్తున్న విషయం విదితమే.

లిక్కర్ కేసులో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారనే ఆరోపణలపై తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఈనెల 15న అరెస్టు చేసింది. ఈ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కూడా రెండ్రోజుల క్రితం అరెస్టయిన విషయం విదితమే. ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి, ఆప్ కీలక నాయకుడు మనీష్ సిసోడియా గతేడాది ఫిబ్రవరి నుంచి ఇదే కేసులో జైలులో ఉన్నారు. ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్‌సింగ్ సైతం ప్రస్తుతం జైలులోనే ఉన్నారు.

శరత్ చంద్రారెడ్డి అరెస్టు తర్వాత ఆయన సంస్థలు కొనుగోలు చేసిన ఎలక్టోరల్ బాండ్లు

కంపెనీ	డైరెక్టర్	తేదీ	మొత్తం
అరబిందో ఫార్మా	శరత్ చంద్రారెడ్డి	నవంబర్,15,2022	రూ.5 కోట్లు
అరబిందో ఫార్మా	శరత్ చంద్రారెడ్డి	నవంబర్ 8, 2023	రూ.25 కోట్లు
ఏపీఎల్ హెల్త్‌కేర్ లిమిటెడ్	శరత్ చంద్రారెడ్డి	నవంబర్ 8, 2023	రూ.10కోట్లు
యుజియా ఫార్మా స్పెషాలిటీస్ లిమిటెడ్	రఘునాథన్ కన్నన్ (ఈయన కూడా అరబిందో డైరెక్టర్)	నవంబర్ 8, 2023	రూ.15కోట్లు
			మొత్తం - రూ.55 కోట్లు

కోడ్ ఎఫెక్ట్


- అన్ని ప్రభుత్వ వెబ్‌సైట్ల నుంచి మోడీ ఫొటో ఔట్
- రాష్ట్రాల్లో సీఎంల ఫొటోలు కూడా..

న్యూఢిల్లీ : లోక్‌సభ, ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) నోటిఫికేషన్‌ను విడుదల చేయటంతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చింది. ఈ కోడ్ ప్రభావంతో అన్ని మేజర్ ప్రభుత్వ వెబ్‌సైట్ల నుంచి ప్రధాని మోడీ ఫొటో తొలగిపోయింది. ఎన్నికల కోడ్‌కు ముందు అన్ని ప్రభుత్వ వెబ్‌సైట్లలో మోడీ ఫొటోది. అయితే, ప్రధాని వ్యక్తిగత సైట్, పీఎం కిసాన్, ఆర్టీ వంటి పోర్టల్స్‌లో సైతం ప్రధాని స్థాయిలో మోడీ ఫొటో కనిపించటం లేదు. అలాగే, పీఎం ఆన్ రేడియో, మైగవ్ వెబ్‌సైట్ల సహా అన్ని ప్రభుత్వ వెబ్‌సైట్ల నుంచి 'మన్ కీ బాత్' రేడియో షో అన్ని ఎపిసోడ్‌ల డిజిటల్ రికార్డింగ్‌లు తొలగించబడ్డాయి. అలాగే, ఆయా రాష్ట్రాల ప్రభుత్వ వెబ్‌సైట్లలోనూ ఇదే తీరు కనిపించింది. ఆయా రాష్ట్రాల సీఎంల ఫొటోలు వాటి నుంచి తొలగించబడ్డాయి.

మూడు పార్టీలే

- ఎలక్టోరల్ బాండ్ల కోసం 2018, మార్చి నాటికి ఎస్‌బీఐ ఖాతాలు తెరిచింది ఇవే
- ఈనెల 21 నాటికి 25కు చేరిన రాజకీయ పార్టీల సంఖ్య
- ఆర్టీఐ సమాచారం

న్యూఢిల్లీ : ఎలక్టోరల్ బాండ్ల ద్వారా విరాళాల కోసం 2018, మార్చి 31 నాటికి కేవలం మూడు పార్టీలు కరెంట్ ఎస్‌బీఐ కరెంట్ ఖాతాలు తెరిచాయి. ఈ విషయాన్ని ఆర్టీఐ సమాచారం కింద ఎస్‌బీఐ వెల్లడించింది. రిటైర్డ్ కమోడోర్ లోకేశ్ బాత్ర దాఖలు చేసిన ఆర్టీఐ దరఖాస్తుకు ఎస్‌బీఐ సమాచారాన్ని అందించింది. ఎస్‌బీఐ సమాచారం ప్రకారం.. ఎలక్టోరల్ బాండ్ల ఎన్‌క్యాష్ కోసం 2018, మార్చి 31 నాటికి మూడు రాజకీయ పార్టీలు మాత్రమే ఖాతాలను తెరిచాయి. 2019, మార్చి 31 నాటికి ఈ సంఖ్య 14కు పెరిగింది. కొన్ని రోజులకు అదే ఏడాది ఏప్రిల్ 12న ఖాతాలు తెరిచిన రాజకీయ పార్టీల సంఖ్య 18కి చేరింది. 2020, మార్చి 31 నాటికి ఈ సంఖ్య 22కు చేరగా.. తర్వాతి ఏడాది మార్చి 31 వరకు అలాగే ఉన్నది. 2022, మార్చి 31 నాటికి 24, ఆ తర్వాత ఏడాది అదే తేదీ నాటికి 25 రాజకీయ పార్టీలు ఖాతాలను కలిగి ఉన్నాయి. ఈ నెల 21 నాటికి కూడా ఈ సంఖ్య ఇలాగే కొనసాగటం గమనార్హం.



తెలంగాణలో దాతలు

నవయుగ @ బీజేపీ	రూ.55 కోట్లు
అరబిందో @ బీఆర్ఎస్	రూ.15 కోట్లు
అరబిందో @ బీజేపీ	రూ.34.5 కోట్లు
అరబిందో @ టీడీపీ	రూ.2.5 కోట్లు
రిత్విక్ ప్రాజెక్ట్స్ @ జేడీ (ఎస్)	రూ.10 కోట్లు
రిత్విక్ ప్రాజెక్ట్స్ @ కాంగ్రెస్	రూ.30 కోట్లు
రిత్విక్ ప్రాజెక్ట్స్ @ టీడీపీ	రూ.5 కోట్లు
రాజపుష్ప @ బీఆర్ఎస్	రూ.25 కోట్లు
ఎంఎస్ఎన్ గ్రూప్ @ బీఆర్ఎస్	రూ.20 కోట్లు
ఎంఎస్ఎన్ గ్రూప్ @ బీజేపీ	రూ.18 కోట్లు

సోర్స్ : ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా

ఎన్ని సిత్రాలో..!

(మొదటి పేజీ తరువాయి)

నిమిత్తం లేకుండా విరాళాలు అందించారు. అలాగే, బీఆర్ఎస్ నాయకులకు చెందిన కంపెనీలు ఇరత రాజకీయ పార్టీలకు సైతం విరాళాలిచ్చాయి. ఒక బీజేపీ నాయకుడు కాంగ్రెస్ నాయకుడికి, మరొక నాయకుడు ఈ రెండు పార్టీలకూ నిధులందించారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) విడుదల చేసిన సమాచారం ప్రకారం.. బీఆర్ఎస్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులకు చెందిన ఎంఎస్ఎన్ గ్రూప్.. బీఆర్ఎస్‌కు రూ.20 కోట్లు, బీజేపీకి రూ.18 కోట్లు డొనేట్ చేసింది. బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ పార్థసారథి రెడ్డికి చెందిన హెటిరో గ్రూపు.. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బీజేపీకి రూ.10 కోట్లు సమకూర్చటం గమనార్హం.

కాంగ్రెస్‌కు బీజేపీ ఎంపీ సంస్థ నుంచి విరాళం

బీజేపీ ఎంపీ సీ.ఎం రమేశ్‌కు చెందిన రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్.. కాంగ్రెస్‌కు రూ.3 కోట్లు విరాళం అందించింది. ఇక రియల్ ఎస్టేట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీలైన మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఎంఈఐఎల్), మై హెూం గ్రూప్, రాజపుష్ప, వాసవి, సంధ్య, వంశీరామ్, ఇతర కంపెనీల నుంచి బీఆర్ఎస్‌కు అధిక విరాళాలు అందాయి. ఇందులో కొన్ని కంపెనీలైతే బీఆర్ఎస్ అగ్ర నాయకుల సన్నిహితులకు చెందినవే కావటం గమనార్హం. వీటితో పాటు కొన్ని ప్రముఖ ఫార్మా కంపెనీలైన డాక్టర్ రెడ్డిస్, దివిస్ ల్యాబ్, సన్, అరబిందో, హెటిరో వంటివి బీఆర్ఎస్, బీజేపీలకు రూ.5 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు విరాళాలు అందించాయి. కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలకు ఇలా పెద్ద ఎత్తున విరాళాలు ప్రకటించటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారుతున్నది. ఇందులో 'క్విడ్ ప్రొ కొ(నీకిది, నాకది)' అనేది ఏమైనా దాగి ఉండొచ్చనే అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు.

బ్యాక్‌లాగ్ ఖాళీ సీట్ల దరఖాస్తు గడువు పెంపు

- టీఎస్‌డబ్ల్యుఆర్ఈఎస్ కార్యదర్శి సీతాలక్ష్మి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

టీఎస్‌డబ్ల్యుఆర్ఈఎస్ అకడమిక్-1, టీఎస్‌డబ్ల్యుఆర్, టీటీడబ్ల్యుఆర్ సంస్థల్లో బ్యాక్‌లాగ్ ఖాళీ సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ సామాజిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సంఘం కార్యదర్శి సీతాలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. టీఎస్‌డబ్ల్యుఆర్ కో-ఎడ్ అలుగునూర్(కరీంనగర్ జిల్లా), గౌలిదొడ్డి (రంగారెడ్డి జిల్లా), ఎనిమిది, తొమ్మిదో తరగతులకు రెగ్యులర్ అడ్మిషన్లు 2024-25 విద్యాసంవత్సరానికి టీటీడబ్ల్యుఆర్ పరిగి, ఖమ్మ లోని రెసిడెన్షియల్స్‌కు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు తెలిపారు. దరఖాస్తు గడువును ఈ నెల 30వ తేదీకి పొడించామని పేర్కొన్నారు. ఉమ్మడి ప్రవేశ పరీక్షను రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఎంపిక చేసిన కేంద్రాల్లో వచ్చే నెల 21నఉదయం11నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు తమ ఆన్‌లైన్ దరఖాస్తును సమర్పించడానికి http://tswreis.ac.in, http://tgtwgurukulam.telangana.gov.in వెబ్‌సైట్‌లను సందర్శించాలని సూచించారు. ఇతర వివరాల కోసం, దరఖాస్తుదారులు సమీపంలోని నివాస సంస్థలను సంప్రదించాలని కోరారు.

తిలా పాపం తలా పిడికెడు !

- ఆ కంపెనీల నుంచి అన్ని పార్టీలకూ విరాళాలు
- తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నా విరివిగా బాండ్ల కొనుగోలు
- పీఎంఎల్‌ఏను ఉల్లంఘించాయని చెప్పిన ఆర్థిక శాఖ
- లబ్దిదారుల్లో బీజేపీ, కాంగ్రెస్, తృణమూల్, బీఆర్ఎస్, బీజేడీ



న్యూఢిల్లీ : మనీ లాండరింగ్ నిరోధక చట్టాన్ని (పీఎంఎల్ఏ) ఉల్లంఘించి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న కంపెనీలుగా 2018లో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ముద్ర వేసిన సంస్థలు బీజేపీ సహా పలు రాజకీయ పార్టీలకు ఎన్నికల బాండ్ల ద్వారా విరాళాలు అందించాయి. బాండ్లకు సంబంధించి గురువారం ఎన్నికల కమిషన్ వెల్లడించిన తాజా సమాచారం ఈ విషయాన్ని బయటపెట్టింది. 2018లోనే కాదు...2019, 2021, 2022 సంవత్సరాల్లో కూడా ఆర్థిక శాఖ జాబితాలో ఉన్న ఈ తరహా కంపెనీ ఒకటి బీజేపీకి విరాళాలు అందజేసింది. మొత్తం 9,491 బ్యాంకింగ్ యేతర ఆర్థిక సంస్థల్లో 19 సంస్థలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నాయని ఆర్థిక శాఖను ఉటంకిస్తూ ఈ నెల 14న ఎన్నికల కమిషన్ వెల్లడించింది. వీటిలో 16 కంపెనీల కార్యాలయాలు ఒక్క కోల్‌కతాలోనే ఉన్నాయి. షెల్ కంపెనీలకు అడ్డాగా ఉన్న కోల్‌కతాలోని లాల్ బజార్ వంటి ప్రదేశాల్లో కొన్ని సంస్థల చిరునామాలు ఉండడం గమనార్హం.

ఇక్కడ ఆసక్తికరమైన విషయమేమంటే ఈ 19 కంపెనీల్లో ఏకంగా 18 కంపెనీల పేర్లు ఆ తర్వాతి కాలంలో ఆర్థిక శాఖకు చెందిన ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఎఫ్ఐయూ) వార్షిక జాబితా నుండి అదృశ్యమయ్యాయి. ఒక్క కంపెనీ పేరు మాత్రమే 2022 వరకూ ఆ జాబితాలో కొనసాగింది. ఎఫ్ఐయూ జాబితా ప్రకారం తీవ్రమైన ఇబ్బందులు ఎదురొన్న బ్యాంకింగ్ యేతర ఆర్థిక సంస్థల వివరాలు ఇలా ఉన్నాయి...

టీఎంసీ, కాంగ్రెస్ కోసం...

బన్సాల్ బిజినెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కాంగ్రెస్ పార్టీ కోసం 2022 జనవరి 3న రూ.50 లక్షల బాండ్లు కొనుగోలు చేసింది. క్లిక్స్ సెక్యూరిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ కూడా అదే తేదీన కాంగ్రెస్ కోసమే రూ.35 లక్షల విలువైన బాండ్లు కొనుగోలు చేసింది. క్రోచెట్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ కంపెనీ 2021 అక్టోబర్ 8న, 2023 జూలై 7న బాండ్లు కొన్నది. తృణమూల్ కాంగ్రెస్‌కు రూ.2 కోట్లు, ఆ పార్టీకే మరో రూ.1.5 కోట్లు విరాళంగా అందించింది. జ్యూపిటర్ మర్చంటైల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 2019 ఏప్రిల్ 17న రూ.25 లక్షల బాండ్లు కొన్నది. అయితే ఈ మొత్తం ఏ పార్టీకి చేరిందీ తెలియరాలేదు. లైఫ్‌లైన్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలకు కోటి రూపాయల చొప్పున బాండ్ల ద్వారా విరాళాలు అందించింది.

మను వ్యాపార్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ బీజేడీ కోసం రూ.2 కోట్లు, కాంగ్రెస్ కోసం రూ.2 కోట్లు, తృణమూల్ కాంగ్రెస్ కోసం రూ.1 కోటి విలువైన బాండ్లు కొనుగోలు చేసింది. ప్లూటో ఫైనాన్స్ లిమిటెడ్ 2021 జూలై 6న రూ.24 లక్షల విలువైన బాండ్లను కొన్నది. ఈ ఏడాది జనవరి 24న మరో రూ.25 లక్షల బాండ్లు కొనుగోలు చేసింది. ఆ మరునాడే రూ.50 లక్షల బాండ్లను కొన్నది. ఈ సొమ్మంతా తృణమూల్ జేబులోకే వెళ్లింది. రామోలీ డీలర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కాంగ్రెస్ పార్టీ కోసం 2022 జనవరి 3న రూ.25 లక్షల బాండ్లు కొనుగోలు చేసింది. రాణీ సతి మర్కంటైల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ 2021 అక్టోబర్ 5న రూ.30 లక్షలు, ఈ ఏడాది జనవరి 6న రూ.75 లక్షల విలువైన బాండ్లను కొనుగోలు చేసి తృణమూల్ కాంగ్రెస్‌కు విరాళంగా సమర్పించుకుంది.

బీఆర్ఎస్ ఖాతాలో కూడా...

రైట్ ఎయిడ్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ 2021 అక్టోబర్ 8న తృణమూల్ కోసం రూ.1.5 కోట్లు, 2023 జూలై 10న బీఆర్ఎస్ కోసం రూ.1.5 కోట్ల విలువైన బాండ్లు కొనుగోలు చేసింది. సిల్వర్‌టోన్ సెక్యూరిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ తృణమూల్ కోసం రూ.2 కోట్లు, బీజేడీ కోసం రూ.1.2 కోట్లు, బీఆర్ఎస్ కోసం రూ.30 లక్షల విలువ కలిగిన బాండ్లను కొన్నది. శ్రీనాథ్ ఫిన్వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 2021 జూలై 7న రూ.10 లక్షలు, 2022 జనవరి 7న రూ.20 లక్షల విలువైన బాండ్లను కొనుగోలు చేసి కాంగ్రెస్‌కు అందజేసింది.

విరాళాలు ఇచ్చింది ఈ కంపెనీలే

రేణుక ఇన్వెస్ట్‌మెంట్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీ 2019 ఏప్రిల్ 12న బీజేపీ కోసం రూ.5 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది. కామ్నా క్రెడిట్స్ అండ్ ప్రమోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ 2022 జనవరి 4న కాంగ్రెస్ కోసం రూ.11.5 కోట్లు, బీఆర్ఎస్ కోసం రూ.7 కోట్లు, తృణమూల్ కాంగ్రెస్ కోసం రూ.6 కోట్లు, బీజేడీ కోసం రూ.5 కోట్లు, బీజేపీ కోసం రూ.1 కోటి విలువైన బాండ్లు కొన్నది. ఇన్నోసెంట్ మర్చండైజ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 2019 ఏప్రిల్ 12న తృణమూల్ కాంగ్రెస్ కోసం రూ.25 లక్షల విలువైన బాండ్లు కొనుగోలు చేసింది. ఆల్‌మైటీ ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కూడా తృణమూల్ కాంగ్రెస్ కోసమే 2019 జూలై 5న రూ.30 లక్షల బాండ్లు కొన్నది.

ఎన్నికల సమయంలో...


అరిహంత్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ 2019 ఏప్రిల్ 12న బీజేపీ కోసం రూ.40 లక్షల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది. 2019 సార్వత్రిక ఎన్నికల తొలి దశ పోలింగ్ ముగిసిన మరునాడే ఈ లావాదేవీ జరిగింది. అశిష్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తృణమూల్ కాంగ్రెస్ కోసం రూ.5 కోట్లు, బీజేపీ కోసం రూ.2 కోట్ల విలువైన బాండ్లు కొన్నది. ఆతమ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ 2022 ఏప్రిల్ 7న రూ.10 కోట్ల బాండ్లు కొనుగోలు చేసింది. ఆ తర్వాత గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో శాసనసభ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి. గత సంవత్సరం జనవరి 24న ఈ కంపెనీ మరోసారి రూ.15 కోట్ల బాండ్లు కొన్నది. 2022-23 మధ్యకాలంలో ఈ సంస్థ మొత్తం రూ.25 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది. ఈ సొమ్మంతా బీజేపీ ఖాతాకే చేరింది.

సుధా కమర్షియల్ కంపెనీ లిమిటెడ్ 2019 ఏప్రిల్ 20న రూ.30 లక్షల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది. అయితే ఏ పార్టీ కోసం కొన్నదీ తెలియలేదు. శ్వేత ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ బీజేపీ కోసం 2019 ఏప్రిల్ 16న రూ.2 కోట్ల బాండ్లు కొనుగోలు చేసింది.

చిరునామా సేమ్


తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న కంపెనీల్లో ఏబీసీ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ఒకటి. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన సమాచారం ప్రకారం ఇదే పేరున్న (ఏబీసీ ఇండియా లిమిటెడ్) కంపెనీ ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసింది. 2019 ఏప్రిల్ 12న ఈ కంపెనీ బీజేపీ కోసం రూ.40 లక్షల బాండ్లు కొన్నది. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వద్ద ఉన్న పత్రాల ప్రకారం ఏబీసీ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, ఏబీసీ ఇండియా లిమిటెడ్ కంపెనీల చిరునామాలు ఒకటే. ఈ రెండింటిలోనూ ఉమ్మడి డైరెక్టర్ ఉన్నారు.

ఎర్త్ అవర్‌లో గంటసేపు లైట్లు ఆఫ్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఎర్త్ అవర్‌లో భాగంగా శనివారం రాత్రి 8.30 నుంచి 9.30 వరకు గంటపాటు ప్రభుత్వ కార్యాలయాల్లో లైట్లు ఆర్పేశారు. దేశవ్యాప్తంగా ఇదే సమయంలో ఎర్త్ అవర్‌ను పాటించారు. కొన్ని చోట్ల ప్రజలు కూడా స్వచ్ఛందంగా లైట్లు ఆర్పేసి ఎర్త్ అవర్‌లో భాగస్వాములు అయ్యారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాల యంలో కూడా ఇదే సమయంలో లైట్లు ఆర్పేశారు. ఇక్కడి కార్యక్రమంలో అటవీ పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, సంయుక్త కార్యదర్శి సూర్య భాస్కర్ ఇతర ఉన్నతాధి,కారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ సంస్థ ప్రతినిధులు 60 నెంబర్ ఆకృతిగా ఏర్పడి కొవ్వొత్తులు ప్రదర్శించారు. పలువురు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, పలు వ్యాపార సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాముల య్యారు. ఈ సందర్భంగా ఆయా ఉన్నతాధికారులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టి ఇలాంటి కార్యక్రమాలు వాతావరణ కాలుష్యాన్ని కొంతవరకైనా తగ్గిస్తాయని అభిప్రాయపడ్డారు.



బిజినెస్ బాబా

రాజకీయాలకు బాబాలకు చాలా దగ్గరి సంబంధాలు ఉంటాయి. మన పాలకులను మీరు గమనించండి. ఎన్నికల్లో గెలవగానే బాబాలు, ఆశ్రమాల చుట్టూ తిరుగుతారు. ఆశీర్వాదాలు తీసుకుంటారు. వాస్తవంగా నాయకులు కావటానికి, అధికారం దక్కటానికి ప్రజల ఆశీర్వాదం అవసరం. సామాన్య ప్రజల నిస్సహాయత, దారిద్ర్యం, ఆసరా, భరోసా ఏదీ లేనితనంలోంచి ఏదో ఒక విశ్వాసంలో బతకటంకోసం ఈ బాబాలు, స్వాములు చెప్పిన మాటలను వింటుంటారు. వారి మోసాలకు, దగాలకు బలి అవుతుంటారు.

"భక్తిని పెట్టుబడిచేసి, బాబా వ్యాపారం చేస్తాడు. మాటల మాయలు చూపి, వేల కోట్లు గడిస్తాడు" ఈ వాక్యాలు చాలు మన దేశంలో బాబాల అసలు రూపాలను వివరించడానికి. గత రెండు దశాబ్దాలుగా మన దేశంలో ఈ బాబాల ఆవిర్భావాలు విపరీతంగా పెరిగాయి. అందులో రాందేవ్ బాబా ఒకరు. ఇంకా ఆశారాంబాబా, డేరాబాబా.. ఇలా ఎంతమందినైనా పేర్కొనవచ్చు. కానీ రాందేవ్ బాబా మరీ జిమ్నాస్టిక్ యోగా గురువు నుండి కార్పొరేట్ వ్యాపార గురువుగా వెలుగొందుతూ మొన్న సుప్రీంకోర్టుతో మొట్టికాయలు వేయించుకున్నారు. సుప్రీంకోర్టుకు క్షమాపణలూ చెప్పి, తిరిగి అలాంటి తప్పు చేయనని వేడుకున్నారు. తన ఆధ్వర్యంలో ఉత్పత్తి చేస్తున్న పతంజలి ఆయుర్వేద మందులు, ఉత్పత్తుల సామర్థ్యంపై తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఆపేయమని కోర్టు ఆదేశాలిచ్చినా ఖాతరు చేయకపోవడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తంచేసిన మేరకు క్షమాపణలు చెప్పారు. కరోనా సమయంలో ఆధునిక వైద్యం, వ్యాక్సిన్లను కించపరచేలా బాబారాందేవ్ మాట్లాడారని ఐ.ఎం.ఏ. దావావేసింది. తాను కరోనాను నయం చేయగల మందును కనిపెట్టానని ఆనాడు విస్తృతంగా ప్రచారం చేశాడు కూడా. ప్రభుత్వ కనుసన్నల్లోనే ఆ ప్రచారమంతా సాగింది. ఆయన ఉత్పత్తుల్లో ఆ సామర్థ్యాలు లేవని పరిశోధనలో తేలింది. అంతేకాక ఉత్పత్తులు నాసిరకమైనవనీ తేల్చి చెప్పారు. వేలకోట్ల వ్యాపారానికి ఎదిగిన బాబా కోర్టునూ బేఖాతరు చేయడంతో క్షమాపణ చెప్పక తప్పలేదు ఆయనకు.

మొదట ఆయన ఒక సామాన్య హిందూ సన్యాసి. తర్వాత అవినీతి వ్యతిరేక క్రూసేడర్. ఇప్పుడు పతంజలి సామ్రాజ్యానికి మార్గదర్శి. 1995లో హరిద్వార్‌లో దివ్య యోగా ట్రస్ట్‌ను స్థాపించి, శీర్షాసనాలు, హెడ్‌స్టాండ్‌లు, వివిధ విన్యాసాలతో యోగా గురువుగా జన సమూహాన్ని ఆకర్షించుకున్నారు. ఆ తర్వాత చిన్నగా ప్రజలకు వాణిజ్యపరమైన ఆధ్యాత్మిక కంటెంట్‌ను ప్రసారం చేయడానికి టీవీ చానెళ్లనూ ప్రారంభించారు. ఆస్థా టీవీ, సంస్కార్ టీవీ విజయవంతంగా మతపరమైన భక్తి వరదను పారిస్తూనే ఉంది. అంతేకాదు, మరో పది హిందీ భక్తి చానెళ్లలో నియంత్రణా వాటాలను ఆయన కలిగివున్నారు. ఇవి ఇప్పుడు ఆధ్యాత్మికతను వ్యాపారానికి ముడివేసి కళాత్మక ప్రసారాలను కొనసాగిస్తున్నది. ఇది విస్తరించి భారతదేశపు బహుళ బిలియన్ డాలర్‌ల వినియోగ వస్తువుల పరిశ్రమ దినదిన ప్రవర్ధమానమై వెలిగిపోతున్నాయి. పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులు ఒక సంవత్సరపు టర్నోవర్ పదివేల కోట్లుగా వుంది. ఇన్ని సంవత్సరాలుగా తెస్తున్న పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులలో స్వచ్ఛత, నాణ్యతలేవీ లేవని పరిశోధనలు రుజువు చేశాయి. అయినా ప్రజల అమాయకత్వం, అజ్ఞానం ఆయనకు తరగని పెట్టుబడిగా మారింది. భయం, ఆశ, పేదరికం యొక్క భావోద్వేగాలపై ఆడుతున్న ఆటగా మూఢత్వాన్ని వ్యాపారంగా మార్చుకున్నాడు.

రాజకీయాలకు బాబాలకు చాలా దగ్గరి సంబంధాలు ఉంటాయి. మన పాలకులను మీరు గమనించండి. ఎన్నికల్లో గెలవగానే బాబాలు, ఆశ్రమాల చుట్టూ తిరుగుతారు. ఆశీర్వాదాలు తీసుకుంటారు. వాస్తవంగా నాయకులు కావటానికి, అధికారం దక్కటానికి ప్రజల ఆశీర్వాదం అవసరం. సామాన్య ప్రజల నిస్సహాయత, దారిద్ర్యం, ఆసరా, భరోసా ఏదీ లేనితనంలోంచి ఏదో ఒక విశ్వాసంలో బతకటంకోసం ఈ బాబాలు, స్వాములు చెప్పిన మాటలను వింటుంటారు. వారి మోసాలకు, దగాలకు బలి అవుతుంటారు. ముఖ్యంగా ఆరోగ్యం పొందటం, అనారోగ్యానికి వైద్యం పొందటం తలకు మించిన భారమైన సందర్భంలో, బాబాల వైద్యానికి గిరాకి పెరిగింది. ఆరోగ్యానికి యోగాయే శరణ్యం అని బోధించే రాందేవ్ బాబా, నా ఉత్పత్తులు వాడండి, ఆరోగ్యంగా ఉండండి అని ప్రచారంచేసి కోట్లకు అధిపతి అయ్యాడు. ఇతనొక్కడే కాదు, ప్రతి ఒక్కరూ ఈ రోజు వాట్సప్ వైద్యులుగా అవతారమెత్తుతున్నారు. అంతెందుకు ఇషా ఫౌండేషన్ గురు జగ్గీవాసుదేవ్ కూడా మనకు ఎదురయ్యే అనేక సమస్యలకు, సవాళ్లకు చాలా అలవోకగా సమాధానాలిస్తారు. ఆరోగ్యాన్ని గురించీ బోధిస్తారు. కానీ ఆయన తలలో తలెత్తిన అనారోగ్యానికి ఆస్పత్రికి వెళ్లి ఆధునిక వైద్యాన్ని పొందక తప్పిందికాదు. మన రాందేవ్ కూడా ఆయుర్వేదం, యోగా, ఆరోగ్యం గురించి చెప్పినా అనారోగ్యానికి ఆసుపత్రిలో అలోపతి వైద్యమే పొందాడు. ఇక్కడ ఆయుర్వేద వైద్య విధానాన్ని తక్కువ చేయటం కాదు, అవి కొన్నిరకాల అనారోగ్యాలకు పనిచేస్తాయి. కానీ వాటిని వాడుకుని అనవసరమైన అబద్ధాలు ప్రచారం చేస్తూ వ్యాపారం చేయటమే ఒక సమస్య. ఆధ్యాత్మికత కార్పొరేటీకరణ చెందిన ఫలితమిది.


బాబాలకు నాయకులు దాసోహం అనటమూ, నాయకులకు బాబాలు ప్రచారం చేయటంవల్ల, అధికారానికి, బాబాలకు దగ్గరి సంబంధం ఉంది. వీళ్లిద్దరికీ ప్రజలు అజ్ఞానంలో ఉండటం, మూఢ విశ్వాసాల్లో పడిపోవడం అవసరం. అదే వారికి పునాది. దేశంలోని మధ్యతరగతి ప్రజలు ఈ మాయా బాబాల వ్యాపార ప్రబోధాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ప్రజల అనారోగ్యానికి కారకమవుతున్న కాలుష్యాలను, కల్తీని అరికట్టటంలో కృషి చేయాలి.

సంపాదకీయం

మామూలుగా ఒక ముఖ్యమంత్రిని ప్రాసిక్యూట్ చేయాలంటే గవర్నర్ అనుమతి తప్పనిసరి.ఢిల్లీకి లెఫ్టినెంట్ గవర్నర్ వుంటారు. నిజానికి గత ఎల్‌జిగా పనిచేసిన తనే స్వయంగా కేజ్రీవాల్ ప్రభుత్వంపై కేసు పెట్టాలని ఆదేశించడం ఒక విపరీతం. కనుక అనుమతి ప్రశ్న లేకుండా పోయింది. ఆ తర్వాత కాలంలో చాలా ఉత్తర ప్రత్యుత్తరాలు విచారణలు జరిగినా నిర్దిష్టంగా నిరూపితమైంది లేదు. అందులోనూ కేజ్రీవాల్ వ్యక్తిగతంగా నిర్ణయాలు

తీసుకున్నారని ఆధారాలేమీ లేవు. అసలు ఈ స్కామ్ అనబడేదాని ద్వారా వచ్చిందని చెబుతున్న మొత్తం రూ.వందకోట్లు, ఇతరత్రా కలిపి ఇది రెండు వందల కోట్లు చూపిస్తున్నారు. వందలో నలభై కోట్లు గోవాలో ఎన్నికల కోసం పంపించారని ఆరోపణ. తన కంచుకోట వంటి ఢిల్లీలో చోటు లేకుండా చేయడమే గాక నెమ్మదిగా గుజరాత్‌లోనూ, గోవాలోనూ కూడా సవాలు చేశారనేది ఆప్ పై బీజేపీ ప్రత్యేక కక్ష.

నిరంకుశ సర్కార్ చెరలో దేశం


తెలకపల్లి రవి

దేశ చరిత్రలో తొలిసారిగా ఒక ముఖ్యమంత్రిని అరెస్టు చేయడంతో నరేంద్రమోడీ ప్రభుత్వ నిరంకుశత్వం పరాకాష్ఠకు చేరింది.ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీపార్టీ అధ్యక్షుడూ అయిన అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు కోసం కేంద్రం పొంచి కూచున్నసంగతి అందరూ అనుకున్నంటున్నదే. లిక్కర్ స్కాం అనే దర్యాప్తులో వరుసగా అనేక మందిని అరెస్టు చేయడం ఒక ఎత్తయితే ఎన్నికల ప్రకటన రాగానే రాజ్యాంగ పదవిలో వున్న అది కూడా దేశ రాజధాని ప్రాంతాన్ని పాలిస్తున్న కీలకనేతను వెంటబడి నిర్బంధించడం మరో ఎత్తు. రాజ్యాంగ విలువలకే ప్రమాదం. ఇది కేవలం కేజ్రీవాల్‌కో లేక ఆప్‌కో సంబంధించిన అంశమనుకుంటే తప్పు చేసినట్టే.ఈ మధ్యనే జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్‌ను కూడా ఇలాగే అరెస్టు చేశారు. ఇదే ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా ఇప్పటికీ ఏడాదిగా జైలులోనే వున్నారు. ఒకటికి రెండు సార్లు ఎన్నికైన ముఖ్యమంత్రులకు కూడా చట్టబద్ధంగా పోరాడే అవకాశం ఇవ్వకుండా ఏవేవో ఆరోపణలతో, సాంకేతిక సాకులతో ఖైదు చేయడం ఫెడరలిజం మీద దాడి తప్ప మరొకటి కాదు. సిబిఐ, ఈడిలను ఫెడరల్ ఏజన్సీలు(కేంద్ర సంస్థలు) అని సంబోధిస్తుంటారు. ఫెడరలిజంపై ఫెడరల్ సంస్థల దాడిలో తీవ్రమైన హెచ్చరిక దాగివుందని గమనించడం అవసరం. లిక్కర్ వ్యవహారంలో ఏం జరిగిందనేదానికీ కేజ్రీవాల్ అరెస్టుకూ ఏ సంబంధం లేదు. ఇది కేవలం రాజకీయ కక్షసాధింపే. ఎందుకంటే ఆప్ అధినేతగా ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్ దీనికి బాధ్యత వహించవలసి వుంటుందని మాత్రమే తాజాగా సుప్రీం కోర్టుల్లో ఈడి అధికారులు చేస్తున్న వాదన కూడా. ఇందుకోసం వారు ఆప్ పార్టీని ఒక కంపెనీగా అభివర్ణించారు. మనీలాండరింగ్ యాక్ట్ సెక్షన్ 4లో కంపెనీది బాధ్యత అన్నారు గనక ఆప్ నాయకుడుగా కేజ్రీవాల్ శిక్షార్హుడనేది వారి ఏకైక వాదన.దీనికి తోడు అప్రూవర్లుగా మార్చుకున్న వారు ఇచ్చిన సాక్ష్యాలంటూ కొన్ని చూపిస్తున్నారు.వాటి లోతుపాతులు అటుంచి అరెస్టు చేయకుండా విచారించే అవకాశం లేదా అనే ప్రశ్న తప్పక వస్తుంది.తొమ్మిదిసార్లు సమన్లు ఇచ్చినా రాలేదనే ఫిర్యాదు దీనికి జత చేస్తున్నారు. అదే నిజమైతే రాకపోవడంపైనే ఫిర్యాదు చేసి వుండాలి కదా. ఒకసారి వెళ్తే అరెస్టు అనివార్యమనే అంచనాతోనే ఆయన వెళ్లలేదనేది నిపుణుల అభిప్రాయం.చివరకు వచ్చేసరికి ఏకంగా అరెస్టు వారంటుతోనే ఇంటికి రావడం ఆయన సందేహాన్ని ధ్రువపరిచేదిగా వుంది.

చెప్పిందేంటి?చేసిందేంటి?

ఇక్కడ ఇంకో పెద్ద ట్విస్టు. తనకు వరుసగా సమన్లపై సుప్రీం కోర్టులో విచారణ జరిగినప్పుడు అనవసరంగా వెంటాడుతున్నారని కేజ్రీ తరపు లాయర్లు వాదించారు. అరెస్టు చేసేందుకే ఇలా చేస్తున్నారని ఆరోపించారు కూడా. అయితే అక్కడ ఈడి తరపున వాదించిన అదనపు సోలిసిటర్ జనరల్ విఎస్ రాజు ఆ ఆరోపణను ఖండించారు. తాము కేవలం విచారించి తెలుసుకోవడానికి పిలుస్తున్నాము తప్ప అరెస్టుచేసే ఉద్దేశం లేదన్నారు. కానీ అదే రోజు సాయంత్రం సమన్లతో పాటు అరెస్టు వారంటు కూడా తీసుకుని ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లారు. ఇది ఒక విధంగా కోర్టు ధిక్కారమే. కేంద్ర సంస్థల కపట ప్రవర్తనకు ఇదో నిదర్శనం కూడా. అక్కడకు వెళ్లినప్పుడు వారి వ్యవహార సరళి, అంతులేని భద్రతా ఏర్పాట్లు బీజేపీ నేతల మూకుమ్మడి దాడి చూసిన తర్వాత అన్నీ అరెస్టు కోసమేనని దేశమంతటికీ తెలిసిపోయింది. అదే జరిగింది. దానిపై ముఖ్యమంత్రి వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది గాని ఉపశమనమివ్వలేదు. తర్వాత హైకోర్టు ఆయనను వారం రోజులు ఈడి రిమాండ్‌కు అనుమతినిచ్చింది. బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత విషయంలోనూ పదిరోజుల వరకూ అరెస్టుచేసే ఉద్దేశం లేదని హామీ ఇచ్చిన ఈడి నిజంగానే ఆరు మాసాల పాటు ఆమెకు వ్యవధి ఇచ్చింది. ఇక్కడ అది కూడా లేకుండా ఎకాఎకిన నిర్బంధంలోకి తీసుకున్నారంటే ముందే జరిగిన నిర్ణయమనేది స్పష్టం.

మామూలుగా ఒక ముఖ్యమంత్రిని ప్రాసిక్యూట్ చేయాలంటే గవర్నర్ అనుమతి తప్పనిసరి.ఢిల్లీకి లెఫ్టినెంట్ గవర్నర్ వుంటారు. నిజానికి గత ఎల్‌జిగా పనిచేసిన తనే స్వయంగా కేజ్రీవాల్ ప్రభుత్వంపై కేసు పెట్టాలని ఆదేశించడం ఒక విపరీతం. కనుక అనుమతి ప్రశ్న లేకుండా పోయింది. ఆ తర్వాత కాలంలో చాలా ఉత్తర ప్రత్యుత్తరాలు విచారణలు జరిగినా నిర్దిష్టంగా నిరూపితమైంది లేదు. అందులోనూ కేజ్రీవాల్ వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకున్నారని ఆధారాలేమీ లేవు. అసలు ఈ స్కామ్ అనబడేదాని ద్వారా వచ్చిందని చెబుతున్న మొత్తం రూ.వందకోట్లు, ఇతరత్రా కలిపి ఇది రెండు వందల కోట్లు చూపిస్తున్నారు. వందలో నలభై కోట్లు గోవాలో ఎన్నికల కోసం పంపించారని ఆరోపణ. తన కంచుకోట వంటి ఢిల్లీలో చోటు లేకుండా చేయడమే గాక నెమ్మదిగా గుజరాత్‌లోనూ, గోవాలోనూ కూడా సవాలు చేశారనేది ఆప్ పై బీజేపీ ప్రత్యేక కక్ష. దేశమంతా తాము పాలిస్తుంటే ఆ పాలన జరిగే చోటును మరెవరో పాలించడం మోడీ బృందం ఎన్నడూ భరించలేక పోయింది. మధ్యతరగతి మద్దతుతో పట్టణ ప్రధానమైన సంస్కరణలతో కొంత సమాంతర పాలన అందించిన ఆప్ దేశ రాజకీయ పటంలో ఒక స్థానం సంపాదించు కుంది. నిజానికి ప్రాంతీయ పార్టీగా మొదలై జాతీయ పార్టీగా ఎదిగిన ప్రత్యేకత దానిదే. చాలా ప్రాంతీయ పార్టీలలో వలె ఒక నాయకుడి కుటుంబమే చక్రం తిప్పే సంస్కృతి ఆప్‌లో లేకపోవడం ఒక విశేషం.కేజ్రీవాల్ పాత్రనే ప్రధానంగా వున్నా పంజాబ్‌లో గెలిచిన తర్వాత అదీ కొంత మారింది. ఢిల్లీ ఓటర్లు కూడా శాసనసభకు ఆప్‌నూ లోక్‌సభకు బీజేపీని గెలిపిస్తూ మిశ్రమ చిత్రం సృష్టించారు. ఈ ద్వంద్వత్వం చాలాకాలం ఆప్‌పైనా ప్రభావం చూపింది. కేజ్రీవాల్ ఆంజనేయ దండకంతో సహా కొన్ని ప్రయోగాలు చేశారు.కానీ బీజేపీకి లోబడిపోతే భవిష్యత్తు వుండదనే వాస్తవం ఆయన గ్రహించగలిగారు. అందుకే తమపై దాడిని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకు వివరించడానికి ఆయన దేశమంతా పర్యటించారు. ఇండియాతో సహా పలు ప్రతిపక్ష సమావేశాలకు హాజరైనారు. కేంద్ర నిరంకుశత్వంపై పోరాటంలో పాలు పంచుకున్నారు. ఇవన్నీ సహజంగానే మోడీకి మింగుడు పడలేదు.పైగా కేజ్రీవాల్ రాజకీయాలకు తన భక్తిని జోడించి గుళ్లు కూడా తిరగడం మరింత ఆందోళన కలిగించివుంటుంది. ఈ పూర్వరంగంలో లిక్కర్ ఆరోపణలు మోడీ సర్కారుకు చక్కగా అచ్చివచ్చాయి.

తొలినుంచీ కక్ష

వాస్తవానికి కేంద్రపాలిత ప్రాంతంగావుండి పరిమితమైన అధికారాలు గల రాష్ట్రంగా మార్చబడిన ఢిల్లీలో దీర్ఘకాలం బీజేపీ హవావుండేది. దేశంలో కాంగ్రెస్ దెబ్బతినిపోయినా అక్కడ మాత్రం షీలాదీక్షిత్ మూడు సార్లు ఎన్నికై సంచలనం సృష్టించారు.బీజేపీని దూరంగా వుంచారు. అన్నా హజారే అవినీతి వ్యతిరేక ఉద్యమబృంద సభ్యుడుగా వుండి మార్పుకోసం ఆప్ స్థాపించిన కేజ్రీ ఈ నేపథ్యంలోనే రంగంలోకి వచ్చారు.తొలి ప్రయత్నంలోనే విభిన్న ప్రచారంతో ఎన్నికల్లో నెగ్గారు. అన్నాకు ఆయన రాజకీయాల్లోకి రావడం ఇష్టం లేదు.తన సూచనలను తోసిపుచ్చి ఆప్ ఏర్పడింది. తమాషా ఏమంటే కేంద్రంలో మోడీ, ఢిల్లీలో కేజ్రీ ఒకేసారి దేశం దృష్టికి వచ్చారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీని కాంగ్రెస్‌ను ఓడిస్తూనే ఆప్ నిలదొక్కుకుంది. మొహల్లా క్లినిక్‌లు, పాఠశాలల విషయంలోనూ, మహిళల ఉచిత ప్రయాణం వంటి వాటిలోనూ కొత్త ఒరవడి పెట్టింది. సమస్యలు లేవని కాదు గాని సమాంతర లక్షణాలు కనపరిచింది.ఈ కాలమంతటా అక్కడే ఉన్న కేంద్ర పెద్దలు సహకరించక పోగా అడుగడుగునా గండాలు సృష్టించారు. పోలీసు అధికారాలతో సహా కేంద్రం గుప్పిట్లో వున్నందున ప్రతిదానికి పేచీలు పెట్టారు. బిల్లులపై సంతకాలు చేయకుండా ఎల్‌జి జంగ్ వేధించారు. చివరకు ఈ విషయంలో తమ రాజ్యాంగ హక్కుల కోసం సుప్రీంకోర్టులోనూ పోరాడిన కేజ్రీ ప్రభుత్వం విజయం సాధించింది. అంతకుముందు కాలంలో ఢిల్లీ సర్కారంటే నామమాత్రపు అధికారాలనే భావన వుండేది.కేజ్రీవాల్ అలాగాక మిగిలిన రాష్ట్రాలతో పాటు ప్రాధాన్యత సాధించారు. గుజరాత్‌లో మంచి ఓటింగ్, పంజాబ్‌లో ప్రభుత్వ ఏర్పాటు తర్వాత జాతీయ పార్టీగా మారడం బీజేపీ భరించలేని పరిస్థితిని సృష్టించింది. ప్రతి కాగితాన్నీ తప్పుపడుతూ ప్రతి చర్యనూ అడ్డుకుంటూ ముఖ్యమంత్రి పిఎ పైన, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపైన కూడా దాడులు చేశారు. అసలు అధికార యంత్రాంగం మొత్తం ఎల్‌జి అదుపులోనే వుండాలని సుప్రీంకోర్టులో కేంద్రం వాదిస్తే న్యాయస్థానం తిరస్కరించింది. చివరకు ఈ లిక్కర్ స్కాం అనేదాన్ని పట్టుకున్నారు.ఇందులో ఇమిడివున్న మొత్తం ఏమంత పెద్దదేమీ కాదు గానీ రాజకీయ అస్త్రంగా అక్కరకు వచ్చింది. చివరకు కేజ్రీ అరెస్టు వరకూ తీసుకెళ్లారు.

ఇకనైనా ఎదిరిస్తారా?

గతంలో జయలలిత, లాలూయాదవ్, శిబుసొరేన్, మధుకోడా తదితరులు రకరకాల సందర్భాల్లో వివిధ కేసుల్లో జైలుకు వెళ్లిన మాట నిజమే గానీ వారు పదవులకు రాజీనామా చేసి లేదా కోల్పోయి వెళ్లారు. ఇక్కడ అధికార హోదాలోనే వెళ్లడం ఇదే తొలిసారి.ఒక విధంగా ఇది దేశంలో ప్రస్తుత పరిస్థితికి ప్రతిబింబమే. ప్రతిపక్ష నాయకులను ప్రభుత్వాలను వెంటాడి వేటాడుతున్న బీజేపీ కేంద్రం కక్షపూరితంగానే ఆయన్ను అరెస్టు చేసింది. ఇందుకు ముందు రోజే న్యూస్18 సమిట్‌లో మాట్లాడుతూ మోడీ కేంద్ర సంస్థలు చర్యలు తీసుకోలేదని అంతకుముందు అనేవారనీ, తన హయాంలో చర్య తీసుకుంటే గోలచేస్తున్నారని అపహాస్యం చేశారు. నిజానికి ఆయన హయాంలో అవినీతి పేరిట అరెస్టు చేసిన వారిలో 95శాతం ప్రతిపక్షానికి చెందినవారే. ఇదంతా వ్యూహాత్మకంగా చేస్తున్నదాడి అని వేరే చెప్పనవసరం లేదు. నిజానికి ఈ సమయంలోనే ఎన్నికల బాండ్లద్వారా బీజేపీకి రూ.పదివేల కోట్లకు పైన వచ్చినట్టు అధికారికంగా వెల్లడైంది, అయినా తమ ఎంపీల సంఖ్యతో పోలిస్తే తక్కువే వచ్చిందని హోంమంత్రి అమిత్ షా బాహాటంగా వ్యాఖ్యానించారు. సరిగ్గా ఏ సంస్థలపైన ఈడి, సిబిఐ, ఐటి దాడులు జరిగాయో వాటినుంచే వందల,వేల కోట్లు బీజేపీకి ముట్టాయని ఇప్పుడు లెక్కలతో సహా తేలింది. ప్రధానికి సన్నిహితుడైన గౌతం అదానీ నిర్వాకాలపై అంతర్జాతీయ నివేదిక వస్తే విచారణ చేయకుండా మరింత వెసులుబాటు కల్పించారు.అమిత్ షా తనయుడైన జైషాపై అరోపణలు వస్తే ప్రచురించిన మీడియాపై చర్య తీసుకున్నారు. ఇలా ఎన్ని సంస్థల నోరునొక్కారో లెక్కలేదు. ఎన్నికల సంఘం కూడా వారి కనుసన్నల్లో పనిచేసే పద్ధతి తీసుకొచ్చారు. సుప్రీంకోర్టు మాజీలకు పదవులిచ్చి,మరికొందరిని అదం గొట్టి న్యాయాన్ని తమకు అనుకూలంగా మల్చుకున్నారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను బేఖాతరు చేస్తూ కేంద్రీకృత పాలనకు బాట వేసుకుంటున్నారు. తమవైన మతతత్వ హిందుత్వ రాజకీయాలకు తోడు ఈ అప్రజాస్వామిక నిరంకుశ పోకడలు దేశానికి ముప్పుగా మారుతున్నాయి. బడా మీడియా వంతపాడుతున్నందున ఇందుకు సంబం ధించిన వివరాలు ప్రజలకు అందడం లేదు. అయినా అధికారం కోసం అనేక ప్రాంతీయ పాలక పార్టీలు వంతపాడుతున్న తీరుకు ఏపీ, తెలంగాణ రాజకీయాలే నిదర్శనం, టీడీపీ, జనసేన పూర్తిగా లొంగిపోగా వైసీపీ పరోక్షంగా వత్తాసునిస్తూనే వుంది. ఇదే కేసులో వైసీపి ఎంపీలకు సంబంధించినవారు, బీఆర్ఎస్ సన్నిహితులు అప్రూవర్లుగా లొంగిపోయి వారు చెప్పినట్టు వింటుంటే ఆ పార్టీలు మాత్రం వత్తాసునిస్తూనే వున్నాయి. 2024 ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత జరుగుతున్న ఇంత అఘాయిత్యాన్ని ఇండియా వేదిక ప్రతినిధులు ఎన్నికల సంఘం దృష్టికి తెచ్చారు కూడా. రాజకీయ సమాన అవకాశాలు లేకపోతే ప్రజాస్వామికంగా ఎన్నికలు జరిగే ప్రసక్తి వుండదు. వేలకోట్లు బాండ్ల సొమ్ము తీసుకున్న కేంద్రంలోని బీజేపీ కాంగ్రెస్ ఖాతాలు మాత్రం స్తంభింప చేయడం ఇలాంటి వైపరీత్యమే. కేజ్రీవాల్ అరెస్టు ఈ దిశలో మరో అప్రజాస్వామిక ఘట్టం, కేరళలోనూ ఇలాగే చేయబోయి భంగపడ్డారని గుర్తుపెట్టుకోవాలి. ఇప్పటికైనా అవకాశవాదం మాని ఈ నిరంకుశత్వాన్ని ప్రతిఘటించి తేనే దేశానికి రక్ష. వచ్చే ఎన్నికల్లో బీజేపీ కూటమికి దేశవ్యాపితంగా తిరుగులేని పాఠం చెప్పాలి. ■



నిజానికి ఈ సమయంలోనే ఎన్నికల బాండ్లద్వారా బీజేపీకి రూ.పదివేల కోట్లకు పైన వచ్చినట్టు అధికారికంగా వెల్లడైంది, అయినా తమ ఎంపీల సంఖ్యతో పోలిస్తే తక్కువే వచ్చిందని హోంమంత్రి అమిత్ షా బాహాటంగా వ్యాఖ్యానించారు.సరిగ్గా ఏ సంస్థలపైన ఈడి, సిబిఐ, ఐటి దాడులు జరిగాయో వాటినుంచే వందల,వేల కోట్లు బీజేపీకి ముట్టాయని ఇప్పుడు లెక్కలతో సహా తేలింది. ప్రధానికి సన్నిహితుడైన గౌతం అదానీ నిర్వాకాలపై అంతర్జాతీయ నివేదిక వస్తే విచారణ చేయకుండా మరింత వెసులుబాటు కల్పించారు.అమిత్ షా తనయుడైన జైషాపై అరోపణలు వస్తే ప్రచురించిన మీడియాపై చర్య తీసుకున్నారు. ఇలా ఎన్ని సంస్థల నోరునొక్కారో లెక్కలేదు. ఎన్నికల సంఘం కూడా వారి కనుసన్నల్లో పనిచేసే పద్ధతి తీసుకొచ్చారు. సుప్రీంకోర్టు మాజీలకు పదవులిచ్చి,మరికొందరిని అదరగొట్టి న్యాయాన్ని తమకు అనుకూలంగా మల్చుకున్నారు.

ఆయన రూటే సపరేటు

కాంగ్రెస్‌లో హన్మంతన్న రూటే సపరేట్. ఆయన ఏది మాట్లాడినా సంచలనమే. ఇటీవల అనారోగ్యం పాలై మంచం పట్టాడు. కోలుకుని తిరిగి గాంధీభవన్‌కు వచ్చారు. అక్కడి రావడంతో హడావుడి చేశారు. అందర్ని పలకరించారు. చాలా రోజులైంది ఆయన మాటలినక. ఆయనకు నచ్చకపోతే సొంత పార్టీ వారిని చూడరు. పక్క పార్టీ వారని కూడా చూడరు. చివరకు అధిష్టానం పెద్దలైనా సరే ఆయన పంచులు వేస్తారంతే. ప్రతిపక్షంలో ఉండి ఆ నాటి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కంటే ఆయనే ఎక్కువగా తిరిగారని ఆయనకు పేరుంది. ఆ తర్వాత అధ్యక్షుడిగా వచ్చిన రేవంత్‌రెడ్డిని కూడా వదిలి పెట్టలేదు. కానీ రేవంత్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీకి వచ్చిన ఊపుతో హన్మంతన్న కొంత వెనక్కి తగ్గారు. రేవంత్‌ను ఆకాశానికెత్తారు. అధికారం వచ్చిన తర్వాత కొన్నాళ్లకు ఆయన అనారోగ్యం పాలై...రాజకీయాలకు కొంత దూరంగా ఉన్నారు. కానీ ఇవాళ రేవంత్‌రెడ్డితో మాట్లాడుదామంటే తనకు సమయం ఇవ్వట్లేదని వాపోయారు. ఎందుకంటే పార్టీ కోసం కష్టపడి చేస్తున్నవారిని కాదని, కాంగ్రెస్ నేతలపై కేసులు పెట్టిన వారిని పార్టీలో చేర్చుకుని, వారికి రెడ్ కార్పెట్ వేయడమేంటని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతి కాదని గళాన్ని వినిపించారు. 'రేవంత్ ఇజ్జత్ తీసుకోకు' అన్నారు. దటీజ్ హన్మంతన్న.

\- గుడిగ రఘు

ఏం సెప్పిరి.. ఏం సెప్పిరి...

తనదాకా వస్తే గానీ తత్వం బోధపడదంటారు పెద్దలు. గత పదేండ్ల కాలంలో ఒకట్రెండు సందర్భాల్లో, ఒకటి అరా సీట్లలో తప్ప... ఓటమన్నదే ఎరుగని గులాబీ పార్టీకి ఇప్పుడు దెబ్బ మీద దెబ్బలు పడుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి తేరుకోకముందే పుండుమీద కారం చల్లినట్టు... లోక్‌సభ ఎలక్షన్ల వేళ సీనియర్లు, జూని యర్లు, సిట్టింగులు, మాజీలనే తేడాల్లేకుండా నేతలందరూ 'కారు' దిగుతున్నారు. నిన్న గాక మొన్న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ ముందు బీఆర్ఎస్ బాస్ పుట్టిన రోజు సందర్భంగా దళపతికి శుభాకాంక్షలు తెలుపుతూ నిలువెత్తు కటౌట్ పెట్టిన 'ఖైరతాబాద్ దానం...' ఇప్పుడు పార్టీకి పంగనామం పెట్టి హస్తం గూటికి చేరిపోయారు. పైగా పక్కలో బల్లెంలా సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. చేవెళ్ల సీటు నుంచి సిట్టింగైన గడ్డం రంజిత్‌రెడ్డే మరోసారి బీఆర్ఎస్ నుంచి పోటీచేస్తారంటూ కేసీఆర్ ప్రకటించినా ఫలితం లేకపోయింది.

అసలు మొత్తం 17 సీట్లలో తొలుత గులాబీ పార్టీ నుంచి ప్రకటించింది చేవెళ్లే. అయినా రంజిత్‌ను ఆపలేకపోయారు. 'ప్రస్తుత సమయంలో నేను పార్టీ మారక తప్పటం లేదంటూ' నిర్మొహమాటంగా చెప్పిన ఆయన... అదే చేవెళ్ల నుంచి ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబడ్డారు. అందరికంటే ముందే పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేశ్ నేతగాని...బీఆర్ఎస్‌కు బైబై చెప్పి, అధికార పార్టీ పంచన చేరారు. ఆ తర్వాత నాగర్‌కర్నూల్, జహీరాబాద్ ఎంపీలు రాములు, బీబీ పాటిల్ కమలం తీర్థం పుచ్చుకోగా, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్... మూడు రంగుల కండువా కప్పుకున్నారు. ఈ రకంగా నేతలందరూ 'నా వల్ల కాదు.. నేనిక్కడుండలేను...' అంటూ వీడ్కోలు పలుకుతున్న వేళ, గులాబీ దళపతి నైరాశ్యంలో అన్నారో, లేక వాస్తవాలను గ్రహించారో తెలియదు గానీ...'నేనెప్పుడూ ఎవర్నీ దుర్భాషలాడలేదు.. కావాలని ఎవర్నీ కించపరచలేదు..ఉద్యమ సమయంలో అనివార్యంగా కొన్ని మాటలు మాట్లాడాల్సి వచ్చిందంతే.... అంతే తప్ప ఏనాడైనా ఎవర్నైనా పల్లెత్తు మాట అన్నానా...?' అంటూ ఆవేదన వ్యక్తం చేయటం చూసి పాత్రికేయులు ముక్కున వేలేసుకున్నారు. నిన్న మొన్నటి వరకూ పత్రికలను, ప్రతిపక్షాలను రాయలేని భాషలో, మాట్లాడలేని రీతిలో తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టకుండా తిట్టింది ఇదే సారు కదా..? ఆ తిట్లను నేర్చుకుంటే పిల్లలు ఎక్కడ చెడిపోతారే మోననే భయంతో మనమే కదా టీవీలు కట్టేసింది...? ఆయన వాడిన భాష, చేసిన వెటకారాలకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో నెటిజన్లు అనేక సెటైర్లు విసిరారు కదా..? మరి ఇవన్నీ మరిచి...'నేను ఎవర్నీ ఏమీ అనలేదు...' అంటూ సారు సాఫ్ట్ కార్నర్‌లో మాట్లాడుతుంటే... 'ఆహా... ఏం సెప్తిరి, ఏం సెప్తిరి, మీరెప్పుడూ ఇలాగే చెప్తారా...?' అంటూ ఇప్పుడు మళ్లీ సెటైర్ల మీద సెటైర్లు పడుతున్నాయి...

\- బి.వి.యన్.పద్మరాజు

గ్యారెంటీ...వారెంటీ

సురుకు


జంధ్యాల రఘుబాబు

అనగనగా ఒక దేశం, అందులో ఎన్నికల నగారా మోగింది. ఇక చూడండి అందరూ బిజీ బిజీ ఐపోయారు. ఎవరు చూసినా ఇది నా గ్యారెంటీ, అది నా గ్యారెంటీ అంటున్నారు. ఆశపెడుతున్నారు, ఆశపడుతున్నారు. గ్యారెంటీల మీద గ్యారెంటీలు ప్రజల మీద పడిపోయి వాళ్ళు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అసలు గ్యారెంటీ స్పెల్లింగు రానోళ్ళు కూడా గ్యారెంటీలిచ్చేస్తున్నారు ఇంతకూ వీళ్ళను ఎంతవరకు నమ్మాలి, వీళ్ళు ఎంత గ్యారెంటీ అని సామాన్యులు తమ ఆలోచనలతో గ్యారెంటీ లేని బతుకే అసలైన గ్యారెంటీ అనుకుంటున్నారు. ఇన్నేండ్లు పోయినా ఈ గ్యారెంటీ అనే పదాన్ని అలాగే మాట్లాడుతున్నాం కాని తెలుగులో సరైన పదాన్ని కనిపెట్టలేకపోయామా అన్న బాధ కలుగు తుంది. కానీ హామీ, పూచి అన్న పదాలున్నాయి. విషయానికొస్తే ఎవరూ ఇలా ఇది నా హామీ అనమని, ఇది నా పూచి అన మని ఎడ్వైజ్ చేసినట్టు లేరు, సారీ సలహా ఇచ్చినట్టు లేరు. అందుకే ఇంగ్లీషునే ఆశ్రయించారు నాయకులు. కష్టాలు మనుషులకు కాక మాన్లకొస్తాయా చెప్పండి. అందుకే అందరూ నిద్రలు, తిండి మానేసి అనడానికి వీలు లేదు కాని వాటిని ఎలాగో ఒక లాగ కానిస్తూ తిరుగుతా ఉన్నారు. తమ మిత్రులకు ఎప్పటికప్పుడు తిండి పెట్టబట్టే ఈ బట్ట కడుతున్నారు, ఆ తిండి తినగలుగుతున్నారని గిట్టని వాళ్ళు చెబుతుంటారు. అలా అనేవాళ్ళు ఎప్పుడూ ఉంటారు. వాళ్లను పట్టించుకునే పనేలేదని తేల్చేశారు కూడా. ప్రజలూ బిజీనే అందుకే ఎవరు ఏమి చెబుతున్నారు, ఎవరు నిజాలు చెబుతున్నారని గమనించడం లేదేమో అనిపిస్తుంది. కాని వాళ్ళు గమనిస్తుంటారు, సమయమొచ్చినప్పుడు తీర్పునిస్తారు.


కొన్ని కంపెనీలు ఇది మా గ్యారెంటీ అంటారు. ఇంకొందరు మిక్సీ కొంటే మోటారుకు ఐదేళ్ళ వారెంటీ ఇస్తాం, ఇంకో భాగానికి ఇన్నేండ్లు వారెంటీ ఇస్తామని ప్రకటనల్లో, లేదా మనకిచ్చిన వారెంటీ కార్డుల్లో చూస్తాం.ఈ వారెంటీ, గ్యారెంటీ పదాలు రెండింటిలో ఏది నిజమైనది అని ప్రజలు అయోమయ స్థితిలోకి పోతున్నారు. ఒకోదానికి ఒకో అర్థం ఉందని తెలిసి గూగుల్లో, నిఘంటువుల్లో చూసే వాళ్లు కొందరు. ఇలా మొత్తం మీద ఏ వారెంటీ లేక, ఏ గ్యారెంటీ లేకుండా జీవితాలు తయారవుతాయి, కాస్త ఓపిక పట్టి ఎన్నికలైపోనిస్తే మీకే తెలుస్తుందని బుద్ధి జీవులు అనుకుంటున్నారు. అసలు ఈ తెలివి, బుద్ధికి కూడా గ్యారెంటీ కరువువైపోయింది, ఎలాగంటారా ఏ.ఐ అంటే కృత్రిమ తెలివిని పెంచి పోషిస్తున్నారు, దాన్ని ఈ ఎన్నికల్లో బాగా వాడుకుంటారు కూడా.

ఉద్యోగులు తమ జీతాలు ఎప్పుడు పెరుగుతాయన్న హామీ లేక పెరిగే ధరల్ని, పెరిగే పన్నులను, ఎన్నికలప్పుడు మాత్రమే ధర తగ్గే అంటే తగ్గించే పెట్రోలు, గ్యాసులను చూసి ప్రజాస్వామ్యమే ఓ పెద్ద గ్యాస్ అంటూ, అనుకుంటూ ఉన్నారు. ఆదాయ పన్ను మాత్రం టంచనుగా కట్టాలి, కట్టేదేముంది దాన్ని పట్టుకునే ఇస్తారు జీతం. అలా నూటికి ఎనభయ్యో, డెబ్బయ్యో చేతికొస్తే కొనే ప్రతి వస్తువు మీద జీఎస్టీ పడి అందులో మరో పెద్దెనిమిది లేదంటే ఇరవై ఎనిమిది రూపాయలు కట్టాలి. అప్పుడు ఆదాయం సగానికి సగం పడిపోతుంది. అసలు ప్రయివేటువారిని అన్ని రంగాల్లోకి ఆహ్వానించినప్పటి నుండి ప్రభుత్వ ఉద్యోగాలకే హామీ లేకుండా పోయేదే. అయితే ఉద్యోగ సంఘాలు, జాతీయ ట్రేడ్ యూనియన్లు, వామపక్షాలు గట్టిగా తమ నిరసనను తెలుపుతున్నందుకు ప్రభుత్వాలు అటు ఇటుగా, ముందుకు వెనక్కు అడుగులేస్తున్నాయి. తమకు సహకరించేవారెవరో ఇప్పుడు ఉద్యోగులకు తెలిసిపోయింది.

ఇక ప్రయివేటు ఉద్యోగాలు గాలిలో దీపాలు. ఏ సంస్థ ఎప్పటిదాకా ఉంటుందో, ఇంకో దాంట్లోకి కలిసిపోతుందో, ఉద్యోగుల్ని ఎప్పుడు పొమ్మంటారో తెలియని పరిస్థితి. గ్యారెంటీ లేదు. ఓ ఇరవై ఏండ్ల ముందర ఒక ప్రయివేటు కంపెనీ బీమా ఏజెంటు వచ్చి మా దగ్గర మంచి పాలసీలున్నాయి తీసుకోండి, సంవత్సరానికొకసారి ప్రీమియం కడితే చాలని చెప్పాడు. ఒకే ప్రశ్న వేశాను "దీని రెన్యూవలుకి అంటే తరువాతి సంవత్సరం ప్రీమియం తీసుకోవడానికి నీవే వస్తావా, లేక ఇంకో కంపీనికి పోతావా" అంటే సమాధానం లేదు. హామీ లేదు, పూచి లేదు, గ్యారెంటీ లేదు. సరిగ్గా ఈ ఎన్నికల సమయాన ఈరోజు ఒక పార్టీ వెంట వచ్చిన నాయకులే మరుసటి రోజు ఇంకో ఏ పార్టీ కండువా కప్పుకొని వస్తారో తెలియని రోజులు. వాళ్లకు పార్టీలో ఉంచుతారో లేదో ఎలాంటి పూచి లేదు, పార్టీలకూ అంతే ఎవరెప్పుడు వస్తారో, పోతారో తెలియక తెగ ఇదైపోతారు.

ఈ గ్యారెంటీలు, వారెంటీలు, హామీలు, పూచీలు లేని జీవితాల మధ్య మొన్న టీవీ ఛానల్సు తిప్పుతుంటే ఒక పాత సినిమా వచ్చింది. దాంట్లో నువ్వు అన్యాయం చేశావంటే లేదు సగమే చేశానంటాడు ఓ విలన్. అంతే తన పని ఇంకా పూర్తి కాలేదని, చేయవలసింది ఇంకా ఉందని ఇంతలో పట్టేశారని దానర్థం. అందుకే కొందరు తాము ప్రజలకింకా చేయవలసింది మిగిలిందని, ఇంకా చాలా చేయాలన్న మాటలు వింటుంటే భయమేస్తోంది. ఇంతవరకు చేసింది చాలదా ఇంకా ఇంకా చేయడమంటే ఏమిటి మంచా లేక ...? అన్నది ప్రజల అనుమానం. ఎవరైనా గ్యారెంటీ ఇస్తారా మరి?

సెల్: 9849753298





పంటకు మద్దతు ధర ఇవ్వాలి

- వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి
- రుణమాఫీ తేదీని ప్రభుత్వం ప్రకటించాలి : తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

రైతు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలని, వేసవిలో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని కోరారు. మార్కెట్లో రైతు పంట అమ్మిన రోజే చెక్కు రూపేనా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం జాతీయ వ్యవసాయ మార్కెట్‌ను ఆయన సందర్శించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్లో రైతులకు జరుగుతున్న దోపిడీ, దౌర్జన్యాలను పరిశీలించేందుకు వచ్చామన్నారు. మార్కెట్లో అమ్మకాలు, కొనుగోళ్లు, రైతుల ఇబ్బందులను పరిశీలించామన్నారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు రైతులు దోపిడీకి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ విస్మరించిందని విమర్శించారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తీసుకొచ్చి రైతులను నానా ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రుణమాఫీని ఎప్పుడు చేస్తారనే తేదీని ప్రకటించాలని కోరారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20 వేలిచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న మార్కెట్లలో కేసముద్రం మార్కెట్ ఒకటిగా పేరుగాంచిందని, కానీ ఇక్కడ రైతులు అనేక రకాలుగా దోపిడీకి గురవుతున్నారని తెలిపారు. అంతేకా మార్కెట్‌కు పత్తి తీసుకొచ్చిన రైతులు నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మంత్రి దృష్టి సారించి మార్కెట్‌లో దోపిడీని అరికట్టాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో సాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని, నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గునగంటి రాజన్న, జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న, ఉపాధ్యక్షులు బొబ్బల యాకుబ్ రెడ్డి, సహాయ కార్యదర్శి గుడిపాటి రాజారావు, వెంకట్ రెడ్డి, పాపారావు, రమేష్, సోమిరెడ్డి, జలంధర్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



మోడీ జేబు సంస్థగా ఈడీ

- ఏటీఎం కార్డుగా కార్పొరేట్ కంపెనీలు
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

దేశ ప్రధాని మోడీకి జేబు సంస్థగా ఈడీ.. ఏటీఎం కార్డుగా కార్పొరేట్ కంపెనీలు మారాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. సూర్యాపేటలోని మల్లు వెంకట నర్సింహారెడ్డి భవన్‌లో శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి భయంతోనే ప్రధాని మోడీ.. తమ చేతుల్లో ఉన్న నిఘా సంస్థలను ఉసిగొలిపి ప్రతిపక్షాలపై దాడులు, తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి అని చూడకుండా కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని తెలిపారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలపై కక్షగట్టి, గవర్నర్ల ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలకు అడ్డుపడుతూ పాలనను ఆటంకపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాద చర్యలను వ్యతిరేకించిన రచయితలపై, ప్రజాస్వామికవాదులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అక్రమ కేసులు పెట్టి హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియా కూటమిని బలహీనపరచాలనే ఉద్దేశంలో భాగంగా రకరకాల ఎత్తులు జిత్తులు వేస్తున్నారన్నారు. సీఏఏ తీసుకొచ్చి ప్రజల మధ్య ఐక్యత లేకుండా మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. దేశంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చేస్తామని ఆ పార్టీ నాయకులు ప్రకటనలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని మారుస్తానని ప్రకటించిన బీజేపీని రానున్న ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. భువనగిరి ఎంపీ స్థానం నుంచి సీపీఐ(ఎం) పోటీ చేస్తుందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా తీవ్ర కరువు పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టి ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టి పల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి ఉన్నారు.


కార్యాలయం ముందు గ్రామస్తుల నిరసన

ఫారెస్టు అధికారులు కొట్టారంటూ గ్రామస్తుల నిరసన

- దాడికి వచ్చారని అటవీ శాఖ సిబ్బంది ఫిర్యాదు

నవతెలంగాణ-బెజ్జూరు

ఫారెస్టు అధికారులు కొట్టారంటూ ఆదిలాబాద్ జిల్లా బెజ్జూరు మండలంలోని ఏటిగూడ గ్రామస్తులు ఎఫ్‌ఆర్‌ఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అకారణంగా ఎఫ్‌ఆర్‌ఓ దయాకర్ తనపై దాడి చేశారని ఏటిగూడ గ్రామానికి చెందిన లస్మయ్య ఆరోపించారు. ఇదిలా ఉంటే కార్యాలయంపై గ్రామస్తులు దాడికి వచ్చారని, విధులకు ఆటంకం కలిగించారని ఎఫ్‌ఆర్‌ఓ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు లస్మయ్యకు మద్దతుగా నిలిచి నిరసనలో పాల్గొన్నారు. ఎలాంటి తప్పు లేకున్నా తనను అటవీ శాఖ అధికారులు కొట్టారని లస్మయ్య ఆరోపించారు. ఈ క్రమంలో గ్రామస్తులు అటవీ శాఖ అధికారులను నిలదీశారు. లస్మయ్యను తాము కొట్టలేదని, అటవీ ప్రాంతంలో ఉన్న పందిరిని తొలగించాలని చెప్పామని ఎఫ్‌ఆర్‌ఓ దయాకర్ తెలిపారు. కానీ, తమకు న్యాయం చేసే వరకు కార్యాలయం నుంచి వెళ్లేదిలేదని గ్రామస్తులు అక్కడే కూర్చున్నారు. అనంతరం తాము ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు కార్యాలయం నుంచి వెళ్లిపోయారు. బెజ్జూరు పోలీస్‌స్టేషన్‌లో పరస్పరం ఫిర్యాదు చేశారు. తమను కొట్టి ఎఫ్‌ఆర్‌ఓ దూషించారని బాధితుడు ఫిర్యాదు చేయగా, విధులకు ఆటంకం కలిగించడంతోపాటు కార్యాలయంపై దాడికి పాల్పడినట్టు ఎఫ్‌ఆర్‌ఓ దయాకర్ గ్రామస్తులపై ఫిర్యాదు చేశారు.

వ్యాపారాలు కుంటుపడకుండా చర్యలుండాలి

- జీఎస్టీ అధికారులు విచక్షణ పాటించాలి : సుప్రీంకోర్టు న్యాయమూర్తి భుయాన్
- సున్నితంగా పన్ను వసూళ్లు చేయాలి : టీఎస్ హైకోర్టు సీజే అలోక్ ఆరాధే



హైదరాబాద్ : వ్యాపారాలు కుంటుపడని విధంగా జీఎస్టీ అధికారులు తమ అధికారాలను ఉపయోగించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఉజ్జల్ భుయాన్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఎఫ్‌టీసీసీఐ కార్యాలయంలో జాతీయ పన్ను సదస్సును నిర్వహించారు. తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్, ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ) మద్దతుతో 49 ఏండ్ల ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టీషనర్స్ (ఏఐఎఫ్‌టీపీ) సౌత్ జోన్ దీన్ని నిర్వహించింది. దీనికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి న్యాయమూర్తి ఉజ్జల్ భుయాన్, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే పాల్గొని మాట్లాడారు. ఎనిమిదేండ్ల విరామం తర్వాత హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ సదస్సుకు దేశ వ్యాప్తంగా 400 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

న్యాయమూర్తి ఉజ్జల్ భుయాన్ ప్రారంభోపన్యాసం చేశారు. తన వ్యక్తిగత అనుభవాలను, సెక్షన్ 69 కింద జీఎస్టీ అరెస్ట్ నిబంధనలు, జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 83 కింద ఆస్తుల అటాచ్‌మెంట్ నిబంధనలపై పలు మైలురాయి తీర్పులను ఆయన పంచుకున్నారు. దేశంలోని ఏ కోర్టు కూడా అరెస్టయిన వారికి బెయిల్ ఇవ్వనప్పటికీ, ఒక వ్యక్తిని అరెస్టు చేసే అధికారం ఉన్న అధికారులు ఆ వ్యక్తిని అరెస్టు చేయడానికి ముందు కారణాన్ని కూడా నమోదు చేయాలనే సూత్రం ఆధారంగా మేము బెయిల్ మంజూరు చేశామన్నారు. జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 69, 83తో పోల్చితే మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 (పీఎంఎల్‌ఏ) నిబంధనను ఆయన గుర్తు చేశారు. అధికారులకు ఇచ్చిన ఈ కఠినమైన చట్ట నిబంధనలు వ్యాపారంపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. వ్యాపారం కుంటుపడకుండా అధికారాన్ని విచక్షణతో వినియోగించుకోవాలని భుయాన్ పేర్కొన్నారు.

న్యాయమూర్తి అలోక్ ఆరాధే మాట్లాడుతూ.. "పన్ను అనేది పౌర సమాజానికి కీలకమైన స్తంభమని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని నడపడానికి ప్రభుత్వం పన్నులు విధిస్తుంది. ఇది సమాజం యొక్క సామాజిక, ఆర్థిక వృద్ధిని నెరవేరుస్తుంది. పన్ను అనేది విస్తారమైన అంశం. ఇది సంక్లిష్టమైనది. వేగంగా మారుతున్నది. చాణక్యుడు చెప్పిన విధంగా పువ్వుల నుంచి తేనెటీగలు తేనెను సేకరిస్తున్నట్లుగా, సున్నితంగా, నొప్పిని కలిగించకుండా పౌరుల నుంచి పన్నులు తప్పనిసరిగా వసూలు చేయాలని అన్నారు. అధికారులు సామూహిక వివేకాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఎఫ్‌టీసీసీఐ ప్రెసిడెంట్ మీలా జయదేవ్ మాట్లాడుతూ.. మారుతున్న చట్టాల్లోని పరిణామాలతో పన్నుల గురించిన చట్టాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడమే ఈ సదస్సు అని అన్నారు. అనేక రాష్ట్రాల్లో మాదిరిగా తెలంగాణలో జీఎస్టీ టర్నోవర్ పరిమితిని రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షలకు పెంచాలని ఎఫ్‌టీసీసీఐ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో కాన్ఫరెన్స్ కమిటీ చైర్మెన్ నాగేష్ రంగి, ఏఐఎఫ్‌టీపీ నేషనల్ ప్రెసిడెంట్ నారాయణ్ పి జైన్, తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె నర్సింగరావు, ఏఐఎఫ్‌టీపీ సౌత్ జోన్ చైర్మెన్ రామరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమమే లక్ష్యంగా కృషి

- వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య
- మనుస్మృతి వికలాంగుల పాలిట శాపం : ఎన్‌పీఆర్‌డీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరన్
- మహిళా వికలాంగుల రాష్ట్ర సదస్సులో వక్తలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వికలాంగుల, ముఖ్యంగా మహిళా వికలాంగుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య వర్మ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, ఎల్‌ఐసీ సౌజన్యంతో 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా వికలాంగుల సంక్షేమం, సాధికారత' అనే అంశంపై మహిళా వికలాంగుల రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య వర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. పదేండ్ల కాలంలో వికలాంగులకు తీవ్ర అన్యాయం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం తరుపున వారిని ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వారి అభివృద్ధి కోసం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు తీసుకుంటామన్నారు. మహిళా వికలాంగుల సాధికారత గురించి పోరాటాలు నిర్వహించాలన్నారు. ఎందరో మహిళా వికలాంగులు అత్యున్నత స్థానాల్లో ఉన్నారనీ, వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఎన్‌పీఆర్‌డీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరన్ మాట్లాడుతూ ఎన్‌పీఆర్‌డీ హక్కుల కోసం పోరాడే సంఘమని చెప్పారు. దేశం కోసం భగత్‌సింగ్ తన ప్రాణాలు అర్పించారన్నారు. పేదరికం, అసమానతలు, వివక్ష లేని సమాజం కోసం ఉరికంభమెక్కారని చెప్పారు. కానీ..నేటి బీజేపీ ప్రభుత్వం కుల, మత, ప్రాంత, జెండర్ సమస్యలను పెంచి పోషిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత వికలాంగులను గాలికొదిలేశారని విమర్శించారు. వారు వికలాంగులు కాదు.. దివ్యాంగులని పేరు మార్చి, వికలాంగుల చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మనుస్మృతి విధానాలను అమలు చేయాలనుకుంటున్న కేంద్ర ప్రభుత్వం.. వికలాంగులను చదువుకు, పెండ్లికి అందరితో కలిసి ఉండే హక్కు లేకుండా, ప్రజలతో కలిసి భోజనం చేయకూడదని నిర్దేశించాలనుకుంటుందా? అని ప్రశ్నించారు. మహిళా వికలాంగులపై లైంగిక వేధింపులు అరికట్టేందుకు ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న వికలాంగుల చట్టాలను మార్చాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్నదన్నారు. బడ్జెట్‌లో తగిన విధంగా నిధులు కేటాయించటం లేదనీ, కేటాయించిన నిధులను కూడా ఖర్చు చేయటం లేదని విమర్శించారు. వికలాంగుల సంక్షేమం ప్రభుత్వాల బాధ్యతనే విషయాన్ని మర్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించకుంటే వికలాంగులు మరిన్ని సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. తమ హక్కుల సాధన కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఐద్వా జాతీయ నాయకురాలు ఎస్ పుణ్యవతి మాట్లాడుతూ పౌష్టికాహార లోపమే అంగవైకల్యానికి కారణమన్నారు. పాలకుల విధానాలే అందుకు కారణమని చెప్పారు. గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది కాదా? అని ప్రశ్నించారు. పేదరికం ఉన్న ప్రాంతాల్లోనే వికలాంగులు ఎక్కువగా ఉంటున్నారని చెప్పారు. మహిళా వికలాంగులకు తగిన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ముద్రించిన వికలాంగుల వాయిస్ మాస పత్రిక ప్రత్యేక సంచికను విడుదల చేశారు.

సదస్సులో ఇక్రిసాట్ సీనియర్ శాస్త్ర వేత్త పి జెనిలా, ఎల్‌ఐసీ విభాగం నుంచి వి సుబ్రహ్మణ్యం, ఐద్వా సీనియర్ నాయకురాలు టి జ్యోతి, రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, టీపీఎస్‌ఎల్‌పీఏ రాష్ట్ర కమిటీ సభ్యులు నేహా జైన్, ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య, మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ సాయమ్మ రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర నాయకులు వరమ్మ, రాజు, స్వామి ఉపేందర్, దశరథ్, అరిఫా, కాషప్ప, యశోద, రాధమ్మ లలిత, లింగన్న, సావిత్రి, నజీయా, సత్యనారాయణ, జయలక్ష్మి, షాయిన్ బేగం, శశికల, ప్రకాష్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ బ్రిడ్జి వ్యయం పెరుగుదలపై విచారణ జరిపించండి

- రాంనగర్-బాగ్‌లింగంపల్లి ఫ్లైఓవర్ అనవసరం
- ప్రతిపాదన రద్దు చేయండి : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సీపీఐ(ఎం) వినతి

నవతెలంగాణ-సిటీబ్యూరో



నాయిని నరసింహారెడ్డి స్టీల్ బ్రిడ్జి అంచనా వ్యయం భారీగా పెరగడంపై విచారణ జరిపించాలని, రాంనగర్-బాగ్‌లింగంపల్లి ఫ్లైఓవర్ ప్రతిపాదనను రద్దు చేయాలని సీపీఐ(ఎం) హైదరాబాద్ నగర కార్యదర్శి శ్రీనివాస్ సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ విషయమై శనివారం ముఖ్యమంత్రికి మెయిల్ పంపించారు. ఇందిరాపార్క్ నుంచి వీఎస్‌టీ మెయిన్ రోడ్డు మీదుగా (4లేన్), రాంనగర్ నుంచి బాగ్‌లింగంపల్లి వరకు (3లేన్) నిర్మించాల్సిన నాయిని నర్సింహారెడ్డి స్టీల్ బ్రిడ్జి అంచనా వ్యయం రూ.426 కోట్ల నుంచి రూ.565 కోట్లకు పెంచుతూ గతేడాది ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయగా.. ఇటీవల జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ ఆమోదం తెలుపుతూ తీర్మానం చేసిందని తెలిపారు. అయితే, స్టీల్ బ్రిడ్జి అంచనా వ్యయం రూ.139 కోట్లు పెరగడం అనేక అనుమానాలు కలిగిస్తున్నదన్నారు. ఒప్పందం ప్రకారం ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు 2020 అక్టోబర్‌లో ప్రారంభమై 2022 అక్టోబర్ నాటికి అంటే 24 నెలల్లో పూర్తి కావాల్సి ఉండగా.. 2023 ఆగస్టులో 34 నెలలకు ఇందిరాపార్క్ వీఎస్‌టీ మెయిన్ బ్రిడ్జి నిర్మాణం మాత్రమే పూర్తయిందని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణ పనులు ఆలస్యం కావడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. స్థానిక వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. బ్రిడ్జి నిర్మాణ పనులు ఆలస్యం కావడానికి కాంట్రాక్ట్ ఏజెన్సీ ఎంవీఆర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్ సంస్థే కారణం తప్ప ప్రభుత్వం కాదని, రేట్లు పెరగడం కారణంగా అంచనా వ్యయం పెరిగిందని చెప్పడం, భారీగా అంచనా పెంచడం 'క్విడ్ ప్రోకో' జరిగిందనే అనుమానాలు కలుగుతున్నాయని వివరించారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని కోరారు. రామ్‌నగర్ నుంచి బాగ్‌లింగంపల్లి వరకు ఫ్లై ఓవర్ అవసరం లేదని.. స్థానికంగా 60కి పైగా ఇండ్లు, కొన్ని పరిశ్రమల ఆస్తులు కోల్పోవాల్సి వస్తుందని బాధితులు ఆందోళన చేయడంతో ఈ రెండో ఫ్లైఓవర్ పనులను నిలిపివేస్తూ 2021లో ప్రభుత్వం జీవో 218 జారీ చేసిందని తెలిపారు. అయితే ఈ జీవో జారీ చేసిన నాలుగు నెలలకే గత నిర్ణయానికి భిన్నంగా ఫ్లైఓవర్ పనులు వెంటనే చేపట్టాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి మెమో జారీ చేశారన్నారు. రాంనగర్-బాగ్‌లింగంపల్లి మధ్య ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేకపోగా రూ.100 కోట్ల ప్రజాధనం వృథా కావడంతోపాటు అనేకమంది మధ్యతరగతి ప్రజలు ఇండ్లను కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ రెండో ఫ్లైఓవర్ నిర్మాణం అనవసరం అని, ఈ ప్రతిపాదనలను తక్షణమే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

తక్షణమే కాల్పులు విరమించాలి

ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శి గుటెరస్ పిలుపు

- గాజా సరిహద్దుల్లో పర్యటన



గాజా : గాజాతో ఈజిప్ట్‌కు గల సరిహద్దుల్లో ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ శనివారం పర్యటించారు. గత ఐదు మాసాలకు పైగా యుద్ధంతో అతలాకుతలమవుతున్న గాజా ప్రజలకు ఉపశమనం కలిగించేలా కాల్పుల విరమణ తక్షణమే జరగాలని ఆయన పిలుపిచ్చారు. దక్షిణ గాజా నగరమైన రఫాలో సైనిక ఆపరేషన్ చేపడతామంటూ ఇజ్రాయిల్ బెదిరిస్తున్న నేపథ్యంలో గుటెరస్ పర్యటన జరుగుతోంది. ఇటువంటి దాడులు వద్దంటూ అంతర్జాతీయంగా విజ్ఞప్తులు వస్తున్నప్పటికీ ఇజ్రాయిల్ వాటిని బేఖాతరు చేస్తోంది. గాజాలోని 23 లక్షల మంది ప్రజల్లో మెజారిటీ భాగం రాఫా చుట్టుపక్కలనే ఆశ్రయం పొందుతున్నారు. ఉత్తర గాజాలో అక్కడి ప్రజల ఆకలి కేకలతో పరిస్థితులు మరింత దయనీయంగా వున్నాయి. ఈజిప్ట్‌లోని ఉత్తర సినాయ్ ప్రాంతంలో అల్ అరిష్ వద్దకు గుటెరస్ శనివారం చేరుకున్నారు. ఈ ప్రాంతంలోనే అంతర్జాతీయ సాయం పెద్ద మొత్తంలో పేరుకపోయి వుంది. ప్రాంతీయ గవర్నర్ మహ్మద్ సుషా యుఎస్ చీఫ్‌కు స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ, గాజా ప్రజలకు సాయమందించడానికి ఉత్తర సినాయ్‌లో దాదాపు 7వేల ట్రక్కులు వేచి చూస్తున్నాయని చెప్పారు. కానీ ఇజ్రాయిల్ డిమాండ్ చేస్తున్న విధంగా సోదాలు, తనిఖీలతో సాయం అందాల్సిన వారికి అందకుండా నిలిచిపోయిందని అన్నారు. ఈ మేరకు సుషా కార్యాలయం ఒక ప్రకటన జారీ చేసింది. గాజా నుండి పారిపోయిన పాలస్తీనియన్లు చికిత్స పొందుతున్న అల్ అరిష్ ఆస్పత్రిని కూడా గుటెరస్ సందర్శించనున్నారు. రంజాన్ మాసంలో కాల్పుల విరమణ ఒప్పందం కుదురుతుందని అందరూ ఆశించినా అది జరగలేదు. దాంతో గాజాలో మానవతా పరిస్థితులు దారుణంగా తయారయ్యాయి. ఈ నేపథ్యంలోనే అమెరికా, కతార్ సహా పలు దేశాలు విమానాల ద్వారా ఆహారాన్ని జారవిడుస్తున్నాయి.

ఈబీల వాటా ఎక్కువ... ఎన్నికల్లో ప్రదర్శన తక్కువ...



- ఎన్నికైన ప్రజాప్రతినిధుల కంటే ఎలక్టోరల్ బాండ్ల సంఖ్యనే ఎక్కువ
- బీజేపీ బాండ్ల వాటా 50 శాతం.. ప్రజాప్రతినిధుల సంఖ్య 46 శాతం
- పలు ప్రాంతీయ పార్టీలో ఈ వ్యత్యాసం అధికం
- లెఫ్ట్‌కు ఈబీల ద్వారా వచ్చిన మొత్తం శూన్యం

న్యూఢిల్లీ : ఎలక్టోరల్ బాండ్ల(ఈబీ) ద్వారా దేశంలోని పలు పార్టీలు విరాళాలను స్వీకరించాయి. ఇందులో బీజేపీ అత్యధికంగా నిధులను అందుకున్నది. ఆ తర్వాతి స్థానంలో పశ్చిమ బెంగాల్‌లోని అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), కాంగ్రెస్‌లు ఉన్నాయి. అయితే, ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. పలు రాజకీయ పార్టీలకు లోక్‌సభ, ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధుల సంఖ్య కంటే ఈబీల వాటానే ఎక్కువగా ఉన్నది.

దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన లోక్‌సభ ఎంపీల (ఎమ్మెల్యేల సంఖ్యను ఎంపీ సమానస్థాయికి మార్చిన తర్వాత) సంఖ్య 1081గా ఉన్నది. అలాగే, వివిధ మార్గాల ద్వారా ఆయా రాజకీయ పార్టీలకు 16,478.60 ఈబీలు అందాయి.

ఈ లెక్కన అత్యధికం సంఖ్యలో ఎలక్టోరల్ బాండ్ల ద్వారా అధిక మొత్తంలో విరాళాలను అందుకున్న జాతీయ పార్టీ బీజేపీకి 500 మంది ఎంపీలు ఉన్నట్టు లెక్క. ఈ విధంగా చూస్తే కాషాయపార్టీకి ఎన్నికైన ప్రజాప్రతినిధుల సంఖ్య 46.2 శాతంగా ఉన్నది. అయితే, ఆ పార్టీకి వచ్చిన ఎలక్టోరల్ బాండ్ల వాట మాత్రం దీని కంటే ఎక్కువగానే ఉన్నది. ఆ పార్టీ స్వీకరించిన ఈబీల సంఖ్య అత్యధికంగా 8,250.7గా ఉన్నది. దీని వాటా 50.1 శాతం. అంటే, ఈ లెక్కన కాషాయపార్టీ ఎలక్టోరల్ బాండ్ల ద్వారా తనకు అందిన విరాళాల కంటే తక్కువ ప్రదర్శననే చూపిందని అర్థమవుతున్నది.

మరొక జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌కు అందిన మొత్తం ఈబీలు 1951.7గా ఉన్నాయి. అంటే బాండ్ల వాటా 11.8 శాతం. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధుల సంఖ్య 137గా(12.7 శాతంగా) ఉన్నది. ఆ పార్టీకి వచ్చిన బాండ్ల వాటా కంటే ఎన్నికైన ప్రజాప్రతినిధుల సంఖ్య వాటా కాస్త ఎక్కువగానే ఉన్నది. దీనిని బట్టి చూస్తే ఎన్నికల్లో ఆ పార్టీ ప్రదర్శన మెరుగ్గానే కనిపిస్తున్నది.

ఏ పార్టీకి ఎంత?

పార్టీ	లోక్‌సభ ఎంపీలు, దానికి సమానస్థాయి ఎమ్మెల్యేల సంఖ్య	మొత్తం బాండ్లు	చట్టసభ్యులవాట	ఈబీల వాటా
బీజేపీ	500	8250.7	46.2	50.1
కాంగ్రెస్	137	1951.7	12.7	11.8
టీఎంసీ	53	1716.8	4.9	10.4
బీఆర్ఎస్	9	1408.2	0.8	8.5
వైసీపీ	44	499.5	4	3
టీడీపీ	6	320.7	0.6	1.9
లెఫ్ట్	22	0	2	0
బీజేడీ	28	1019.5	2.6	6.2
జనసేన	0	21	0	0.1

ప్రాంతీయ పార్టీలో అధిక వ్యత్యాసం

అయితే, ఈ వ్యత్యాసం మాత్రం.. అత్యధిక సంఖ్యలో విరాళాలు అందుకున్న ప్రాంతీయ పార్టీలు బీఆర్ఎస్, టీఎంసీ, బీజేడీల విషయంలో అధికంగానే ఉన్నది. బీఆర్ఎస్‌కు 0.8 శాతం చట్టసభసభ్యులుండగా.. 8.5 శాతం ఎలక్టోరల్ బాండ్లు అందాయి. టీఎంసీకి 10.4 శాతం బాండ్లు.. 4.9 శాతం మంది ప్రజా ప్రతినిధులున్నారు. బీజేడీకి 6.2 శాతం ఈబీలు, 2.6 శాతం మాత్రమే చట్టసభ సభ్యులు ఉన్నారు. ఇక లెఫ్ట్, బీఎస్పీ వంటి పార్టీలకు 7.6 శాతం మంది ప్రజాప్రతినిధులున్నప్పటికీ.. బాండ్ల ద్వారా ఎలాంటి నిధులూ రాకపోవటం గమనించాల్సిన అంశం.



రిషబ్ పంత్ రీ ఎంట్రీ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ఆఖరు పంచ్ సంధించింది. 175 పరుగుల ఊరించే ఛేదనలో పంజాబ్ కింగ్స్ అలవోక విజయం సాధించింది. శామ్ కరన్ (63) అర్థ సెంచరీతో కొత్త స్టేడియంలో పంజాబ్ కింగ్స్ శుభారంభం చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్ తొలుత 20 ఓవర్లలో 9 వికెట్లకు 174 పరుగులు చేయగా.. పంజాబ్ కింగ్స్ 19.2 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసింది. శామ్ కరన్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. పునరాగమనంలో రిషబ్ పంత్ 18 పరుగులే చేసినా.. క్రీజులో, వికెట్ల వెనకాల ఎంతో సౌకర్యవంతంగా కనిపించాడు.

ఖతర్నాక్ కరన్

- ఛేదనలో మెరుపు అర్థ సెంచరీ
- ఢిల్లీపై పంజాబ్ కింగ్స్ గెలుపు
- ఢిల్లీ క్యాపిటల్స్ 174/9
- పంజాబ్ కింగ్స్ 177/6

నవతెలంగాణ-ముల్లాపూర్

నువ్వా నేనా అన్నట్టు సాగిన ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ ఐపీఎల్ సీజన్లో కొత్త స్టేడియం ముల్లాపూర్‌కు మారిన పంజాబ్ కింగ్స్ ఇక్కడ తొలి మ్యాచ్‌లోనే అదరగొట్టింది. శామ్ కరన్ (63, 47 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) అర్థ సెంచరీతో మెరువగా..లియాం లివింగ్‌స్టోన్ (38 నాటౌట్, 21 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) విలువైన పరుగులు చేశాడు. కరణ్, లివింగ్‌స్టోన్ మెరుపులతో 175 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ కింగ్స్ మరో నాలుగు బంతులు ఉండగానే ఛేదించింది. 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. అంతకముందు, తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 174 పరుగులు చేసింది. ఇంపాక్ట్ ఆటగాడు అభిషేక్ పోరెల్(32 నాటౌట్, 10 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో క్యాపిటల్స్‌కు మంచి స్కోరు అందించాడు. డెవిడ్ వార్నర్ (29), మిచెల్ మార్ష్ (20), షాయ్ హోప్ (33) రాణించారు. ఢిల్లీ క్యాపిటల్స్‌పై విజయంతో సీజన్‌ను పంజాబ్ కింగ్స్ ఘనంగా మొదలెట్టింది.

కరన్ కదం తొక్కగా.. : బ్యాటింగ్‌కు సహకరిస్తున్న పిచ్‌పై 175 పరుగుల లక్ష్యం పెద్ద కష్టం కాదు. సీనియర్ పేసర్ ఇషాంత్ శర్మ గాయంతో నిష్క్రమించగా.. మరో బౌలర్‌ను తీసుకునే అవకాశం లేకపోయింది. ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటర్‌ను తీసుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ విభాగంలో అనుకోని సమస్యను చవిచూసింది. ఫలితంగా, ఓ ఎండ్‌లో పరుగుల వరద పారించిన పంజాబ్ కింగ్స్ తొలి మ్యాచ్‌లో క్యాపిటల్స్‌కు గట్టి పంచ్ ఇచ్చింది. ఛేదనలో శిఖర్ ధావన్ (22, 16 బంతుల్లో 4 ఫోర్లు), జానీ బెయిర్‌స్టో (9, 3 బంతుల్లో 2 ఫోర్లు) మంచి ఆరంభం అందించారు. ఓపెనర్లు ఇద్దరూ స్వల్ప వ్యవధిలో నిష్క్రమించినా.. ప్రభుసిమ్రన్ సింగ్ (26, 17 బంతుల్లో 5 ఫోర్లు), శామ్ కరన్ (63) ఆకట్టుకున్నారు. ప్రభుసిమ్రన్‌తో కలిసి 33 బంతుల్లో 42 పరుగులు జోడించిన కరన్.. ఆ తర్వాత లియాం లివింగ్‌స్టోన్ (38 నాటౌట్)తో కలిసి మ్యాచ్‌ను మలుపు తిప్పే భాగస్వామ్యం (42 బంతుల్లో 67 పరుగులు) నమోదు చేశాడు. వికెట్ కీపర్ జితేశ్ శర్మ (9) నిరాశపరిచాడు. కరన్ ఐదు ఫోర్లతో 39 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. ఆఖర్లో కరన్‌ను ఖలీల్ అవుట్ చేసినా.. అప్పటికే మ్యాచ్ పంజాబ్ చేతుల్లోకి వచ్చేసింది. లివింగ్‌స్టోన్ ఓ భారీ సిక్సర్‌తో లాంఛనాన్ని ముగించాడు. ఇషాంత్ శర్మ రెండు ఓవర్ల అనంతరం గాయంతో మైదానం వీడగా.. ఢిల్లీ క్యాపిటల్స్ ఓ పేసర్ సేవలు కోల్పోయింది. మిచెల్ మార్ష్ (0/52) ధారాళంగా పరుగులు ఇచ్చాడు. సుమిత్ కుమార్ సైతం 8 బంతుల్లోనే 19 పరుగులు సమర్పించాడు. కుల్దీప్ యాదవ్ (2/20) బ్యాటర్లను కట్టడి చేసినా మరో ఎండ్ నుంచి సహకారం లభించలేదు.


సూపర్ శామ్ : అర్థ సెంచరీ ఇన్నింగ్స్‌తో మెరిసిన శామ్ కరన్ (63)


పంత్ ఆగయా : రోడ్డు ప్రమాదం తర్వాత పంత్ (18) రీ ఎంట్రీ

ఆదుకున్న అభిషేక్ : తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఓపెనర్లు ధనాధన్ ఆరంభం అందించారు. డెవిడ్ వార్నర్ (29), మిచెల్ మార్ష్ (20) దూకుడుగా ఆడారు. షాయ్ హోప్ (33, 25 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఆకట్టుకున్నాడు. రిషబ్ పంత్ (18, 13 బంతుల్లో 2 ఫోర్లు) రీ ఎంట్రీలో రెండు బౌండరీలతో మెరిశాడు. టాప్-4 బ్యాటర్లు అందరూ మంచి ఆరంభాలను సద్వినియోగం చేసుకోలేదు. రికీ భుయ్ (3), ట్రిస్టిన్ స్టబ్స్ (5) వైఫల్యంతో ఢిల్లీ క్యాపిటల్స్ 128/6తో కష్టాల్లో పడింది. ఈ దశలో క్యాపిటల్స్ ఇంపాక్ట్ ప్లేయర్ సేవలను వాడుకుంది. ఇంపాక్ట్‌గా వచ్చిన అభిషేక్ పోరెల్ (32 నాటౌట్) ఆడిన బంతుల్లోనే వ్యత్యాసం చూపించాడు. నాలుగు ఫోర్లు, ఓ రెండు సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. అక్షర్ పటేల్ (21, 13 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) సైతం మెరవటంతో క్యాపిటల్స్ 174 పరుగులు చేసింది.

స్కోరు వివరాలు

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్ : వార్నర్ (సి) జితేశ్ (బి) హర్షల్ 29, మార్ష్ (సి) రాహుల్ చాహర్ (బి) అర్షదీప్ 20, షాయ్ హోప్ (సి) బరార్ (బి) రబాడ 33, రిషబ్ పంత్ (సి) బెయిర్‌స్టో (బి) హర్షల్ 18, రికీ భుయ్ (సి) జితేశ్ (బి) బరార్ 3, స్టబ్స్ (సి) శశాంక్ (బి) రాహుల్ చాహర్ 5, అక్షర్ పటేల్ రనౌట్ 21, సుమిత్ కుమార్ (సి) జితేశ్ (బి) అర్షదీప్ 2, అభిషేక్ పోరెల్ నాటౌట్ 32, కుల్దీప్ యాదవ్ రనౌట్ 1, ఎక్స్‌ట్రాలు : 10, **మొత్తం :(20 ఓవర్లలో 9 వికెట్లకు) 174.**

వికెట్ల పతనం : 1-39, 2-74, 3-94, 4-111, 5-111, 6-128, 7-138, 8-147, 9-174.

బౌలింగ్ : శామ్ కరణ్ 1-0-10-0, అర్షదీప్ సింగ్ 4-0-28-2, రబాడ 4-0-36-1, హర్‌ప్రీత్ బరార్ 3-0-14-1, రాహుల్ చాహర్ 4-0-33-1, హర్షల్ పటేల్ 4-0-47-2.

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్ : శిఖర్ ధావన్ (బి) ఇషాంత్ (బి) 22, జానీ బెయిర్‌స్టో (రనౌట్) 9, ప్రభుసిమ్రన్ సింగ్ (సి) వార్నర్ (బి) కుల్దీప్ 26, శామ్ కరణ్ (బి) ఖలీల్ అహ్మద్ 63, జితేశ్ శర్మ (స్టంప్డ్) రిషబ్ పంత్ (బి) కుల్దీప్ 9, లియాం లివింగ్‌స్టోన్ నాటౌట్ 38, శశాంక్ సింగ్ (సి) పంత్ (బి) ఖలీల్ అహ్మద్ 0, హర్‌ప్రీత్ బరార్ నాటౌట్ 2, ఎక్స్‌ట్రాలు : 8, **మొత్తం : (19.2 ఓవర్లలో 6 వికెట్లకు) 177.**

వికెట్ల పతనం : 1-34, 2-42, 3-84, 4-100, 5-167, 6-167.

బౌలింగ్ : ఖలీల్ అహ్మద్ 4-0-43-2, ఇషాంత్ శర్మ 2-0-16-1, మిచెల్ మార్ష్ 4-0-52-0, అక్షర్ పటేల్ 4-0-25-0, కుల్దీప్ యాదవ్ 4-0-20-2, సుమిత్ కుమార్ 1.2-0-19-0.

క్లాసెన్ పోరాడినా..!

- సన్‌రైజర్స్‌పై నైట్‌రైడర్స్ గెలుపు
- కోల్‌కత 208/7, హైదరాబాద్ 204/7



నవతెలంగాణ-కోల్‌కత

ఐపీఎల్ 17ను సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటమితో ఆరంభించింది. కోల్‌కత నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటమి చవిచూసింది. 209 పరుగుల భారీ ఛేదనలో సన్‌రైజర్స్ ఓ దశలో ఆశలు కోల్పోయినా....హెన్రిచ్ క్లాసెన్ (63, 29 బంతుల్లో 8 సిక్స్‌లు), షాబాజ్ అహ్మద్ (16, 5 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు) ధనాధన్ ఇన్నింగ్స్‌లతో కదం తొక్కారు. 30 బంతుల్లో 60 పరుగులు చేయాల్సిన దశ నుంచి..5 బంతుల్లో 7 పరుగులకు తీసుకొచ్చారు. ఆఖరు ఓవర్లో క్లాసెన్, షాబాజ్ వికెట్లు కోల్పోవటంతో హైదరాబాద్ 4 పరుగుల తేడాతో పరాజయం పాలైంది.

రసెల్, రింకూ విధ్వంసం : ఓపెనర్ ఫిల్ సాల్ట్ (54) అర్థ సెంచరీతో మెరిసినా.. నైట్‌రైడర్స్ టాప్ ఆర్డర్ చతికిల పడింది. స్పిన్నర్ మార్కండే, పేసర్ నటరాజన్ దెబ్బకు వరుసగా వికెట్లు కోల్పోయింది. సునీల్ నరైన్ (2), వెంకటేశ్ అయ్యర్ (7), శ్రేయస్ అయ్యర్ (0), నితీశ్ రానా (9) విఫలమయ్యారు. దీంతో 51/4తో కోల్‌కత ఒత్తిడిలో పడింది. రమణ్‌దీప్ సింగ్ (35), సాల్ట్ సైతం నిష్క్రమించటంతో 119/6తో స్వల్ప స్కోరుకే పరిమితం అయ్యేలా కనిపించింది. కానీ ఈ దశలో రింకూ సింగ్‌తో జతకట్టిన ఆండ్రీ రసెల్ సన్‌రైజర్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. చివరి ఐదు ఓవర్లలో రసెల్ దెబ్బకు కోల్‌కత 85 పరుగులు పిండుకుంది. 20 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించిన రసెల్.. ఆతిథ్య జట్టుకు 208 పరుగుల భారీ స్కోరు అందించాడు. ఐపీఎల్ 17లో ఇదే తొలి 200 ప్లస్ స్కోరు కావటం గమనార్హం. హైదరాబాద్ బౌలర్లలో నటరాజన్ (3/32), పాట్ కమిన్స్ (1/32), మార్కండే (2/39) రాణించారు.

మొతెరాలో ఆసక్తికర పోరు!

- నేడు గుజరాత్‌తో ముంబయి ఢీ
- హార్దిక్, రోహిత్, గిల్‌పై ఫోకస్



అహ్మదాబాద్ : నేడు హార్దిక్ పాండ్య ఇంటా, బయటా రెండు చోట్ల ఒకేసారి తొలి పరీక్షకు సిద్ధమయ్యాడు. ముంబయి ఇండియన్స్ కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే గుజరాత్ టైటాన్స్‌తో ఢీకొట్టనున్నాడు. హార్దిక్ పాండ్య, రోహిత్ శర్మ ఆన్‌ఫీల్డ్ బంధంపై అభిమానుల్లో ఆసక్తి నెలకొనగా.. టైటాన్స్ హార్దిక్‌ను ఏ మేరకు నిలువరించగలదనే ఆసక్తి మరోవైపు ఉంది. ఈ రెండింటి నడుమ గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తనేంటో నిరూపించుకోవాలని ఎదురుచూస్తున్నాడు. ఆన్‌ఫీల్డ్, ఆఫ్‌ఫీల్డ్ సంఘటనలు నేడు గుజరాత్ టైటాన్స్, ముంబయి ఇండియన్స్ మ్యాచ్‌ను మరింత రసవత్తరంగా మార్చాయి. అహ్మదాబాద్‌లోని మొతెరా మైదానంలో టైటాన్స్‌తో హార్దిక్ సేన నేడు తలపడనుంది. మిస్టర్ 360 ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ లేకుండానే ముంబయి ఇండియన్స్ బరిలోకి దిగుతోంది.

సెమీస్‌లో శ్రీకాంత్

స్విస్ ఓపెన్ 300

బసెల్ : తెలుగు తేజం, ప్రపంచ మాజీ నం.1 కిదాంబి శ్రీకాంత్ సుదీర్ఘ విరామం అనంతరం ఓ టోర్నమెంట్ సెమీఫైనల్లోకి ప్రవేశించాడు. స్విస్ ఓపెన్ సూపర్ 300 టోర్నీలో కిదాంబి శ్రీకాంత్ ఆకట్టుకునే ప్రదర్శనతో గత 16 నెలల్లో తొలి సెమీస్ ఫైట్‌కు చేరుకున్నాడు. పురుషుల సింగిల్స్ విభాగం క్వార్టర్‌ఫైనల్లో చైనీస్ తైపీ షట్లర్ చియా లీపై శ్రీకాంత్ 21-10, 21-14తో వరుస గేముల్లో గెలుపొందాడు. 35 నిమిషాల్లోనే సెమీస్ బెర్త్ దక్కించుకున్న శ్రీకాంత్ మునుపటి జోరు అందుకున్నట్టే కనిపించాడు. యువ షట్లర్ కిరణ్ జార్జ్ 23-21, 17-21, 15-21తో డెన్మార్క్ షట్లర్ రాస్మస్ చేతిలో ఓటమి చెందాడు. ప్రియాన్షు రజావత్ సైతం 15-21, 19-21తో ఐదో సీడ్ చో చెన్ చేతిలో కంగుతిన్నాడు.



ఇసుక ఫ్రీ

- గ్రామాల్లో నిర్మాణాలు ఆగిపోకూడదు
- స్థానిక అవసరాలకు ఉచిత అనుమతి: జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక అవసరాలకు సరిపడే ఇసుక రవాణాకు అనుమతించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చింది. ఈ మేరకు రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ ముఖ్య కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వివిధ గ్రామాల నుంచి ప్రజలు తమ ఇండ్ల నిర్మాణాలు, స్థానిక అవసరాలకు ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వాలంటూ వరుసగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో నిర్మాణాలకు ఆటంకం లేకుండా, స్థానిక అవసరాలకు సమీపంలోని వాగుల నుంచి ఇసుకను ఉచితంగా అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం భావించింది. అవసరం ఉన్నవారు ట్రాక్టర్లు, ఎడ్ల బండ్ల ద్వారా ఉచితంగా ఇసుక రవాణా చేసుకునేందుకు అనుమతిస్తారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

విద్యుత్ సంస్థల్లో కారుణ్యానికి గ్రీన్‌సిగ్నల్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో కారుణ్య నియామకాలను యూనిఫాం ప్రొసీజర్ ద్వారా అమల్లోకి తెస్తూ టీఎస్‌జెన్‌కో సీఎమ్‌డీ ఎస్ఏఎమ్ రిజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు. మరణించిన ఉద్యోగి, కళాకారుడు, వైద్యపరంగా అన్‌ఫిట్ అయిన ఉద్యోగిపై ఆధారపడిన వ్యక్తికి కారుణ్య ప్రాతిపదికన ఉపాధి కల్పించే ప్రతిపాదనలను పరిశీలించే విషయంలో యూనిఫాం ప్రొసీజర్ కోడ్ ద్వారానే ఉద్యోగావకాశం కల్పించాలని ఆదేశించారు. రెండవ సారి కారుణ్య నియామకం కోసం గతంలో ఇచ్చిన పలు సర్క్యులర్ మెమోలు, ఇతర ఉత్తర్వులను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. దీనిపై టీఎస్‌జెన్‌కో నిర్వహించిన విజిలెన్స్ విచారణలో వెల్లడైన అంశాల ప్రాతిపదికగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. విద్యుత్ ఉత్పాదక కేంద్రాల అధిపతులు/ కార్పొరేట్ కార్యాలయంలోని ఫంక్షనల్ హెడ్‌లు కారుణ్య నియామకాన్ని అందించడానికి ఉద్యోగ ప్రతిపాదనలను, సవరించిన ఫార్మాట్‌లో అవసరమైన అన్ని డాక్యుమెంట్‌లు, సర్టిఫికేట్‌లు మొదలైన వాటిని దరఖాస్తుదారుల నుంచి స్వీకరిస్తారని తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి విధివిధానాలను సర్క్యులర్ ద్వారా వెల్లడిస్తున్నామని పేర్కొన్నారు.

కాంగ్రెస్ వంద రోజుల పాలనపై ఓయూలో వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట శనివారం సాయంత్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓయూ నిరుద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించి, 100 బెలూన్‌లు ఎగరవేశారు. అలాగే విన్నర్స్ పబ్లికేషన్స్ చనగాని దయాకర్ విజ్ఞప్తి మేరకు నిరుద్యోగ యువతకు 1000 పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంథాలయ సంస్థ రాష్ట చైర్మెన్ ప్రొఫెసర్ రియాజ్ హాజరై మాట్లాడుతూ.. నిరుద్యోగ నిర్మూలన దిశగా 100 రోజులకు 34 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రిదన్నారు. ప్రజా పాలనలో నిరుద్యోగులు భాగం కావాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీఆర్ఎస్, బీజేపీ నిరుద్యోగ యువతను తప్పుదారి పట్టిస్తాయని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అన్ని వర్గాలకు చెందిన ప్రజలకు అండగా ఉన్న కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలిపించి సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నేత బాలలక్ష్మి, ఓయూ ఎన్ఎస్‌యూఐ ప్రెసిడెంట్ మెడ శ్రీను, సుమన్ గౌడ్, నవీన్, వినోద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంకెన్నాళ్లు..?

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేరళ శాసనసభ ఆమోదించి పంపిన బిల్లులను ఆమోదించడంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ ఆరీఫ్ మహ్మద్ ఖాన్ అనుచితమైన జాప్యాన్ని కొనసాగిస్తుండటంపై కేరళలోని వామపక్ష ప్రభుత్వం మరోమారు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. శాసనసభ ఆమోదించిన నాలుగు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా అకారణంగా తొక్కిపెట్టారని, అలాగే రాష్ట్ర గవర్నరు ఏడు బిల్లులను రెండేండ్లపాటు పెండింగ్‌లో అకారణంగా పెండింగ్‌లో ఉంచారని రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ప్రధానంగా రాష్ట్ర గవర్నరు చర్యలు 'ఏకపక్షం'గా ఉన్నాయని పేర్కొంది. బిల్లులను అనుచితరీతిలో, అకారణంగా రాష్ట్రపతి, గవర్నరు తొక్కిపెట్టడాన్ని 'రాజ్యాంగ విరుద్ధమైన, చిత్తశుద్ధి లేని' చర్యలుగా ప్రకటించాలని విన్నవించింది. 'రాష్ట్రపతి అంటే మంత్రి మండలి సలహా మేరకు రాష్ట్రపతి ఉంటారు. రాష్ట్రపతి సలహా ఇవ్వచ్చు. గవర్నర్ రిజర్వ్ చేసిన ఏడు బిల్లుల్లో నాలుగు బిల్లుల ఆమోదాన్ని నిలుపుదల చేయడానికి ఎటువంటి కారణం చెప్పలేదు. ఇది అత్యంత ఏకపక్ష చర్య. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, ఆర్టికల్ 200, 201లను ఉల్లంఘిస్తుంది" అని తన రిట్ పిటిషన్‌లో కేరళ పేర్కొంది.

"రెండేండ్లపాటు బిల్లులను పెండింగ్‌లో ఉంచడంలో గవర్నర్ చర్య రాష్ట్ర శాసనసభ పనితీరును దెబ్బతీసింది. దాని ఉనికిని అసమర్థంగా మార్చింది. బిల్లులలో ప్రజా ప్రయోజనాల కోసం ఉద్దేశించిన ప్రజా ప్రయోజన బిల్లులు ఉన్నాయి. ఆర్టికల్ 200కి సంబంధించిన నిబంధన ప్రకారం గవర్నర్ 'వీలైనంత త్వరగా' వ్యవహరించకపోవడం వల్ల ఇవి కూడా పనికిరాకుండా పోయాయి" అని ప్రభుత్వం పేర్కొంది."గవర్నర్ తరచుగా మీడియాను ఉద్దేశించి, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు. రాష్ట్రపతికి రిజర్వేషన్లు ఫలితంగా ఉన్నాయా? లేదా? అనే బిల్లులను సూచించాలి. రాష్ట్రపతికి రెండేళ్లగా గవర్నర్ ముందు పెండింగ్‌లో ఉండటం గవర్నర్‌కు ఉన్న పదవికి, ఆయన రాజ్యాంగ విధులకు కూడా తీవ్ర అన్యాయం. కేరళ ప్రభుత్వం, రాష్ట్ర శాసనసభ రాజ్యాంగం, చట్టాలకు లోబడి పనిచేయడానికి ఎటువంటి ఖర్చు లేకుండా గవర్నర్ సిద్ధంగా లేరు" అని పేర్కొంది.

సుప్రీం కోర్టు సూచన తరువాత, గవర్నర్ ఒక బిల్లుకు ఆమోదం తెలిపారని, మరో ఏడు బిల్లులను రాష్ట్రపతికి పంపారని, ఆ తరువాత, వాటిలో నాలుగింటికి సమ్మతిని నిలుపుదల చేశారని పేర్కొంది. రాష్ట్రపతికి బిల్లులు పంపినపుడు "గవర్నర్ తన వద్ద 11 నుంచి 24 నెలల వరకు బిల్లులను పెండింగ్‌లో ఉంచుకున్న విషయాన్ని ఎక్కడా ప్రస్తావించలేదు" అని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. "దీనిని ప్రస్తావించినట్లయితే, ఆర్టికల్ 200కి సంబంధించిన నిబంధనలకు అనుగుణంగా, బిల్లులపై 'వీలైనంత త్వరగా' రాష్ట్రపతి నిర్ణయం తీసుకునేవారు" అని పేర్కొంది. గవర్నర్ చర్య "రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం తన రాజ్యాంగ విధి, విధులను నిర్వర్తించకుండా ఉద్దేశపూర్వకంగా చేసిన ప్రయత్నమని, ఆర్టికల్ 200కి సంబంధించిన నిబంధనలో ఉన్న "సాధ్యమైనంత త్వరగా" అనే పదబంధాన్ని డెడ్ లెటర్‌గా మారుస్తున్నట్లు పిటిషన్‌లో పేర్కొంది. ఏడు బిల్లులలో ప్రతి ఒక్కటి "రాజ్యాంగం, చట్టాల ప్రకారం తిరిగి గవర్నర్‌కి మార్చాలి" అని ప్రకటించాలని సుప్రీం కోర్టును కోరింది. రాజ్యాంగ నైతికత ఆధారంగా అది జోడించిన బిల్లులను ఇప్పుడు రీకాల్ చేయాల్సి ఉంటుంది.

46 మంది అభ్యర్థులతో కాంగ్రెస్ నాలుగో జాబితా

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు మరో 46 మంది అభ్యర్థులతో నాలుగో జాబితాను కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. ఈ జాబితాలో తెలుగు రాష్ట్రాల నుంచి ఎలాంటి కేటాయింపులు లేవు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్ రాజ్‌గఢ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి, వారణాసి నుంచి యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్, సహారన్‌పూర్ నుంచి ఇమ్రాన్ మసూద్, కార్తీ చిదంబరం - శివగంగ, మాణికం ఠాగూర్ - విరుదునగర్, హరిద్వార్ నుంచి వీరేందర్ రావత్ పోటీ చేయనున్నారు. దీంతో ఇప్పటివరకు మొత్తం 184 స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించినట్లయింది.

మేఘాలయలో మత విద్వేష జాడ్యం

- చర్చిలపై విపిపి అనుచిత వ్యాఖ్యలు

గువహటి : మేఘాలయలో మత విద్వేషాలు రాజేసి లబ్ధి పొందేందుకు సంఘ్ పరివార్ కుయుక్తులకు తెరలేపింది. చర్చి పెద్దలపై స్థానిక ప్రాంతీయ పార్టీ వాయిస్ ఆఫ్ ది పీపుల్ పార్టీ (విపిపి) ఇటీవల అనుచిత వ్యాఖ్యలు చేసింది. బిజెపి దిశానిర్దేశంలోనే ఇలాంటి దుర్మార్గపు చర్యలకు విపిపి తెగించిందని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల్లో చీలికలు తీసుకొచ్చేందుకు బిజెపి, దానితో అంటగాకుతున్న పార్టీలు విద్వేష జాడ్యాన్ని ప్రదర్శిస్తున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆప్ కార్యాలయానికి సీల్

(మొదటిపేజీ తరువాయి)

అడ్డుకుంటున్నారు. మా అభ్యర్థులు లోక్‌సభ ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలి..? మమ్మల్ని నియంత్రించే అధికారం పోలీసులకు ఎక్కడి నుంచి వచ్చింది. మా పార్టీ నేతలపై జరుగుతున్న వివక్ష గురించి కేంద్ర ఎన్నికల సంఘం కలుగజేసుకోవాలి. ఇదే అంశం గురించి మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరాం. ఢిల్లీలో పోలీసుల దూకుడుపై ఈసీ చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాం" అని సౌరభ్ భరద్వాజ్ అన్నారు. పార్టీ కార్యాలయానికి సీల్ వేయడం ఏంటీ అని మంత్రి అతిషి మండిపడ్డారు. ఇది రాజ్యాంగాన్ని విస్మరించడమేనని విరుచుకుపడ్డారు. ఓ జాతీయ పార్టీకి తన కార్యకర్తలు కార్యాలయానికి వెళ్లకుండా ఆంక్షలు విధిస్తారా..? ఇదే అంశంపై ఫిర్యాదు చేసేందుకు ఎన్నికల సంఘాన్ని సమయం కోరామని అన్నారు.

కేజ్రీవాల్ పిటిషన్ అత్యవసర విచారణకు ఢిల్లీ హైకోర్టు నిరాకరణ

మద్యం స్కాం కేసులో ఈడీ కస్టడీలో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును ఆయన సవాల్ చేశారు. పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని కోరారు. తన అరెస్టు చట్ట విరుద్ధమని పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. హెూలీ పండుగ నేపథ్యంలో ఈ నెల 26 వరకు కోర్టుకు సెలవులు ఉండనున్నాయి. ఈ క్రమంలో బుధవారం పిటిషన్‌ను విచారించనుంది.

బీజేపీ ఖాతాలో మద్యం స్కాం కేసు నిందితుడి డబ్బు: నడ్డాను అరెస్ట్ చేయాలి

మద్యం స్కాం కేసు నిందితుడి డబ్బు బీజేపీ ఖాతాలోకి వెళ్లిందని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆరోపించింది. ఎలక్టోరల్ బాండ్లుగా ఆయన నుంచి కోట్లాది డబ్బు తీసుకున్న బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాను అరెస్ట్ చేయాలని ఆప్ మంత్రి అతిషి డిమాండ్ చేశారు. మద్యం కుంభకోణం కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసిన నేపథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో పాటు దర్యాప్తు సంస్థల తీరుపై ఆమె మండిపడ్డారు. ఈ కేసుపై రెండేండ్లుగా దర్యాప్తు చేస్తున్న సీబీఐ, ఈడీ ఇప్పటి వరకు అరెస్ట్ చేసిన ఏ ఆప్ నాయకుడి నుంచి డబ్బుకు సంబంధించిన ఆధారాలు చూపించలేకపోయాయని అతిషి తెలిపారు. ఆప్‌కు చెందిన ఏ నేత, మంత్రి, కార్యకర్త నుంచి ఎలాంటి డబ్బును దర్యాప్తు సంస్థలు స్వాధీనం చేసుకోలేదని ఆమె గుర్తు చేశారు. కాగా, లిక్కర్ పాలసీ కేసులో గత ఏడాది నవంబర్‌లో ఈడీ అరెస్ట్ చేసిన అరబిందో ఫార్మాకు చెందిన శరత్ చంద్రా రెడ్డి వాంగ్మూలం ఆధారంగా ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారని మంత్రి అతిషి తెలిపారు. కేజ్రీవాల్‌ను తాను ఎప్పుడూ కలవలేదని, మాట్లాడలేదని, ఆప్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని శరత్ చంద్రారెడ్డి గతంలో స్పష్టంగా చెప్పారన్నారు. అయితే చాలా కాలం జైలులో ఉన్న తర్వాత అప్రూవర్‌గా మారిన ఆయన తన స్టేట్‌మెంట్‌ను మార్చారని ఆమె ఆరోపించారు. మరోవైపు లిక్కర్ స్కాం కేసుకు సంబంధించిన డబ్బు ఎక్కడుంది? ఆ మనీ జాడ ఎక్కడ? అని మంత్రి అతిషి ప్రశ్నించారు. ఆ డబ్బు బీజేపీ బ్యాంకు ఖాతాలోకి వెళ్లిందని ఆమె ఆరోపించారు. 'ఆయన (శరత్ చంద్రా రెడ్డి) రూ. 4.5 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్‌లు బీజేపీకి ఇచ్చాడు. ఆ తరువాత రూ. 55 కోట్ల విలువైన బాండ్లను కూడా ఇచ్చాడు. "లిక్కర్ స్కామ్ నిందితుడి డబ్బులు బీజేపీ ఖాతాలో కనిపించాయి. ప్రధాని మోడీ, ఈడీకి నేను సవాల్ చేస్తున్నా. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను అరెస్టు చేయాలి' అని అతిషి డిమాండ్ చేశారు.గుజరాత్ ఇన్‌చార్జి, ఆప్ ఎమ్మెల్యే ఇంటిపై ఈడీ దాడిఆప్ ఎమ్మెల్యే గులాబ్ సింగ్ యాదవ్ ఇంటిపై ఈడీ దాడి చేసింది. ప్రస్తుతం ఈడీ అధికారులు ఆయన నివాసంలో సోదాలు నిర్వహిస్తున్నారు. కాగా, ఈడీ దాడులపై ఆప్ నాయకుడు, ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ స్పందించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, ప్రతిపక్షాన్నే జైలుకు పంపించాలని కృతనిశ్చయంతో ఉన్నట్టు దేశ ప్రజలకే కాదు మొత్తం ప్రపంచానికి అర్థమైందని చెప్పారు. ప్రజల ప్రాథమిక హక్కుల హననంతోపాటు ప్రతిపక్షాలను అంతమొందించడంతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం ప్రస్తుతం నియంతృత్వంలోకి వెళ్తున్నదని విమర్శించారు. ఓ అక్రమ కేసులో తమ పార్టీకి చెందిన నలుగురు అగ్రనాయకులు ప్రస్తుతం జైలులో ఉన్నారని చెప్పారు. తాము గుజరాత్‌లోని పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తున్నామని, ఈ నేపథ్యంలోనే ఆ రాష్ట్ర ఇన్‌చార్జి, ఆప్ ఎమ్మెల్యే గులాబ్ సింగ్‌పై ఈడీ దాడులు నిర్వహిస్తున్నదని విమర్శించారు.



ఆ పోలీసు అధికారి నాతో దురుసుగా ప్రవర్తించాడు: కేజ్రీవాల్

ఢిల్లీ పోలీసు అధికారి ఒకరు తనతో దురుసుగా ప్రవర్తించారని ఢిల్లీ సీఎం, ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. గతంలో కోర్టు ఆవరణలో ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా పట్ల దురుసుగా ప్రవర్తించింది కూడా ఈ పోలీసు అధికారే అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయనను తన భద్రతా వలయంలోని సిబ్బంది నుంచి తొలగించాలని ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టును కోరారు. ఈ మేరకు కోర్టులో దరఖాస్తు దాఖలు చేశారు. లిక్కర్ స్కాం కేసులో రిమాండ్ దరఖాస్తుపై విచారణ నిమిత్తం ఈడీ అధికారులు కోర్టుకు తీసుకెళ్తున్న సమయంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏకే సింగ్ తనతో దురుసుగా ప్రవర్తించారని దరఖాస్తులో పేర్కొన్నారు. అయితే ఈడీ సిబ్బంది మాత్రం తనతో మర్యాదగానే వ్యవహరించారని వెల్లడించారు. కాగా, గతేడాది ఇదే కోర్టు ఆవరణలో విలేకరులు సిసోడియాను ప్రశ్నిస్తున్న సమయంలో ఏకే సింగ్ తన మెడ పట్టుకుని బలవంతంగా నెట్టారు. దీనిపై సిసోడియా ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఏకే సింగ్ చర్యను ఢిల్లీ పోలీసులు సమర్థించారు.

కేజ్రీవాల్ అరెస్టుపై జర్మనీ ప్రకటన.. ఆక్షేపించిన కేంద్రం

కేజ్రీవాల్ అరెస్టుపై జర్మనీ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. "భారత్ ప్రజాస్వామ్య దేశం. ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ న్యాయపరమైన, నిష్పాక్షికమైన విచారణకు అర్హులు. అందుబాటులో ఉన్న చట్టపరమైన మార్గాలను ఎలాంటి పరిమితులు లేకుండా ఆయన వినియోగించుకోవచ్చు" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దీనిపై కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేసింది.ఢిల్లీలోని జర్మనీ రాయబారి డిప్యూటీ హెడ్ జార్జ్ ఎంజ్‌వీలర్‌ను కేంద్ర విదేశాంగ శాఖ పిలిచి వివరణ అడిగింది. ఇది మా అంతర్గత వ్యవహారాల్లో జోక్యమే అవుతుందని మండిపడింది.

'అరెస్టు ఆశ్చర్యపర్చలేదు'

- కేజ్రీవాల్ సందేశాన్ని వినిపించిన సతీమణి



మద్యం పాలసీకి సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు గురువారం రాత్రి కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. నిన్న కోర్టులో హాజరుపర్చగా.. న్యాయస్థానం ఏడు రోజుల కస్టడీకి అప్పగించింది. ఈ క్రమంలోనే జైలు నుంచి ఆయన పంపిన సందేశాన్ని సీఎం సతీమణి సునీత కేజ్రీవాల్ చదివి వినిపించారు. తనను సుదీర్ఘకాలం కటకటాల వెనక ఉంచే జైలే లేదని ముఖ్యమంత్రి అన్నారు.

బ్యాడ్మింటన్‌లో ఏసీపీకి కాంస్య పతకం

నవతెలంగాణ - హయత్ నగర్



పుల్లెల గోపిచంద్ అకాడమీ గచ్చిబౌలిలో ఈ నెల 17 నుండి 21 వరకు ఆలిండియా పోలీస్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2023-2024 పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో రాచకొండ కమిషనరేట్ పరిధిలోని వనస్థలిపురం ఏసీపీగా విధులు నిర్వర్తిస్తున్న పి. కాసిరెడ్డి మెన్స్ సింగిల్స్ విభాగంలో విజేతగా నిలిచి కాంస్య పతకం సాధించాడు. ఈ మేరకు శనివారం రాచకొండ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి ఏసీపీని అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని, అందుకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని కమిషనర్ భరోసా ఇచ్చారు.

సీఎంను కలసిన ఉప్పల శ్రీనివాస్ గుప్త

నవతెలంగాణ - నాగోల్



ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని శనివారం రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు.

'ఎలక్టోరల్ బాండ్లలో బీజేపీ అవినీతిపై

ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేజ్రీవాల్ అరెస్ట్'



నవతెలంగాణ-తుర్కయాంజల్

ఎలక్టోరల్ బాండ్లలో బీజేపీ అవినీతి నుండి ప్రజల దృష్టిని మళ్లించడం కోసమే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ప్రతిపక్షాలపై కేంద్ర ఏజెన్సీలతో దాడులు చేయించడాన్ని నిరసిస్తూ అఖిల భారత వామపక్ష పార్టీల కమిటీలు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం తుర్కయంజాల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ(ఎం), సీపీఐల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ మున్సిపల్ కన్వీనర్ డి.కిషన్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కె.భాస్కర్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్యలు మాట్లాడారు. ప్రతిపక్షాలను బలహీన పరిచేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున కుట్ర చేస్తుందని, అందులో భాగంగానే ప్రతిపక్ష పార్టీల నేతలను లక్ష్యంగా చేసుకొని కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి), కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ), ఆదాయ పన్ను విభాగం (ఐటి)ని దుర్వినియోగం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రధానంగా ఎలక్టోరల్ బాండ్ల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే ఓ పథకం ప్రకారమే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను అరెస్టు చేశారని తీవ్రంగా వ్యతిరేకించారు. అంతేకాకుండా లోక్ సభ ఎన్నికల ముందు బీజేపీ రాజకీయంగా ప్రతిపక్షాలను భయాందోళనకు గురిచేసి తమ గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు దేశ వ్యాప్తంగా పలువురు ముఖ్యమైన నాయకులను అరెస్టు చేశారని, భూ కుంభకోణం పేరుతో జార్ఖండ్ సీఎం హేమంత్ సోరేన్‌ను అలాగే మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీల ముఖ్య నేతలపై కేంద్ర ఏజెన్సీల ద్వారా దాడి చేయించడం కూడా బీజేపీ వ్యూహంలో భాగమేనని అన్నారు. కేవలం రాజకీయ ప్రత్యర్థుల మీద మాత్రమే దాడులు కాకుండా అన్ని రకాల విమర్శకులపైన కేంద్ర ఏజెన్సీ సంస్థలు విరుచుకుపడుతున్నాయని అన్నారు. ఇదంతా రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి భయంతోనే జరుగుతుందని, దేశంలో ఇండియా కూటమిని బలహీనపరిచే కుట్ర కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలతో బీజేపీపై ప్రజల్లో అసంతృప్తి పెరగడం తప్ప మరే ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం), సీపీఐ నాయకులు ఎం.జె ప్రకాష్ కారత్, బి శంకర్, పి.జగన్, ఎం.సత్యనారాయణ, జె ఆశీర్వాదం, పి.శివకుమార్, గువ్వల రాజు, సుందరమ్మ, ఐ.కృష్ణ ఎస్.యాదగిరి, హనుమంత్ రెడ్డి, బీరప్ప, స్టాలిన్, చరణ్, తరంగ్, సిద్ధార్ధ్, వంశీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మహనీయుల వర్ధంతి వేడుకలు



నవతెలంగాణ - చైతన్యపురి

బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భారత స్వాతంత్ర సంగ్రామంలో యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్యార క్రాంతి అన్నారు. సరూర్ నగర్ లేక్ వద్ద భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ మండల అధ్యక్షులు మహేష్, భాస్కర్, మల్లేష్, విజయ్, నవీన్, ఆకాష్, ఈశ్వర్, శివ, చింటూ, నాని, చందు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - సంతోష్ నగర్

ఏఐవైఫ్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా శనివారం నారాయణగూడ ఏఐటీయూసీ ఆఫీస్ నుండి ర్యాలీగా బయలుదేరి కింగ్ కోటిలోని షహీద్ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐవైఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర హాజరై మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉరి కంభాన్ని ముద్దాడి, ఆంగ్లేయుల గుండెల్లో గుబులు పుట్టించిన ధీరులు ఇప్పటికీ, ఎప్పటికీ యువతకు ఆదర్శం అని కొనియాడారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని సూచించారు. నివాళులర్పించిన వారిలో ఏఐవైఫ్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, అధ్యక్షుడు బాలకృష్ణ, ఏఐవైఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, ఏఐవైఫ్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్.మహమూద్, ఏఐఎస్ఫ్ హైదరాబాద్ కార్యదర్శి నరేష్, అధ్యక్షుడు చైతన్య, నాయకులు కళ్యాణ్, అనిల్, వివిధ సంఘాల నాయకులు, యువత పాల్గొన్నారు.

నవతెలంగాణ-తుర్కయంజాల్

భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల వర్ధంతిని రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా సీపీఐ(ఎం) పార్టీ కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్ ఆ మహనీయులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శులు బి. శంకర్, పి.జగన్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి డి.కిషన్, పీఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి గడ్డం.గణేష్, సీఐటీయూ నాయకులు సత్యనారాయణ, ఆశీర్వాదం, యాదగిరి ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చరణ్, శివ, శ్రీకాంత్, తరంగ్, స్టాలిన్, అరవింద్, వంశీ, వేణు, సిద్దు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - ఎల్బీనగర్

చిన్న వయస్సులోనే దేశ స్వాతంత్రం కోసం ఉరికొయ్యను ముద్దాడిన వీరులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురులని వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగచారి కొనియాడారు. ఈ మహనీయుల వర్ధంతి సందర్భంగా కొత్తపేట తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య చౌరస్తాలో వర్కర్స్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పు యాదయ్య అధ్యక్షతన శనివారం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.జంగయ్య ముదిరాజ్, ఎల్బీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ అజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పూజారి శ్రీను, సూర్యాపేట జిల్లా కన్వీనర్ ఎస్ రవికుమార్, రంగారెడ్డి జిల్లా నాయకులు ఎండి ఇస్మాయిల్, దండు నిరంజన్, డేరంగుల యాదయ్య, వర్రే ఇస్తారి, మహిళా సమైక్య నాయకురాలు కమలమ్మ, ఎల్లమ్మ, కోటీశ్వరి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- హయత్ నగర్

భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 93వ వర్ధంతిని పురస్కరించుకుని హయత్ నగర్ మండల కేంద్రంలో ఏఐవైఎఫ్-ఏఐఎస్ఎఫ్ సంయుక్తంగా యనమల్ల. శ్రీకాంత్ అధ్యక్షతన శనివారం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పోలోజు లక్ష్మణాచారి, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి వంశవర్ధన్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, మండల ఏఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శి దేవేందర్, శోభన్, కృష్ణ, ఉపేందర్ గమ, వెంకటేష్, భాను నాగేశ్వరరావు, నాగేష్, గణేష్, యువజనలు విద్యార్థులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ఎస్ఎస్ఆర్ నగర్ కాలనీలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతీలను సీపీఐ(ఎం) శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శాఖ సభ్యులు ఆశీర్వాదం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) శాఖ సభ్యులు నక్కమల్ల యాదగిరి, నిమ్మ లక్ష్మయ్య రాజు, చిన్న, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



అనాథల మధ్య మర్రి శశాంక్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మాతృ దేవోభవ అనాథ ఆశ్రమంలోని అనాథల మధ్య నాదర్‌గుల్ గ్రామానికి చెందిన మర్రి శశాంక్ రెడ్డి తన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నట్టు మాతృ దేవోభవ అనాథ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు గిరి తెలిపారు. ఈ మేరకు శనివారం మర్రి శశాంక్ రెడ్డి మాతృ దేవోభవ అనాథ ఆశ్రమంలో సహస్ర లింగేశ్వర స్వామికి అభిషేకం చేయించి, 125 మంది అనాథ మాన సిక వికలాంగులకు కొత్త బట్టలు పంపిణీ చేశారు. తర్వాత కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాత లు ముందుకు వచ్చి అనాథలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్రి శశాంక్ రెడ్డి-స్రవంతి, మర్రి మాధవి, మర్రి జనార్ధన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందజేత



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కీసర నర్సిరెడ్డి కోరారు. బాటసింగారం గ్రామ పరిధిలోని పండ్ల మార్కెట్ సెక్రెటరీ చిలుక నరసింహా రెడ్డికి సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం కార్మికులు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా కీసర నర్సిరెడ్డి మాట్లాడుతూ ఎంతో కాలంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏప్రిల్ 7వ తేదీ వరకు పరిష్కరించకుంటే..అదే రాత్రి నుంచి కార్మికులంతా సంఘటితంగా సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. పండ్ల మార్కెట్ యాజమాన్యం అంగీకరించిన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే అన్ లోడింగ్ చార్జీలను వెంటనే అమలు చేయాలని, కార్మికులకు ఈఎస్ఐ, ప్రమాద బీమాతో పాటు, లైసెన్సులు ఇవ్వాలన్నారు. ప్రస్తుత వేసవి కాల దృష్ట్యా తాగునీటి వసతులు, విశ్రాంతి కోసం టెంట్ ఏర్పాటు, మరుగుదొడ్లు, వివిధ వసతులు కల్పించాలని కోరారు. ప్రతి కార్మికునికి యూనిఫామ్, షూలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అధ్యక్షులు సయ్యద్ మసూద్, ఎండీ షరీఫ్, పోచయ్య, చిన్న రాములు, గంగారాం, తిప్పన, మున్నా తదితరులు పాల్గొన్నారు.

నాగోల్‌లో ప్రపంచ జల దినోత్సవంపై అవగాహన

నవతెలంగాణ- నాగోల్



ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగోలు డివిజన్‌లోని రాక్‌టౌన్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వినోద్ రెడ్డి అధ్యక్షతన సీడ్ ఎన్జీవో ఆధ్వర్యంలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి సాంకేతిక సహకారంతో శనివారం నీటి సంరక్షణ, వినియోగం, శాంతి కోసం నీరు అనే స్థిరమైన అభివృద్ధి లక్ష్యం 6 నిబంధన ప్రకారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లో నీటి ఎద్దడికి తావు లేకుండా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ హయత్ నగర్ సర్కిల్ అధికారి మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు నీటి వనరులను అందజేయడంలో ప్రతి ఒక్క వ్యక్తి బాధ్యత తీసుకోవాలని కోరారు. ఆర్‌డబ్ల్యూహెచ్ఎస్ నిర్వాహణ అధికారి జాల సత్య నారాయణ మాట్లాడుతూ భూగర్భజలాలు అడుగంటకుండా ఉండాలంటే ఇంకుడు గుంతలతో పాటు, ఎండిపోయిన బోర్ల అవసరాలలో సమంతరంగా ఇంజక్షన్ బోర్‌వెల్స్ వేసుకోవాలని కాలనీ వాసులకు సూచించారు. అనంతరం సీడ్ ఎన్జీవో సీఈవో నాగ బ్రహ్మచారి, ఎస్ వెంకటేశ్వర్లు, తదితర అధికారులు కాలనీ వాసులతో ఇంకుడు గుంత పునరుద్ధరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాక్టమ్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వినోద్ రెడ్డి, కాలనీవాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటికలో వసతులు కల్పించాలని నిరసన



నవతెలంగాణ - హయత్ నగర్

మన్సూరాబాద్ రెవెన్యూ సర్వేనెంబర్ 4,6లో ఉన్న మాదిగ స్మశాన వాటికలో వసతులు కల్పించాలని కోరుతూ మాదిగ కులస్తులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జీహెచ్ఎంసీ నిధులు రూ.36లక్షలు మంజూరయ్యాయని, పనులు చేపడుతున్న తరుణంలో అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారని ఆరోపించారు. గత 14 ఏండ్లుగా స్మశాన అభివృద్ధిని అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటూనే ఉన్నారని ఆరోపించారు. అటవీశాఖ అధికారులకు పలు సందర్భాలలో స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని కోరుతూ వినతి పత్రాలను అందజేసినట్టు గుర్తుచేశారు. ఇప్పటివరకూ ఎటువంటి అభివృద్ధి చేయలేదని, కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని కోరారు. లేదంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో యంజాల రమేష్ సురేష్, చందు, యాదగిరి, సత్య, సాయి కిరణ్, చింటూ, శివ పాల్గొన్నారు.

రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మెన్‌కు సన్మానం



నవతెలంగాణ - బడంగ్‌పేట్

తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ నూతన చైర్మన్ ఇరవతి అనిల్ కుమార్‌ను రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్న రవి కుమార్ నేత ఆధ్వర్యంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం వలన కుల మతాలకు అతీతంగా పేదలు ఎంతో అభివృద్ధి చెందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రేటర్ హైదరాబాద్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు మచ్చ వరలక్ష్మీ నేత, టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి సత్య సాయి బాబు నేత, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగ ఉపాధ్యక్షులు కర్నాటి లింగాయ నేత, భువనగిరి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ నేత, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బలే ప్రవీణ్ కుమార్ నేత, స్టేట్ ప్రధాన కార్యదర్శి బోగ జగదీశ్ నేత, కొనంపేట నర్సింగ్ రావు నేత, వంశీ నేత పాల్గొన్నారు.

శ్రీకాంత్ గౌడ్‌ను కలిసిన పెద్దవూర బ్రహ్మయ్య

నవతెలంగాణ- నాగోల్



తెలంగాణ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన నూతి శ్రీకాంత్ గౌడ్ ను శనివారం కాంగ్రెస్ నాయకుడు పెద్దవూర బ్రహ్మయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మద్దెల వినయ్ కుమార్, భరత్, రవి, ఉపేందర్, శివ, నవీన్, కార్తీక్, శ్రీను, వెంకటేష్ ఉన్నారు.

ముజీబ్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-సిటీబ్యూరో



టీఎన్జీఓస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవ స్థాపకులు డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో శనివారం మెహదీ నవాబ్‌జంగ్ క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో సుమారు 600 మంది రోగుల సహాయకులకు అన్నదానం చేశారు. తన తల్లిదండ్రుల పేరు మీద ముజీబ్ ఈ కార్యక్రమాలు చేస్తున్నారు. భగవంతుడు తనకు ఇచ్చిన దాంట్లో నిరుపేదలకు సహాయం చేయడం తన తల్లిదండ్రుల కోరిక అని ఈ సందర్భంగా ముజీబ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు కే.ఆర్. రాజ్ కుమార్, కుర్రాడి శ్రీనివాస్, బుల్లిగిద్ద శంకర్, మొహమ్మద్ అబ్దుల్ వహీద్, ముస్తఫా షరీఫ్, హబీబ్ చవుస్, మొహమ్మద్ అబ్దుల్ ముస్తఫా(గిడ్డు) పాల్గొన్నారు.

సుధీర్‌రెడ్డి పార్టీ మారాల్సిన అవసరం లేదు: గుర్రం శ్రీనివాస్

నవతెలంగాణ- హయత్‌నగర్



ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి జంప్ చేయడానికి నీకు సిగ్గు లేదా? అని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌పై కాంగ్రెస్ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి సాకుతో దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పార్టీ మారాల్సిన అవసరం లేదన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ సమస్యలపై గతంలో మల్కాజిగిరి ఎంపీగా చేసిన సీఎం రేవంత్ రెడ్డికి పూర్తి అవగాహన ఉందని, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మధుయాష్కీ గౌడ్, మల్ రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఇంకా చాలా మంది నాయకులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి గురించి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో మాజీ సీఎం కేసీఆర్ లాగా ఫామ్ హౌస్ లో ఉండి పాలన సాగించే ప్రభుత్వం ఇది కాదన్నారు. ప్రజా భవనానికి వెళ్లి నేరుగా సీఎంను కలిసే విధంగా కొనసాగుతోందని అన్నారు. మీరు అంతగా కావాలనుకుంటే మా నాయకులతో కలిసి వెళ్లినా సీఎం మీకు అపాయింట్మెంట్ ఇచ్చి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. అంతేగాని అభివృద్ధి సాకుతో మళ్లీ పార్టీ మారి మీ సొంత అభివృద్ధి చేసుకోవాలనుకుంటే.. ఎల్బీనగర్ ప్రజలు చూస్తూ ఊరుకోరు అని, కబడ్దార్ సుధీర్ రెడ్డి అని హెచ్చరించారు. పార్టీని వీడిన తర్వాత కాంగ్రెస్ పార్టీని, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలను తీవ్ర స్థాయిలో విమర్శించిన వ్యక్తి.. మళ్లీ కాంగ్రెస్‌లోకి రావాలనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంజుల రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు పన్యాల జైపాల్ రెడ్డి, స్వామి, రమేష్, పాషా, శివ పాల్గొన్నారు.

ప్రపంచ క్షయ దినోత్సవంపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ - హయత్ నగర్

ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా హయత్ నగర్‌లోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జిల్లా క్షయ నియంత్రణ అధికారిణిని డాక్టర్ అరుణ కుమారి ఆధ్వర్యంలో శనివారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 నాటికి క్షయ వ్యాధిని దేశంలో పూర్తిగా నిర్మూలించడమే భారత ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. అందుకు అనుగుణంగా రంగారెడ్డి జిల్లాల్లోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన చేపడుతున్నామన్నారు. అదేవిధంగా డయాబెటిస్ క్యాన్సర్ రోగులను ఓల్డ్ ఏజ్ హోమ్ లను పూర్తిగా ఆక్టివ్ కేస్ ఫైండింగ్ కార్యక్రమం ద్వారా సర్వే నిర్వహించి, క్షయ అనుమానితులను గుర్తించి ట్రూ నాట్, సీ బీ నాట్, ఎక్స్ రే ద్వారా పరీక్షలు నిర్వహించి నిర్ధారణ జరిగిన వారందరికీ ప్రభుత్వం ఉచితంగా మందులు ఇచ్చి వ్యాధిని నయం చేస్తుందన్నారు. చికిత్స పొందుతున్న ప్రతి రోగికి మందులు వాడిన కాలంలో ప్రతి నెల రూ.500 నగదును వారి ఖాతాలో జమ చేస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 18,102మంది రోగులకు 5.4కోట్ల రూపాయలు జమ చేసిందని, నిక్షేమిత్రాల ద్వారా టీవీ అసోసియేషన్ రెడ్ క్రాస్ లాలన ఫౌండేషన్, అభయ ఫౌండేషన్, అపోలో టైర్స్ ఫౌండేషన్ ద్వారా న్యూట్రిషన్ కిట్స్ ప్రతి రోగికి 6నెలలు అందిస్తున్నామన్నారు. ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో ప్రతి మండలంలో ఒక గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలందరికీ టీబీ నిర్ధారణ పరీక్షలు చేసి క్షయ రహిత గ్రామంగా ప్రకటించారని గుర్తు చేశారు. క్షయ వ్యాధి బారిన పడి చికిత్స పొంది నయం అయిన వారు 2022లో 92శాతం మంది అని వెల్లడించారు.



ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

- సెంట్రల్ జోన్ డీసీపీ అక్షన్ష్ యాదవ్



నవతెలంగాణ - ముషీరాబాద్

ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందించాలని సెంట్రల్ జోన్ డీసీపీ అక్షన్ష్ యాదవ్ అన్నారు. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆకస్మికంగా సందర్శిం చారు. పోలీస్ స్టేషన్ లో రికార్డ్స్ ను ఆయన పరిశీలించారు. కేసుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎస్ఐలు నాగరాజు, శశిపాల్ రెడ్డి, మౌనికలతో పాటు స్టేషన్ సిబ్బందితో మాట్లాడారు. తర్వాత చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య పోలీస్ స్టేషన్ గురించి డీసీపీకి వివరించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ సమస్యాత్మక ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నేరాలను నియంత్రించాలని సూచించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు

- అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రవికుమార్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలుఉంటాయని అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎల్ రవికుమార్ అన్నారు.అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్స స్టేషన్ పరిధిలో నిర్వ హించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 23 మంది మందుబాబులను నాంపల్లిలోని కోర్టులో ట్రాఫిక్ పోలీసులు హాజరుపరిచారు. న్యాయమూర్తి 23 మంది లో ఏడుగురికి నాలుగు రోజుల జైలు, ఒకరికి రెండు రోజుల జైలు వేధిస్తూ తీర్పునిస్తూ, ఒక్కొక్కరికీ రూ. 2100చొప్పున జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారని చెప్పారు. వారి వద్ద నుంచి మొత్తం రూ 56 వేల 700ఫైన్ వసూలైనట్టు తెలిపారు.



అంతులేని దోపిడీకి పాల్పడుతున్న బీజేపీ పాలకులు

- ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



నవతెలంగాణ-ముషీరాబాద్

భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు వంటి ఆనాటి స్వాతంత్ర్య సమరయోధుల అసమాన త్యాగాలు చేసి దేశం కోసం ప్రాణాలు అర్పిస్తే, నేటి బీజేపీ పాలకులు నేడు దేశంలో అంతులేని దోపిడీ చేస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్ , రాజ్‌గురు ల 93 వ వర్ధంతి సందర్భంగా, దోమలగూడ, ఏవి కాలేజీ వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఆయనతో పాటు ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, ఎంఏ. మజీద్ తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్.దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్ సింగ్, శివరామ్ రాజ్‌గురు, సుఖ్‌దేవ్ థాపర్ అనే ముగ్గురు వీర స్వాతంత్ర్య సమరయోధులు వారి ప్రాణాలు అర్పించి, దేశ స్వాతంత్రం సాధించడంలో మార్గం సుగమం చేశారని గుర్తు చేసారు. భగత్ సింగ్ వంటి వ్యక్తులు స్వేచ్ఛ కోసం బ్రిటిష్ రాజ్ శాసనాన్ని సవాలు చేసి తమ జీవితాలను త్యాగం చేశారని తెలిపారు. ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తూ దుర్మార్గమైన పాలనా కొనసాగించారని, నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా అలాగే ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తూ దుర్మార్గమైన పాలనా కొనసాగిస్తున్నారని అన్నారు. బీజేపీ ముందు తలవంచడానికి సిద్ధంగా లేని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వంటి ప్రతిపక్ష నేతలను ఈడీ, సీబీఐ ద్వారా వేధిస్తు, బూటకపు కేసులు నమోదు చేసి జైళ్లకు పంపుతున్నారని పేర్కొన్నారు. 2014 నుంచి ఈడీ, సీబీఐ కేసులు నాలుగు రెట్లు పెరిగాయని, 95 శాతం కేసులు ప్రతిపక్ష నేతలపైనే ఉన్నాయన్నారు. మోడీ ప్రభుత్వం ఈడీ, సిబిఐ ద్వారా ప్రతిపక్ష నేతలను వేధించడం ఆపకపోతే తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ప్రతిపక్ష నేతలపై ఈడీ, సిబిఐ బూటకపు కేసులను నిరసిస్తూ ఈ నెల 26 హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తుందని, రాష్ట్రంలో అన్ని ప్రతిపక్ష పార్టీల నేతలు పాల్గొంటారని వెల్లడించారు. ఆప్ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ మల్లంగి మాట్లాడుతూ ఆనాటి స్వాతంత్ర సమరయోధులు ప్రాణాలు అర్పించి దేశంలో స్వేచ్ఛ, స్వాతంత్రం తీసుకొచ్చారని, బ్రిటీష్‌వారు దేశ సంపదను దోచుకున్న విధంగానే నేడు బీజేపీ భారతదేశాన్ని దోచుకుంటుందని ఆరోపించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఏ పాత్రలేని బీజేపీ ను ప్రజలు తరిమికొట్టే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ అధికార ప్రతినిధులు అక్షయ్, జావీద్ షరీఫ్, దివ్యంగా కమిటీ చైర్మెన్ దర్శనం రమేష్, నేతలు కొడంగల్ శ్రీనివాస్, మౌనిక, రాకేష్ రెడ్డి, అనుజ్ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు

- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు సీజ్ చేసిన నగదు విడుదలకు జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీలో చైర్మెన్‌గా అడిషనల్ కమిషనర్ డి. సరోజను,కన్వీనర్ గా ఎలక్షన్ ఎక్స్పెండిచర్ మానిటరింగ్ నోడల్ అధికారి వి. శరత్ చంద్ర ,సభ్యులుగా హైదరాబాద్ డీటీఓ వసుంధర, జీహెచ్ఎంసీ జాయింట్ కమిషనర్ సంధ్యను నియమించినట్టు తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు రూ. 50 వేలకు మించి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న నగదు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. సీజ్ చేసిన నగదుకు సంబంధించి సంబంధిత వ్యక్తులు పూర్తి ఆధారాలను జిల్లా గ్రీవెన్స్ కమిటీలో సమర్పిస్తే కమిటీ పరిశీలించి సరైన ఆధారాలు ఉంటే సీజ్ చేసిన నగదును విడుదల చేస్తారని తెలిపారు. నగదు సీజ్ కు గురైన వారు పూర్తి ఆధారాలతో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని రెండో అంతస్తులో గల జిల్లా గ్రీవెన్స్ కమిటీలో సంప్రదించాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే జిల్లా గ్రీవెన్స్ కమిటీ అధికారులను 9618888110/ 9177872240 సెల్ ఫోన్ నెంబర్లలో సంప్ర దించవచ్చని తెలిపారు. రూ. పది లక్షలకు పైబడి జప్తు చేసిన నగదుకు సంబంధించి హైదరాబాద్‌లోని ఆదాయ పన్ను శాఖ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఆధ్వర్యంలో సీజ్ చేసిన నగదుకు సంబంధించి ఆధారాలను పరిశీలించి నగదును విడుదల చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.



శబ్ద కాలుష్యానికి కారణమైన బైక్‌లపై కొరడా

- పలు ద్విచక్ర వాహనాలు సీజ్..

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తీవ్ర శబ్దం చేస్తూ తోటి వాహనదారులను ఇబ్బందులు గురిచేస్తున్న ద్విచక్ర వాహనదారులపై అబిడ్స్ ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝులిపించారు. అబిడ్స్ చౌరస్తా జీపీఓ వద్ద అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎల్ రవికుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ ఆర్.పాండురాజు బందం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా విపరీతమైన శబ్ద కాలుష్యాన్ని సష్టిస్తున్న రాయల్ ఎన్ ఫీల్డ్ వాహనాలపై చలాన్‌లు వేసి వాటి సైలెన్సర్లను తొలగించారు. ఈ సందర్భంగా అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్ స్పెక్టర్ మాట్లాడుతూ.. పలు ద్విచక్ర వాహనాలను గుర్తించి వాహనాలకు ఉన్న సైలెన్సర్లను తొలగించామన్నారు. ఎవరైనా ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని వాహనదారులను హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు.

నేడు విజయాక్షరం పుస్తకావిష్కరణ

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

తాను రచించిన విజయాక్షరం పుస్తకాన్ని ఆదివా రం మేడ్చల్ రావల్ కోల్ జయదర్శిని టౌన్షిప్ బ్లాక్ -సీలో గల స్టైల్ సీనియర్ సిటిజన్ హోమ్‌లో ఆవిష్కరిస్తున్నట్టు ప్రముఖ రచయిత్రి జి. విజయలక్ష్మి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. విజయక్షరం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రచయిత పారిశ్రామికవేత్త డాక్టర్ చెక్కిళ్ల రాజేంద్ర కుమార్ హాజరవుతారని చెప్పారు. పెద్ద ఎత్తున కవులు, రచయితలు, సీనియర్ సిటిజన్స్ పాల్గొనాలని పిలుపునిచ్చారు



నీటిని ఆదా చేస్తేనే మానవ మనుగడ..

- డీజీఎంలు మహ్మద్ హకీమ్, శ్రీనివాస్ రెడ్డిలు..

నవతెలంగాణ-ధూల్ పేట్

నీటిని ఆదా చేస్తేనే మానవ మనుగడ ఉంటుందని మీరాళం ఫిల్టర్ జలమండలి 1, 2 డీజీఎంలు మహ్మద్ హకీమ్. శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని మీరాళం ఫిల్టర్‌లో శనివారం నీటిని ఆదా చేయాలని ర్యాలీ నిర్వహిస్తూ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నీటిని పొదుపు చేయడం అందరి బాధ్యత అన్నారు. ఆదా చేయడంతో పాటు వర్షం నీటిని సంరక్షిం చాలని సూచించారు. వర్షం నీరు వధా కాకుండా ఇంకుడు గుంతల ద్వారా సంరక్షించాలన్నారు. తాడబాన్ బహదూర్ పుర తదితర ప్రాంతాలలో ర్యాలీ నిర్వహిస్తూ నీటిని పొదుపు చేయాలనీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు వి శ్రీనివాస్, ఈశ్వర్, నాగుల శ్రీనివాస్, రమేష్, టెక్నికల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రభుత్వం ప్రోత్సహించాలి

- తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గడిపెల్లి రాజేశ్వర్ రావు



నవతెలంగాణ-అంబర్‌పేట

సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రభుత్వం ప్రోత్సహించాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గడిపెల్లి రాజేశ్వర్ రావు అన్నారు. కాచిగూడలోని గోశాల ఫెడరేషన్ కార్యాలయంలో శనివారం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సేంద్రీయ వ్యవసాయంతో అనేక విధాలుగా లాభాలున్నాయని తెలిపారు. ప్రభుత్వం సేంద్రీయ వ్యవసాయం చేసే విధంగా రైతులను ప్రోత్సహించి, సరైన అవగాహన కల్పించాలని కోరారు. గోశాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు తమవంతు అవగాహన కల్పిస్తున్నట్టు ఆయన తెలిపారు. గోశాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో 2023 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2,600 లేగ దూడలను పేద రైతులకు పంపిణీ చేశామన్నారు. ఎస్టీలకు 1000, ఎస్సీలకు 290, బీసీలకు 497, ఇతరులకు 26, దేవాలయాలకు, వ్యవసాయ విశ్వవిద్యాలయానికి లేగ దూడలను పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ లేగ దూడలను హైదరాబాద్, రంగారెడ్డి, ఖమ్మం, జనగాం, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, సూర్యాపేట, రాజన్న సిరిసిల్లా తదితర జిల్లాల్లో రైతులకు అందజేశామని చెప్పారు. పశు సంపదతో సేంద్రీయ వ్యవసాయం ఏవిధంగా చేయాలో గ్రామాల్లో రైతులకు వివరిస్తున్నట్టు తెలిపారు. గో పేడ, గో మూత్రంతో ఫినాయిల్, రాఖీలు, దీపాలు, అగరవత్తుల తయరీలో ఇప్పటి వరకు 40 మంది మహిళలకు శిక్షణకు ఇచ్చామని తెలిపారు. గోఆధారిత ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. లక్కరాజు మురళీధర్ రావు, అజ్మీరా రవి, భాస్కర్, రమేష్, వెంకట్, గణేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని పార్టీలు బీసీలకు 10 సీట్లు ఇవ్వాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య
- బి.సి భవన్ నుంచి ప్రారంభమైన బి.సి జోడో యాత్ర



నవతెలంగాణ-ముషీరాబాద్

రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బీసీలకు 10 పార్లమెంటు సీట్లు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. శనివారం జాతీయ బి.సి యువజన సంఘం అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్ అధ్యక్షతన తెలంగాణ జిల్లాల వారిగా బి.సి జోడో యాత్ర విద్యానగర్ బీసీ భవన్ నుంచి ప్రారంభమైంది. ఈ యాత్రకు ఎంపీ ఆర్ కష్ణయ్య హాజరై మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీసీలకు చాలా తక్కువ సీట్లు ఇచ్చారన్నారు. అధికార పార్టీ - ప్రతిపక్ష పార్టీల మధ్య హెూరాహెూరీ పోరు ఉన్నందున గెలుపు గుర్రాలు, ఆర్థిక బలం అంటూ బీసీ అభ్యర్థులకు అన్యాయం చేశారని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని.. బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని.. బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉందని.. కావున బి.సి.లకు ఇవ్వడానికి ఎవరూ సాకులు చెప్పనవసరం లేదన్నారు. ఈ మూడు పార్టీలు బి.సి.లకు సీట్లు ఇస్తే గెలిపించుకుంటామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు సామాజిక న్యాయం నినాదం ఇస్తూ పరుగులు తీస్తుంటే మన రాష్ట్రంలో అన్ని స్థాయిలలో టికెట్ల కేటాయింపులలో, నామినేటెడ్ పోస్ట్ ల కేటాయింపులలో బీసీలకు అన్యాయం చేస్తున్నారన్నారు. మొత్తం కేంద్ర బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి భిక్షం ఇచ్చినట్టుగా కేవలం రూ. 2150 కోట్లు మాత్రమే కేటాయించి బీసీలకు అన్యాయం చేశారన్నారు. ఎస్సీ/ఎస్టీల జనాభా ను కులాల వారిగా సేకరిస్తున్నారని.. బీసీల జనాభా సేకరించడానికి అభ్యంతరాలు ఏమిటి? అని ప్రశ్నించారు. బీసీ జనాభా లెక్కలు చేయాలంటే అనేక అభ్యంతరాలు చెబుతున్నారని.. ఈ వైఖరి మార్చుకోకపోతే బీసీలు తిరగబడతారని హెచ్చరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు 50 శాతం టికెట్లు కేటాయించి పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్ కల్పించాలని.. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కష్ణ, నీల వెంకటేష్, జీలపల్లి అంజి, నందగోపాల్, రాజ్ కుమార్, వేముల రామకష్ణ, ఉదయ్, భాస్కర్ ప్రజాపతి, మోడీ రాందేవ్, ప్రవీణ్ ముదిరాజ్ ,నాగరాజ్, మావు, విశాల్ రోహిత్, భరత్, లోకేష్, వరుణ్ నందకిషోర్ ప్రీతం, సిద్ధార్థ తదితర నాయకులు పాల్గొన్నారు

దేశ సంపదను తాకట్టు పెడుతున్న మోడీ

- పి.వై.ఎల్, పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్, పి. రామకృష్ణ



నవతెలంగాణ-ముషీరాబాద్

దేశ సంపదను మోడీ ప్రభుత్వం తాకట్టు పెడుతున్నదని, భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని పి.వై.ఎల్, పి.డి. ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్, పి. రామకృష్ణ పిలుపునిచ్చారు. షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా పి.వై.ఎల్, పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో విద్యానగర్ లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి రాంనగర్ చౌరస్తాలో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో యువత పాత్ర ఎనలేనిదని, త్యాగ జీవి భగత్ సింగ్ అమరత్వం మరువలేనిదన్నారు. అంతటి త్యాగాలను విస్మరిస్తూ.. నేటి పాలకులు దేశాన్ని తాకట్టు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో దొంగలు పడ్డట్టుగా సంపద అంతా లూటీ చేస్తూ కొందరికే సిరి సంపదలు అందేలా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా అదానీ, అంబానీలకు అమ్మేస్తూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్నారని, పైగా పాని పూరి బండ్లు పెట్టుకుని బతకండని యువతను హేళన చేస్తూ మాట్లాడుతున్నారని అన్నారు. మత విద్వేషాలు రెచ్చగొడుతూ దేశాన్ని నిత్య రావణ కాష్టంలా మారుస్తున్నారని అన్నారు. మత విద్వేష పాలకులకు యువత తగిన బుద్ధి చెప్పాలని, భగత్ సింగ్ స్ఫూర్తి తో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీల జాతీయ కన్వీనర్ ఎస్. నాగేశ్వర రావు, పి.డి.ఎస్.యు, పి.వై.ఎల్ గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. అనిల్, ప్రవీణ్, రవి కుమార్, భూషణ వేణి, కృష్ణ, నాయకులు సుమంత్, రాకేష్, భాను, కావ్య, అఖిల, కిరణ్, శ్రీనివాస్, భూషణ్, మల్లేష్, బాలు, ప్రకాష్, మనోహర్, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా మార్చి 21-23 వరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, బిగ్ డేటా అనలిటిక్స్‌పై నైపుణ్య శిక్షణను విజయవంతంగా నిర్వహించింది. పాండిచ్చేరి యూనివర్శిటీ నుంచి 83 మంది విద్యార్థులు, అధ్యాపకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఫీడ్‌బ్యాక్, వాలెడిక్టరీ సెషన్‌లో ఈఎస్‌సీఐని అభినందించారు. పరిశ్రమ, అకడమిక్, రీసెర్చ్, స్టార్టప్ ఎకోసిస్టమ్ నుంచి నిపుణులు ప్రాక్టికల్ ట్రైనింగ్ సెషన్‌లను నిర్వహించారని పేర్కొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



'దేశ విముక్తి కోసం ప్రాణాలు విడిచిన మహనీయులు'

నవతెలంగాణ - ధూల్ పేట్

పరాయి పాలన నుంచి దేశ విముక్తి కోసం ప్రాణాలను తణప్రాయంగా విడిచిన మహనీయులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లనీ మిత్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్ అన్నారు. శనివారం చాత్రినాక మిత్ర యువజన సంఘంలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ 93వ వర్ధంతి కార్యక్రమంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం మార్చి 23న షహీద్ దివాస్‌గా జరుపుకుంటున్నామని, నేటి యువతకు భగత్ సింగ్ స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. సంఘం సంయుక్త కార్యదర్శి బి.కొటేష్, సభ్యులు బి.వెంకటేష్ చారి, మొక్షిత్, సుశాంత్, రిషి, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

'జర్నలిస్టులకు రాజేశ్వరరావు మార్గదర్శకం'

నవతెలంగాణ-హిమాయత్ నగర్



నేటి తరం జర్నలిస్టులకు సీనియర్ పాత్రికేయులు సి. హెచ్. రాజేశ్వరరావు మార్గదర్శకులని భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు అన్నారు.నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి రాజేశ్వరరావు పని చేశారని తెలిపారు.ప్రముఖ సీనియర్ పాత్రికేయులు స్వర్గీయ సి.హెచ్.రాజేశ్వరరావు వర్ధంతి సందర్భంగా శనివారం హిమాయత్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేశ్వరరావు పేద, మధ్య తరగతి ప్రజల పక్షాన నిలబడి అనేక కథనాలు రాశారని, ప్రభుత్వాల కండ్లు తెరిపించారని, ప్రజల పక్షాన నిలబడ్డారని ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.మాల మహానాడు నేత నక్కా దేవేందర్, నాయకులు రామారావు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా నివాళులు

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా గౌలిగూడ వద్ద భగత్ సింగ్ విగ్రహానికి గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు ఆర్ ఏ వినోద్ కుమార్, బీసీ వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ శేఖర్ తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు.



మతోన్మాద శక్తులను ఓడిద్దాం

- ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర

నవతెలంగాణ-హిమాయత్ నగర్

భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో మతోన్మాద శక్తులను ఓడిద్దామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిన మోడీని ఈ ఎన్నికల్లో ఓడిద్దామని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర పిలుపునిచ్చారు.భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతిని పురస్కరించుకుని ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం హిమాయత్‌నగర్‌లోని ఎన్.సత్యనారాయణరెడ్డి భవన్ నుండి రామ్ కోఠిలోని భగత్ సింగ్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కె.ధర్మేంద్ర మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, 12 ఏండ్ల అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ యువప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీమన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఆర్.బాలకృష్ణ, కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, ఏఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మెట్టు చైతన్య కార్యదర్శి గ్యార నరేష్, నేతలు అనిల్, శరత్, భూపతి, రాహుల్, సాహిత్, భాస్కర్, సహజద్, ప్రవళిక, అనసూయ, మధురిమ, మౌనిక, సంగీత, మృణాళిని తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత స్థానాల్లో మహిళలు నాయకులుగా రాణించాలి

- మహిళా విశ్వ విద్యాలయం ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎం. విజ్జులత



నవతెలంగాణ - ధూల్‌పేట్

అత్యున్నత స్థానాల్లో మహిళలు నాయకులుగా రాణించాలని తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ ఆచార్య యం. విజ్జులత అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి సౌజన్యంతో "సామాజిక సమ్మిళిత అభివృద్ధిలో మహిళల పాత్ర" అనే అంశంపై జరుగుతున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. అన్ని రంగాల్లో మహిళల ప్రతినిధ్యం పెరిగినపుడు మాత్రమే సామాజిక ప్రగతి వేగవంతమవుతుందని అన్నారు. సిటీ కళాశాలలో ఎన్నో ప్రామాణికమైన జాతీయ, అంతర్జాతీయ సదస్సులు నిర్వహించడం అందరికీ ఆదర్శనీయమన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న అనురాగ్ విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య సమీన ఫాతిమా మాట్లాడుతూ మహిళలను అణచివేసినంతకాలం సమాజం ముందుకు పోదని చెప్పారు.. మహిళా సమానత్వ సాధనకు అందరూ కషి చేయాలన్నారు. వ్యవసాయ విశ్వ విద్యాలయం పూర్వ ఆచార్యులు డాక్టర్.విజయ ఖాదర్ మాట్లాడుతూ.. మహిళా చేపట్టిన ప్రతీ పని విజయవంతమవుతుందని అన్నారు. ప్రముఖ శాస్త్రవేత్త కైసర్ జమీల్ మాట్లాడుతూ.. సిటీ కళాశాలలో మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. కేంద్ర కుటుంబ సంక్షేమ శాఖ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్.యం. అనురాధ మాట్లాడుతూ.. మహిళల సర్వతోముఖ వికాసానికి మరింత విస్తతంగా మేధోపరమైన చర్చలు జరగాలని అన్నారు. సాంకేతిక సదస్సులో ప్రధానవక్తగా పాల్గొన్న ప్రముఖ పర్యావరణ వేత్త ఆచార్య పురుషోత్తమరెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలో జరిగిన పర్యావరణ ఉద్యమాలన్నిటికీ మహిళలే మార్గదర్శకులుగా నిలిచారని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ మాట్లాడుతూ.. వివిధ దశల్లో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం దిశగా పరిశోధనలు జరగాలని సూచించారు. విద్యార్థుల మేధో వికాసానికి దోహదం చేసే విధంగా అనేక అంతర్జాతీయ, జాతీయ సదస్సులు సిటీ కళాశాలలో తరచుగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. బెంగుళూరు నుండి డాక్టర్. అవధానం వనజ, డాక్టర్ హెచ్.పి.రాణి అంతర్జాలం ద్వారా ప్రసంగించారు. డాక్టర్.రుక్మిణి, డాక్టర్.రవి బాబు సాంకేతిక సదస్సుల్లో పత్ర సమర్పణ చేశారు. సదస్సు సంచాలకులు డాక్టర్.వి.శ్రీదేవి అంతర్జాతీయ సదస్సు జరిగిన తీరుతెన్నులను వివరించారు. సభలో పత్రసమర్పణ చేసిన వివిధ కళాశాలల విశ్వవిద్యాల యాల ఆచార్యులకు అతిథులు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. అతిథులను ప్రిన్సిపాల్ ఆచార్య బాలభాస్కర్ సత్కరించారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి డాక్టర్.శోభారాణి, డాక్టర్.సజన, ప్రత్యూషల నేతత్వంలో 40 మంది విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఉప సంచాలకులు డాక్టర్ సబిత, డాక్టర్ చిత్తరంజన్ సదస్సును సమన్వయం చేశారు. కళాశాల మహిళా సాధికారత విభాగం సభ్యులు అవధానం సుజాత, డాక్టర్. నర్మద, వేదవతి, డాక్టర్.సుదక్షణ, డాక్టర్.కృష్ణవేణి తదితరులు వివిధ సమావేశాలకు అధ్యక్షులుగా వ్యవహరించారు. కళాశాల ఎన్ సి.సి, ఎన్.ఎస్.ఎస్ వలంటీర్లు సదస్సు నిర్వహణలో తోడ్పాటునందించారు.

రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

- కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్



నవతెలంగాణ-దుండిగల్

రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే ప్రధాన ధ్యేయంగా పని చేస్తామని 7వ డివిజన్ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజినీ, వారి కుమార్తె, వారి సోదరితో కలిసి కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్‌ను ఆమె నివాసంలో కలిశారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 129వ డివిజన్ సంజయ్ గాంధీ నగర్‌లో నారాయణ, శివకుమార్, అజయ్ కుమార్, ఆధ్వర్యంలో కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో దాదాపు 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, 130వ డివిజన్ అధ్యక్షుడు సోమన్న శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ జనరల్ సెక్రెటరీ గొల్ల జాన్ తదితరులు పాల్గొన్నారు.

మతతత్వం సమాజాభివృద్ధికి శత్రువన్న భగత్‌సింగ్



- డీవైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు కీలుకానీ లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సీఐటీయూ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమాన్ని సీఐటీయూ షాపూర్ నగర్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ మతతత్వం సమాజాభివృద్ధికి శత్రువని భగత్‌సింగ్ అన్నారన్నారు. మతం వ్యక్తిగత అంశంగా ఉండాలి తప్ప రాజకీయాల్లో చొరబడి మతోన్మాద రూపం తీసుకున్నప్పుడు దాన్ని ఒక పెద్ద శత్రువుని ఎదుర్కోవాలని చెప్పారు. దేశానికి పొంచి ఉన్న మతతత్వ ప్రమాదాన్ని, 90 ఏండ్ల క్రితమే భగత్‌సింగ్ గుర్తించగలిగాడన్నారు. స్వాతంత్రోద్యమ పోరాటంలో విప్లవకారునిగా త్యాగం, ధైర్య సాహసాలకు మారుపేరుగా, దేశం గర్వించదగ్గ గొప్ప దేశభక్తుడు భగత్‌సింగ్ అన్నారు. నేడు దేశంలో మనువాద సిద్ధాంత పునాదుల మీద నిర్మితమైన, మతతత్వ బీజేపీ అధికారాన్ని శాసిస్తోందని.. దాని అసలు లక్ష్యం లౌకిక భారతదేశాన్ని మత రాజ్యంగా మార్చడం అన్నారు. మరోసారి మతతత్వ బీజేపీ అధికారం చేపడితే దేశానికి, దేశ ప్రజలకే కాదు ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి ప్రమాదం అని చెప్పారు. బీజేపీ మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా దేశాన్ని కాపాడుకునేందుకు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల పోరాటస్ఫూర్తితో ముందుకు సాగడమే నేటి యువత కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీనివాస్, ఖలీల్, అంజయ్య, సీఐటీయూ నాయకులు దేవదానం, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో అసమానతలపై కొట్లాడాలి

- మతోన్మాదానికి వ్యతిరేకంగా శాస్త్రీయ విద్య, ఉపాధి కోసం పోరాడాలి
- ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్
- జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన



నవతెలంగాణ-సిటీబ్యూరో

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో సమాజంలోని అసమానతలపై కొట్లాడాలి అని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ అన్నారు. షాహీద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్ దేవ్ 93వ వర్ధంతి సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకులు సీహెచ్ కస్తూరావు, రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ 23 ఏండ్ల వయసులోనే బ్రిటీష్ సామ్రాజ్యవాదుల దాస్య శంఖలాల నుంచి భారతదేశం విముక్తి కోసం చిరునవ్వుతో ఉరికంబాన్ని ముద్దాడిన యువ కిశోరాలు భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ అనీ, వారి పోరాట చరిత్రను కనుమరుగు చేసి మతం పేరుతో ప్రజలను విడగొట్టి రాజకీయ అధికారాన్ని కొనసాగించా లని చూస్తున్న బీజేపీని గద్దె దింపడమే భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌లకు అర్పించే నిజమైన నివాళి అవుతుందన్నారు. వారి స్ఫూర్తితో సమాజంలోని అంతరాలపై పోరాడాలన్నారు. 76 ఏండ్ల తర్వాత మళ్లీ నాటి బ్రిటీష్ వ్యతిరేక పోరాటం తరహాలో మరో స్వాతంత్ర్యోద్యమానికి నాంది పలకాల్సిన సమయమిదనీ, బ్రిటీష్ నిర్భంధకాండ నుంచి భగత్‌సింగ్ ఆవిర్భవించినట్టే నేడు బీజేపీ మతోన్మాద వ్యతిరేక పోరాటంలో నుంచి చరిత్రను తిరగరాసే కొత్త తరం ఆవిర్భవిస్తుందనీ, అయితే ఈతరం ఎటువైపు నిలబడాలో నిర్ణయించుకోవాలన్నారు. భగత్‌సింగ్‌లా పోరాడి దేశ సమైక్యతను కాపాడాలా? సంఘ్ పరివార్‌లా దేశ విచ్ఛిన్నకులుగా మారాలా? భగత్‌సింగ్ సాక్షిగా మార్పునకు స్వాగతం పలికే తరానికి ఇది చరిత్ర విసురుతున్న సవాల్ అన్నారు. భగత్‌సింగ్ రాజకీయ జీవితం సుమారు ఏడేండ్లే అయినా, ఈ స్వల్ప రాజకీయ జీవిత కాలంలో విప్లవ దార్శనికతనీ, సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయ చైతన్యాన్నీ, విస్పష్టమైన సోషలిస్టు లక్ష్యాన్ని చాటడంతోపాటు వాటిని సాధించటానికి అవసరమైన అంకురిత దీక్షా తత్వాన్నీ, త్యాగ నిరతిని భగత్‌సింగ్ ప్రదర్శించాడనీ, కానీ ఆయన విప్లవ స్ఫూర్తిని నేటి పాలకులు విస్మరించే పనిలోనే ఉన్నారన్నారు. తన ప్రతి రాజకీయ దశలోనూ నిజమైన లౌకికవాదిగా జీవించిన భగత్‌సింగ్‌ను లౌకికవాదిగా స్మరించని బీజేపీ పాలకులు సావర్కర్‌ని ఒక వీరునిగా ప్రదర్శిస్తున్నారనీ, తన జీవిత కాలంలో మూడుసార్లు బ్రిటీష్ పాలకులకు, రెండుసార్లు కాంగ్రెస్ వారికి లొంగుబాటు ఇచ్చి జైలు నుంచి బయటపడాలని చూసిన సావర్కర్, త్యాగజీవి భగత్‌సింగ్‌కు సాటిగా ఎలా నిలవగలుగుతాడని ప్రశ్నించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో సమాజంలోని అసమానతలపై కొట్లాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్, వంశీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు భగత్, ఎస్ఎఫ్ఐ నాయకులు రమ్య, ఐశ్వర్య, ధనుష్, శ్రీవాణి, సమత, కృష్ణవేణి, శ్రీనిధి, కీర్తన, రేణుక, వాసు, అజయ్, శ్రీకాంత్, ప్రణయ్, రాజేష్ పాల్గొన్నారు.

మతోన్మాదులను ఓడగొట్టడమే భగత్ సింగ్‌కు మనమిచ్చే నివాళి

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్




నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మతోన్మాదులను ఓడగొట్టడమే విప్లవ వీరుడు భగత్ సింగ్‌కు మనమిచ్చే నివాళి అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్ అన్నారు. షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 93 వ వర్ధంతి సందర్భంగా శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి జగద్గిరిగుట్ట, భగత్ సింగ్ మార్గ్, లెనిన్ నగర్ లోని వారి విగ్రహాలకు సీపీఐ రాష్ట్ర నాయకులు కె.ఏసురత్నం, ఏ.ఐ.వై.ఎఫ్ కార్యదర్శి వెంకటేష్ కమ్యూనిస్టు శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 93 సంవత్సరాల క్రితమే మతం మనుషుల మధ్య విభేదాలను సృష్టిస్తుందని, ఒక ప్రాంతం మరో ప్రాంతం పై, ఒక కులం మరో కులం పై, ఒక మతం మరో మతం పై, ఒక వ్యక్తి మరో వ్యక్తి పై దాడి చెయ్యనటువంటి సమసమాజ నిర్మాణం సోషలిస్టు వ్యవస్థతోనే సాధ్యమని చెప్పారన్నారు. తన ఉరిశిక్ష రద్దు చేసుకునే వీలు ఉన్నప్పటికీ, క్షమాభిక్ష అడగటం సిగ్గుచేటని తన తండ్రితో చెప్పి భారత దేశ మాతమూర్తి కోసం ప్రాణత్యాగం చేసిన విప్లవ మహనీయుడు భగత్ సింగ్ అన్నారు. అలాంటి వారి ఆశయాలను పక్కనపెట్టి క్షమాభిక్ష అడిగి బయటకు వచ్చిన సావర్కర్‌ను వీర్ అంటూ నేటి బీజేపీ పాలకులు వారి వర్ధంతులు, జన్మదినాలు చెయ్యడం సిగ్గుచేటని అన్నారు. మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే మొత్తం చరిత్రను తిరగరాస్తారని అలా జరగకుండా ఉండాలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడగొట్టాల్సిందేనని పిలుపు నిచ్చారు. తెలంగాణ చరిత్రను కూడా రజాకర్ సినిమా పేరుతో అసలైన పోరాటాన్ని పక్కనపెట్టి హిందు, ముస్లింల ఘర్షణలుగా చిత్రీకరించి తెలంగాణ పోరాట చరిత్రను వక్రీకరించడం బీజేపీ విధానాల్లో భాగమేనని చెప్పారు. సీపీఐ మండల కోశాధికారి సదానంద, ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శి వి.హరినాథ్, వంగాల శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు చర్లపల్లి రాములు, కార్యవర్గ సభ్యులు సహదేవరెడ్డి, యువజన నాయకులు బాబు, సీపీఐ నాయకులు సామెల్, రవి, సాయిలు, యాదగిరి, ప్రభాకర్, ఇమామ్, ఆశయ్య తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ బాచుపల్లి సిగ్నల్ రోడ్ వద్ద అడ్వకేట్ కమ్మెట సురేష్ నూతన కార్యాలయానికి విచ్చేసి వారికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.
నవతెలంగాణ-దుండిగల్

ఎస్ఎస్‌డీ కిడ్స్ అండ్ క్రేయాన్స్ స్కూల్‌లో ప్రతిబింబ్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఎస్ఎస్‌డీ గ్రామర్ హైస్కూల్, ఎస్ ఎస్‌డీ కిడ్స్ అండ్ క్రేయాన్స్ సీబీఎస్ఈ స్కూల్ మైదానంలో ప్రతిబింబ్ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. స్కిట్స్ ,ఎక్సీడ్ ఇంగ్లీష్ కాన్సెప్ట్, డాన్స్ ప్రోగ్రామ్స్, సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. స్టేజ్ ఫియర్, బాడీ లాంగ్వేజ్ కమ్యూనికేషన్ స్కిల్స్ వారి సబ్జెక్టులో నుండి టాపిక్స్ తీసుకుని, వాటికి అనుగుణంగా స్పీకింగ్ అండ్ డ్యాన్స్ జోడించి వినూత్న ప్రదర్శనలు నిర్వహించారు. వాటర్ సైకిల్, ఫైవ్ ఎలిమెంట్స్, ఎలక్ట్రో మ్యాగ్నటిజం, జంక్ ఫుడ్ వర్సెస్ హెల్తీ ఫుడ్ ,మాక్ పార్లమెంట్ వంటి థీమ్స్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సురభి రవీందర్ రావు, స్కూల్ డైరెక్టర్స్ చెన్నమనేని స్రవంతి, తేజస్విని రావు, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు, విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రతిబింబ్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నీటిని ఆదా చేద్దాం భావి తరాలను రక్షిద్దాం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో గల పాపిరెడ్డి నగర్‌లోని రాజధాని హై స్కూల్లో శనివారం రోజున ప్రపంచ నీటి దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు అశోక్ మధులత ప్రభ హాజరై నీటి ఆవశ్యకతను తెలియజేశారు. ప్రపంచంలో అతి ముఖ్యమైన వనరుల్లో నీరు ఒకటి నీరు అనేది మన ప్రాథమిక హక్కు మానవాళి మనుగడలో నిత్య జీవన గమనానికి నీరు ఎంతో అవసరమని తెలియజేశారు. నీటిని సంరక్షించడం మన అందరి బాధ్యత అని, అనవసరంగా నీటిని వృధా చేయడం మానుకొని నీటిని తగినంత పొదుపుగా వాడుకొని భావితరాలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ యాద నరేందర్ గుప్తా మాట్లాడుతూ.. సమస్త ప్రాణకోటికి జీవనాధారం నీరు అలాంటి నీటిని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని తెలిపారు. నగరాలు కాంక్రీట్ వనాలుగా మారిపోవడంతో కురిసినటువంటి వర్షము రోడ్లపాలవుతుందని అన్నారు, వర్షపు నీటిని ఆదా చేసేందుకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని సూచించారు. ఇప్పటికే నిర్మించిన ఇంకుడు గుంతలను శుభ్రం చేసుకోవాలని అన్నారు. వాతావరణ మార్పులు జనాభా పెరుగుదల లాంటి కారణాలవల్ల భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తే అవకాశం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరు కూడా నీటి ప్రాముఖ్యత గురించి విస్తృతమైనటువంటి అవగాహన కల్పించాలని తెలియజేశారు. జలమే జీవము నీటిని ఆదా చేద్దాం భవిష్యత్ తరాలకు నీటిని అందిద్దాం.. అనే నానుడితో విద్యార్థులు అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై దుండిగల్ మున్సిపాలిటీలో సమీక్షా సమావేశం



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాలిటీలో కమిషనర్ కే.సత్యనారాయణ రావు నేతృత్వంలో, మున్సిపాలిటీలో పనిచేస్తున్న, మేనేజర్ సానిటరీ ఇన్స్పెక్టర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, వార్డ్ ఆఫీసర్లు, జవాన్లతో మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలుపై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి కిరాణా దుకాణములు, మటన్ షాపులు, చికెన్ షాపులు, కూరగాయల దుకాణాలు, వీధి వ్యాపారులు, వారాంతపు సంతలు, హోటల్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్‌ల యజమానులు సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను 120 మైక్రాన్ల కంటే తక్కువగా ఉన్నటువంటి ప్లాస్టిక్ కవర్లు గాని, బ్యాగులు గాని వినియోగించుట ప్రభుత్వము నిషేధించడం జరిగిందని తెలిపారు. వ్యాపార సముదాయాల యజమానులే కాకుండా మున్సిపాలిటీలోని పట్టణ ప్రజలందరూ కూడా ప్లాస్టిక్ వినియోగం మానుకోవాలని వాటికి బదులుగా ప్రత్యామ్నాయాలు ఉపయోగించాలని పట్టణ ప్రజలను కోరారు. ప్లాస్టిక్ మేనేజ్మెంట్ రూల్స్ 2016 కు విరుద్ధంగా ఎవరైనా 120 మైక్రాన్ల కంటే తక్కువగా ఉన్నటువంటి ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను ఉపయోగించిన యెడల మొదటగా వారికి జరిమానా విధించడం, అప్పటికీ ప్లాస్టిక్ నిషేధాజ్ఞలు ఉల్లంఘించినచో సదరు వ్యాపారాలను సీజ్ చేయడం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల 25వ తారీఖున ప్లాస్టిక్ నిషేధం అమలుపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులతో సమన్వయంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా మార్చుటకు వ్యాపార సము దాయాల యజమానులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ముఖ్యంగా ప్రజల సహకారం చాలా అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నర్సింలు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సాత్విక్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు, సిఎస్సీ మధు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తాం



- కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

హైదర్నగర్ డివిజన్‌లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని స్థానిక కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని కిందికుంట పార్క్‌లో వాకార్స్‌తో కలిసి వాకింగ్ చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పార్క్‌లోకి వాకింగ్‌కు వచ్చే వారికి ఇబ్బందులు తలేత్తకుండా వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సందర్శకుల కోసం పార్క్ గోడలపై వినూత్నమైన చిత్రాల వేయించి, పార్క్ చుట్టుపక్కల మొక్కలు, ఫుట్‌పాత్‌లపై బెంచీలను ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే తరాలకు పచ్చదనాన్ని ఇవ్వడానికి తమవంతు బాధ్యతగా స్థానికులందరూ పార్కులను సంరక్షించుకోవాలన్నారు. ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామన్నారు. సంతులిత, సమగ్ర అభివద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఏ చిన్న సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా అందు బాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

26-28 వరకు జీఐ మహోత్సవ్



- 'ఎంఎల్ఆర్ఐటీ' ఆధ్వర్యంలో నిర్వహణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

దుండిగల్‌లోని లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఈ నెల 26-28 వరకు కాలేజీకి చెందిన ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో జీఐ (జియోగ్రాఫికల్ ఇండికేషన్) మహోత్సవ్‌ను మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్టు కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఫౌండర్ సెక్రెటరీ, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వ చిన్న, మాధ్యమిక పరిశ్రమల శాఖ వారు జియోగ్రాఫికల్ ఇండికేషన్ వస్తువులు, ఉత్పత్తులను ప్రోత్సహించాలని తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా తమ కళాశాలలో మూడు రోజుల పాటు 50 స్టాల్స్‌లో పలు రకాల జియోగ్రాఫికల్ ఇండికేషన్ వస్తువులు, ఉత్పత్తులను ప్రదర్శిస్తారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ ఈ స్టాల్స్‌ను సందర్శించి ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రదర్శనలో ఏర్పాటు చేసే కొన్ని వస్తువులు, ఉత్పత్తుల వివరాలు..

1.పోచంపల్లి చీరలు, 2.బనారస్ చీరలు, 3.నిర్మల్ బొమ్మలు, 4. కొండపల్లి బొమ్మలు, 5.చేర్యాల పెయింటింగ్స్, 6.మహబలిపురం స్టోన్ కార్వింగ్స్, 7.హైదరాబాదీ బిర్యానీ, 8.అరకు అరాబిక కాఫీ,

మొదలైన 50 రకాల వస్తువులు, వంటకాలు, ఉత్పులను ప్రదర్శనలో ఏర్పాటు చేస్తారు.

దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్

- కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

దేశమాత దాస్య శంఖలాలను తెంచేందుకు తన ప్రాణాలను సైతం పణంగా పెట్టిన గొప్ప దేశభక్తుడు షాహిద్ భగత్ సింగ్ అని కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా కూకట్‌పల్లి బస్టాండ్‌లో కాంగ్రెస్ నాయకులు జిట్టా సునీల్ కుమార్ యాదవ్, గూడెపు నాగరాజుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణం త్యాగం చేసి నాటి దేశభక్తులందరికీ భగత్‌సింగ్ ఆదర్శంగా నిలిచాడని, నేటి యువత భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకుని వ్యక్తిగత అభివద్ధిని సాధిస్తూ, దేశ అభివృద్ధిలోనూ పాలుపంచుకోవాలన్నారు. భగత్ సింగ్‌తో పాటు అదే రోజు ఉరికంభమెక్కిన రాజ్ గురు, సుఖదేవ్ లు కూడా చిరస్మరణీయులన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, ఏ బ్లాక్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి, సీపీఐ నాయకులు గూడెపు కొండల్ రావు, సీపీఐ నాయకులు వెంకట్ రెడ్డి, మేకల సుదర్శన్, వీరస్వామి, మేకల రమేష్, గోవింద్ గౌడ్, కృష్ణవేణి, జ్యోతి, మేఘ, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడాలి

- ప్రజాతంత్ర హక్కులను కాల రాస్తున్న నియంతృత్వ ధోరణి
- సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్



నవతెలంగాణ-బాలానగర్

ప్రతిపక్ష పార్టీల నాయకుల అరెస్టులను ఆపాలి సీపీఐ(ఎం) సీపీఐ కూకట్ పల్లి మండల వామ పక్ష పార్టీల డిమాండ్ మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా శనివారం ప్రతిపక్ష పార్టీల నాయకుల అరెస్టులను ఆపాలని కోరుతూ సీపీఐ(ఎం), సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీ నగర్ సీపీఐ(ఎం) కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం.శంకర్ మండల నాయకులు కె.కృష్ణ నాయక్, సీనియర్ నాయకులు చెన్నకేశవులు సీపీఐ మండల కార్యదర్శి కె.కృష్ణ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆరు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రత్యక్ష పార్టీలపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీవ్ర నిబంధాన్ని ప్రయోగిస్తూ ప్రజాతంత్ర హక్కులను కాలరాస్తున్నదని, ఈడీ, ఐటి, సీబీఐలను తమ జేబు సంస్థలుగా వాడుకుంటూ ప్రతి పక్ష పార్టీల నాయకులను భయభ్రాం తులకు గురి చేస్తున్నదని, దీనిలో భాగంగానే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌లు, కేసీఆర్ కూతురు కవితను అరెస్టు చేసిందని ఇదే కాకుండా ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ అకౌంట్‌లను సీజ్ చేసి ఎన్నికల్లో దెబ్బతీయాలని చూస్తున్నదని అన్నారు. బీజేప అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో చట్టంలో జరుగుతున్న పట్టించుకోకుండా బీజేపీ ఇతర రాష్ట్రాల్లో మాత్రం దక్షపూరితంగా వివరిస్తుందన్నారు. ఎన్నికల ఎలక్ట్రో బాండ్లను ఉపయోగించుకుని రూ.6,500 కోట్ల విరాళాలు బీజేపీ పొందిందని ఎస్బిఐ బయటపెట్టిందని సీపీఐ(ఎం) సుప్రీంకోర్టులో పిటిషన్ వేసినందు వల్లే ఈ అవినీతి బయటపడిం దనన్నారు. అందుకే ఇండియా కూటమిని బలహీనపరిచే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రతిపక్ష పార్టీల నాయకులను అరెస్టు చేయడం జరుగుతుం దని, దీన్ని ప్రజాస్వామిక వాదులందరూ ప్రజలు వ్యతిరేకించాలని, మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కలిసికట్టుగా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బీ.శ్రీను, ఎండి. తాజుద్దీన్, సీపీఐ నాయకులు అంజి, రమేష్, ఉపేంద్ర, వసంత, అనిత, ప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డం రంజిత్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలి



- మహిళల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం
- కాంగ్రెస్ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి వి.జగదీశ్వర్ గౌడ్

నవతెలంగాణకూకట్‌పల్లి

గడ్డం రంజిత్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని కాంగ్రెస్ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ పీజేఆర్ ఫంక్షన్ హాల్‌లో, కాంగ్రెస్ నాయకురాలు విద్య కల్పన ఏకాంత్ గౌడ్, ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలు ప్రభుత్వానికి రుణపడి ఉంటారని, అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. మహిళా సాధికారిత కోసం మహిళా పొదుపు సంఘాలకు నిధులు విడుదల చేయడం ప్రభుత్వ పనితీరుకి నిదర్శనం అని కొనియాడారు. మహిళా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యంగా పని చేస్తుందని, రానున్న పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, కూన సత్యం, భాషిపాక నాగమణి యాదగిరి, ఉప్పల విద్య కల్పనా ఏకాంత్ గౌడ్, ముకయ్య, వెంకటస్వామి సాగర్, ఆల్వాల భాస్కర్, లక్ష్మి, మారుమాముల మల్లేష్, దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

చెరువును పరిశీలించిన కొలన్



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14డివిజన్ సర్వేనెంబర్ 324 చెరువు భూమి బీఆర్ఎస్ నాయకుల కబ్జాచేసే ప్రయత్నంలో ఉన్నారని ఆరోపణల నేపథ్యంలో ఆ స్థలాన్ని శనివారం కాంగ్రెస్ నాయకుల నేతృత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హనుమంత రెడ్డి పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి స్థలాన్ని కాపాడే ప్రయత్నం తప్పకుండా చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ శనివారం బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్‌ను, మాజీ మంత్రి కేటీఆర్‌ను వారి ఫామ్‌హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.
నవతెలంగాణ-బంజారాహిల్స్

షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయండి

జర్నలిజం విద్యార్థుల ఫ్లాష్ మాబ్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఆర్ట్స్ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ జర్నలిజం విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 న, ఓయూలో నిర్వహించనున్న జాతీయ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ (జష్న్-ఈ-సైనా)ను విజయవంతం చేయాలని విభాగం విద్యార్థులు కోరారు. దానిలో భాగంగా విభాగం విద్యార్థులు శనివారం సాయంత్రం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట, రాత్రి నగరంలో గల ప్రసాద్ ఐమ్యాక్స్‌లో విద్యార్థులు ఫ్లాష్‌మాబ్‌తో అలరించారు. కార్యక్రమంలో ఓయూ జర్నలిజం విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక వర్గం కోసమే పనిచేస్తున్నా.. రాజకీయాల కోసం కాదు..

- మా హక్కులను ఆత్మ గౌరవన్ని అస్తిత్వాన్ని దెబ్బతీస్తే ఊరుకోం
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ



నవతెలంగాణ-బంజారాహిల్స్

సామాజిక వర్గం కోసమే పనిచేస్తున్నాని..తాను రాజకీయాలు చేయడం లేదని, తమ హక్కులను ఆత్మ గౌరవాన్ని, అస్తిత్వాన్ని దెబ్బతీస్తే ఊరుకునేది లేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన వీడియోలు చూపించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం వస్తే తమకు న్యాయం జరుగుతుంది అనుకుంటే ఇప్పుడు కూడా అన్యాయమే జరుగుతుందన్నారు. గతంలో సీఎం కేసీఆర్ అవలంబించిన విధానాన్ని మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తుందని సూటిగా రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఓ వైపు మాదిగలే నాకు రాజకీయంగా అండదండలు నిలిచారని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చేందుకు మీరు సిద్దంగా ఉన్నారని మందకృష్ణ మాదిగా పశ్నించారు. సంపత్‌కు నాగర్‌కర్నూల్ టికెట్ రాకుండా అడ్డుపుల్ల వేసింది మీరేనని, మీ సొంత నియో జక వర్గంలో మీకు తెలియకుండానే ఏ పనులు జరగవన్నారు. స్థానికేతరుడైన సంపత్‌కు టికెట్ ఇవ్వకుండా మల్లురవికి ఎలా ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో రాజశేఖరరెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి,కోమటి రెడ్డికి మద్దతు ఇచ్చారన్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఎంపీగా గెలిపించేందుకు మాదిగలు సంపూర్ణంగా మద్దతు ఇచ్చిన విషయం మర్చిపో యారన్నారు. రేవంత్‌రెడ్డి ప్రతి గెలుపులో మాదిగల పాత్ర కీలకంగా ఉందని, ఆయన సొంత జిల్లాలో ఎందుకు మాదిగలకు సీటు ఎందుకు ఇప్పించలేక పోయారో తెలిపాలన్నారు. మాదిగ జాతికి రేవంత్‌రెడ్డి తీరని ద్రోహం చేశారని ఆయన స్పష్టం చేశారు. సంపత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో మూడు స్థానాలు మాదిగలకు ఇవ్వాల్సిం దేనని, రేవంత్ రెడ్డి ఏది చెబితే అది మాట్లాడం కాదనీ మాదిగ జాతికి అన్యాయం చేసిన వాడవి అవుతావనీ మా దిగ జాతి ప్రయోజనాల కోసం పని చేయాలని హితవు పలికారు. కెసిఆర్ లాగే..ఇప్పుడు రేవంత్ రెడ్డి వ్యవహరి స్తున్నారని, మీకు కూడా కేసీఆర్ గతే పడుతుందని హెచ్చ రించారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించకపోతే మాది గల తిరుగుబాటు ఎలా ఉంటుందో భవిష్యత్‌లో చూపి స్తామన్నారు. మాదిగలను రెచ్చగొడితే జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, యుద్దమే ఉంటుందన్నారు. చివ రగా తమ జాతి ప్రయోజనాల కోసం ఏరోజు కండువాలు మార్చుకోలేదని, చదువుల కోసం పైరవీలు చేయలేదని, తన ఒంటిపై ఉన్న తమ నల్ల కండువా మారలేదన్నారు. కానీ మీ మెడలో ఎన్ని కండువాలు మారయో మీరు తెలుసుకొనిమాట్లాడాలనిరేవంత్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడారు.

సైబర్ క్రైమ్ అవేర్‌నెస్‌పై కీలక చర్చ

- మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహణ





నవతెలంగాణ-సిటీబ్యూరో

అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2024 సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ ఈ నెలలో నిర్వహించిన అనేక కార్యక్ర మాల్లో భాగంగా తన వైద్యులు, సిబ్బందికి 'సైబర్ క్రైమ్'పై అవగాహనా సెషన్‌ను ఏర్పాటు చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి సైబర్ నేరగాళ్లు, విజంభిస్తున్న సవాళ్లపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమర్థవంతమైన నివారణా చర్యలపై చర్చించారు. విశిష్ట ప్యానెల్, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, న్యాయ నిపుణులు, సైబర్ సెక్యూరిటీ నిపుణులతో కూడినది. ఇందులో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కేవీఎం ప్రసాద్, శబరినాథ్, పార్టనర్, ఎర్నెస్ట్ అండ్ యంగ్, శ్రుతి అయ్యర్, ఎస్ఏ లా వ్యవస్థాపక భాగస్వామి, అడ్వకేట్- ఆన్-రికార్డ్, సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా, సైబర్ బెదిరింపుల బహుముఖ ప్రకతి దశ్యాన్ని పరిశీలించారు. జస్టిస్ నందా ప్రసంగం డిజిటల్ యుగంలో వ్యక్తిగత, సంస్థాగత డేటాను రక్షించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. సైబర్ క్రైమ్‌ను ఎదుర్కోవడంలో చురుకైన చర్యల కీలక పాత్రను నొక్కి చెప్పారు. సెషన్‌లో, వ్యక్తులు, సంస్థలు ఒకే విధంగా ఎదుర్కొంటున్న అత్యంత ముఖ్యమైన సైబర్ బెదిరింపులను ప్యానెల్ విడదీసింది. గుర్తింపు దొంగతనం నుంచి ఆర్థిక మోసం వరకు, దుర్బలత్వాలను ఉపయోగించుకోవడానికి, సున్నితమైన సమాచారాన్ని రాజీ చేయడానికి సైబర్ నేరస్థులు ఉపయోగించే సాధారణ పద్ధతులను చర్చ విశదీకరించింది. సంభావ్య డేటా ఉల్లంఘనలను అడ్డుకోవడానికి వ్యక్తిగత డేటాను సురక్షితంగా పారవేయడం ప్రాముఖ్యత గురించి వ్యక్తుల్లో అవగాహన పెంచడంపై దష్టి పెట్టబడింది. సంభాషణ ఆస్పత్రి వ్యవస్థల హ్యాకింగ్‌పై దష్టి సారించి, ఆరోగ్య సంరక్షణ సంస్థలు ఎదుర్కొంటున్న నిర్దిష్ట సవాళ్లకు విస్తరించింది. ప్యానెల్ ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల్లో సైబర్ సెక్యూరిటీ ప్రోటోకాల్‌లను పటిష్టం చేయడానికి వ్యూహాలను వివరించింది. రోగి సమాచారాన్ని భద్రపరచడానికి, వైద్య వ్యవస్థల సమగ్రతను కాపాడేందుకు బలమైన రక్షణ యంత్రాంగాల కోసం వాదించింది. సైబర్ బెదిరింపులు అధునాతనత, స్థాయిలో అభివద్ధి చెందుతూనే ఉన్నందున, సమిష్టి చర్యలు, అవగాహన అవసరం చాలా ముఖ్యమైనది. ఈ కీలక చర్చను నిర్వహించేందుకు మెడికవర్ హాస్పిటల్స్ ప్రోయాక్టివ్ చొరవ సైబర్ నేరాలను ఎదుర్కోవడంలో చురుకైన వైఖరిని సూచిస్తుంది. డిజిటల్ ఆస్తులను రక్షించడంలో సామూహిక అప్రమత్తత ఆవశ్యకతను నొక్కి చెబుతుంది. ముగింపులో, న్యాయవ్యవస్థ, చట్ట అమలు సంస్థలు, చట్టపరమైన, సైబర్ భద్రత, ఆరోగ్య సంరక్షణ రంగాల వాటాదారుల సహకార ప్రయత్నాలు సైబర్ స్థితిస్థాపకతను పెంపొందించడానికి, అందరికీ సురక్షితమైన డిజిటల్ పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి భాగస్వామ్య నిబద్ధతను నొక్కి చెబుతున్నాయి.

ఎస్ఎఫ్ఐ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఎదుట భగత్ సింగ్ 93వ,వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించి స్వతంత్ర ఉద్యమ స్పూర్తిని కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ నేతలు కోరారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవి నాయక్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ బ్రిటిష్ ప్రభుత్వం ఆదిపత్యం, దోపిడీ,పెత్తనానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప స్వతంత్ర పోరాట యోధులు ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో దేశంలోయువకులను, ప్రజలను స్వతంత్ర ఉద్యమంలో భాగస్వాములు చేసినట్లు తెలిపారు. నేటి దేశ పాలకులు వివిధ రాజకీయ పార్టీలు భగత్ సింగ్ ఫోటో పెట్టుకొని అధికారానికి వచ్చారని, అలానే భగత్ సింగ్ ఆలోచనలు,లక్ష్యం,ఆశయలకు ఎటువంటి సంబంధం లేని రాజకీయ క్రీడా పార్టీలు భగత్ సింగ్ ఫొటోని వాడుకొని ఓట్లు అడగడం సిగ్గుచేటన్నారు. భగత్ సింగ్ చరిత్రను పాఠ్య పుస్తకాల నుండి తొలగించిన బిజెపి ప్రభుత్వాన్ని పార్లమెంటు ఎలక్షన్ లో యువకులు, ప్రజలు అందరూ కలిసికట్టుగా ఓడించి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు సాయికిరణ్, శ్రీకాంత్, శిరీష, ప్రశాంత్ సహాయక కార్యదర్శి కృష్ణ, పవన్ కళ్యాణ్ నాయకులు మన్సూర్ అరవింద్ సందీప్ రాజ్ కుమార్ శ్రీనాథ్ అజయ్ రామకృష్ణ యశ్వంత్ పాల్గొన్నారు.

వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో

ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఎఐఎస్ఎఫ్ , పీడీఎస్‌యూ, తెలంగాణ బీసీ సంక్షేమ సంగం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ఆధ్వర్యంలో, వేరు వేరుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. రాత్రి పూట ఏబీవీపీ ఆధ్వర్యంలో బలిదాన్ దివాస్ పేరిట క్యాండిల్స్ తో వారికి నివాళులు అర్పించారు.

అంతర్జాతీయ ఎడ్యుకేషన్ ఫెయిర్‌కు విశేష స్పందన





నవతెలంగాణ-బంజారాహిల్స్

ఓరియంట్ స్పెక్ట్రా ఆధ్వర్యంలో శనివారం బంజారాహిల్స్ తాజ్ డెక్కన్ హెూటల్లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ ఎడ్యుకేషన్ ఫెయిర్‌కు అపూర్వ స్పందన లభించిందని ఓరియంట్ స్పెక్ట్రా మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ విదేశాల్లో చదువుకోవాలనే విద్యార్థులకు ఈ వేదిక చక్కని అవకాశమని, వారి సమస్యలను నివృత్తి అయ్యేందుకు ఈ ఫేర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వివిధ దేశాల్లోని యూనివర్శిటీలు అందిస్తున్న కోర్సులు, ఫీజులు, హాస్టల్ సదుపాయాలు, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిందన్నారు. 50కి పైగా విదేశీ యూనివర్శిటీల నుంచి ప్రతినిధులు వచ్చారని దళారులను నమ్మి మోసపోవద్దని, విదేశాలకు వెళ్లే విద్యార్థులు ముందే తగిన జాగ్రత్తలు పాటిస్తే ఏలాంటి ఇబ్బందిఉండదన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 1500 వందలు పైగా విద్యార్థులు పాల్గొన్నారన్నారు.

భగత్ సింగ్ షాహిది వర్ధంతి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం, వెంగళరావు నగర్ డివిజన్ గురుద్వార్ కమాన్ వద్ద విప్లవ వీరుడు భగత్‌సింగ్ షహిదీ దివాస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని సిక్కు సోదరులతో కలిసి భగత్‌సింగ్ విగ్రహనికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నవీన్‌యాదవ్‌ను సిక్కు సోదరులు శాలువాతో సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ హరేందర్ సింగ్, అలియాస్ అజ్జు బాయ్, గురుదీప్ సింగ్, బాబు సింగ్, హర్పాల్ సింగ్ ,బలవంతు సింగ్, మరియు భారీగా యూత్ సిక్కు సోదరులు పాల్గొని భగత్‌సింగ్‌కు నివాళులు అర్పించారు.

రూ.1,73,60,800 నగదు సీజ్

- హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో ఎన్ ఫోర్స్ మెంట్ బందాలు ఇప్పటివరకు రూ.1,73,60,800/- నగదును, రూ.23, 61,964/- విలువైన ఇతర వస్తువులు, 314.45 లీటర్ల అక్రమ మద్యాన్ని సీజ్ చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉద యం ఆరు గంటల నుండి శనివారం ఉదయం ఆరు గం టల వరకు నిర్వహించిన తనిఖీల్లో రూ.87,69, 000/- నగదుతో పాటురూ.4,55, 875/-విలువ గల ఇతర వస్తువులు, 94.05 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకుని సీజ్ చేసినట్టు చెప్పారు. ఎన్ని కలనోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు రూ.97, 29, 000, పోలీస్ అధికారు లు రూ.74,81, 800, స్టాటిస్టిక్స్ సర్వేలైన్స్‌టీమ్ రూ.1,50,000 నగదు జప్తు చేశారని, రూ.23,61, 964/-విలువగల ఇతర వస్తువుల ను సీజ్ చేసినట్టు తెలిపారు. 31 మంది పై ప్రోహిబిషన్ కేసులు నమోదు చేసి, 32మందిని అరెస్టు చేసినట్టు పేర్కొ న్నారు. ఇప్పటి వరకు నగదు, ఇతర వస్తువులపై 57 ఫిర్యాదులు అందగా పరిశీలించి పరిష్కరించారని, 40 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్టు రోనాల్డ్‌రోస్ పేర్కొన్నారు.

ప్రభుత్వ న్యాయవాదికి సన్మానం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా (జీపీ) ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన వికారాబాద్ జిల్లాకు చెందిన ఎం.రాజ్‌కుమార్‌ను తోటి న్యాయవాదులు సన్మానించారు. శనివారం యూసుఫ్‌గూడాలో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాది దాసరి వేణుగోపాల్ మాట్లాడుతూ 2003లో న్యాయవాదులుగా పట్టాలు పుచ్చుకున్న మాతోటి న్యాయవాది రాజ్‌కుమార్‌ను ప్రభుత్వ న్యాయవాదిగా నియమించటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.న్యాయవాదులు కర్దాస్ పవన్, ఎం.పెం టారెడ్డి, నాయిని రవీందర్‌రెడ్డి, జయరాజ్, భాస్కరాచారి, సతీష్, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మూసీ ఆధునీకరణ ప్రాజెక్టు



- ఘనంగా సివిల్ విభాగం నిర్మాణం

నవతెలంగాణ-ఓయూ

ఓయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు జాతీయ స్థాయి సింపొజియంలో భాగంగా నిర్మాణ్-2024 ఘనంగా నిర్వహించారు. దీనిలో ప్రధాన మోడల్‌గా మూసి నది ఆధునిక కరణ 3దశల్లో ఎలా చేయాలో సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రాజెక్టు ద్వారా వివరించారు.నదిని శుద్ధిచేస్తే పరిసరాలు ఎలాఉంటాయో, నీటి పర్యావరణం ఎలా పరిష్కరిం చబడు తుందో ఎలా రెవిన్యూ లభిస్తుంది వివరించారు. నీటి కాలుష్యం పోయి మూసీకి పూర్వవైభవాన్ని ఎలా తీసుకురావచ్చునని వివరించారు. ప్రిన్సిపాల్ ప్రొ.చంద్రశేఖర్, హెడ్ ప్రొ.రాజశేఖర్, అడ్వైజర్ రాజా శేఖర్ రెడ్డి విద్యార్థి నిర్వాహకులు శ్రీనాథ్, సాయి ప్రచేతన్, శ్రీరి మేఘన, మూసి ప్రాజెక్టు రూపకల్పన చేసిన విజయ లక్ష్మి, కల్పన,వినిత్, సాయి హృషీకేష్, ఆమోఘ పాల్గొన్నారు.

క్షయ వ్యాధిని అరికడదాం

- డాక్టర్ విశాల్ కుమార్ చిటికేశి, కన్సల్టెంట్ క్లినికల్, ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్, కిమ్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్
- నేడు అంతర్జాతీయ క్షయ వ్యాధి దినోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

క్షయ వ్యాధిని అరికడదాం అని డాక్టర్ విశాల్‌కుమార్ చిటకేశి, కన్సల్టెంట్ క్లినికల్, ఇంటర్వెన్షనల్ పల్మో నాలజిస్ట్, కిమ్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్ వారు పిలుపు నిచ్చారు. ప్రతి ఏడాదీ మార్చి 24వ తేదీన ప్రపంచ క్షయ (టిబి) వ్యాధి దినోత్సవంగా నిర్వహిస్తారు. ఈసందర్భంగా క్షయ వ్యాధి గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. క్షయ వ్యాధిని అంతం చేయగలం అనే థీమ్‌తో ముందుకు వెళ్తున్నారు. ఈ క్షయ వ్యాధి 'మైకోబాక్టీరియం ట్యూబర్కులో సిస్' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ఊపిరితిత్తులు లేదా గొంతు టీబీఉన్న రోగి దగ్గినప్పుడు లేదా మాట్లాడినప్పుడు వెలుబడే తుంపరలు ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి పీల్చినప్పుడు ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. టీబీ వ్యాధి సాధారణంగా ఊరిపితిత్తులకు సంక్రమిస్తుంది. కొన్ని సార్లు ఈ వ్యాధి మెడ చుట్టూ ఉన్న లింఫ్ గ్రంథులకు (లింఫ్ నోడ్ టీబీ), వెన్నెముకకు (స్పైన్ టిబి), మెదడు (టిబి మెనింజైటిస్), గుండెకు, ఎముకలకు, కీళ్లకు ఇలా మన శరీరంలో ఏ అవయవానికైనా రావచ్చు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారు ఈ వ్యాధి బారిన పడతారు. న్యూక్లియిక్ యా సిడ్ యాంప్లిఫికేషన్ అంటే డీఎన్ఏ ఆధారిత పరీక్షల ఆధారంగా టీబీ, డ్రగ్ రెసిస్టెన్స్‌ని నిర్ధారించడానికి అందు బాటులో ఉన్న వివిధ రకాల డయాగ్నోస్టిక్‌ల గురించి వైద్య సోదరుల్లో కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం చాలా ఉంది. ఈ పరీక్షలు చాలా ప్రారంభ దశలో టీబీ నిర్ధారణలో విప్లవాత్మక మార్పులు చేశాయి. చికిత్సా అంశాల్లో, బెడాక్విలిన్, డెలామా నిడ్ వంటి డ్రగ్ రెసిస్టెంట్ టిబికి కొత్త ఔషధాల లభ్యత చాలా మంది రోగులకు ఈ వ్యాధి నుండి తక్కువ వ్య వధిలో కోలుకోవడానికి సహాయప డింది. ఊపిరితిత్తుల టిబి వచ్చిన వారికి దీర్ఘకాలికంగా దగ్గు (రెండు వారాలకు మించి), గళ్ల పడటం, జ్వరం, ఛాతీనొప్పి, ఆకలి లేకపో వడం, బరువు తగ్గడం, కొన్ని సార్లు దగ్గినప్పుడు రక్తం పడడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు ఉన్నవారు సరైన సమయంలో సంప్రదిస్తే, వారికి ఛాతి ఎక్స్‌రే లేదా సి.టి స్కాన్, గళ్ల పరీక్ష, టిబి రెసిస్టెన్స్ వంటి వివిధ పరీక్షలు నిర్వహించి ఈ వ్యాధిని గుర్తిస్తారు. సరైన సమయంలో వ్యాధి నిర్ధారణ చేస్తే మందులతో ఈ వ్యాధిని వంద శాతం నయం చేయవచ్చు. అయితే ఈ చికిత్స సమయం 6 నెలల వరకు ఉంటుంది. ఈ 6నెలల సమయంలో, పల్మో నాలజిస్ట్ వైద్యుని పర్యవేక్షణలో క్రమం తప్పకుండా మందులను వేసుకోవాలి. కొంత మంది కొన్ని వారాల చికిత్స అనంతరం జ్వరం, దగ్గు వంటి లక్షణాల నుంచి ఉపశమనం పొందాక, వైద్యులను సంప్రదించకు ండా మందులు వేసుకోవడం మానేస్తారు. ఇలాంటి వారిలో మందులకు లొంగని టిబి (డ్రగ్ రెసిస్టెంట్ టిబి) లేదా టిబి జబ్బు రెండోసారి రావడం, ఊపిరితిత్తుల్లో దీర్ఘ కాలిక సమస్యలు వేధించడం జరగచ్చు. డ్రగ్ రెసిస్టెంట్ టిబి వచ్చిన వారు ద్వితీయ 9 నుండి 24 నెలల వరకు వాడాల్సి వస్తుంది. ఈ చికిత్సలో వాడే మందులకు ఒకింత దుష్ప్రభావాలు ఎక్కువ కనుక, తరుచూ రక్త పరీక్షలు, గుండె పరీక్షలు, వినికిడి, కంటి పరీక్షలు చేయాల్సి వస్తు ంది. టిబిని త్వరగా గుర్తించడం, 6 నెలల చికిత్స క్రమం తప్పకుండా వాడటం ద్వారా చాలా వరకు ప్రమాదకర డ్రగ్ రెసిస్టెంట్ టిబి పెరగకుండా నియంత్రివచ్చు. మాస్క్ ధరించడం, చేతులను శుభ్రంగా కడుక్కోవడం, దగ్గిన ప్పుడు లేదా తుమ్మినప్పుడు చేతి రుమాలు అడ్డుపెట్టుకో వడం వంటి జాగ్రత్తల ద్వారా టిబిని అరికట్టవచ్చు.

కబ్జా భూమిని కాపాడుకోవడానికే పార్టీ మార్పా..?

- నగర మేయర్ గద్వాలపై తీవ్ర ఆరోపణలు చేసిన న్యాయవాది రాజేష్



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్‌లోని ఎన్‌బీటీ నగర్‌లో కోట్లాది రూపాయల విలువైన స్థలాన్ని మేయర్ గద్వాల విజయలక్ష్మి అక్రమంగా సొంతం చేసుకుందని హైకోర్టు న్యాయవాది రాజేష్ కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సామాజిక వేత్త శివ కుమర్‌తో కలిసి వారుమాట్లాడారు. బంజారాహిల్స్ ఎన్బీటీ నగర్‌లోని (1161) గజాలు, (425) గజాలను సర్వే నంబర్ (129/1)లో గల భూమిని విజయలక్ష్మీ, ఆమె సోదరుడు వెంకటేశ్వరరావుతో కలిసి చట్ట వ్యతిరేకంగా గత ప్రభుత్వ అండతో గజం రెండు లక్షల పైగా విలువ చేసే స్థలాన్ని గజం కేవలం రూ.350 పొందారని ఆరోపించారు. ఇందుకోసం గత ప్రభుత్వ హాయంలో ఏకంగా జీఓ 56ను తీసు కురావడం విస్మయాన్ని కలిగించిందన్నారు. దీనిపై లీగల్ నోటీస్ పంపితే భయపడిన గద్వాల్ విజయలక్ష్మి పార్టీ మారెందుకు సిద్ధపడిందన్నారు. బంజారాహిల్స్‌లోని కోట్ల విలువైన భూమిని కాపాడుకోవడానికే హైదరాబాద్ మేయర్ గద్వాల విజయ లక్ష్మీతన తండ్రి రాజ్యసభ సభ్యులు.డాక్టర్ కే. కేశవరావు కాంగ్రెస్ పార్టీలోకి మారుతున్నారన్న అనుమానాలు వ్యక్తమ వుతున్నా యన్నారు. విజయలక్ష్మి ఏ పార్టీలోకి వెళ్లిన తమకు సంబంధం లేదని, కోట్లు విలువ చేసే స్థలాన్ని తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రజాసేవ పేరుతో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై అవినీతికి పాల్పడుతున్న వారి పై పార్టీలకతీతంగా తాము న్యాయపోరాటం చేస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది శివశంకరన్, ఏ ఆలి, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భూగర్భ బొగ్గు గని..

- పలువురు మైనింగ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రశంసలు



నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జాతీయ స్థాయి సింపొజియంలో భాగంగా మైనింగ్ ఇంజనీరింగ్ విద్యా ర్థులు 2వ, ఇగ్నైట్ 2024 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన "అండర్ గ్రౌండ్ బొగ్గు బాయి విశేషంగా ఆకట్టుకుంది. గనిలో వివిధ దశల్లో పలు సన్నివేశాలు పనితీరును ప్రాజెక్టు (మోడల్) రూపంలో వివరిం చా రు. గనీలో పేల్చడం గనిలో ఏర్పడ్డ పగుళ్ల కింది పడకుండా కూలి పోకుండా, దానికి ముందస్తుగా సపోర్ట్‌గా రూఫ్ బోల్ట్స్ఎలా చేస్తారో చూపించారు. ఎస్ఎల్‌డీ పరికరాన్ని ఉపయోగిస్తూ బ్లాస్ట్ చేయబడిన ఎలా టాబ్స్ లోకి లోడ్ చేసి గనిలో నుండి ఎలా బయటకు తరలిస్తారో, ఈ నమూనా ద్వారా వివరించారు. ఇక మైనింగ్ లోపాలకు ఆక్సీజన్ కోసం గాలి ఎలా పంపుతారో వెంటిలేషన్ నెట్వర్క్ సిస్టం ద్వారా చేయించారు. బ్లాసింగ్ జరిగే ముందు బ్లాస్టర్ ఎలా బాజ్ (సూచనలు), ఇస్తారో చెప్పారు. అధునాతన టెక్నాలజీని జోడించి బొగ్గును తవ్వడం తరలించే విధానం వివరించారు. కార్యక్రమంలో డా.సతీష్ కుమార్, డా.శ్రీనివాస్ విద్యార్థులు కె.సంపత్, డి.వినయ్ కుమార్, కె.కమల్ , వినయ్, సూరజ్, నాగ వీరెందర్, వెంకట్, కుశల్ కుమార్, గణేష్, కమల్ పాల్గొన్నారు.

సంకీర్తన బృందం గాన వాహిని



నవతెలంగాణ-కల్చరల్

గాయకులు చంద్ర బోస్, విష్ణు ప్రియ లచే ఏర్పడిన సంకీర్తన గ్రూప్ శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై తమ గాన వాహిని లో శ్రోతలను ముగ్ధులను చేశారు. ఏడు గంటలు పైగా నలభై మంది గాయనీ గాయకులు నాటి నేటి పాటలతో సందడి చేశారు. కళాభిమానులు ఎల్.పీ.రావు, త్రినాథ రావు దైవజ్ఞ శర్మ, రామచంద్ర శేఖర్ లు పాల్గొని నిర్వాహకులు విష్ణు ప్రియ, చంద్ర బోస్ లను సత్కరించారు. గానం చేసిన వారిలో జ్యోతిర్మయి,లక్ష్మి, సత్యనారాయణ, శ్రవణ్,ఎం.ఎల్.రావు,మహేష్, మోహన్ గీత తదితరులు వున్నారు

'యువత ప్రగతిశీల ఉద్యమాలు నిర్వహించాలి'

నవతెలంగాణ-హిమాయత్ నగర్



భగత్ సింగ్ ఆశయాల కోసం యువత ప్రగతిశీల ఉద్యమాలు నిర్వహించాలని బషీర్ బాగ్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ గుమ్మడి అనురాధ సూచించారు.శనివారం బషీర్ బాగ్ లోని అంబేద్కర్ న్యాయ కళాశాలలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర అజరామమన్నారు. వారి జీవితం నేటి యువతకు ఆదర్శం వారు అందించిన స్ఫూర్తితో విద్యార్థులు సమాజంలో జరుగుతున్న దోపిడీ, పీడన, అసమానతలకు, దేశభక్తి పేరుతో జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా, అందరికీ సమానమైన హక్కుల కోసం యువత ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. న్యాయ కళాశాల విద్యార్థులు పొడపంగి నాగరాజు, సాంబ, హఫీజ్, పృధ్వి రమేష్, అభి, పావని, చైతన్య, వంశీ, శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేసిన మోడీని ఓడిద్దాం

- కేవీపీఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి నాగనిగళ్ళల బాలపిరు



నవతెలంగాణ-దుండిగల్

ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయాలు నేడు దేశ రాజకీయాల్లో విచ్చలవిడిగా కొనసాగిస్తున్నాయని భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో మతోన్మాద శక్తులను ఓడిద్దామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిన మోడీని ఈ ఎన్నికల్లో ఓడిద్దామని కేవీపీఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి నాగనిగళ్ళల బాలపిరు, సీఐటీయూ జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్, సీఐటీయూ మండల నాయకులు కన్వీనర్ వెంకటరాజ్యం, ఏఐటీయూసీ బాచుపల్లి మండల కార్యదర్శి పాల బిందెల శ్రీనివాస్ అన్నారు. శనివారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్థంతిని పురస్కరించుకుని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ నెమలి చౌరస్తా దగ్గర నివాళ్లర్పించారు. మాదకద్రవ్యాలను నిర్మూలించాలని, ఇంక్విలాబ్ జిందాబాద్ భగత్ భగత్ సింగ్ అమరేహే , మతోన్మాద శక్తుల ఆట కట్టించాలని, స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం వర్ధిల్లాలని భగత్ సింగ్ విగ్రహం వద్ద భగత్ సింగ్ స్ఫూర్తిని నినదించారు.

ఈ సందర్భంగా బాలపిరు, ఎం.చంద్రశేఖర్, పాల బిందెల శ్రీను మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, 12ఏండ్ల అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏండ్ల యువప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ భక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్ సింగ్ అని కొనియాడారు. 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్ 23 ఏండ్ల చిరు ప్రాయంలోనే 1931 మార్చ్ 23న తన సహచరులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిపి ఉరితీయబడ్డారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావ శీల విప్లవకారులలో భగత్ సింగ్ అగ్రగణ్యుడని, ఈ కారణంగానే షాహీద్ గా దేశ ప్రజలు కొనియాడారని వారు గుర్తు చేశారు. ప్రజలలో మత మౌఢ్యాన్ని పెంచే ధోరణలని భగత్ సింగ్ వ్యతిరేకించారని గుర్తు చేశారు. అన్ని రకాల మతోన్మాదాలను పూర్తిగా తిరస్కరించిన భగత్ సింగ్ తాను పుట్టిన సిక్కు మతంలోని మతోన్మాద శక్తులను సైతం నిర్మోహమాటంగా వ్యతిరేకించారని, ఏ మతంలో నెలకొన్న మతోన్మాద ధోరణులైనా... ప్రజల ఐక్యతను నిర్వీర్యపరచి.. బ్రిటీష్ సామ్రాజ్యానికి సహకరించేవేనంటూ నిష్కర్షగా వాటన్నింటినీ వ్యతిరేకించిన ధీశాలి భగత్ అని వారు కొనియాడారు. ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయాలు నేడు దేశంలో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని ధ్వజమెత్తారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనైనా... నేటి కాలంలో నైనా అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చి దోపిడీదారులకు ఉపకరించే దేశద్రోహ కర్తవ్యాన్నే మతోన్మాత శక్తులు నెరవేరుస్తున్నాయని ఉద్ఘాటించారు. దేశ స్వాతంత్ర్య సముపార్జన ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ స్వాతంత్ర్యం అనంతరం కుల,మతాలకు అతీతంగా ధనిక, పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమసమాజ స్థాపన కలలు కన్నాడన్నారు. మతోన్మాత ముక్త భారతం సాధించడానికి భగత్ ఆలోచనలు, ఆయన చూపిన కార్యాచరణ, మనకు తరగని స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే భగత్ సింగ్ కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని వారు పిలుపునిచ్చారు

బస్తీ దవాఖానా ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

- టీజేఎస్ అధ్యక్షులు, పొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



బస్తీ దవాఖానా ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. బస్తీ దవాఖానాల్లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పొఫెసర్ కోదండరాం దృష్టికి తీసుకెళ్లామని బస్తీ ద వాఖన ఉద్యోగులు అమ్జాద్ అలీఖాన్, మెతుకు ఉప్పలయ్య తెలిపారు. శనివారం ఆయన నివాసంలో కోదండరాంను వారు కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ..బస్తీ దవాఖానాలలో కాంట్రాక్టు విధానము లోపని చేస్తున్న మెడికల్ ఆఫీసర్స్, స్టాఫ్ నర్స్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ విధానంలో పనిచేయుచున్న సపోర్టింగ్ స్టాఫ్ ఉద్యోగులకు 2024 సంవత్సరంలోని జనవరి, ఫిబ్రవరి నెల ల వేతనాలు నేటికీ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి నెల కూడ పూర్తయిందని విన్నవించుకున్నారు. 2019 లో కాంట్రాక్ట్ విధానంలో నియామక మైన బస్తీ దవాఖన సపోర్టింగ్ స్టాఫ్‌కు తమ వేతనాలను మినహాయించిన ప్రావిడెంట్ ఫండ్ తమ అకౌంట్ల లోకూడా సరిగ్గా జమ కాలేదని అన్నారు. 2019 సంవత్సరం లో నియామకమైన కొంత మంది సపోర్టింగ్ స్టాఫ్ కు ప్రభుత్వ ఉత్తర్వులు 60, 730 ప్రకారం వేతనాలు పెరగలేదని, జూన్ 2021 నుండి పెరిగిన వేతనాలు రావలసి ఉందని అన్నారు. బస్తీదవాఖానా ఉద్యోగులకు రెగ్యులర్ గా వేతనాలు వచ్చేటట్లు, పెండింగ్ వేతనాలు,సపోర్టింగ్ స్టాఫ్ కు వేతనాలు పెరుగుదల ప్రావిడెంట్ ఫండ్స్ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కారం చేస్తానని కోదండరాం హామీ ఇచ్చినట్లు చెప్పారు.

బీజేపీనీ ఓడించడమే భగత్‌సింగ్‌కు నిజమైన నివాళి..

- సీఐటీయు నేతలు నాగేశ్వర్, ఆంజనేయులు..

నవతెలంగాణ - ధూల్ పేట్



దేశ రాజ్యాంగానికి నేడు బీజేపీ పాలన వల్ల ముప్పు వాటిల్లిందని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ నాయకత్వం లోని ప్రభుత్వాన్ని ఓడించడమే భగత్ సింగ్‌కు అర్పించే నిజమైన నివాళి అని సీఐటీయూ హైదరబాద్ సౌత్ జిల్లా నాయకులు పి.నాగేశ్వర్, తుపాకీ ఆంజనేయులు అన్నారు. శనివారం 93 వ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా గౌలిగు డ లోని ఆయన విగ్రహానికి పుష్ప గుచ్చాలు ఉంచి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో సహచర యువకులు టి.రాజు, సంజిత్ సర్కార్, సమ్రాజ్, చిత్రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



భౌతిక శాస్త్రం టెక్నాలజీని విద్యార్థులు సద్వినియోగించుకోవాలి

- డీఆర్ఎల్ఏ రిటైర్డ్ డైరెక్టర్ డాక్టర్ జి మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

భౌతిక శాస్త్రసిద్ధాంతాల ఆధారంగా రూపొందించిన వివిధ టెక్నాలజీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్ఎల్ఏ రిటైర్డ్ డైరెక్టర్ డాక్టర్ జి మధుసూదన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ చాప్టర్, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్రం విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం పీజీ ఆడిటోరియంలో నాన్ రెస్పెక్టివ్ ఎలుకేషన్ అండ్ టెక్నిక్స్ అనే అంశంపై ఒక రోజు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు డాక్టర్ జి మధుసూదన్ రెడ్డి హాజరై భౌతిక శాస్త్రం విద్యార్థులకు ఉపాధి అవకాశాల పై పలు సూచనలు చేశారు. పరిశ్రమలలో వారికి లభించే ఉద్యోగ అవకాశాలను వివరించారు. భౌతిక శాస్త్రం ఏ విధంగా విద్యార్థులకు అనుగుణంగా ఉంటుందో వక్తలు సవివరంగా ప్రయోగాత్మకంగా ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ విజ్జులత మాట్లాడుతూ.. తమ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు తాము అభ్యసించే విద్య లో తగిన అవగాహన కల్పించేందుకు ఇలాంటి సదస్సులు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సరస్వతమ్మ, ఏఎస్ఎల్ రి డైరెక్టర్ ఎం రామ మనోహర్ బాబు, ఎం యస్ వి. విశ్వనాథం, కే శ్రీనివాస్, భౌతిక శాస్త్రం టెక్నాలజీ హెచ్ ఓ డి నరేంద్రబాబు, అధ్యాపకులు డాక్టర్ రజినిమాలతి తోపాటు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మెట్రో ఎండీకి మేనేజర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు

నవతెలంగాణ-సిటీబ్యూరో



హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డికి ప్రతిష్టాత్మక హైదరాబాద్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ "మేనేజర్ ఆఫ్ ది ఇయర్ 2023-24" అవార్డును ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ డి. శ్రీధర్ బాబు శుక్రవారం ప్రదానం చేశారు. ఈ అవార్డు ప్రదానోత్సవంలో హెచ్ ఎం ఏ అవార్డుతో పాటు ఇచ్చిన ప్రశాంశా పత్రంలో ఎన్వీయస్ రెడ్డికి విశేషమైన టెక్నో-మేనేజిరియల్ అనుభవం ఉందని, గత 40 సంవత్సరాలకు పైగా అనేక ప్రభుత్వ సంస్థల ద్వారా రాష్ట్రంలో పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను విజయవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు.అసాధారణ నాయకత్వ పటిమతో ప్రపంచంలోనే అతి పొడవైన మెట్రో ప్రాజెక్టును పీపీపీ విధానంగా చేపట్టి పూర్తిచేశారని అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో తలెత్తిన అనేక సున్నితమైన సమస్యలు, ఆందోళనలను అసాధారణ రీతిలో ఎదుర్కొంటూ, ఒక సందర్భంలో అసాధ్యం అనుకున్న మెట్రో ప్రాజెక్టుని విజయపథంలో నడిపించారని అన్నారు. మెట్రో స్టేషన్లపై సౌరఫలకాల ఏర్పాటు ద్వారా ప్రాజెక్టుకు అవసరమైన 12 శాతం విద్యుత్ ఉత్పత్తి, కర్బన ఉద్గారాలను 3.34 లక్షల టన్నుల వరకూ తగ్గింపు, 14.47 కోట్ల లీటర్ల ఇంధనాన్ని ఆదా చేయడం వంటి అనేక వినూత్న కార్యక్రమాలు ఆయన చేపట్టారని ప్రశంసించారు.

లోక్ సభ ఎన్నికల్లో దళిత్ క్రిస్టియన్ దండోరా పోటీ

- బీజేపీకి అమ్ముడుపోయిన మందకృష్ణ
- దళిత్ క్రిస్టియన్ దండోరా జాతీయ కన్వీ నర్, ప్రొఫెసర్ డా.గాలి వినోద్ కుమార్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



దళిత్ క్రిస్టియన్ దండోరా రాష్ట్ర కమిటీ వచ్చే లోక్ సభ ఎన్నికల్లో 16 స్థానాల్లో పోటీ చేస్తుందని, హైదరాబాద్ ఒక స్థానంలో ఎంఐఎంకు బేషరతుగా మద్దతు ఇస్తున్నామని దండోరా జాతీయ కన్వీనర్, ప్రొఫెసర్ డా.గాలి వినోద్ కుమార్ తెలిపారు.ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన తొలి జాబితాను ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ లోక్ సభ స్థానం నుంచి గాలి వినోద్ కుమార్, పెద్దపల్లి-కాశీ సతీష్ కుమార్ మాదిగ, మల్కాజ్ గిరి-రఘుముద్రి పీటర్, సికింద్రాబాద్-కొడమం చలి సునీత, నాగర్ కర్నూల్-పుట్టపాగ ఎల్లయ్య, మహబూ బ్ నగర్- మామిడి సామ్యేల్, జహీరాబాద్-కూనదొడ్డి ఇర్మియా, చేవేళ్ళ-బొల్లిగిద్ద అంజన్ కుమార్, నిజామా బాద్- చెంగాల జోసెఫ్ పోటీ చేస్తారని ఆయన వివరిం చారు.రెండో విడత జాబితాను త్వరలో విడుదల చేస్తామని తెలిపారు.ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ ఎన్నికల గుర్తు సింహంపై నుంచి తమ అభ్యర్థులు పోటీ చేస్తారని చెప్పారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ బీజేపీకి అమ్ముడు పోయారని, మాదిగలకు తీరని ద్రోహం చేశారని, మాదిగల వెనుకబాటుకు కారణం మందకృష్ణ మాదిగ అని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ రెడ్ల పార్టీ, బీజేపీ బ్రాహ్మణుల పార్టీ, బీఆర్ఎస్ వెలమల పార్టీ అని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చట్టం అశాస్త్రీయమైందని తాను ఏనాడో చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. మాదిగలను అన్ని రాజకీయ పార్టీలు వాడుకుని వదిలి వేశాయని, బీజేపీకి మాదిగల పట్ల చిత్తశుద్ధి లేదన్నా రు. రాష్ట్ర వ్యాప్తంగా దళిత క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా దళిత క్రైస్తవ దండోరా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27న 'దళిత క్రైస్తవ గర్జన' సభను గ్రేటర్ ఛలో హైదరాబాద్ పేరుతో సూరారం మెయిన్ రోడ్డులో గల అంబేద్కర్, జగ్జీవన్ రామ్ భవన్ లో సభను నిర్వహిస్తున్నామన్నారు.



నోరి నరసింహశాస్త్రి రచనలు విశిష్ట మైనవి

విశ్రాంత డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అరవింద రావు

నవతెలంగాణ-కల్చరల్

నోరి నరసింహశాస్త్రి చారిత్రక నవలా రచయిత గానే కాక అధ్యాత్మిక తత్వ జ్ఞాన సాహిత్య రచనలో మేటి అని విశ్రాంత డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ కె అరవిందరావు అన్నారు.శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై కవి సమ్రాట్ నోరి నరసింహశాస్త్రి 125 వ జయంతి సభ జరిగింది ముఖ్య అతిథిగా అరవింద రావు పాల్గొని రాంటెక్‌లోని కాళీ దాస్ విశ్వవిద్యాలయం ఉపా ధ్యక్షుడు పెన్నా మధుసూదన్‌కు నోరి పురస్కారం,డాక్టర్ బులుసు అపర్ణకు యువ రచయిత ప్రోత్సాహక పురస్కారం బహుకరించి మాట్లాడారు.తెలుగు సాహిత్యం లో ప్రత్యేక ముద్ర నరసింహా శాస్త్రి వేశారన్నారు. సాహితీ వేత్త డాక్టర్ ముదిగొండ శివప్రసాద్, డాక్టర్ వారణాసి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు నోరి శివ సేనానీ ,కళ్యాణ సుందరం అవార్డ్ గ్రహీతలను పరిచయం చేశారు ట్రస్ట్ స్థాపకుడు నోరి సుబ్రహ్మణ్య శాస్త్రి అధ్యక్షత వహించి ట్రస్ట్ కార్యక్రమాలు వివ రించారు.

'లర్నింగ్ ఆల్గరితమ్స్ ఇన్ కంట్రోల్ ఆఫ్ మాశిన్స్'పై వర్క్‌షాప్

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఎంఎల్ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్‌లోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో లర్నింగ్ ఆల్గరితమ్స్ ఇన్ కంట్రోల్ ఆఫ్ మాశిన్స్ అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్ షాప్‌నకు రీసోర్స్ పర్సన్‌లు వి.జోషిమనోహర్ హెచ్‌ఓడీ ఈఈఈ డిపార్ట్‌మెంట్స్, రాహెల్ ఆన్ జాన్సన్, ప్రెసిడెన్సీ యూనివర్సిటీ, బెంగళూరు నుంచి రీసెర్చ్ అసోసియేట్, తెలంగాణలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుంచి పాల్గొనేవారు ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు. ఎలక్ట్రికల్ మెషీన్ల వేగాన్ని నియంత్రించడానికి పైథాన్ ద్వారా మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లను ఎలా వర్తింపజేయాలో నేర్చుకున్నారు. కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. వర్క్‌షాప్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం.దిలీప్‌కుమార్, ప్రొఫెసర్ ఎ.సుధాకర్, విభాగాధిపతి, ఈఈఈ డిపార్ట్‌మెంట్ సిబ్బంది అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



తమ ధైర్య సాహసాలు త్యాగంతో దేశ ప్రజల గుండెల్లో విప్లవ వీరులుగా నిలిచి నాటి నుంచి నేటి వరకు దేశ యువతకు స్ఫూర్తిగా నిలిచిన షాహిద్ భగత్ సింగ్,సుఖ్ దేవ్, రాజ్ గురుల94 వ వర్ధంతి సందర్భంగా చింతల కుంట లోని వాసవి శ్రీ నిలయంలో నరసింహ ప్రసాద్ గొర్రెపాటి ఆధ్వర్యంలో జరిగిన సంస్మరణ సభలో వక్తలు వారి జీవిత విశేషాల గురించి ప్రసంగించారు ఈ కార్యక్రమంలో కె.భరత్, యమ్. యస్.బాలాజీ,పద్మలత,శంకర్,రవి శంకర్, సంజీవరావు, ఎల్లయ్య,రఘునందన్,జగదీష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
12
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
ఆదివారం | మార్చి 24, 2024 | www.navatelangana.com

దోమల బెడదను నివారించాలని మేయర్‌కు వినతి



నవతెలంగాణ-బోడుప్పల్

తమ కాలనీలో దోమల బెడదను నివారించాలని 19వ డివిజన్ కాలనీ వాసులు పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డిని కలిసి శనివారం వినతి పత్రం అందజేశారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో 19వ డివిజన్ పరిధిలోని మినీ ట్యాంక్ బండ్‌లో ఉన్న గుర్రపుడెక్కతో దోమల బెడద తీవ్రం అయ్యిందని తెలిపారు. దోమలు నివారణకు డ్రోన్ ద్వారా దోమల మందు స్ప్రే చేయించడానికి, ఓపెన్ నాలా, స్లాబ్ల కింద పేరుకుపోయిన మురుగు, చెత్తను తొలగించాలని బీఆర్ఎస్ నాయకులు అలవాల దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డిని కలిశారు. పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు, వైస్ ప్రెసిడెంట్స్, తదితరులున్నారు.

మృతుడి కుటుంబానికి కార్పొరేటర్ శ్రీదేవి పరామర్శ



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ శుభోదయ నగర్ కాలనీకి చెందిన హర్షవర్ధన్‌రెడ్డి మూడు రోజుల క్రితం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కాలనీవాసులతో కలిసి హర్షవర్ధన్‌రెడ్డి తల్లితండ్రులను శనివారం పరామర్శించారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలిపి మనో ధైర్యం నింపారు. ఆమె వెంట నాగిళ్ల బాల్ రెడ్డి, బత్తుల శ్రీకాంత్ యాదవ్, బాల్ నరసింహ ,గిరిజ, తదితరులు పాల్గొన్నారు.

మోడీ విధానాలపై సీపీఐ(ఎం) నిరసన ర్యాలీ



నవతెలంగాణ-కాప్రా

మోడీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో కమలానగర్ పార్టీ ఆఫీసు నుంచి ఈసీఐఎల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రశేఖర్, కోమటి రవి, కాప్రా కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ప్రతిపక్ష నాయకులపై ఈడీ, సీబీఐ, ఇన్‌కం ట్యాక్స్ సంస్థల ద్వారా అరెస్టులు చేయడం దారుణమన్నారు. ప్రతిపక్షాలపై నియంతృత్వం వైఖరి అవలంభిస్తున్నారని పేర్కొన్నారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతామని తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యం పూర్తిగా ఖూనీ అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ప్రతిపక్షాలు లేకుండా చేస్తున్నారని వాపోయారు. ఎంతటి అవినీతిపరుడైనా బీజేపీలో చేరితే వారిపై ఎలాంటి కేసులు నమోదు కావడంలేదని విమర్శించారు. మోడీ ప్రభుత్వాన్ని ఢీకొట్టే వారిని ఈడీ, సీబీఐ, ఇన్‌కం ట్యాక్స్ డిపార్టుమెంట్లతో దాడులు చేసి జైళ్లలో పెడుతున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షం లేకుండానే చేయాలని మోడీ హిట్లర్ విధానాలను ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం అవినీతిని బయటపెట్టిన పత్రికలు, మీడియా సంస్థలను దెబ్బతీశారని చెప్పారు. ఎలక్టోరల్ బాండ్ల పేరు మీద వేలకోట్ల దండుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్న రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేశారని, ఉన్నత న్యాయస్థానం జోక్యంతో తిరిగి ఆస్థానాన్ని రక్షించుకున్నారని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను నాటకీయంగా అరెస్టు చేసి భయానక వాతావరణాన్ని సృష్టించారని ఆందోళన వ్యక్తం చేశారు. మతతత్వ రాజకీయం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మోడీ హఠావో.. దేశ్‌కు బచావో అని నినాదాలు చేశారు. ఈ నిరసన ర్యాలీకి కాప్రా సర్కిల్ కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, గణేషు, వైవి రావు, గౌసియా, శోభ, చంద్రశేఖర్ రాఘవరావు, యాదగిరి రావు, శ్రీమన్నారాయణ, ఆదాము,జే వెంకటేస్ జయ ప్రకాష్, రాజమల్లు సత్యనారాయణ, గిరీష్, తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు సాధన సమితి జిల్లా కన్వీనర్‌గా తాడూరి గగన్ కుమార్



నవతెలంగాణ-కాప్రా

సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కన్వీనర్‌గా తాడూరి గగన్ కుమార్ నియామకం అయ్యారు. శనివారం రాష్ట్ర అధ్యక్షుడు గాదె పాక మధుకుమార్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాడూరి గగన్ కుమార్ మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా నుంచి సమాచారాన్ని పొందడం పౌరుల ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించిందని తెలిపారు. 2005 సంవత్సరంలో అప్పటి యూపీఏ ప్రభుత్వం హయాంలో ఈ చట్టం అమల్లోకి వచ్చిన గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమాచార హక్కు చట్టానికి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. రాష్ట్రంలో సమాచార కమిషన్‌ను ఏర్పాటు చేసిన పూర్తిస్థాయిలో సభ్యులను నియమించాలన్నారు. సమాజంలోని అవినీతి, అక్రమాలను ఈ చట్టంతో వెలుగులోకి తీసుకురావడమే తన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పెరిక అభిలాష్, నవీన్, ప్రవీణ్, జ్ఞానమాల టీం సభ్యులు నర్సింహ్మా చారి, నగేష్, పాల్గొన్నారు.

స్ఫూర్తి గ్రూప్‌లో భగత్‌సింగ్, రాజ్‌గురు వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో స్వాతంత్ర పోరాట యోధులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ 93వ వర్ధంతిని సభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు ప్రముఖ విజ్ఞాన వేత్తలు పి. జయ ప్రకాష్ , కర్రె మల్లేశం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రముఖ రచయిత పి.బి చారి మాట్లాడుతూ.. భగత్ సింగ్ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్రను పోషించాడని చెప్పారు. బ్రిటిష్ పాలకులు కుల, మతాల మధ్య చిచ్చుపెట్టి మతకల్లోలు సృష్టిస్తున్నప్పుడు మతం అనేది సరైనది కాదని మతాలకతీతంగా మనుషులు జీవించాలని చెప్పాడని తెలిపారు. అందుకనే సిక్కు మత ఆచారాలను వీడి తన జుట్టును కత్తిరించుకొని మామూలు మనిషిగా మారాడు అని చెప్పారు. చౌరాచౌరి సంఘటనలో గాంధీ నిర్ణయం నచ్చక విప్లవ పంథాను ఎంచుకున్నారని పేర్కొన్నారు. బ్రిటిష్ వారు లాల లజపతిరాయ్‌ని చిత్రహింసలు పెడితే దానికి ప్రతీకారంగా విప్లవోద్యమం నడిపించారని తెలిపారు. ప్రజల్లో చైతన్యం తేవడానికి పార్లమెంటుపై పొగ బాంబు వేసి అరెస్టు అయ్యాడని తెలిపారు. బ్రిటిష్ వారి వివక్షతను వ్యతిరేకిస్తూ జైల్లో 63 రోజులు నిరాహార దీక్ష చేశారని వెల్లడించారు. భగత్ సింగ్ బృందం ప్రజల్లో ఎంతో స్ఫూర్తి కలిగిస్తున్నారని వారిని ఉరితీశారు. అనంతరం సబికులందరూ వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరి రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీమన్నారాయణ, జయ ప్రకాష్, కోమటి రవి, చంద్రశేఖర్, శ్రీనివాస్, భాస్కర్‌రావు, చారి, గౌస్య, శోభ, లక్ష్మయ్య, గిరీష్, వెంకటేశ్వరరావు, గగన్ కుమార్, ప్రసాద్ బాబు, రాజమల్లు, నరసింహ చారి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉన్నత స్థానం



నవతెలంగాణ-బోడుప్పల్

క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చుతుంద ని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని ఎస్వీఎం హెూటల్‌లో నిర్వహించిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చుతుందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ క్రమశిక్షణగా విద్యాభ్యాసన చేయాలని సూచించారు. ద్వారానే భవిష్యత్తులో ఉన్నత శిఖరా లకు ఎదుగుతారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ వారికి కావాల్సిన ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. గురువులతో పాటు తల్లిదండ్రులు అందించే ప్రోత్సాహం విద్యార్థులను ముందుకు నడిపిస్తుందన్నారు. అనంతరం విద్యార్థుల డాన్సులు, వీక్షకులకు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కార్పొరేటర్ అనంతరెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, పాఠశాల ఎండీ సతీష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ స్వప్న సింగ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గెలుపు బాధ్యత ఎమ్మెల్యేలదే..!

- మల్కాజిగిరి పార్లమెంట్ కైవసమే లక్ష్యం
- మెజార్టీ తేవాలని బీఆర్ఎస్ అధిష్టానం ఆదేశం..!
- ఎన్నికల రంగంలోకి దిగాలని కార్యకర్తలకు ఎమ్మెల్యేల పిలుపు

నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ ఎన్నికల్లో 'మల్కాజిగిరి' పార్లమెంట్ సెగ్మెంట్‌లో విజయం సాధించిన బీఆర్ఎస్.. పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తాచాటాలని చూస్తోంది. అధిక మెజార్టీతో గెలుపొందాలని అధిష్టానం ఆదేశించినట్టు తెలిసింది. ఈ మేరకు పార్టీ పెద్దలు గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యేలు పని చేయాలని ఆదేశించినట్టు తెలుస్తోంది. కాగా మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు బాధ్యతలను పార్లమెంట్ పరిధిలోని ఆరుగురు పార్టీ ఎమ్మెల్యేలపై వేసినట్టు సమాచారం. దీంతో పార్టీ గెలుపునకు కృషి చేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు. కార్యసాధనకు ఎన్నికల రణరంగంలోకి దిగాలని సూచించారు.

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 9,38,064 ఓట్లు

బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఇంకా పూర్తి స్థాయిలో ప్రచారం మొదలు పెట్టకముందే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి వచ్చిన ఓట్ల వివరాలు తెలుసుకుంటున్నట్టు సమాచారం. ఈ పార్లమెంట్ పరిధిలో మేడ్చల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్బీనగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందగా.. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.

అసెంబ్లీ వేరు.. పార్లమెంట్ వేరు..

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ తగ్గకుండా రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకోవాలని అధిష్టానం ఆదేశించి నట్టు తెలిసింది. అయితే ఎమ్మెల్యే ఎన్నికలు వేరు.. ఎంపీ ఎన్నికలు వేరని.. గెలుపోటములు తమపై రుద్దవద్దని నాయకులు, ఎమ్మెల్యేలు అంటున్నారు. ఇదిలా ఉండగా తాము ఎన్నికల ప్రచారం మాత్రమే చేస్తామని, ఖర్చులు పెట్టలేమని, అసెంబ్లీ ఎన్నికల అప్పులే కుప్పలుగా ఉన్నాయని అంటున్నారు.

వారి లెక్కలు వారివి..

బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఏడు నియోజకవర్గాల్లోనూ తమ పార్టీ ఎమ్మెల్యేలే ఉండటంతో అన్ని ఓట్లు తనకే పడుతాయని లెక్కలు వేసుకుంటున్నారు. బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్ నియోజకవర్గాల్లో మెజార్టీ వస్తుందని ఆశిస్తున్నట్టు సమాచారం. ఇక కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డి గతంలో ఉమ్మడి రంగారెడ్డి జెడ్పీ చైర్మెన్‌గా పని చేయడం, భర్త మహేందర్‌రెడ్డి మంత్రిగా పని చేయడంతో అప్పటి సంబంధాలు ఇప్పుడు ఉపయోగపడుతాయని భావిస్తున్నారు. దీనికితోడు రాష్ట్రంలో అధికార పార్టీ కావడం, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, చోటా, మోటా నాయకులు సైతం కాంగ్రెస్ వైపు చూస్తుండటం కలిసొచ్చే అంశంగా భావిస్తున్నారు. ఇదే జరిగితే అసెంబ్లీ ఎన్నికల తీర్పు తారుమారు అయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వచ్చిన ఓట్లు ఇలా..

నియోజకవర్గం	వచ్చిన ఓట్లు	అభ్యర్థి మెజార్టీ
మేడ్చల్	1,86,017	33,419
కుత్బుల్లాపూర్	1,87,999	85,576
కూకట్‌పల్లి	1,35,635	70,387
మల్కాజిగిరి	1,25,049	49,530
ఉప్పల్	1,32,927	49,030
ఎల్బీనగర్	1,11,380	22,305
కంటోన్మెంట్	59,057	17,169
మొత్తం	9,38,064	3,27,416

'క్షయ' నియంత్రణకు చర్యలు



- డీఎంఅండ్‌హెచ్ఓలు రఘునాథస్వామి, రామ్‌కుమార్

నవతెలంగాణ-సిటీబ్యూరో

క్షయ వ్యాధిని ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సమర్థవంతమైన చర్యలను అమలు చేస్తుందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కూకట్‌పల్లి జోన్ డీఎంఅండ్‌హెచ్ఓలు డాక్టర్ రఘునాథస్వామి, డాక్టర్ రామ్‌కుమార్ తెలిపారు. ప్రతి ఏటా మార్చి 24వ తేదీన నిర్వహించే ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం ఈ సారి ఆదివారం రావటంతో శనివారమే హెచ్ఎంటీ హిల్స్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత ర్యాలీలో జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన క్షయపై అవగాహనా సదస్సులో డీఅండ్‌హెచ్ఓలు మాట్లాడుతూ 1882లో డాక్టర్ రాబర్ట్ కోచ్ క్షయకి కారణమయ్యే బాక్టీరియాను కనుగొనటాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాదీ ప్రపంచ టీబీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ వ్యాధికి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఇది ఒక ప్రధాన పురోగతి అన్నారు. టీబీ వల్ల ప్రపంచ వ్యాప్తంగా రోజుకు 3,500 మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. రోగ నిర్ధారణ చేయని ప్రతి కేసూ ఏడాదికి 10-15 మంది వ్యక్తులకు సోకే అవకాశం ఉందన్నారు. 1-2 వారాల పాటు నిరంతర దగ్గు ఉన్న వ్యక్తులను ఉచిత పరీక్ష చేయించుకోవడానికి, ఉచిత చికిత్స/పోషకాహార కిట్ల సదుపాయంతో పాటు డీబీటీ ప్రక్రియ పోషకాహార ప్రయోజనాల కోసం రూ.500 వరకు రోగుల భారాన్ని తగ్గించేందుకు ఏఎన్ఎం, ఆశాలు ప్రోత్సహించాలన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో సవాళ్లతో కూడుకున్న పరిస్థితుల్లో, ప్రతి సిబ్బంది ఎడతెగని కృషి తమను రాష్ట్రంలో అగ్రస్థానానికి చేర్చిందన్నారు. ఏఎన్ఎం, ఆశాలు పోషించిన పాత్రలు క్షయవ్యాధి నిర్మూలనలో వారి ప్రాముఖ్యతను గుర్తు చేశారు. టీబీకి వ్యతిరేఖంగా పోరాటంలో ఇప్పటికీ ఉన్న సవాళ్లను తెలుపుతూ 2025 నాటికి వ్యాధిని అంతం చేయడానికి అవగాహన, చర్యలను ప్రోత్సహించడానికి ఈ ఒక్క రోజును అవకాశంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా అధికారులు టీబీ రోగులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేసి, ప్రభుత్వం నేరుగా లబ్దిదారులకు ఆర్థిక ప్రయోజనాలను అందజేస్తోందనీ, దీని కోసం వారు పౌష్టికాహారం తినేందుకు ఉపయోగించుకోవచ్చనీ, క్షయని అంతమొందించేందుకు కృషి చేస్తామని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కీసర డివిజన్ డిప్యూటీ డీఎఅండ్‌హెచ్ఓ డాక్టర్ నారాయణరావు, మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఆనంద్, జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సంధ్యారాణి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సరస్వతి, టీబీ మినీ హబ్స్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ పద్మావతి, ఎల్లమ్మబండ యూపీహెచ్‌సీ వైద్య అధికారి డాక్టర్ మనుపప్పన్, బాలానగర్ పీహెచ్‌సీ డాక్టర్ మమత, జగద్గిరిగుట్ట యూపీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ తీతసి, కూకట్‌పల్లి యూపీహెచ్‌సీ డాక్టర్ సౌమ్య, మోహన్, శ్రవణ్, మధురవాణి, శశి, రామకృష్ణ, టీబీ సిబ్బంది, పాల్గొన్నారు.



మల్లారెడ్డి కళాశాలలో తనిఖీలు



- కాలేజీ సిబ్బంది నుంచి వివరాలు సేకరణ

నవతెలంగాణ-మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని మైసమ్మగూడలో ఉన్న మల్లారెడ్డి యూనివర్సిటీలోని వసతి గృహంలో గత కొన్ని రోజులుగా ఆహారంలో పురుగులు, బొద్దింకలు వస్తున్నాయని ఫిర్యాదులు అందడంతో శనివారం జాతీయ సమైక్య హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని కిచెన్ తదితర పరిసరాలను పరిశీలించారు. అనంతరం కళాశాల సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో సంస్థ జాతీయ చైర్మెన్ సాయి కుమార్ గౌడ్, ఈసీ సభ్యుడు వినయ్ కుమార్ గౌడ్, జాతీయ కార్యదర్శి వీరేశం, జిల్లా చైర్మెన్ శివ చరణ్ సింగ్, జిల్లా వైస్ చైర్మెన్ ప్రేమ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

'మోడీ' ప్రభుత్వాన్ని గద్దె దింపే సమయం ఆసన్నమైంది



- సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కార్యదర్శి కృపాసాగర్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నిరంకుశ విధానాలను అవలంభిస్తున్న 'నరేంద్ర మోడీ' ప్రభుత్వాన్ని గద్దె దింపే సమయం ఆసన్నమైందని సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కార్యదర్శి కృపాసాగర్ అన్నారు. కేంద్ర కమిటీ పిలుపులో మేరకు బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు, నిరంకుశ పాలనను నిరసిస్తూ శనివారం మల్కాజిగిరి చౌరస్తాలో మండ ల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కృపాసాగర్ మాట్లాడుతూ.. ఇండియా కూటమిలో ఉన్న భాగస్వామ్య పార్టీల నాయకులపై అక్రమంగా ఈడీ, సీబీఐలను ఉసిగొల్పి అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. అక్రమ కేసులు బనాయించి బెదిరింపులకు పూనుకోవడం అప్రజాస్వామికమని దుయ్యబట్టారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. ఇండియా కూటమి భాగస్వాములైన పార్టీల బాంక్ ఖాతాలను సీజ్ చేస్తున్నారని తెలిపారు. ఎలక్టోరల్ బాండ్లను బీజేపీనే ఎక్కువ కొనుగోలు చేసింద విమర్శించారు.

బీజేపీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్రం రైతుల, కార్మికుల చట్టాలను కాలరాస్తున్నదని, అదానీ, అంబానీల కు లాభాలు చేకూరుస్తుందన్నారు. విద్య, వైద్యం గాలి కొదిలేశారని, పేదేండ్లలో ఒరగబెట్టినదేమీ లేదన్నారు. బూటకపు వాగ్దానాలతో మరోసారి మోసం చేసేందుకు ప్రజల వద్దకు వస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మండల నాయకుడు నర్సింగ్ రావు మాట్లాడుతూ.. మోడీ అవినీతి పాలనను గద్దెదించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు కొండల్, భాస్కర్, సూర్యకుమార్ శ్రీనివాస్, దాస్ గుప్తా, సుమిత్ర, సరోజిని తది తరులు పాల్గొన్నారు.

ఘనంగా ది లిటిల్ టైటాన్స్ స్కూల్ వార్షికోత్సవం



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్‌రావు నగర్ డివిజన్ సౌత్ కమలానగర్‌లోని ది లిటిల్ టైటాన్స్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు సందడిగా నిర్వహించారు. శనివారం అనుపురం కమ్యూనిటీ హాల్‌లో టైటాన్స్ డే పేరుతో నిర్వహించిన ఈ వేడుకలకు ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్, ఆర్‌బీఐ మాజీ డీజీఎం గంటి హనుమంతరావు, సముద్రాల రేవతి వేణుగోపాలచారిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు చిన్ననాటి నుంచి క్రమశిక్షణ, విద్యాబుద్ధులు నేర్పిస్తే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. సామాజిక స్పృహ తెలిసేలా అన్ని విషయాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో అత్యధిక మార్కులు సాధించాలని పోటీ పెరిగిందని, అలా కాకుండా ప్రతి సబ్జెక్టులో, ప్రతి అంశంపై అవగాహన ఉన్నప్పుడే విద్యార్థులు రాణిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు. అనంతరం విద్యార్థులు చేసిన సేవ్ ద ఎర్త్, ఉమ్మడి కుటుంబాల జీవన విధానం, ఆరోగ్య సంరక్షణపై చేసిన ప్రదర్శనలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ది లిటిల్ టైటాన్స్ ప్లే స్కూల్ చైర్మెన్ శ్రీహర్ష, డైరెక్టర్ సింధూ కృష్ణ, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, కుమారస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో కర్ణాటక డిప్యూటీ సీఎం



నవతెలంగాణ-సిటీబ్యూరో

టెలికామ్ ఇన్ఫ్రా సంస్థను దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న హైదరాబాద్ జూబ్లీహిల్స్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, సుప్రసిద్ధ టెలికాం వ్యాపారవేత్తగా పేరు గడించిన వాల్గో ఇన్‌ఫ్రా సీఈఓ నెంబర్ వన్ శ్రీధర్ రావు తన కుమారుడి ఆరో జన్మదిన వేడుకలను బెంగళూరులో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కర్ణాటక డిప్యూటీ ముఖ్యమంత్రి డీకే. శివకుమార్ హాజరై అభిశ్రీ సత్యంను ఆశీర్వదించారు. తెలంగాణ నుంచి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, రాంచంద్ర నాయక్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లు రవి ఈ వేడుకల్లో పాలు పంచుకున్నారు. ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో తన ప్రభావాన్ని చూపడమే కాకుండా, సొంత రాష్ట్రమైన తెలంగాణతో పాటు కర్ణాటకకు పెట్టుబడులు వచ్చే విధంగా విశేష కృషి చేశారు. ఈ వేడుకల్లో ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ హాజరై అభిశ్రీ సత్యం జన్మదినం సందర్భంగా అద్భుతమైన పాటను రచించారు. ఈ పాటను సింగర్ ధనుంజయ్ పాడారు. ప్రముఖ సింగర్ అనూప్ శంకర్, మోహన్ భోగరాజు తన పాటలతో ఆహుతులను అలరించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక మంత్రి ఎం.బి పాటిల్, అగ్రికల్చర్ మంత్రి సల్వారాజు, ఎమ్మెల్యేలు మధు బంగారప్ప, రిజ్వాన్ అర్షద్, రవి శంకర్, స్పీకర్ యు.టి ఖాదర్, మాజీ క్రికెట్ అజహరుద్దీన్, ఎమ్మెల్యే రవి కుమార్ గౌడ్, కేపీసీసీ వర్కింగ్ అధ్యక్షుడు సలీం అహ్మద్, ఎమ్మెల్యే గంగారవి, దేశవ్యాప్తంగా ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. టాలీవుడ్, కోలీవుడ్ నుంచి మ్యూజిక్ బృందాలు తన ప్రదర్శనతో ఆకట్టుకున్నాయి.

రాజ్యాంగ రక్షణ యాత్రను జయప్రదం చేయండి



- మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్

నవతెలంగాణ-ఘట్కేసర్

రాజ్యాంగాన్ని మార్చాలనే శక్తులను నిర్వీర్యం చేసేందుకే చేపట్టే రాజ్యాంగ రక్షణ యాత్రను జయప్రదం చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ కోరారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎంసీ కమ్యూనిటీ హాల్ లో శనివారం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల జయంతి మాసోత్సవంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి ఉమ్మడి పది జిల్లాల్లో ఎనిమిది రోజుల పాటు ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఏప్రిల్ 8న హైదరాబాదులో రాజ్యాంగ రక్షణ ముగింపు సభ ఉంటుందని పేర్కొన్నారు. మనువాద వారసులను తరిమి కొట్టడానికి బుద్ధి జీవులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వంలో మాలలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబురావు, పొలిట్ బ్యూరో చైర్మెన్ అశోద భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదండపురం సత్యనారాయణ, మేడి అంజయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిప్పల నర్సింగ రావు, రాష్ట్ర కోఆర్డినేటర్ ర్యాఖం శ్రీరాములు, రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాగరి వెంకట స్వామి, రాష్ట్ర జై భీమ్ సైనిక్ దళ్ కన్వీనర్ ఆసాది పురుషోత్తం, రాష్ట్ర కార్యదర్శి నాయకోటి రవికాంత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం మహేష్, వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, మండల అధ్యక్షులు గనుమల మల్లేష్, ప్రధాన కార్యదర్శి గుమ్మడి మురళి, దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షుడు పరశురాం, పాల్గొన్నారు.

నవతెలంగాణ మానవి 13
www.navatelangana.com
ఆదివారం 24 మార్చి 2024 హైదరాబాద్

క్యాబేజీ.. ఎంతో మేలు

క్యాబేజీని తినడానికి చాలా మంది ఇష్టపడరు. దీనికి కారణం. వండేటప్పుడు వచ్చే వాసన. నీటి శాతం ఎక్కువగా ఉన్న క్యాబేజీని ఈ మధ్య ఎక్కువమంది డైట్‌లో వాడుతున్నారు. కానీ క్యాబేజీ మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. పోషకాలు ఎక్కువగా ఉండే దీన్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల పలు ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు.

▸▸ క్యాబేజీలో పాలీఫెనాల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉన్నాయి. ▸▸ క్యాబేజీ నీటిలో ఇండోల్-3 కార్బోనైట్ అని పిలువబడే యాంటీఆక్సిడెంట్ ఉండటం వలన కాలేయం ఆరోగ్యం మెరుగవుతుంది. ▸▸ బరువు తగ్గటానికి, కంటి సమస్యలను తగ్గించడంలో క్యాబేజీ బాగా ఉపయోగపడుతుంది. ▸▸ రోగ నిరోధక శక్తి మెరుగు పడుతుంది. ▸▸ ఇన్ఫెక్షన్స్ రాకుండా శరీరాన్ని కాపాడుతుంది. ▸▸ చర్మం మృదువుగా కాంతివంతంగా మెరుస్తుంది.. ▸▸ చర్మం పొడిబారకుండా ఉంటుంది. ▸▸ ఇందులో ఉండే కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం ఎముకలకు అవసరమైన బలాన్ని అందిస్తాయి. ▸▸ రక్తహీనత సమస్య తగ్గడమే కాకుండా రక్త సరఫరా బాగుంటుంది. ▸▸ శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించి బరువు తగ్గటానికి సహాయపడుతుంది.

▸▸ క్యాబేజీ ఉడకబెట్టిన నీటిని తాగితే జీర్ణాశయంలో, పేగుల్లో పుండ్లు ఏర్పడకుండా నివారిస్తుంది. ▸▸ గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు కూడా తొలగిపోతాయి..



సమాజం వాస్తవ పరిస్థితులకు దూరంగా పోతోంది






మౌమిత ఆలం... బెంగాలి కవయిత్రి, ఉపాధ్యాయిని, ప్రముఖ పత్రికలకు కాలమ్స్ రాస్తున్న రచయిత. ఆమె కవితలు 2019 నుండి కరోనా వరకు జరిగిన ప్రతి సంఘటనలను పట్టుకోవడానికి ప్రయత్నించాయి. ఆ కవిత్వం వేదనలు, మరణాలు, అమానవీయానికి గురవుతున్న ప్రజల బాధలకు ప్రతిధ్వనులు. ఆమె కవిత్వం పీడితులకు స్వరం. భిన్న కోణాలలో రాసిన కవిత్వం నూతన ప్రతీకలతో, రూపకాలతో పాఠకుని హృదయాన్ని తీవ్రంగా తాకుతుంది. తన మూడు పుస్తకాలలో ఒక బాలికగా, ఒక స్త్రీగా, ఒక ముస్లిం స్త్రీగా, ఒక సామాజిక బాధ్యత గల పౌరురాలిగా, అంతర్జాతీయంగా జరుగుతున్న దురదృష్టకర పరిణామాల వల్ల సర్వం కోల్పోతున్న వారికి సహానుభూతిగా తన స్వరం ఎత్తారు. తన పదునైన, చెక్కుమని రాసే శైలి వల్లష్టు దేశంలోని పలు సాహితీ సమూహాల, ప్రజాస్వామ్య శక్తుల దృష్టిని ఆకర్షించారు. పలు భారతీయ భాషలలో ఆమె కవిత్వం అనువాదం జరుగుతోంది. ఆ సందర్భంగా హైదరాబాదు తొలిసారి వచ్చిన ఆమెతో సంభాషణ...

మీ కుటుంబ నేపథ్యం చెబుతారా..?

ఉత్తర బెంగాల్లోని మారుమూల ప్రాంతమైన సిలిగురి మా సొంత ఊరు. అక్కడే పుట్టి పెరిగాను. అది పూర్తిగా లోతట్టు ప్రాంతం. 'తీస్తా' నది పక్కనే ఉండేది. బాల్య మంతా అమ్మమ్మ, పిన్ని దగ్గర గడిచిపోయింది. నాకు మా అమ్మా నాయనలతో పెద్ద అనుబంధాలు ఏమీ లేవు. వాళ్ల టీ తోటల్లో పనిచేసేవాళ్ళు. నా చదువు విషయాలన్నీ మా పిన్ని చూసుకునేది. మా ఊరికి 20కి.మీ. దూరంలో ఉండే స్కూల్లో నాకు అడ్మిషన్ దొరికింది. ప్రయాణం చాలా దారుణంగా ఉండేది. రెండు కిలోమీటర్లు బురద రోడ్డులో నడుచుకుంటూ వెళ్ళి ఆ తర్వాత రిక్షాలో బస్టాండ్‌కు వెళ్ళేదాన్ని. కానీ ఆ ప్రయాణమే తర్వాతి కాలంలో నాకు ఒక వరంగా మారింది. స్కూలుకు వచ్చి పోయేటప్పుడు మార్గం మధ్యలో కలిసే ప్రజలతో మాట్లాడుతూ చాలా నేర్చుకున్నాను. అదే నాలో రాజకీయ స్పృహను కలిగించింది.



తర్వాత పట్టణానికి వచ్చి డిగ్రీ పూర్తి చేశాను. అప్పటికే మా పిన్ని పెళ్లయిపోయింది. ఆమె భర్త వల్ల అనేక బాధలు అనుభవించాను. లైంగికంగా నన్ను వేధించేవాడు. దాంతో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపాను. ఆ బాధల మధ్యనే ఎమ్మె ఇంగ్లీష్ పూర్తి చేసి టీచర్‌గా ఉద్యోగ సంపాదించాను. ఆ సమయంలోనే ఓ వ్యక్తిని ప్రేమించి పెండ్లి చేసుకున్నాను. మా ఇంట్లో ఒప్పుకోకపోతే అతని కోసం నా కుటుంబాన్నే వదిలేసుకున్నాను. ప్రేమించి పెండ్లి చేసుకున్న వ్యక్తితో సంతోషంగా ఉండొచ్చు అనుకుంటే అదీ బెడిసి కొట్టింది. నిత్యం హింసించేవాడు. దాంతో విడాకులు తీసుకున్నాను. ఆ సమయంలో పుస్తకాలు నాకు ఓదార్పునిచ్చాయి. నాకు ఒక పాప ఉంది. తనకు ఎనిమిదేండ్లు. ఇప్పుడు అన్నీ తనే నాకు.

మిమ్మల్ని కవిత్వం రాయడానికి పురికొల్పిన అంశాలు ఏమిటి?

నేను కవిని. కాలానికి సాక్షిని. ఒక ముస్లిం యువతిగా నన్ను మూడు, నాలుగు విధాలుగా అట్టడుగుకు తోసేసారు. అణచివేతను ఎదుర్కొనే దారేది? కవిత్వం అణచివేతను ఎదుర్కొనే ఉత్తమ మాధ్యమం. అందుకే నేను కవిత్వాన్ని ఎంచుకున్నాను. నేను తిరగబడతాను. దానిలోనే నేనున్నాను.

మీరు రాస్తున్న ఈ భిన్నమయిన కవిత్వనికి దేశ వ్యాప్తంగా ఆదరణ, ప్రచారమూ లభిస్తుంది. వివిధ రాష్ట్రాలలో సాహితీ సమూహాలు మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాయి. దాని గురించి చెప్పండి?

ప్రజలు మన కవిత్వాన్ని ప్రేమించడం, ఆకర్షితులు కావడం ఆనందం ఇస్తుంది. ప్రజలను నిశ్శబ్దం నుండి మేల్కొలపడానికి నేను రాస్తాను.



కవిత్వం సామాన్య ప్రజల జీవితాలని మార్చ గలదని అనుకుంటున్నారా?

అవును. చరిత్ర చూసుకుంటే సమాజంలో మార్పు రావడానికి కవిత్వం, సాహిత్యం చాలా ముఖ్యపాత్ర పోషించాయి. మీరు వినే వుంటారు... బెంగాలీ ప్రముఖ కవి కజి నజ్రుల్ ఇస్లాం గురించి. మేము అతన్ని విప్లవ కవిగా పిలుస్తాము. కవిత్వం సమాజానికి అద్దం లాంటిది. ఈ నిశ్శబ్దం నుంచి, ఈ మొద్దు నిద్ర నుంచి సమాజం మేల్కోవాలి. తన అణచివేతను ఎదుర్కోవాలి. ఆ పోరాటం కవిత్వం కావొచ్చు. ఒక నినాదం కావొచ్చు. ఒక అహింసాయుత ప్రకటన కావొచ్చు. కవిత్వం సమాజాన్ని మార్చగలదని నేను నమ్ముతాను.

నిజానికి మౌనంగా ఉండడమంటే చచ్చిపోయినట్టు లెక్క. నేను ప్రయాణించాల్సిన దూరం ఇంకా చాలా వుంది. నేను గొప్ప సాహతీ ఉద్దండురాలినా కాదా అని ఆలోచించను. కానీ, కవిత్వాన్ని ఆదరించి, అక్కున చేర్చుకునేవాళ్ల ఉండటం బాగుంటుంది. నేను ఇంకా సుదూరంగా అడుగులు వేయాల్సి వుంది.

రాజ్యధిక్కార కవిత్వం రాస్తున్నారు. మీకు భయం లేదా? ఎప్పుడైనా బెదిరింపులు ఎదుర్కొన్నారా?

ఇప్పటి పరిస్థితులకు తగ్గట్టు సరైన ప్రశ్న వేసారు. అణచివేతకు పాల్పడడమే రాజ్య ధోరణి. ఏ కారణం లేకుండానే అది మిమ్మల్ని తుడిచిపెట్టేయగలదు. కొన్ని ఏండ్లుగా మేము గమనిస్తూ వున్నాం. పేరుని బట్టి చంపేస్తున్నారు. లవ్ జిహాద్ అని చంపేస్తున్నారు. నేను రాసేటప్పుడు.. సత్యానికి కట్టుబడి వుంటాను. పాఠకుల పట్ల బాధ్యతగా వుంటాను. నేను భయపడను. నాలోని నొప్పి, వేదన భయపడదు. అయినా కవిత్వం రాయడం నేరం కాదు. ఇది ప్రజాస్వామ్య దేశం. ఎవరైనా కవిత్వం రాయవచ్చు.

ప్రస్తుతం రాస్తున్న యువకవుల గురించి మీ అభిప్రాయం?

దురదృష్టవశాత్తు గత ఇరవై, ముప్పై ఏండ్లుగా చూస్తే మన విద్యా విధానం మొత్తం ప్రైవేటు శక్తుల చేతుల్లోకి వెళ్ళిపోయింది. యువతకి మట్టితో సంపర్కం తెగిపోతోంది. అపార్ట్‌మెంట్ సంస్కృతి పెరిగిపోయింది. మనం వాస్తవానికి ఎడంగా జరిగిపోతున్నాం. కొంతమంది యువత ఇంకా తిరుగుబాటు కవిత్వం రాస్తున్నారు. కానీ చాలా మంది చంద్రుడు, ప్రేమ అని రాస్తున్నారు. ప్రేమ కూడా విప్లవమే, ప్రతిఘటనే.. కానీ కళ్ళ ముందు ప్రపంచం రక్తమోడుతున్నప్పుడు చందమామ అందాల గురించి రాయడం నేరం.



- పి.శ్రీనివాస్ గౌడ్, 9949429449

మిగిలింది హైదరాబాదే..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఒక్క హైదరాబాద్ స్థానం మినహా మిగతా 16 సీట్లకు తన అభ్యర్థులను ప్రకటించింది. తాజాగా మరో మూడు స్థానాలకు ఆ పార్టీ తన అభ్యర్థులను ఖరారు చేసింది. సికింద్రాబాద్ స్థానానికి మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్‌ను, నల్లగొండకు సీనియర్ నేత కంచర్ల కృష్ణారెడ్డిని, భువనగిరికి బీసీ సామాజిక వర్గానికి చెందిన క్యామ మల్లేశ్ పేర్లను బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ ఖరారు చేశారు. శనివారం సాయంత్రం తొలుత పద్మారావును, ఆ తర్వాత కొద్ది సేపటికి కృష్ణారెడ్డి, మల్లేశ్ పేర్లను ఆయన అధికారికంగా ప్రకటించారు. దీంతో హైదరాబాద్ స్థానం మినహా మిగతా అన్ని ఎంపీ స్థానాలకు ఆ పార్టీ అభ్యర్థులను ప్రకటించినట్టయింది.

సికింద్రాబాద్ అభ్యర్థి ఖరారు విషయంలో కొంత హైడ్రామా చోటు చేసుకుంది. తొలుత ఈ సీటు నుంచి మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్ కుమారుడు సాయి కిరణ్‌ను బరిలోకి దింపాలని కేసీఆర్ భావించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కూడా అక్కడి నుంచే పోటీ చేసిన సాయి కిరణ్... కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేతిలో పరాజయం పాలయ్యారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు కూడా ఆయనే మరోసారి పోటీ చేస్తారని అందరూ భావించారు. కానీ మారిన రాజకీయ పరిస్థితులు, బీఆర్ఎస్ ప్రతిపక్షానికే పరిమితం కావటం, సికింద్రాబాద్‌లో కాంగ్రెస్, బీజేపీ పోటాపోటీగా ఉండటంతో తలసాని తన తనయుడిని రంగంలోకి దింపేందుకు జంకినట్టు తెలిసింది. ఇదే విషయాన్ని ఆయన కేసీఆర్‌కు వివరించినట్టు సమాచారం. ఇప్పటికే ఒకసారి ఓడిపోయాం, మరోసారి ఓడిపోతే తన కొడుకు రాజకీయ భవితవ్యం ప్రమాదంలో పడుతుందని భావించిన తలసాని, సాయి కిరణ్ పోటీలో ఉండబోడంటూ కేసీఆర్‌కు విన్నవించారు. ఈ క్రమంలో మున్నూరు కాపు సామాజిక వర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న దానం నాగేందర్‌కు ధీటుగా... గౌడ సామాజిక వర్గానికి చెందిన పద్మారావును రంగంలోకి దింపాలని గులాబీ బాస్ భావించారు. ఆ మేరకు ఆయనతో చర్చలు, సంప్రదింపులు జరిపారు. కానీ ఎంపీగా పోటీ చేయటానికి పద్మారావు నిరాకరించారు. దీంతో ఆయన్ను ఒప్పించే బాధ్యతను ఢిల్లీలో ఉన్న (కవిత కేసుకు సంబంధించి వెళ్లారు) కేటీఆర్, హరీశ్‌రావుకు కేసీఆర్ అప్పగించారు. దీంతో పద్మారావును హస్తినకు పిలిపించిన వారు ఆయనకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. అయినా మెత్తబడకపోవటంతో తిరిగి కేసీఆరే స్వయంగా పద్మారావుకు ఫోన్ చేసి, పిలిపించుకుని బుజ్జగించారు. దాంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఎంపీగా పోటీ చేసేందుకు ఆయన ఒప్పుకున్నారు. మరోవైపు భువనగిరి విషయంలో కూడా చివరిదాకా ఉత్కంఠ కొనసాగింది. మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ తదితరులు కూడా ఆ సీటును ఆశించినా, చివరకు కురుమ సామాజిక వర్గానికి చెందిన క్యామ మల్లేశ్‌కు ఆ సీటు దక్కటం గమనార్హం.

16 ఎంపీ స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులు...

1) మహబూబాబాద్ - మాలోత్ కవిత
2) వరంగల్ - డాక్టర్ కడియం కావ్య
3) ఖమ్మం - నామా నాగేశ్వరరావు
4) నల్లగొండ -కంచర్ల కృష్ణారెడ్డి
5) భువనగిరి -క్యామ మల్లేశ్
6) మహబూబ్‌నగర్ - మన్నె శ్రీనివాసరెడ్డి
7) నాగర్ కర్నూల్ -ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
8) చేవెళ్ల -కాసాని జ్ఞానేశ్వర్
9) సికింద్రాబాద్-తీగుళ్ల పద్మారావు గౌడ్
10) మల్కాజిగిరి - రాగిడి లక్ష్మారెడ్డి
11) మెదక్ -పి.వెంకటరామిరెడ్డి
12) నిజామాబాద్ - బాజిరెడ్డి గోవర్దన్
13) జహీరాబాద్ - గాలి అనిల్ కుమార్
14) కరీంనగర్ -బోయినపల్లి వినోద్‌కుమార్
15) పెద్దపల్లి -కొప్పుల ఈశ్వర్
16) ఆదిలాబాద్ - ఆత్రం సక్కు

ప్రతిపక్ష నాయకుల అరెస్టు దుర్మార్గం

(మొదటిపేజీ తరువాయి)

నిరంకుశ ధోరణులకు నిదర్శనమని అన్నారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అకౌంట్లను సీజ్ చేయడం అప్రజాస్వామికమని విమర్శించారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో మోడీ ప్రభుత్వ నిరంకుశ చర్యలను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. 'మోడీ ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి, మోడీ హటావో దేశ్‌కో బచావో, ఏక్ దో, ఏక్ దో మోడీ కో ఫేక్ దో'అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ రాజ్యాంగం ఆధారంగా ఎన్నికైన మోడీ ఆ విలువలనే తుంగలో తొక్కుతున్నారనీ, నిరంకుశ పద్ధతుల్లో పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. మోడీనీ, బీజేపీని ప్రశ్నించే వారిని, విమర్శించే వారిని సహించడం లేదన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీ ద్వారా దాడులు చేసి తప్పుడు కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తున్నారనీ, జైళ్లకు పంపుతున్నారని చెప్పారు. బీజేపీ బ్లాక్‌మెయిల్ ఎత్తుగడలకు లొంగి ఆ పార్టీలో చేరితే ఎంతటి నేరస్తులైనా కేసులుండడం లేదన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఏర్పడిన ఇండియా కూటమిలో ఆప్ భాగస్వామ్య పార్టీగా ఉందని చెప్పారు. అందుకే ముఖ్యమంత్రి అని కూడా చూడకుండా కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారనీ, అంతకుముందు జార్ఖండ్ సీఎం హేమంత్‌సోరేన్‌ను అదే పనిచేశారని వివరించారు. ముఖ్యమంత్రులను అరెస్టు చేయడమనే కొత్త పద్ధతికి బీజేపీ తెరలేపిందన్నారు. రాజ్యాంగం, చట్టం, విలువలను పాటించకుండా బీజేపీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని విమర్శించారు.

కాంగ్రెస్ అకౌంట్లను సీజ్ చేసి ఎన్నికల క్యాంపెయిన్‌కు డబ్బుల్లేకుండా చేశారన్నారు. బీజేపీని ఎవరు ప్రశ్నించినా ఇదే గతి పడుతుందంటూ ప్రతిపక్ష పార్టీలకు ఓ హెచ్చరిక చేస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, లౌకికవాదాన్ని కాపాడుకోవడానికి ప్రజలు పోరాడతారని అన్నారు. కేంద్రం తీరు మారకుంటే ప్రజల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా మాట్లాడుతూ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం సిగ్గుచేటనీ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. 400 సీట్లు వస్తాయని ప్రచారం చేస్తున్నారు. కానీ బీజేపీకి 200 సీట్లు కూడా రావని చెప్పారు. హ్యాట్రిక్ సాధించే అవకాశం లేదన్నారు. బీజేపీ నిరంకుశ విధానాలను ప్రజలు గమనిస్తున్నారనీ, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీని ఓడిస్తారని వివరించారు. పేదరికం, మీడియా స్వేచ్ఛలో భారత్ వెనుకబడి ఉందని అన్నారు. సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె గోవర్ధన్, ఆరెస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చలపతిరావు, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రాజా, సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ హిందువులను రెచ్చగొట్టి మతరాజ్యాన్ని స్థాపించాలని మోడీ భావిస్తున్నారని చెప్పారు. రాజ్యాంగం ప్రకారం పాలన సాగించకుండా ప్రజలను విభజిస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. 1975 నాటి ఎమర్జెన్సీ పరిస్థితులు దేశంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండియా కూటమిని బలహీనపరిచే చర్యల్లో భాగంగానే కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారని చెప్పారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నరసింహారావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ బాల మల్లేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నేతలు మల్లు లక్ష్మి, టి సాగర్, ఎం శ్రీనివాస్, ఆర్ శ్రీరాంనాయక్, టి స్కైలాబ్‌బాబు, జె బాబురావు, అరుణజ్యోతి, లెల్లెల బాలకృష్ణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్య పద్మ, న్యూడెమోక్రసీ నాయకులు అనురాధ, మండల వెంకన్న, అరుణ, కోటేశ్వరరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కవితకు మరో మూడు రోజుల కస్టడీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణం మనీలాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు రౌస్ ఎవెన్యూ కోర్టు ఈడీ కస్టడీని మరో మూడు రోజులు పొడిగించింది. ఈనెల 26న ఉదయం 11 గంటల లోపు తిరిగి కోర్టు ముందు హాజరుపరచాలని స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా ఆదేశాల్లో పేర్కొన్నారు. కవిత విచారణలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్(ఐఓ)కు సూచించింది. అలాగే సీసీటీవీల సమక్షంలో విచారణ నిర్వహించాలని స్పష్టం చేసింది. వీటితో పాటు ఆ సీసీ టీవీ ఫుటేజ్‌ని భద్రపరచడం, చట్ట ప్రకారం వైద్య పరీక్షల నిర్వహణ, మందులు అందించాలని పేర్కొంది. కవిత కోరిక మేరకు ఇంటి భోజనానికి కోర్టు అనుమతించింది. భర్త అనిల్, సోదరుడు కేటీఆర్, వదిన మంజుల, కొడుకు ఆదిత్య వరుసకు సోదరైన ననిత, పీఏ శరత్, న్యాయవాది మోహిత్‌లను గతంలో కోర్టు సూచించిన సమయంలో కలుసుకునేందుకు అనుమతి ఇచ్చింది. కాగా, గతవారం విధించిన ఏడు రోజుల కస్టడీ ముగియడంతో శనివారం కవితను మరోసారి ఈడీ అధికారులు సీబీఐ ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరిచారు. ఈడీ తరపున న్యాయవాది జోసెబ్ హుస్సేన్ వాదనలు వినిపిస్తూ... కోర్టు ఆదేశాల ప్రకారం ప్రతి రోజు కవితకు మెడికల్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్యులు సూచించిన ఆహారాన్ని అందిస్తున్నట్లు కోర్టుకు నివేదించారు. రూ.100 కోట్ల కిక్ బ్యాక్‌ల చెల్లింపుల్లో కవిత కుట్ర పన్నారని ఆరోపించారు. ఈ కేసులో మరో నలుగురి వాంగ్మూలాలు తీసుకొని, కలిపి ప్రశ్నించినట్లు తెలిపారు. కవిత మొబైల్ ఫోన్లో నుంచి సేకరించిన డేటాను విశ్లేషించి, ఫోరెన్సిక్ ఆధారాలతో కూడా సరిపోల్చినట్లు వివరించారు. అయితే మొబైల్ డేటా నుంచి కవిత కొంత సమాచారాన్ని డిలీట్ చేసినట్లు గుర్తించామన్నారు. కవిత, ఆమె కుటుంబ సభ్యులు ఒక చిన్న సమాచారాన్ని కూడా అందించలేదన్నారు. ఆమె మేనల్లుడి వ్యాపార వివరాలు చెప్పాలని అడిగితే, తనకు తెలియదని కవిత సమాధానం ఇచ్చారన్నారు. కవిత నివాసంలో సోదాల సందర్భంగా ఫోన్ సీజ్ చేశామని, కానీ ఆ వ్యక్తి (కవిత మేనల్లుడు) విచారణకు హాజరు కాలేదని కోర్టుకు నివేదించారు. కోర్టులో వాదనలు జరుగుతోన్న సమయంలోనే హైదరాబాద్‌లోని కవిత కుటుంబ సభ్యుల నివాసంలో సోదాలు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నేరపూరిత సొమ్మును కవిత మేనల్లుడి ద్వారా వినియోగించుకున్న విషయంలో సమీర్ మహేంద్రుతో కలిపి విచారణ జరపడానికి అప్లికేషన్ దాఖలు చేసినట్లు చెప్పారు. అయితే విచారణకు సంబంధించిన మరింత సమాచారం రాబట్టాల్సి ఉన్నందున... మరో ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలని జోసెబ్ విజ్ఞప్తి చేశారు. కానీ కోర్టు మూడు రోజులు మాత్రమే ఈడీ కస్టడీకి ఇచ్చింది

బెయిల్ పై విచారణ జరపండి

ఈడీ కస్టడీ ముగిసిన రోజే... బెయిల్ పిటిషన్ పై విచారణ జరపాలని కవిత తరపు సీనియర్ న్యాయవాది రాణా వాదనలు వినిపించారు. అరెస్టు చేసి, ఈడీ కస్టడీలో ఉన్న వ్యక్తి నుంచి కొన్ని పత్రాలను ఈడీ కోరుతుందని, అది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఆమెకు బెయిల్ మంజూరయ్యే వరకు అది సాధ్యం కాదని అన్నారు. మొదటి విచారణలోనే వివరణాత్మక వాదనలు వినిపించామన్నారు. ఈ వాదనలపై ఈడీ తరపు న్యాయవాది జోసెబ్ అడ్డుపడుతూ... వాటిని కోర్టు తిరస్కరించిందన్నారు. మరోవైపు రాణా వాదనలు కొనసాగిస్తూ.. కవిత తరపు బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోసారి అభ్యంతరం తెలిపిన జోసెబ్, ఆ అప్లికేషన్ పరిగణలోకి అనుమతించాల్సినది కాదని వాదించారు. అయితే రాణా తన వాదన వినిపిస్తూ ఈడీ కస్టడీ, జ్యూడిషియల్ కస్టడీలో ఉన్నా బెయిల్ పిటిషన్ దాఖలు చేసే అధికారం తమకుందన్నారు. ఈ పిటిషన్‌పై సమాధానం ఇవ్వడానికి ఈడీకి 5 రోజుల సమయం సరిపోతుందన్నారు. ఇరువైపులా వాదనలు విన్న ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా... తీర్పును రిజర్వ్ చేశారు. ఈ సందర్భంగా.. కవిత ఇద్దరు పిల్లలు కోర్టులోనే ఉన్నందున... కవితతో మాట్లాడేందుకు వారికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఇందుకు న్యాయమూర్తి అనుమతించారు.

ఏడ్వొద్దు... ధైర్యంగా ఉండండి...:కవిత

కోర్టు అనుమతించడంతో కుటుంబ సభ్యులు, ఎంపీలు, మాజీ మంత్రులతో కోర్టు హాల్‌లోనే కవిత కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా భర్త అనిల్, కొడుకులు ఆదిత్య, ఆర్య, ఎంపీలు వద్ది రాజు రవిచంద్ర, కెఆర్ సురేశ్ రెడ్డి, మాలోతు కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, ఇతర కుటుంబ సభ్యులు, జాగృతి నేతలు ఆమెను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాలోతు కవిత, సత్యవతి రాథోడ్, కుటుంబ సభ్యులు, అభిమానులు ఆమెను చూసి కన్నీరు పెట్టుకున్నారు. దీంతో వారందరిని దగ్గరికి తీసుకున్న కవిత, 'ఏడ్వొద్దు. భయపడాల్సిన అవసరం లేదు. ధైర్యంగా ఉండండి. మీరంతా ఉండగా నాకేం కాదు. మీరంతా వచ్చినందుకు ధన్యవాదాలు' అని తెలిపారు. ప్రతి ఒక్కరిని పేరు పేరుతో పిలిచిన కవిత, వారితో సరదాగా నవ్వుతూ మాట్లాడారు. కొడుకులు ఆదిత్య, ఆర్యాలతో నవ్వుతూ సంభాషించారు. కోర్టు ఇచ్చిన టైం ముగియడంతో ఈడీ అధికారులతో కస్టడీలోకి వెళ్లారు. కవిత బంధువుల ఇండ్లలో ఈడీ సోదాలు నిర్వహించింది.

రూపాయి రికార్డ్ పతనం

ముంబయి : అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి వెలవెల పోతోంది. దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా ప్రధాని మోడీ హయంలో రికార్డ్ పతనాన్ని చవి చూసింది. శుక్రవారం నాడు విదేశీ మారకం మార్కెట్‌లో డాలర్‌తో పోల్చితే ఒక్క పూటలోనే 48 పైసలు క్షీణించి మునుపెన్నడూ లేని విధంగా 83.61కు పడిపోయింది. వరుసగా ఎనిమిది రోజుల పాటు దిగజారిన రూపాయి మారకం విలువ గురువారం 6 పైసలు పుంజుకుంది. తదుపరి రోజే డాలర్ ముందు 48 పైసలు కోల్పోవడం గమనార్హం. ఓ దశలో 52 పైసలు నష్టపోయి 83.65కు పడిపోయి.. ఆల్‌టైం ఇంట్రాడే కనిష్టాన్ని చవి చూసింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల రాకలో వరుస పతనం.. దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి తరలిపోతున్న ఎఫ్ఐఐలు రూపాయి విలువపై ఒత్తిడిని పెంచుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. గతేడాది డిసెంబర్ 13న డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 83.40 స్థాయికి పడిపోయి జీవిత కాల కనిష్టాన్ని నమోదు చేసింది. ఆ తర్వాత మళ్లీ తాజాగా భారీ పతనాన్ని చవి చూసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి మారకం విలువ ఇలాగే పడిపోతే దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల పరిణామాలు ఉంటాయి. అప్పుల చెల్లింపు భారం కానుంది. దిగుమతి ఉత్పత్తులు మరింత ప్రియం అవుతాయి. దేశ వాణిజ్య లోటు పెరగనుంది. ద్రవ్యోల్బణం ఎగిసి పడే ప్రమాదం ఉంది. దీంతో ఆర్బీఐ కీలక వడ్డీ రేట్లను పెంచనుంది. రూపాయి పతనం స్థూలంగా భారత ఆర్థిక వ్యవస్థను బలహీనపర్చనుంది.

తెలంగాణ నుంచే కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అధికార కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రం నుంచే దేశ వ్యాప్త ఎన్నికల శంఖారావాన్ని పూరించనుంది. ఏప్రిల్ మొదటి వారంలో రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత కాంగ్రెస్ ఏర్పాటు చేస్తున్న మొదటి సభ ఇదే కావడంతో ఆ పార్టీ దాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అదే వేదిక నుంచి తన మ్యానిఫెస్టోను విడుదల చేయనుంది. ఇప్పటికే దేశ ప్రజల కోసం కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారంటీల భరోసా ఇవ్వనుంది. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీతోపాటు పార్టీ సీనియర్ నాయకులు హాజరుకానున్నారు. అందుకు సంబంధించిన కసరత్తును సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించినట్టు తెలిసింది. తుక్కుగూడలో నిర్వహించే సభకు రాష్ట్ర నలుమూలల నుంచి భారీ జనసమీకరణకు ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే రంగారెడ్డి జిల్లా నాయకులతో రేవంత్ మాట్లాడినట్టు తెలిసింది. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఈ సభకు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల సమరంలో అత్యధిక సీట్లలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సభ సక్సెస్ చేయడానికి నేతలు కష్టపడి పని చేయాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రులు తుక్కుగూడ మైదానాన్ని సందర్శించారు.

ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించండి

- సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ ఎమ్మెల్సీలు మోహన్‌రెడ్డి, రవీందర్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీలు బి మోహన్‌రెడ్డి, పూల రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం హైదరాబాద్‌లో వారు కలిసి వినతిపత్రం సమర్పించారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమిస్తామనీ, బడులకు ఉచిత కరెంటు ఇస్తామన్న సీఎం హామీ పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని కోరారు. 317 జీవో బాధితుల సమస్యలు, పండితులు, పీఈటీలకు పదోన్నతులు, పెండింగ్‌లో బిల్లులను మంజూరు చేయాలని తెలిపారు. పెండింగ్ డీఏలను విడుదల చేయాలని పేర్కొన్నారు. సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ మాజీ అధ్యక్షులు పేరి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నవతిహి ఉత్సవంగా

తెలుగు సినిమా 90 ఏండ్ల చరిత్ర



తెలుగు సినిమా పరిశ్రమ 90 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గతంలో వజ్రోత్సవం చేసినట్టు ఈసారి 'నవతిహి ఉత్సవం' చేయబోతున్నారు.
త్వరలో మలేషియాలో నవతిహి పేరిట చేయబోయే ఈ ఈవెంట్ గురించి ప్రకటించడానికి శనివారం మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణు మంచు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసారు.
ఇందులో 'మా' అధ్యక్షుడు విష్ణు మంచు, వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి, ట్రెజరర్ శివ బాలాజీ, ఈసీ మెంబర్స్‌తోపాటు పలువురు మలేషియా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హోస్ట్‌గా నటి మధుమిత, శివబాలాజీ వ్యవహరించారు.
విష్ణు మంచు మాట్లాడుతూ,'మలేషియా నుంచి ఇక్కడికి వచ్చిన కమల్ నాథ్‌కి, టూరిజం డిపార్ట్మెంట్‌కి ధన్యవాదాలు. రెండేళ్ల క్రితం 90 ఏళ్ల తెలుగు సినిమా ఈవెంట్ చేయాలని నిర్ణయించుకున్నాం. తెలుగు సినీ పరిశ్రమ మొదలైన దగ్గర్నుంచి ఎంతోమంది నటీనటులను గుర్తుచేసుకుంటూ ఈ ఈవెంట్‌ని గ్రాండ్‌గా, చాలా సక్సెస్‌ఫుల్‌గా మలేషియా గవర్నమెంట్‌తో చేయాలని నిర్ణయించుకున్నాం. ఈ ప్రయత్నంలో భాగంగా 'మా' తరపున బిగ్గెస్ట్ సినిమా ఈవెంట్‌ను జులైలో మలేషియాలో చేయబోతున్నాం. సినీ పరిశ్రమ పెద్దలతో మాట్లాడి డేట్‌ను ఎనౌన్స్ చేస్తాం. దీని కోసమై మూడు రోజులు సినిమా ఇండస్ట్రీకి సెలవులు ఇవ్వాలని ఛాంబర్‌ని కోరాం. ఇప్పుడు తెలుగు సినిమాకు గోల్డెన్ ఎరా నడుస్తోంది. తెలుగు నటీనటులుగా మేమంతా గర్విస్తున్నాం. తెలుగు సినిమా ఘన కీర్తిని తెలిపేలా ఈ నవతిహి ఉత్సవం చేయబోతున్నాం. అందుకే ఇప్పుడు సెలబ్రేట్ చేసుకోవటం కరెక్ట్ టైమ్ అని భావిస్తున్నాం. మలేషియా గవర్నమెంట్ మాకు సపోర్ట్ చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. 'మా'లో దాదాపు 800కి పైగా ఆర్టిస్టులు ఉన్నారు. కానీ అందులో కొంతమందే బాగా సెటిల్ అయినవాళ్లు. మిగిలిన వాళ్లకు మేము అండగా నిలబడటానికి ఈ ఫండ్ రైజింగ్ చేస్తున్నాము. ఇప్పటికే మేము చేస్తున్న మెడికల్ ఇన్స్యూరెన్స్ చాలా మందికి సపోర్ట్‌గా నిలిచింది' అని తెలిపారు.

భరతనాట్యం హిట్ ఖాయం



సూర్య తేజ ఏలే, మీనాక్షి గోస్వామి

సూర్య తేజ ఏలే డెబ్యు మూవీ 'భరతనాట్యం'. దొరసాని ఫేమ్ కెవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు. పిఆర్ ఫిలింస్ పతాకంపై పాయల్ సరాఫ్ నిర్మించారు. మీనాక్షి గోస్వామి కథానాయికగా నటించారు. వేసవి కానుకగా ఏప్రిల్ 5న విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో మేకర్స్ శనివారం థియేట్రికల్ ట్రైలర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు.
రచయిత కోన వెంకట్ మాట్లాడుతూ,'సూర్యకి బెస్ట్ డెబ్యు దొరికింది. దానికి కారణం సూర్యకి బెస్ట్ డాడ్ ధని ఉన్నారు. దాని వలనే బెస్ట్ కంటెంట్, బెస్ట్ సపోర్ట్ దొరికింది. భరతనాట్యం క్రైమ్ కామెడీ. ఇది సక్సెస్ ఫుల్ జోనర్. ఇంత మంచి ఎంటర్‌టైనర్ ద్వారా తను పరిచయం కావడం ఆనందంగా ఉంది. ట్రైలర్ చాలా ఆసక్తికరంగా ఉంది. ట్రైలర్‌లో హిట్ కళ కనిపిస్తోంది. ఈ సినిమా తప్పకుండా అందరికీ మంచి విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.
'కంటెంట్ నమ్మి సినిమా చేయడానికి ముందుకు వచ్చిన నిర్మాతలకు ధన్యవాదాలు. దర్శకుడు కేవీఆర్ మహేంద్ర చాలా అద్భుతమైన చిత్రాన్ని అందించారు. ట్రైలర్‌లో ఉండే ఎనర్జీ థియేటర్స్‌లో ఉంటుంది' అని హీరో సూర్య తేజ ఏలే చెప్పారు. దర్శకుడు కేవీఆర్ మహేంద్ర మాట్లాడుతూ,"దొరసాని' చిత్రానికి భిన్నంగా చేసే అవకాశం ఈ సినిమాతో దొరికింది. దాన్ని ఒక సవాల్‌గా తీసుకొని ది బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నించాను. ఇందులో చాలా మంచి డ్రామా ఉంటుంది. కథలో చాలా బలం ఉంది. ఇందులో ఉండే పాత్రలన్నీ కొత్తగా ఉంటాయి. అలాగే ప్రేక్షకులు కొరుకునే అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. నలభై నిమిషాల పాటు కడుపుబ్బానవ్వించే సీక్వెన్స్‌లు ఉన్నాయి' అని అన్నారు.

నవచిత్రం

నాన్ స్టాప్ ఎంటర్‌టైనర్



హీరో శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ, 'హుషారు' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన అవుట్ అండ్ అవుట్- ఎంటర్‌టైనర్ 'ఓం భీమ్ బుష్'. వి సెల్యులాయిడ్, సునీల్ బలుసు కలిసి ఈ సినిమాని నిర్మించగా, యువి క్రియేషన్స్ సమర్పించింది. ఈనెల 22న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని హిలేరియస్‌గా అలరించి బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ సక్సెస్ మీట్‌ని నిర్వహించింది.
'ఈ సినిమా ప్రీమియర్ చూశాను. థియేటర్‌లో అంతా అద్భుతంగా ఎంజాయ్ చేశారు. శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ ఈ ముగ్గురి కాంబినేషన్‌ని కలపడమే ఈ విజయం. దర్శకుడు అద్భుతంగా కథ రాసుకుంటే.. ఈ ముగ్గురు ఇంకా అద్భుతంగా నటించారు' అని డైరెక్టర్ మారుతి చెప్పారు.
హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ, 'మా సినిమా మంచి విజయం సాధించి అద్భుతంగా దూసుకుపోతోంది. ఈ సినిమా చాలా రోజులు ఆడుతుందని మా అందరి గట్టి నమ్మకం. ఈ సినిమాకి ఇంత మంచి విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు' అని అన్నారు. 'కష్టే ఫలి అంటారు. మా దర్శకుడు మమ్మల్ని కష్టపెట్టి ఫలితాన్ని పొందాడు. (నవ్వుతూ) కష్టం పడటంలో కూడా ఓ ఆనందంగా ఉంటుంది. తెరపై మమ్మల్ని మేము చుసుకున్నపుడు మిగతా వారు అనందంగా నవ్వడం చూసి మేము ఆనందం పడుతున్నాం' అని రాహుల్ రామకృష్ణ చెప్పారు. దర్శకుడు శ్రీ హర్ష కొనుగంటి మాట్లాడుతూ, 'థియేటర్స్‌లో ప్రేక్షకులు సినిమా చూసి పగలబడి నవ్వుతున్నారు. వారి నవ్వులు చూసిన తర్వాత మేము రెండేళ్ళు పడిన కష్టం మర్చిపోయాం. ఇలాంటి సినిమా గ్యాంగ్స్‌తో వెళ్లి చూస్తే ఇంకా మజా ఉంటుంది. తప్పకుండా థియేటర్స్‌లోనే చూడండి. చాలా సున్నితమైన అంశం ఇందులో ఉంది. ఇలాంటి కథని నమ్మిన నిర్మాత వంశీకి థ్యాంక్స్' అని చెప్పారు.

> నో లాజిక్.. ఓన్లీ మ్యాజిక్.. ఈ ట్యాగ్ లైన్ పెట్టాలంటే ధైర్యం ఉండాలి. నాన్ స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వాలని హర్ష చేసిన ప్రయత్నం ఈవాళ థియేటర్స్‌లో లాజిక్ లేదు ఓన్లీ మ్యాజిక్ అని నిరూపించి సమ్మర్ ఎంటర్‌టైనర్‌గా సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతుంది.
> థియేటర్‌కి వెళితే నవ్వుకుని వస్తున్నామని ప్రేక్షకులే చెబుతున్నారు. మంచి ఎంటర్‌టైనర్ సినిమా ఈ సమ్మర్‌కి వచ్చింది. అందరూ థియేటర్స్‌కి వెళ్లి ఎంజాయ్ చేయండి.
> - దిల్‌రాజు



టీఎఫ్‌జెఎ గొప్ప పని చేస్తోంది : విజయ్ దేవరకొండ

తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ సభ్యుల సంక్షేమం నిరంతరం కృషి చేస్తోన్న సంఘం. ఈ ఏడాదితో అసోషియేషన్ రెండు దశాబ్దాలను పూర్తి చేసుకుంది. అసోషియేషన్ సభ్యుల ఆరోగ్యం, కుటుంబ సభ్యుల బాగోగులను చూస్తూ ప్రతి సంఘ సభ్యుడికీ ఇంటి పెద్దలా అండగా నిలుస్తూ వస్తోంది టిఎఫ్‌జేఏ. ఇందులో చేరిన ప్రతి సభ్యుడి కుటుంబానికి రూ.5 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యంతో, కుటుంబ సభ్యులకు రూ.5 లక్షలు ఆరోగ్య భీమా సౌకర్యం ఉంటుంది. అలాగే టర్మ్ పాలసీ విషయానికి వస్తే సభ్యుడికి రూ.15 లక్షలు, యాక్సిడెంటల్ పాలసీ సభ్యుడికి రూ.25 లక్షలను అందేలా చర్యలు తీసుకున్నారు. ఇందుకోసం పరిశ్రమ సహాయ సహకారాలతో పాటు అందరు సభ్యుల తోడ్పాటును తీసుకుంటోంది. ఈ యేడాది (2024-25) వరకూ సభ్యత్వం తీసుకున్న వారికి గుర్తింపు కార్డులతో పాటు, హెల్త్ కార్డ్స్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో విజయ్ దేవరకొండ, ఆర్.నారాయణమూర్తి, దిల్ రాజు, తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టీఎఫ్‌జెఎ అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ, జనరల్ సెక్రటరీ వై.జె.రాంబాబు, ట్రెజరర్ సురేంద్ర నాయుడు సహా అసోసియేషన్ సభ్యులు, జర్నలిస్ట్‌లు పాల్గొన్నారు.
హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ,'జర్నలిస్టులకు శ్రీనివాసరెడ్డి ల్యాండ్‌లు ఇప్పిస్తే, అందరూ ఆనందంగా ఉంటారు. జర్నలిస్టుల హెల్త్ కార్డుల సెలబ్రేషన్‌లో నేను పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. జీవితంలో ఎవరికైనా మూడే ముఖ్యం. ఒకటి ఆరోగ్యం, రెండు ఆనందం, మూడు డబ్బు. ఈ మూడిటిలో ఏది ఉన్నా, ఇంకోటి ఉంటుంది. ఉండి తీరుతుంది. జీవితంలో ఈ మూడు ఉంటాయి. నా కెరీర్ మొదటి నుంచీ జర్నలిస్టులు నాతోనే ఉన్నారు. నేను మీతో సుదీర్ఘ ప్రయాణం చేస్తాను అని అన్నారు.
'హెల్త్ కోసం తెలుగు ఫిల్మ్ జర్నలిస్టులు చేస్తున్న ఈ కార్యక్రమం చూస్తుంటే ఆనందంగా ఉంది. మీలో ఎక్కువమంది 40 ఏళ్లు దాటినవారే. జర్నలిస్టుగా రాసే పదం చాలా ముఖ్యం. సెల్‌ఫోన్లను నొక్కుతున్నారు కాబట్టి, కాస్త జాగ్రత్తగా చూసి నొక్కితే పాజిటివ్ వైబ్ ఉంటుంది' అని నిర్మాత దిల్‌రాజు చెప్పారు.
ఆర్.నారాయణమూర్తి మాట్లాడుతూ,'జర్నలిస్టులకు ఇళ్లను ఫ్రీగా ఇప్పించండి. స్థలాలను రేవంత్‌రెడ్డిని అడగండి. తుపాకి కన్నా కలానికి భయపడతానని అన్నారు నెపోలియన్. ఎంతో మంది జర్నలిస్టులను కన్నది సినిమా తల్లి. సినిమా గురించి రాస్తున్నప్పుడు దయచేసి సినిమాను చంపేయకండి. సినిమా ఇవాళ క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. సినిమా ఇండస్ట్రీలో 90 శాతం సగటు నిర్మాతలున్నారు. కానీ 10 శాతమే విజయం ఉంది. మిగలిన 90 శాతం ఎలా ఉంది? మీడియా సైతం పెద్ద సినిమాలనే ప్రాజెక్ట్ చేస్తున్నారు. చిన్న సినిమాల గురించి ఆలోచించండి ' అని తెలిపారు.

అదే రాజీవ్ ప్రత్యేకత : శ్రియా



శ్రియా, రాజీవ్ ఖండేల్వాల్

నెపోటిజం ముసుగు వెనుక, చివరికి ప్రతి బయటి వ్యక్తి అంతర్గత వ్యక్తిగా మారాలని కోరుకుంటాడు. ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ నుండి కొత్త సిరీస్ 'షోటైమ్' అధికారికంగా ప్రారంభమైంది. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రత్యేకంగా ప్రసారమయ్యే ఈ షోటైమ్‌లో డబ్బు, వ్యాపారం, అందం, సంబంధాలు, జీవనశైలి, బాలీవుడ్‌లోని అత్యుత్తమ రహస్యాలు అన్నింటికి సంబంధించినది. మౌని రాయ్, రాజీవ్ ఖండేల్వాల్, శ్రియా శరణ్, విశాల్ వశిష్ఠ, నీరజ్ మాధవ్, విజయ్ రాజ్, మరియు నసీరుద్దీన్ షా కీలక పాత్రలలో నటించగా, ఇమ్రాన్ హష్మీ, మహిమా మక్వానా దర్శకత్వం వహించారు. సుమిత్ రాయ్ నిర్మాణంలో షోరన్నర్ మిహిర్ దేశాయ్, అర్చిత్ కుమార్ దర్శకత్వం వహించారు, సుమిత్ రాయ్, మిథున్ గంగోపాధ్యాయ, లారా చాందిని స్క్రీన్ ప్లే అందించగా, జెహాన్ హండా, కరణ్ శ్రీకాంత్ శర్మ సంభాషణలు రాశారు. రాజీవ్‌తో శ్రియా శరణ్ కలిసి పనిచేసిన అనుభవాన్ని పంచుకున్నారు.
ఆమె మాట్లాడుతూ, 'రాజీవ్ చాలా మంచివాడు, ఇంకా చాలా దయగలవాడు. అతను అంతులేని సంభాషణలు చేయగల వ్యక్తి, అయినప్పటికీ అతని అంతర్గత ఆలోచనలు మిస్టరీగా ఉంటాయి. అన్ని ఉన్నప్పటికీ, అతను చాలా సరళంగా, నిరాడంబరంగా ఉంటాడు. అతను చాలా కఠినమైన ఆహార నియమాలను అనుసరిస్తాడు. ఆశ్చర్యకరంగా, గంభీరంగా కనిపించినప్పటికీ ఎప్పుడూ సంతోషంగా ఉంటాడు. ఎలాంటి పరిస్థితినైనా మరింత ఉల్లాసంగా ఉండేలా చేయగలడు. అతను తన అంతర్గత యవ్వనాన్ని కోల్పోలేదు' అని ప్రశంసించారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

- మరో ఇద్దరు అదనపు ఎస్పీల అరెస్ట్
- మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్‌తో పాటు మరో ముగ్గురి అధికారుల ఇండ్లలో సోదాలు
- చివరిరోజు అర్ధరాత్రి వరకూ కొనసాగిన ప్రణీత్‌రావు విచారణ
- ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేశామన్న నిందితుడు



(ఫైల్)

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :
రాష్ట్రంలో సంచలనం రేపిన ప్రముఖుల ఫోన్‌ట్యాపింగ్ కేసులో మరో ఇద్దరు అదనపు ఎస్పీలను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఈ కేసు మరో మలుపు తిరిగింది. అదే సమయంలో, ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుతో పాటు నగర టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు, ఇద్దరు అదనపు ఎస్పీలు బుజంగరావు, తిరుపతన్నల నివాసాలపై స్పెషల్ టీమ్ పోలీసులు మెరుపుదాడులను నిర్వహించి సోదాలను జరిపారు. గత ఏడ్రోజులుగా ప్రణీత్‌రావును విచారిస్తున్న పంజాగుట్ట పోలీసులకు ప్రధాన నిందితుడు ప్రణీత్‌రావు నుంచి బయటపడిన కీలక సమాచారం మేరకు ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు, బుజంగరావు, తిరుపతన్నల నివాసాలపై స్పెషల్ టీమ్ పోలీసులు శుక్రవారం అర్ధరాత్రి మెరుపుదాడులను నిర్వహించారు. మాదాపూర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లలోని వీరి నివాసాలలో ఈ సోదాలు కొనసాగాయి. దాడులు జరిగిన సమయంలో ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌లు ఇంట్లో లేరనీ, మిగతా ఇద్దరు అధికారులు అందుబాటులో ఉన్నట్టు తెలిసింది. కాగా, ఈ కేసు వెలుగు చూసిన ఒకరోజు ముందే ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావులు అమెరికాకు వెళ్లిపోయినట్టు దర్యాప్తు వర్గాలు తెలిపాయి.
బుజంగరావు, తిరుపతన్నల నివాసాల్లో సోదాలు నిర్వహించిన దర్యాప్తు అధికారులు వారిద్దరిని శనివారం ఉదయం పది గంటలకు తమ ఎదుట హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు. ఈ మేరకు వచ్చిన ఈ ఇద్దరు అధికారులను దాదాపు 8 గంటల పాటు అధికారులు విచారించారు. ప్రస్తుతం, బుజంగరావు మహబూబాబాద్ అదనపు ఎస్పీగా ఉండగా..తిరుపతన్న ఇంటెలిజెన్స్‌లో కొనసాగుతున్నారు. ఇదిలాఉంటే, ప్రముఖుల ఫోన్ ట్యాపింగ్‌లో ప్రణీత్‌రావుతో పాటు బుజంగరావు, తిరుపతన్నలకు కూడా పాత్ర ఉన్నదని ప్రాథమిక విచారణలో తేలింది. కాగా, గత ప్రభుత్వంలో ఎస్ఐబీకి ఓఎస్డీగా ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే ఫోన్‌ట్యాపింగ్‌లకు పాల్పడినట్టు ప్రణీత్‌రావు అంగీకరించినట్టు తెలిసింది. అలాగే, ఈ ఇద్దరు అదనపు ఎస్పీలు కూడా ప్రణీత్‌రావుకు ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించి ఆదేశాలిచ్చినట్టు సమాచారం.
పైనుంచి వచ్చిన ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ చేయటంతో పాటు ఈ ముగ్గురు అధికారులు కొందరు ప్రయివేటు వ్యక్తులు, రియల్ ఎస్టేట్, ఇతర వ్యాపారుల ఫోన్ నెంబర్లను కూడా ట్యాపింగ్ చేసి భారీ మొత్తంలో డబ్బులను దండుకున్నట్టు కూడా తెలుస్తున్నది. ముఖ్యంగా, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అతని సోదరులు, ఇతర కుటుంబ సభ్యుల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేసినట్టు విచారణలో తేలింది. అంతేగాక, గతంలో జరిగిన దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికలు మొదలుకొని అసెంబ్లీ ఎన్నికల వరకు ప్రతిపక్షాలకు చెందిన ప్రముఖుల ఫోన్ నెంబర్లను ట్యాప్ చేయటం, వారి డబ్బులను ఎక్కడి నుంచి ఎక్కడికి పంపుతున్నది కనుక్కొని సీజ్ చేసేలా చూడటం వరకు అప్పటి పొలిటికల్ బాస్‌ల ఆదేశాల మేరకు ట్యాపింగ్ చేయటం ద్వారా అమలు చేశారని విచారణలో బయటపడింది.
2017లో ఇజ్రాయెల్‌కు వెళ్లి వచ్చిన ప్రభాకర్‌రావు.. అక్కడి నుంచి ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించి ఆధునిక పరికరాలను తీసుకొచ్చారనీ, ఆ పరికరాలను ప్రతిపక్షాలకు చెందినవారితో పాటు తాము టార్గెట్ చేసిన వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేయటానికి ప్రణీత్‌రావు బృందం ఉపయోగించినట్టు విచారణలో తేలింది. అయితే, ఈ పరికరాలను రాష్ట్రంలో మావోయిస్టులు, ఇతర టెర్రరిస్టుల కదలికలను కనుక్కోవటం కోసం ఆ సమయంలో తీసుకొచ్చారు. ఇందుకోసం, కొందరు కిందిస్థాయి ఎస్సైలు, కానిస్టేబుళ్లతో పాటు మరికొందరు ప్రయివేటు వ్యక్తులను కలుపుకొని మొత్తం 50 మందితో కూడిన టీమ్‌తో మూడు షిఫ్టులుగా పని చేయిస్తూ ఈ ఆపరేషన్‌ను ఎస్ఐబీ కార్యాలయంలో అమలు చేశారని విచారణలో తేలింది.
ముఖ్యంగా, కాంగ్రెస్‌కు చెందిన ప్రతిపక్ష నాయకుల ఫోన్‌లను ట్యాపింగ్ ద్వారా వచ్చిన సమాచారాన్ని ఓఎస్డీ ప్రభాకర్‌రావుకు ఎప్పటికప్పుడు వీరు అందజేశారని తేలింది. అలాగే, ఉమ్మడి కరీంనగర్‌కు చెందిన ఒక బీఆర్ఎస్ మాజీ మంత్రికి ఒక మహిళతో ఉన్న సంబంధాలను కూడా ఫోన్ ట్యాపింగ్ ద్వారా వీరు బయట పెట్టినట్టు తెలుస్తున్నది. మొత్తమ్మీద, ప్రణీత్‌రావు ఇచ్చిన వాంగ్మూలం మేరకు అదనపు ఎస్పీలు బుజంగరావు, తిరుపతన్నలను అదుపులోకి తీసుకున్న ప్రత్యేక దర్యాప్తు బృందం.. వారిద్దరిని కూడా క్షుణ్ణంగా విచారిస్తున్నది. మరోవైపు, శనివారంనాటికి ప్రణీత్‌రావు ఏడ్రోజుల కస్టడీ పూర్తయినప్పటికీ.. చివరిరోజు ప్రణీత్‌రావును 24 గంటల పాటు విచారించటానికి అనుమతి తీసుకున్న పంజాగుట్ట పోలీసులు ఆదివారం ఉదయం అతనిని జడ్జి నివాసంలో హాజరుపర్చనున్నారు. మరోవైపు, అమెరికాకు వెళ్లారని తెలుస్తున్న ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌లను పిలిపించి, విచారించటానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తున్నది. కాగా, చివరిరోజు ప్రణీత్‌రావు విచారణ అర్ధరాత్రి పొద్దుపోయేంతవరకు కొనసాగింది.

కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు పెట్టిన వారికి ప్రాధాన్యత ఇస్తారా?

- సీఎం రేవంత్‌పై వీహెచ్ ఆగ్రహం

నవతెలంగాణబ్యూరో -హైదరాబాద్

పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన కాంగ్రెస్ క్యాడర్‌కు న్యాయం చేయకుండా...కార్యకర్తలపై కేసులు పెట్టిన వారికి ఇప్పుడు ప్రాధాన్యత ఇస్తున్నారని మాజీ ఎంపీ వి హనుమంతరావు సీఎం రేవంత్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా డబ్బు సంపాదించి ఇప్పుడు అధికారంలో ఉన్నామని కాంగ్రెస్‌లోకి వస్తున్నారని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పీడ పోయిందని చెప్పిన సీఎం రేవంత్.. ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని విమర్శించారు. ఈ విషయాన్ని చెబుతామంటే తనకు సీఎం సమయం ఇవ్వడం లేదన్నారు. తక్కువ సమయంలో సీఎం అయింది రేవంత్ రెడ్డి ఒక్కడేనని తెలిపారు.

మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

- సంయుక్త కిసాన్ మోర్చా నాయకుల పిలుపు : భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌కు నివాళి



నవతెలంగాణ - ముషీరాబాద్

భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లాంటి అమరవీరుల స్ఫూర్తితో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సిద్ధం కావాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య పార్క్ వద్ద భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ టి.సాగర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా కాగడాలు, కొవ్వొత్తుల ప్రదర్శనలు, సభలు, సమావేశాల ద్వారా అమరవీరులకు నివాళులు అర్పిస్తున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. వ్యవసాయరంగాన్ని బడా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు పూనుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రతిజ్ఞ పూనాలని సూచించారు. రాష్ట్ర కన్వీనర్ పశ్య పద్మ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నదని, కుట్రపూరితంగా ప్రతిపక్ష ముఖ్యమంత్రులను అరెస్టు చేయిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్‌కం టాక్స్, ఈడీ, సీబీఐలను దుర్వినియోగం చేస్తోందని, కేంద్రానికి లొంగనివారిపై దాడులు చేయిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్లు మండల వెంకన్న, గౌని ఐలయ్య, జక్కుల వెంకటయ్య, నాగిరెడ్డి, బాలమల్లేశ్, ప్రొఫెసర్ అరిబండి ప్రసాద్ రావు, మహిళా సంఘం నాయకులు సుజాత, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు, గిరిజన సంఘాల నాయకులు శ్రీరాం నాయక్, అంజయ్య నాయక్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, ఎస్‌కేఎం నాయకులు గోపాల్, వృత్తి సంఘాల నాయకులు లెల్లెల బాలకృష్ణ, పి.ఆశయ్య, ఉడుత రవీందర్, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

కేజ్రీవాల్ అరెస్టుపై వామపక్షాల నిరసన

- మోడీ నిరంకుశ విధానాలపై ఆగ్రహం



నవతెలంగాణ- విలేకరులు

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్టును ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ(ఎం) శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. లోక్‌సభ ఎన్నికల్లో లబ్ది పొందేందుకే ప్రధాని మోడీ ప్రతిపక్షాలపై దాడులు, కేసులు పెట్టి.. అక్రమ అరెస్టులు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఈసీఐఎల్ కమలానగర్ సీపీఐ(ఎం) ఆఫీసు నుంచి ఈసీఐఎల్ చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. కేంద్రంలోని బీజేపీ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్టును ఖండిస్తూ ఇబ్రహీంపట్నం ప్రధాన చౌరస్తాలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్ వైస్సార్ కార్కిల్‌లో సీపీఐ(ఎం)-సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ కార్యదర్శి డి.కురుమయ్య, సీపీఐ నాయకులు రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన తెలిపారు. సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సీపీఐ(ఎం), సీపీఐ జిల్లా ఆధ్వర్యంలో ప్లకార్డులతో మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.

పిల్లలను బావిలోకి నెట్టేసి తానూ దూకిన తల్లి

- తల్లీకూతురు మృతి
- ఇనుపకడ్డీల సాయంతో ప్రాణాలతో బయటపడ్డ కుమారుడు



నవతెలంగాణ-నెల్లికుదురు

భర్తతో గొడవ పడిన ఓ వివాహిత ఆవేశంలో తన పిల్లలను బావిలోకి నెట్టేసి తానూ దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనలో తల్లీ కూతురు మృతి చెందారు. కుమారుడు ఇనుపకడ్డీల సహాయంతో ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం వెంకటాపురం గ్రామానికి చెందిన ఆకుల లావణ్య(30) బంధువుల ఇంట్లో పండుగ విషయంలో భర్తతో గొడవ పడింది. అనంతరం కుమారుడు ముఖేష్, కూతురు నిత్యశ్రీని తీసుకుని ఊరి బయట ఉన్న బావి దగ్గరకు వెళ్లింది. అక్కడ తన పిల్లలను బావిలోకి నెట్టేసి తానూ దూకింది. ఈ ఘటనలో తల్లీకూతురు మృతిచెందారు. కొడుకు ముఖేష్ బావిలో ఉండే ఇనుప కడ్డీల సహాయంతో ప్రాణాలతో బయటపడ్డాడు. లావణ్య అక్క రజిత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తులో ఉన్నట్టు ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపారు.

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఎదురు కాల్పులు

- ఇద్దరు మావోయిస్టులు మృతి



నవతెలంగాణ-చర్ల

రాష్ట్ర సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా సుక్మా దండకారణ్యంలో జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందినట్టు పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. పిడియా దండకారణ్యంలో మావోయిస్టులు రహస్య సమావేశం ఏర్పాటు చేశారని విశ్వసనీయ సమాచారం పోలీసులకు అందింది. బీజాపూర్ జిల్లాలోని గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగలూర్ ముతవెండి నుంచి బీజాపూర్ డీఆర్‌జీ బస్తర్ ఫైటర్స్ సీఆర్పీఎఫ్ కోబ్రా ఎస్‌టీఎఫ్ బలగాలు మావోయిస్టుల కోసం బయలుదేరాయి. అలాగే సుక్మా, దంతేవాడ డీఆర్జీ బస్తర్ ఫైటర్స్ సీఆర్పీఎఫ్ బలగాలు సుక్మా జిల్లా జాగర్గుండ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిల్గర్ నుండి మావోయిస్టు ఆపరేషన్ కోసం బయలుదేరాయి. ఆపరేషన్ సమయంలో శనివారం ఉదయం 8:30 గంటలకు, బీజాపూర్ సుక్మా డీఆర్‌జీ మావోయిస్టుల మధ్య పిడియా ఫారెస్ట్‌లో కాల్పులు జరిగాయి. ఆ తర్వాత ఘటనా స్థలంలో ఆయుధాలతో పాటు ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్టు బీజాపూర్ ఎస్పీలు జితేంద్ర యాదవ్, కిరణ్ చౌహాన్ తెలిపారు. ఇదిలా ఉంటే, శుక్రవారం రాత్రి జాగరగుండ పోలీస్ స్టేషన్ పరిధిలోని దోడితుమ్నార్ అడవిలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ పేలుడులో బస్తర్ ఫైటర్స్‌కి చెందిన ఇద్దరు జవాన్లు తీవ్రంగా గాయపడగా.. ఒక కానిస్టేబుల్ మరణించారు. గాయపడిన జవాన్లను చికిత్స కోసం రాయ్‌పూర్‌కు తరలించామని, వారి పరిస్థితి సాధారణంగా ఉందని, ప్రమాదం ఏమీ లేదని ఎస్పీలు వివరించారు.

మాస్కోపై ఉగ్రదాడి ఉక్రెయిన్ పనే : పుతిన్

- 133కు మృతుల సంఖ్య

మాస్కో : రష్యా రాజధాని మాస్కోలోని క్రాకస్ సిటీ హాల్‌లో శుక్రవారం జరిగిన ఉగ్రవాద దాడి వెనుక ఉక్రెయిన్ ప్రమేయముందని రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు. శనివారం ఆయన జాతినుద్దేశించి ప్రసంగించారు. మాస్కో లోనూ, మాస్కో పరిసర ప్రాంతాల్లోనూ అదనంగా తీవ్రవాద నిరోధక చర్యలు చేపట్టామని, ప్రజలు భయాందోళనలకు గురికావద్దని కోరారు. ఈ దాడికి పాల్పడిన నలుగురితో సహా 11 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిలో నలుగురు ఉక్రెయిన్‌లోకి పారిపోయేందుకు ఏర్పాట్లు కూడా చేసినట్లు వెల్లడైందని, దీంతో ఉక్రెయిన్ హస్తం బయటపడిందని చెప్పారు. తీవ్రవాదులకు ఆయు ధాలు ఎవరు అందచేశారు, వారికి వాహనాలు ఎవరు సమకూర్చారు, తప్పించుకుని పోయే మార్గాలను ఎవరు సిద్ధం చేశారు వంటి వివరాలను గుర్తించేందుకు దర్యాప్తు అధికారులు ప్రయత్ని స్తున్నారని పుతిన్ తెలిపారు. మాస్కోపై ఉగ్రవాద దాడిలో మృతుల సంఖ్య 133కి చేరిందని, 150 మందికిపైగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. దాడిలో భవన శిథిలాల నుండి మరిన్ని మృతదేహాలను అత్యవసర సహాయ బృందాలు వెలికితీస్తున్నాయని చెప్పారు. ఈ దాడికి తమదే బాధ్యత అని ఇస్లామిక్ స్టేట్ గ్రూపు ప్రకటించింది.

35 మంది సముద్రదొంగలను పట్టుకొచ్చిన ఐఎన్ఎస్

ముంబయి : సోమాలియా తీరంలో ఆటంకాలు సృష్టిస్తున్న 35 మంది సముద్ర దొంగలను భారత నావికా దళం పట్టుకొచ్చింది. వీరిని ఐఎన్ఎస్ కొల్‌కతా ద్వారా శనివారం ఉదయం ముంబయి తీరానికి తీసుకొచ్చింది. 35 మంది సముద్రపు దొంగలను ముంబయి పోలీసులకు అప్పగించింది. అరేబియన్ సముద్రం, గల్ఫ్ ఆఫ్ అడెన్‌లో వాణిజ్య నౌకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా సాగిపోయేందుకు ఇండియన్ నేవీ 'ఆపరేషన్ సంకల్ప్' చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నెల 15న అరేబియా సముద్రంలో పైరేట్ల నౌక ఎక్స్-ఎంవీ రూయెన్‌ను అడ్డగించిన భారత నౌక ఐఎన్ఎస్ కోల్‌కతా 40 గంటల ఆపరేషన్ అనంతరం 35 మంది సముద్రపు దొంగలను బంధించింది. ఈ ఆపరేషన్‌లో ఐఎన్ఎస్ కోల్‌కతాకు సాయంగా ఐఎన్ఎస్ సుభద్ర, భారత వాయుసేన కూడా రంగంలోకి దిగి ఆపరేషన్‌ను పూర్తి చేశాయి. 35 మంది పైరేట్లతో అక్కడి నుంచి బయలుదేరిన నౌక ఈ ఉదయం ముంబై తీరం చేరుకుంది.

జగిత్యాల మైనర్ల మత్తు వెనుక..

- ఆ దిశగా గుట్టుగా సాగుతున్న పోలీసుల విచారణ?
- రంగంలోకి నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో దిగినట్టు సమాచారం
- గంజాయి చాక్లెట్లతో బాలికలను మత్తుకు బానిసలుగా చేస్తూ..
- రేవ్‌పార్టీలకూ తరలించిన సూత్రదారులెవరనే దానిపై కూపీ..
- గంజాయి తరలిస్తున్న ఐదుగురు విద్యార్థుల అరెస్ట్
- పాఠశాల స్థాయిలోనే పేట్రేగుతున్న 'నిషా'నిచ్చే స్నేహ 'మత్తు' హస్తాలు



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

జగిత్యాల జిల్లాలో గంజాయికి బానిసలై.. రేవ్ పార్టీల వరకూ వెళ్లిన బాలిక ఉదంతం ఇప్పుడు సంచలనంగా మారింది. నిండా 15ఏండ్లు కూడా లేని బాలికలను సెక్స్‌కూపంలోకి దింపేందుకు పాఠశాల స్థాయిలోనే 'నిషా'నిచ్చే స్నేహ 'మత్తు' హస్తాలు అందిస్తూ గంజాయి సప్లయి చేస్తున్నదెవరనే దానిపై గుట్టుగా విచారణ సాగుతోంది. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో సైతం రంగంలోకి దిగి అసలు సూత్రదారులెవరనే దానిపై కూపీ లాగుతున్నట్టుగా తెలుస్తోంది. ఏదేమైనా పోలీసుల కండ్లుగప్పి రూటుమార్చి కొత్తపంథాలో వేళ్లూనుకుంటున్న గంజాయి సప్లయి ఇప్పుడు ఏకంగా 'ఉప్పెన'లా పాఠశాల విద్యార్థుల జీవితాలను ముంచేస్తున్న పరిస్థితి ఉమ్మడి కరీంనగర్ జిల్లాను ఆందోళనకు గురి చేస్తోంది.

జగిత్యాల ఉదంతాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే.. పేద, మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చే బాలికలే టార్గెట్‌గా కొన్ని సెక్స్‌రాకెట్ ముఠాలు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో దిగినట్టు తెలుస్తోంది. పాఠశాలస్థాయి బాలురకు ముందుగా గంజాయి చాక్లెట్లను అలవాటు చేసి, వారితో బాలికలకూ చేరవేస్తున్నట్టు కనిపిస్తోంది. ఇలా ఆ మత్తుకు బానిసలయ్యే బాలికలను 'గంజాయి కోసం అడ్డదారులు తొక్కేలా' ప్లాన్ చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. ఓ వైపు గంజాయి, మరోవైపు పెద్దమొత్తంలో డబ్బు ఆశ చూపుతూ వారిని హైదరాబాద్ లాంటి ప్రాంతాల్లో జరిగే సంపన్నవర్గాల రేవ్ పార్టీలకు పంపుతున్నట్టు కనిపిస్తోంది. నిండా 15, 16 ఏండ్లు కూడా నిండని బాలికలతో అర్ధనగ్న నృత్యాలతోపాటు వ్యభిచారమూ చేయిస్తూ రూ.లక్షల్లో గడిస్తున్నట్టుగా తెలుస్తోంది. ఈ కోణంలోనూ గుట్టుగా విచారణ చేస్తున్న పోలీసులు అసలు సూత్రదారులు ఎవరనే దానిపై కూపీ లాగుతున్నట్టుగా తెలుస్తోంది. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో సైతం రంగంలోకి దిగినట్టుగా సమాచారం. మరోవైపు గంజాయి మత్తే కాకుండా డ్రగ్స్ సైతం జగిత్యాలలో విచ్చలవిడిగా విక్రయాలు జరిగినట్టు ఇటీవల నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో విచారణలో తేలింది. జగిత్యాలలో ఓ ప్రయివేటు ఆస్పత్రి వైద్యుడు మత్తు ఇచ్చే డ్రగ్స్ విచ్చలవిడిగా విక్రయించినట్టు గుర్తించి వారం రోజుల కిందట పోలీసులు అరెస్టు చేశారు. ఆ డ్రగ్స్‌కు మైనర్ల మత్తుకు ఏమైనా సంబంధం ఉందా? అనే దానిపై పోలీసులు, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో విచారణలో వాస్తవాలు వెలుగుజేసే అవకాశం ఉంది.

సీలేరు టూ జగిత్యాల..

- గంజాయి సప్లయి ముఠాను అరెస్టు చేసిన పోలీసులు

విశాఖపట్నం, సిలేరు నుంచి గంజాయి తీసుకొచ్చి జగిత్యాల జిల్లాలో విక్రయిస్తున్న ముఠాను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వారు గంజాయి సేవించడంతోపాటు కిలోలకొద్దీ తీసుకొచ్చి ప్యాకెట్ల రూపంలో అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న విషయాన్ని గుర్తించారు. ఈమేరకు ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈయన తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని రాయికల్‌కు చెందిన పెనుగొంగ గణేష్, అదే ఏరియాలోని ఆల్యానాయక్ తండాకు చెందిన మాలవత్ సతీష్‌కుమార్, మల్లాపూర్ మండలం రేగుంటకు చెందిన రావులకరి నితిన్, రాయికల్ మండలం కుమ్మరపల్లికి చెందిన తోట అజయ్, ఉప్పు మడుగుకు చెందిన ఆవుల సాగర్ గంజాయికి అలవాటు పడ్డారు. వీరు కొంతకాలంగా విశాఖపట్నం, సిలేరు నుంచి గంజాయి ముఠా చానెల్ తెలుసుకుని ద్విచక్రవాహనాలపై అక్కడికి వెళ్లి కిలోల కొద్దీ తీసుకొస్తున్నారు. ఇదే క్రమంలో 10కిలోల గంజాయిలో కొంత దాచి 4కిలోల సరుకును ప్యాకెట్ల రూపంలో మార్చేందుకు శనివారం ఉదయం మల్లాపూర్ అటవీ ప్రాంతానికి బయల్దేరారు. పక్కా సమాచారం మేరకు ఎస్పీ ఆదేశాల మేరకు మెట్‌పల్లి డిఎస్పీ ఉమామహేశ్వర్ పర్యవేక్షణలో సీఐ నవీన్, మల్లాపూర్ ఎస్ఐ కిరణ్‌కుమార్ రేగుంట-గొర్రెపల్లి మధ్యగల అటవీదారిలో వాహనాలు తనిఖీ చేశారు. దీంతో బైక్‌పై వెళ్తున్న నితిన్ వద్ద గంజాయిని గుర్తించిన పోలీసులు తమదైన శైలిలో విచారించారు. దీంతో నితిన్ సహా ఈ గంజాయి తీసుకొచ్చి అమ్ముతున్న ముఠాలోని గణేష్, సతీష్‌కుమార్, తోటఅజయ్, సాగర్‌లను అరెస్టు చేశారు. వారి నుంచి సెల్‌ఫోన్లు, 10కిలోల గంజాయి, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

గంజాయి బానిసల్లో బాలికలు

ఇటీవల జగిత్యాల జిల్లాలో బాలికలు గంజాయికి బానిసలయ్యారంటూ వస్తున్న వార్తల నేపథ్యంలో అక్కడి స్థానికుల్లో వెలుగుజూస్తున్న పలు విషయాలు విస్తుపోయేలా చేస్తున్నాయి. అందులో ఓ ఉదంతాన్ని చూస్తే.. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థిని, మరో విద్యార్థితో కలిసి గంజాయికి బానిసైందని, నిండా 15ఏండ్లు కూడా లేని వారిద్దరూ పెండ్లి కూడా చేసుకున్నారని తెలుస్తోంది. గంజాయి ఇవ్వడం లేదని సదరు బాలున్ని వదిలేసిన బాలిక గంజాయి అలవాటున్న మరో యువకుడికి దగ్గరైంది. బాలిక ప్రవర్తనలో మార్పును గమనించిన తల్లిదండ్రులు ఓ యువకుడి వల్లే తమ బిడ్డ పరిస్థితి దయనీయంగా ఉందంటూ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సదరు యువకున్ని మందలించి ఎలాంటి కేసూ పెట్టకుండా ఖాకీలు వదిలేసినట్టు చర్చ సాగుతోంది. పోలీసులు స్పందించకపోవడంతో సదరు బాలిక తండ్రి చైల్డ్‌వెల్ఫేర్ కమిటీని సంప్రదించగా.. వారు బాధితురాలిని విచారించగా దాదాపు 10మంది బాలికలు గంజాయి మత్తుకు బానిసైనట్టుగా గుర్తించినట్టు సమాచారం. ప్రస్తుతం సదరు బాలిక వారి సంరక్షణలో ఉన్నట్టుగా తెలుస్తోంది.

ఇలా ఈ బాలికలు గంజాయి బ్యాచ్‌తో కలిసి హైదరాబాద్ రేవ్ పార్టీలకు వెళ్లడం, రాత్రి ఇంటి నుంచి వెళ్లి రెండ్రోజుల తరువాత రావడం వంటి పరిణామాలను గమనించిన తల్లిదండ్రుల్లో పలువురు పోలీసులకు కలవగా.. మరికొందరు పరువు పోతుందన్న భయంతో లోలోపలే కుమిలిపోతున్నట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం మత్తుకు బానిసై అపస్మారక స్థితిలో స్వధార్ హోంకు చేరిన బాలిక నుంచి వివరాలు సేకరించే పనిలో నిమగ్నమైనట్టు తెలుస్తోంది. ఆ బాలిక సరిగా వివరాలు చెప్పే స్థితిలో లేకపోవడంతో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సమగ్ర విచారణ కోసం పోలీసులను ఆశ్రయించినట్టుగా సమాచారం.

73 మంది అభ్యర్థులపై అనర్హత వేటు

ఛత్తీస్‌గఢ్ : ఎన్నికల వేళ ... ఛత్తీస్‌గఢ్ రాజకీయాల్లో సంచలనం రేగింది. ఎన్నికల నిబంధనలను పట్టించుకోని 73 మంది అభ్యర్థులపై కేంద్ర ఎన్నికల సంఘం అనర్హత వేటు వేసింది. ఛత్తీస్‌గఢ్‌లో మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలి విడత ఎన్నికలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభమైంది. వీటిని పరిశీలించాక సంబంధిత అధికారులు అనర్హుల జాబితాను విడుదల చేశారు. డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి యుఎస్ బాండే మాట్లాడుతూ ... రాయ్‌పూర్ జిల్లా నుండి గరిష్టంగా 17 మంది అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించారు. ఈ అనర్హుల జాబితాను భారత ఎన్నికల సంఘం వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేసిందని చెప్పారు. ఖర్చు వివరాలు తెలియజేయని లేదా ఇతర నిబంధనలను పాటించని ఈ అభ్యర్థులు రాబోయే ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం లేదంటూ ... భారత ఎన్నికల సంఘం తన వెబ్ సైట్‌లో ఈ అభ్యర్థుల జాబితాను వెల్లడించింది. అనర్హతకు గురయిన ఈ 73 మందిలో 65 మంది అభ్యర్థులు 2024 వరకు, ఎనిమిదిమంది అభ్యర్థులు 2025 వరకు ఎన్నికల్లో పోటీ చేయలేరు.

ఛత్తీస్‌గఢ్‌లోని 11 స్థానాలకు మూడు దశల్లో పోలింగ్‌ను నిర్వహించనున్నారు. ఏప్రిల్ 19న రాష్ట్రంలో తొలి దశ పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఫలితాలు వెల్లడవుతాయి. ఛత్తీస్‌గఢ్‌లో ఏప్రిల్ 19న ఒక స్థానానికి, ఏప్రిల్ 26న మూడు స్థానాలకు, మే 7న ఏడు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

ప్రజాస్వామ్యం ఖూనీ

కేజ్రీవాల్ అరెస్టుపై గెహ్లాట్

జైపూర్ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్నికల వేళ అరెస్టు చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ అన్నారు. 'ఎలాంటి రుజువు లేకుండానే కేజ్రీవాల్‌పై దర్యాప్తు సంస్థ చర్యలు తీసుకుంది. సిట్టింగ్ సిఎంని అరెస్టు చేసిన తీరు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. ప్రజలు ఎన్నుకున్న నేత ఆయన. వారేమన్నా హత్య చేశారా? వారెక్కడికైనా పారిపోయారా?' అని గెహ్లాట్ ప్రశ్నించారు. ఆధారాల్లేకుండా..ఎవరో చేసిన ప్రకటనలే కొలమానంగా ఇడి అధికారులు తీసుకోవడం సరికాదన్నారు. అయితే కేజ్రీవాల్ అరెస్టుతో ఆ రాష్ట్రంలో ఇప్పుడు ఎన్నికలు జరుగుతాయా లేదా అని ప్రజలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారని గెహ్లాట్ అన్నారు.

2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు

బీజేపీకి 93 శాతం విరాళాలు

- మొత్తం రూ. 2,902.87 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు
- బీజేపీకే అత్యధికంగా రూ. 2,719.32 కోట్ల బాండ్లు
- కాంగ్రెస్‌కు కేవలం 3.2 శాతమే



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

2019 ఏప్రిల్ 12 నుంచి 2019 మే 10 మధ్య, 13 రాజకీయ పార్టీలు మొత్తం రూ. 2,902.87 కోట్ల ఎలక్టోరల్ బాండ్లను స్వీకరించాయి. వీటిలో అత్యధికంగా రూ. 2,719.32 కోట్లు(93 శాతం) బీజేపీ పొందింది. బాండ్లు పొందిన ఇతర పార్టీలలో కాంగ్రెస్ కేవలం రూ. 95.29 కోట్లు (3.2 శాతం) పొందింది. టీఎంసీకి రూ.36.2 కోట్లు, బీఆర్ఎస్‌కి రూ.13.6 కోట్లు, సమాజ్‌వాదీ పార్టీకి రూ.10 కోట్లు, శివసేనకు రూ.8.45 కోట్లు వచ్చాయి. శిరోమణి అకాలీదళ్ (ఎస్ఎడీ)కి రూ.6.76 కోట్లు వచ్చాయి. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ), ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే) రూ. 2 కోట్ల చొప్పున అందుకున్నాయి. రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) రూ. 1.5 కోట్లు, జనతాదళ్ (యునైటెడ్) రూ. 1 కోటి, జమ్మూ కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్‌కు రూ.50 లక్షలు అందాయి.

కలకత్తాకు చెందిన పారిశ్రామికవేత్త మహేంద్ర కుమార్ జలాన్‌కి చెందిన సంస్థలు హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలకు అత్యధిక విరాళాలు అందించాయి.

జలాన్ సంస్థలు, మేఘా, డీఎల్ఎఫ్ గ్రూప్ 2019 ఎన్నికలకు ముందు బీజేపీ డోనర్లలో అగ్రస్థానంలో ఉన్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీ మొత్తం రూ. 2,719.32 కోట్లు అందుకోగా, అగ్రదాతగా మహేంద్ర జలాన్ సంస్థలే. జలాన్‌కు చెందిన మదన్‌లాల్ లిమిటెడ్ రూ. 175.5 కోట్లు, కెవెంటర్ ఫుడ్ పార్క్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ రూ. 144.5 కోట్లు, ఎంకేజే ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ రూ. 14.42 కోట్లు ఇచ్చాయి.

బీజేపీకి రెండో అత్యధిక విరాళాలిచ్చిన మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, పీవీ. కృష్ణారెడ్డి, పీ.పీ. రెడ్డి, 2019 ఏప్రిల్-మే మధ్య రూ.125 కోట్లు విరాళంగా ఇచ్చింది. 2019 అక్టోబర్‌లో ఆదాయపు పన్ను శాఖ తన కార్యాలయాల్లో "తనిఖీ" నిర్వహించింది. తదనంతరం, కంపెనీ రూ. 980 కోట్లను ఎలక్టోరల్ బాండ్లను విరాళంగా అందించింది. కీలకమైన ప్రభుత్వ ప్రాజెక్టులను కూడా అందుకుంది.

ఈ కాలంలో బీజేపీకి ఇతర అగ్ర దాతలలో వేదాంత లిమిటెడ్ రూ. 52.65 కోట్లు, ఎస్సెల్ మైనింగ్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రూ. 50 కోట్లు, బజాజ్ గ్రూప్, పీహెచ్ఎల్ ఫిన్‌వెస్ట్ ప్రయివేట్ లిమిటెడ్ ఒక్కొక్కటి రూ. 40 కోట్లు విరాళంగా అందించాయి. పారిశ్రామికవేత్త లక్ష్మీ నివాస్ మిట్టల్ రూ.35 కోట్లు ఇవ్వగా, సన్ ఫార్మా లేబొరేటరీస్ లిమిటెడ్ రూ.31.5 కోట్లు ఇచ్చింది.

రియల్ ఎస్టేట్ సమ్మేళనం డీఎల్ఎఫ్ గ్రూప్ (డీఎల్ఎఫ్ కమర్షియల్ డెవలపర్స్ లిమిటెడ్, డీఎల్ఎఫ్ లగ్జరీ హోమ్స్ లిమిటెడ్) ఎన్నికలకు ముందు కేవలం బీజేపీకే రూ.25 కోట్లు ఇచ్చింది. 2019 జనవరిలో భూ కేటాయింపు కేసులో అవకతవకలు జరిగాయని ఆరోపించినందుకు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) డీఎల్ఎఫ్ కార్యాలయాల తనిఖీ నిర్వహించింది. 2019 ఏప్రిల్, మే మధ్య రూ. 25 కోట్లు విరాళం ఇచ్చింది.

అదే సమయంలో, రిలయన్స్‌కి చెందిన ముఖేష్ అంబానీ అల్లుడు ఆనంద్ పిరమల్ డైరెక్టర్‌గా ఉన్న పిరమల్ గ్రూప్, పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, పిరమల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ బీజేపీకి రూ.20 కోట్లు ఇచ్చింది.

కాంగ్రెస్‌కు కేవలం 3.2 శాతమే

2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు మొత్తం బాండ్లలో కాంగ్రెస్‌కు రూ.95.29 కోట్లు (3.2 శాతం) వచ్చాయి. ఇందులో అత్యధికంగా జలాన్‌కు చెందిన కెవెంటర్ ఫుడ్ పార్క్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ నుంచి రూ. 20 కోట్లు, మదన్‌లాల్ లిమిటెడ్ నుంచి రూ. 10 కోట్లు వచ్చాయి. అదానీకి సంబంధించిన వెల్‌స్పన్ కార్ప్ లిమిటెడ్, వెల్‌స్పన్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ నుండి రూ. 8 కోట్లు విరాళంగా అందాయి. పిరమల్ గ్రూప్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి కాంగ్రెస్ రూ.5 కోట్లు అందుకుంది. కాంగ్రెస్‌కు ఇతర అగ్రదాతలలో భారతి ఎయిర్‌టెల్ రూ. 8 కోట్లు, ఎంఈఐఎల్ రూ. 5 కోట్లు, ముంబయికి చెందిన మోడరన్ రోడ్ మేకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 6 కోట్లు విరాళంగా ఇచ్చాయి. ఈశాన్య రాష్ట్రాలకు చెందిన సిమెంట్ తయారీ దిగ్గజం స్టార్ సిమెంట్ మేఘాలయ లిమిటెడ్ కూడా కాంగ్రెస్‌కు రూ.4.5 కోట్లు ఇచ్చింది.

టీఎంసీకి కెవెంటర్, ఐటీసీ విరాళాలు

టీఎంసీకి అగ్రదాతలలో జలాన్‌కు చెందిన కెవెంటర్, ఐటీసీ ఉన్నాయి. టీఎంసీ గత ఐదేండ్లలో రెండో అత్యధిక ఎలక్టోరల్ బాండ్లను పొందింది. 2021 అసెంబ్లీ ఎన్నికల తరువాత, 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు జలాన్ సంస్థల నుండి ఎక్కువ విరాళాలు వచ్చాయి. జలాన్‌కు చెందిన కెవెంటర్ ఫుడ్ పార్క్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్టీకి అగ్రదాతగా ఉంది. ఈ కాలంలో టీఎంసీ అందుకున్న మొత్తం రూ.36.20 కోట్లలో ఆ సంస్థ రూ.20 కోట్లను ఇచ్చింది. టీఎంసీకి ఇతర అగ్రదాత దేశంలో అతిపెద్ద కార్బన్ తయారీదారు ఫిలిప్స్ కార్బన్ బ్లాక్ లిమిటెడ్. ఆ పార్టీకి రూ.5 కోట్లు ఇచ్చింది. కలకత్తాకు చెందిన ఐటీసీ లిమిటెడ్ ఈ కాలంలో పార్టీకి రూ.4.95 కోట్లు ఇచ్చింది.

జలాన్ సంస్థలు సమాజ్‌వాదీ పార్టీ, శిరోమణి అకాలీదళ్‌కి కూడా విరాళాలు ఇచ్చాయి. సమాజ్‌వాదీ పార్టీ కేవలం రూ. 10 కోట్ల విలువైన బాండ్లను క్యాష్ చేసుకోగా, అవన్నీ జలాన్‌కు చెందిన కెవెంటర్ ఫుడ్ పార్క్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ నుండి వచ్చాయి. మొత్తం రూ.6.76 కోట్లు అందుకున్న శిరోమణి అకాలీదళ్, జలాన్‌కు చెందిన కెవెంటర్ ఫుడ్ పార్క్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ నుంచి రూ.50 లక్షలు పొందింది. పార్టీ ఛండీగఢ్‌కు చెందిన ఫాస్ట్‌వే ట్రాన్స్‌మిషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి రూ. 5 కోట్లు, భారతీ ఎయిర్‌టెల్ అనుబంధ సంస్థ భారతీ ఇన్‌ఫ్రాటెల్ లిమిటెడ్ నుంచి రూ. 1 కోటి అందుకుంది. ఈ కాలంలో జేడీయూకి కూడా రూ. 1 కోటి ఇచ్చింది. రూ. 8.45 కోట్ల విలువైన బాండ్లను ఎన్‌క్యాష్ చేసిన శివసేన, పిరమల్ గ్రూప్‌నకు చెందిన పీఆర్ఎల్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి రూ. 5 కోట్లతో అత్యధికంగా అందుకుంది.

బీఆర్ఎస్‌కు డాక్టర్ రెడ్డీస్‌తో సహా హైదరాబాద్‌కు చెందిన సంస్థలు అగ్రదాతలు

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్), అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి 2019 ఎన్నికలకు ముందు రూ. 13.6 కోట్లు అందుకుంది. అందులో రూ. 7 కోట్లు హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ లిమిటెడ్ నుండి వచ్చాయి. పార్టీకి ఇతర అగ్ర దాతలలో హైదరాబాద్‌కు చెందిన ఎనర్జీ హెూల్డింగ్ కంపెనీ మైత్రా ఎనర్జీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ (రూ. 5 కోట్లు) ఇచ్చింది. దీనిని జీఎస్ డబ్ల్యూ ఎనర్జీ గత సంవత్సరం కొనుగోలు చేసింది. ఐటీసీ లిమిటెడ్ నుంచి అదనంగా రూ.1.6 కోట్లు వచ్చాయి.

కలకత్తా, మహారాష్ట్రకు చెందిన సంస్థలు ఆప్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్‌లకు అగ్ర దాతలుగా ఉన్నాయి. మహారాష్ట్రకు చెందిన బీజీ షిర్కే కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ నుండి రూ.1 కోటితో సహా ఈ కాలంలో ఆప్ రూ.2 కోట్లు అందుకుంది. ఈ రియల్ ఎస్టేట్ దిగ్గజం గత ఐదేళ్లలో అన్ని రాజకీయ పార్టీలకు అత్యధికంగా విరాళాలు అందజేసిన వారిలో 13వ స్థానంలో ఉంది. ఆప్ కూడా టోరెంట్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ నుండి రూ. 1 కోటిని అందుకుంది. ఇది అన్ని రాజకీయ పార్టీలకు అత్యధికంగా విరాళాలు ఇచ్చిన పదో స్థానంలో ఉంది. గత ఐదేండ్లలో మొత్తం రూ. 184 కోట్లు విరాళంగా ఇచ్చింది. టొరెంట్ గ్రూప్ చైర్మెన్ ఎమెరిటస్ సుధీర్ మెహతా ప్రధాని నరేంద్ర మోడీకి సన్నిహితుడు.

కలకత్తాకు చెందిన అంబుజా హౌసింగ్ అండ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ నుండి 2019 ఎన్నికలకు ముందు ఎన్సీపీ మొత్తం రూ.2 కోట్లు అందుకుంది. భారతీ ఎయిర్‌టెల్ నుంచి నేషనల్ కాన్ఫరెన్స్ రూ.50 లక్షలు అందుకుంది. ఈ సమయంలో డీఎంకే ముంబయికి చెందిన మోడరన్ రోడ్ మేకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి రూ.2 కోట్లు అందుకుంది. ఆర్జేడీ మొత్తం 1.5 కోట్లు అందుకుంది. అందులో కలకత్తాకు చెందిన క్వాలిటీ మెయింటెనెన్స్ వెంచర్ లిమిటెడ్ (రూ. 50 లక్షలు), ఎన్సీఆర్‌కు చెందిన రిచా అండ్ కో (రూ. 50 లక్షలు), సరితా హండా ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రూ. 30 లక్షలు) నుంచి విరాళాలు అందుకుంది.

భారత ప్రభుత్వం 'క్యాచ్ ది రెయిన్' ప్రచారాన్ని ఏ ఏడాదిలో ప్రారంభించింది?



డాక్టర్ కె. శశిధర్
పర్యావరణ నిపుణులు
94919 91918

జనాభా పెరుగుదల, పట్టణీకరణ, వాతావరణ మార్పు, కాలుష్యం, అసమర్థమైన నీటి నిర్వహణ పద్ధతులు వంటి అనేక అంశాల వల్ల ప్రపంచం మునుపెన్నడూ లేనంత తీవ్రమైన నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రాంతాలు పెద్దఎత్తున సాగు, తాగు నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. ఇది తీవ్రమైన సామాజిక-ఆర్థిక, పర్యావరణ సమస్యలకు కారణమవు తుంది. నీటి వనరులు పరిమితంగా ఉన్న శుష్క మరియు పాక్షిక శుష్క ప్రాంతాలలో ఈ సంక్షోభం మరీ తీవ్రంగా ఉంటుంది. అనేక జీవ నదులతో నిండి ఉండే భారత దేశం కూడా నేడు తీవ్రమయిన నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. చెన్నై, బెంగళూరు వంటి మహా నగరాలూ తాగడానికి చుక్క నీరు లేక అల్లాడి పోతున్నాయి. విపరీతంగా పెరుగుతున్న జనాభా, వేగవంతమైన పారిశ్రామికీకరణ, పట్టణీకరణ దేశంలో నీటి సంక్షోభానికి కారణం. దీనికి తోడు వాతావరణ మార్పుల కారణంగా అస్థిరమైన రుతుపవనాల నమూనాలు సమస్యను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. దేశంలో నీటి వనరులను మెరుగుపరచడానికి ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రారంభించినప్పటికి ఫలితం అంతంత మాత్రంగానే ఉంది.

భారతదేశంలో నీటి వనరులను మెరుగుపరచడానికి ప్రవేశ పెట్టబడిన కొన్ని పథకాలు

1. ప్రధాన్ మంత్రి కృషి సించాయి యోజన (PMKSY): 2015లో ప్రారంభించబడిన ఈ పథకం నీటి వనరుల అభివృద్ధి, పంపిణీ మరియు సమర్థవంతమైన నీటిపారుదల పద్ధతుల ద్వారా వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది.
2. జల్ జీవన్ మిషన్ (JJM): 2019లో ప్రారంభించబడింది. 2024 నాటికి అన్ని గ్రామీణ గృహాలకు పైపుల ద్వారా నీటి సరఫరాను అందించాలని ఈ పథకం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ప్రత్యేకంగా వికేంద్రీకృత, డిమాండ్-ఆధారిత, కమ్యూనిటీ- నిర్వహించే నీటి సరఫరా పథకాలపై దృష్టి పెడుతుంది.
3. అటల్ భూజల్ యోజన (ABHY): 2018లో ప్రారంభించబడిన ABHY, కమ్యూనిటీ భాగస్వామ్యం, సామర్థ్యాన్ని పెంపొందించడం మరియు స్థిరమైన భూగర్భ జల పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా భూగర్భజల నిర్వహణను మెరుగుపరచడానికి ప్రయత్నిస్తుంది.
4. నేషనల్ రివర్ కన్జర్వేషన్ ప్లాన్ (NRCP): పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ ద్వారా అమలు చేయబడిన చీక్మజూ మురుగునీటి శుద్ధి కర్మాగారాలు, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ వ్యవస్థలు, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా ప్రధాన నదులలో కాలుష్యాన్ని పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుంది.
5. నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా (NMCG): 2014లో ప్రారంభించబడిన NMCG, మురుగునీటి శుద్ధి, అటవీ నిర్మూలన మరియు నదీతీర అభివృద్ధి వంటి వివిధ కార్యక్రమాల ద్వారా గంగా నది పరివాహక ప్రాంతాన్ని శుభ్రపరచడం, పునరుజ్జీవింపజేయడంపై దృష్టి సారిస్తుంది.

1. భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని పాఠశాలలు మరియు అంగన్‌వాడీలకు సురక్షితమైన తాగునీటిని అందించడానికి ఉద్దేశించిన పథకం ఏది?
ఎ) జల్ జీవన్ మిషన్ (JJM) బి) స్వచ్ఛ భారత్ మిషన్ (SBM)
సి) మధ్యాహ్న భోజన పథకం డి) నేషనల్ రూరల్ డ్రింకింగ్ వాటర్ ప్రోగ్రామ్ (NRDWP)

2. ఏ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్ (SDG) 2030 నాటికి అందరికీ నీరు, పారిశుధ్యం లభ్యత, స్థిరమైన నిర్వహణను నిర్ధారించడానికి లక్ష్యంగా పెట్టుకుంది?
ఎ) SDG 3 బి) SDG 6
సి) SDG 9 డి) SDG 12

3. ఏ సంవత్సరం నాటికి దేశంలోని ప్రతి గ్రామీణ ఇంటికీ పైపుల ద్వారా నీటి సరఫరా అందించాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం 'హర్ ఘర్ జల్' పథకాన్ని ప్రారంభించింది?
ఎ) 2022 బి) 2024
సి) 2026 డి) 2030

4. 'పర్ డ్రాప్ మోర్ క్రాప్ కాంపోనెంట్' అనేది వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ఏ ఫ్లాగ్‌షిప్ పథకంలో భాగం?
ఎ) ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన (PMKSY)
బి) జల్ జీవన్ మిషన్ (JJM)
సి) అటల్ భుజల్ యోజన (ABHY)
డి) ఇంటిగ్రేటెడ్ వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ (IWMP)

5. వర్షాధార ప్రాంతాల జాతీయ వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ (NWDPRA) కింద ఇంటిగ్రేటెడ్ వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ (IWMP) ఏ పథకంగా పేరు మార్చబడింది?
ఎ) ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన (PMKSY)
బి) అటల్ భుజల్ యోజన (ABHY)
సి) ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన (PMGSY)
డి) నీరాంచల్ నేషనల్ వాటర్‌షెడ్ ప్రాజెక్ట్

6. గంగా నదిని పునరుజ్జీవింపజేయడానికి ఏర్పాటు చేయబడిన నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా (NMCG) ప్రాజెక్ట్ అమలును ఏ మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తుంది?
ఎ) పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ
బి) జలవనరులు, నదుల అభివృద్ధి, గంగా పునరుజ్జీవన మంత్రిత్వ శాఖ
సి) జలశక్తి మంత్రిత్వ శాఖ
డి) పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ

7. అటల్ భుజల్ యోజన (ABHY) ఏ రకమైన ప్రాంతాలలో భూగర్భ జల వనరుల స్థిరమైన నిర్వహణను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది?
ఎ) పట్టణ ప్రాంతాలు బి) తీర ప్రాంతాలు
సి) గ్రామీణ ప్రాంతాలు డి) పర్వత ప్రాంతాలు

8. వర్షపు నీటిని సంరక్షించడానికి చెక్ డ్యామ్‌లు, పెర్కొలేషన్ ట్యాంకులు, ఫామ్ పాండ్‌లు వంటి నీటి సేకరణ నిర్మాణాలను రూపొందించడంపై ఏ పథకం దృష్టి పెడుతుంది?
ఎ) ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (PMFBY)
బి) జాతీయ గ్రామీణ తాగునీటి కార్యక్రమం (NRDWP)
సి) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGN-REGS)
డి) జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (NRLM)

9. నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి మరియు భూగర్భ జలాలను రీఛార్జ్ చేయడానికి ట్యాంకులు, చెరువుల వంటి సాంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణపై ఏ పథకం దృష్టి సారిస్తుంది?
ఎ) ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన (PMKSY)
బి) అటల్ భుజల్ యోజన (ABHY)
సి) రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (RKVY)
డి) జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (NRLM)

10. నీటి సంరక్షణను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం 'క్యాచ్ ది రెయిన్' ప్రచారాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించింది?
ఎ) 2018 బి) 2019
సి) 2020 డి) 2021

11. భారతదేశంలోని అన్ని గ్రామీణ గృహాలకు కుళాయి నీటి కనెక్షన్లను అందించడానికి 'జల్ జీవన్ మిషన్-హర్ ఘర్ జల్' పథకాన్ని ప్రారంభించిన రాష్ట్రం ఏది?
ఎ) రాజస్థాన్ బి) మధ్యప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హిమాచల్ ప్రదేశ్

12. హర్ ఖేత్ కో పానీ కార్యక్రమం ఏ రంగంలో నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంపొందించడానికి ప్రారంభించబడింది?
ఎ) పారిశ్రామిక రంగం బి) వ్యవసాయ రంగం
సి) పట్టణ రంగం డి) పర్యాటక రంగం

13. డ్రిప్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ వంటి నీటి-పొదుపు సాంకేతికతల ద్వారా ప్రతి వ్యవసాయ క్షేత్రానికి నిశ్చయమైన నీటిపారుదలని అందించడం ఏ పథకం లక్ష్యం?
ఎ) ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన (PMKSY)
బి) అటల్ భుజల్ యోజన (ABHY)
సి) ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (PMFBY)
డి) ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (PMAY)

14. జలవనరులు, నదుల అభివృద్ధి మరియు గంగా పునరుజ్జీవన మంత్రిత్వ శాఖ 2019లో ఏ మంత్రిత్వ శాఖగా పేరు మార్చబడింది?
ఎ) జలశక్తి మంత్రిత్వ శాఖ
బి) పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ
సి) వ్యవసాయం, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ
డి) గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ

15. నీటి సరఫరా వ్యవస్థల ద్వారా గ్రామీణ గృహాలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడం స్వజల్ పథకంలో 'స్వజల్' అనేది దేనికి సంకేతం?
ఎ) అందరికీ స్థిరమైన నీరు
బి) గ్రామీణ ప్రాంతాలకు సురక్షిత నీటి సౌకర్యం
సి) నీటి నిర్వహణ కోసం స్వీయ సహాయం
డి) అందరికీ స్వచ్ఛ జల్

16. భారతదేశంలో నీటి సంరక్షణ ప్రయత్నాలను వేగవంతం చేయడానికి ఏర్పాటు చేయబడిన జల్ శక్తి అభియాన్ (JSA) ఏ సంవత్సరంలో ప్రారంభించబడింది?
ఎ) 2018 బి) 2019
సి) 2020 డి) 2021

17. నీటి సంరక్షణ మరియు భూగర్భ జలాల రీఛార్జ్‌ను ప్రోత్సహించడానికి దేశంలో ఏ రాష్ట్రం "ముఖ్యమంత్రి జల్ స్వావలంబన్ అభియాన్" (MJSA)ని ప్రారంభించింది?
ఎ) రాజస్థాన్ బి) మహారాష్ట్ర
సి) మధ్యప్రదేశ్ డి) ఉత్తర ప్రదేశ్

18. 'వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా' అని ఎవరిని పిలుస్తారు?
ఎ) మహాత్మా గాంధీ బి) డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం
సి) డాక్టర్ రాజేంద్ర సింగ్ డి) సుందర్‌లాల్ బహుగుణ

19. వాటర్-సెన్సిటివ్ అర్బన్ డిజైన్ (డబ్ల్యుఎస్‌యుడి) ప్రాథమిక లక్ష్యం ఏమిటి?
ఎ) గరిష్ట నీటి వినియోగం బి) నీటి కాలుష్యాన్ని తగ్గించడం
సి) నీటి కొరతను తగ్గించడం డి) నీటి ప్రైవేటీకరణను ప్రోత్సహించడం

20. 2021లో, యునైటెడ్ స్టేట్స్‌లోని ఏ నగరం తాగునీటి వనరులో ఆల్గే బ్లూమ్‌ల ద్వారా ఉత్పత్తి చేయబడిన టాక్సిన్స్ కారణంగా పెద్ద నీటి కాలుష్య సంక్షోభాన్ని ఎదుర్కొంది?
ఎ) మయామి బి) డెట్రాయిట్
సి) టోలెడో ఈ) హ్యూస్టన్

21. యునైటెడ్ స్టేట్స్‌లోని ఏ నగరం ఇటీవల తాగునీటిలో సీసం కలుషితం కావడం వల్ల తీవ్రమైన నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంది?
ఎ) న్యూయార్క్ నగరం బి) లాస్ ఏంజిల్స్
సి) ఫ్లింట్ డి) చికాగో

22. నీటి సరఫరాలో తలెత్తిన సంక్షోభం వల్ల తీవ్రమైన కరువు పరిస్థితుల ఏర్పడటంతో ఇటీవల ఏ దేశం అత్యవసర పరిస్థితిని ప్రకటించింది?
ఎ) భారతదేశం బి) బ్రెజిల్
సి) దక్షిణాఫ్రికా డి) ఆస్ట్రేలియా

23. భారతదేశంలో 2022 సంవత్సరంలో ఏ నగరం తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంది?
ఎ) ముంబై బి) చెన్నై
సి) ఢిల్లీ డి) బెంగళూరు


24. 'ప్రపంచ బ్రెడ్‌బాస్కెట్' అని పిలువబడే ఏ నదీ పరీవాహక ప్రాంతం మితిమీరిన వినియోగం, వాతావరణ మార్పుల కారణంగా తీవ్రమయిన నీటి ఒత్తిడిని ఎదుర్కొంటోంది?
ఎ) గంగా-బ్రహ్మపుత్ర బేసిన్
బి) మిస్సిస్సిప్పి రివర్ బేసిన్
సి) ముర్రే-డార్లింగ్ బేసిన్
డి) సింధు నదీ పరీవాహక ప్రాంతం

25. నీరు, వాతావరణ మార్పుల మధ్య పరస్పర సంబంధాలను పరిష్కరించడానికి 'హై-లెవల్ ప్యానెల్ ఆన్ వాటర్ అండ్ క్లైమేట్'ను ఇటీవల ఏ ప్రపంచ సంస్థ ప్రారంభించింది?
ఎ) వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ బి) ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం
సి) ప్రపంచ వాతావరణ సంస్థ డి) వరల్డ్ వాటర్ కౌన్సిల్

సమాధానాలు

1. ఎ	2. బి	3. డి	4. ఎ	5. డి
6. సి	7. సి	8. సి	9. బి	10. సి
11. బి	12. బి	13. ఎ	14. ఎ	15. సి
16. సి	17. ఎ	18. సి	19. బి	20. సి
21. సి	22. డి	23. బి	24. సి	25. డి

'సహ పాఠ్యాంశాలతోనే సమగ్రాభివృద్ధి





పాకాల శంకర్ గౌడ్
9848377734

మనిషి భౌతిక వాదం, ధన దాహం, నిరంకుశత్వం, స్వార్థం స్వాభిమానం,ప్రాంతీయత వాదం, కుల,మత వాదం వంటి వాటికి బలై తన ఉనికి కోల్పోయి మానవత్వానికి, నైతిక విలువలకు దూరమయ్యాడు. ఈ పరిణామ లక్షణాలే నేటి సమాజంలో మనకు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సామాజిక స్పృహ లోపించడం, నేర ప్రవృత్తి పెరగడం, నైతిక విలువలు క్షీణించడం, మానసిక కుంగుబాటుతనం, శ్రమ విలువ తెలియకపోవడం, సామాజిక సమన్వయ లోపం, శారీరకధృడత్వం లోపించడం, జీవన నైపుణ్యాలు లేకపోవడం వంటివి.

గడిచిన 30 ఏండ్లలో విద్యా రంగంలో అనేక మార్పులు వచ్చాయి. గతంలో విద్య వ్యక్తి పరిపూర్ణత సిద్ధించేలా ఉండేది. నేడు జ్ఞాన సముపార్జన పై మాత్రమే దృష్టి పెడుతూ సహ పాఠ్యాంశాలు, జీవన నైపుణ్యాలు నేర్పించడంలో వెనుకబడ్డాము. సమాజంలో అనేక రుగ్మతలకు మనమే కారకులము అవుతున్నాము.విద్య అనగా జ్ఞాన సముపార్జన, నైపుణ్యాలను అభివృద్ధి చేసే ప్రక్రియ. వ్యక్తి తనకు తెలియని విషయాలను తెలుసుకునే ప్రక్రియ.విద్య వ్యక్తులను శక్తివంతంగా తయారు చేసి, సమాజానికి మేలు చేసేలా చేస్తుంది. అలాగే డబ్బు సంపాదించేలా చేసి స్వతంత్రంగా, స్వేచ్ఛగా బ్రతకడానికి వీలు కల్పిస్తుంది. వ్యక్తి పుట్టుకతోనే విద్య నేర్చుకోవడం ఆరంభిస్తాడు. ఎరుకలేని విషయాలను ఎరుక చేసేదే విద్య. వ్యక్తులు పరిపూర్ణమైన వ్యక్తులుగా తీర్చిదిద్దబడాలంటే ఉత్తమమైన పౌరులుగా ఎదగాలంటే విద్యార్థి దశలో పాఠ్యాంశాలతో పాటు సహ పాఠ్యాంశాలను విధిగా నేర్పాలి.

శారీరక, ఆరోగ్య విద్య కళలు ,సాంస్కృతిక విద్య, పని విద్య, కంప్యూటర్, విలువ విద్య ,జీవిత నైపుణ్యాలు మొదలైనవి సహ పాఠ్యాంశాలు.సమర్థవంతంగా సమాచారాన్ని ఇవ్వడం, సమస్యలను గుర్తించి పరిష్కారాన్ని కనుగొనడం, విమర్శనాత్మకంగా, సృజనాత్మకంగా ఆలోచించడం, ఆరోగ్యకరమైన సంబంధాలను ఏర్పాటు చేసుకోవడం ఇతరులతో సానుభూతి కలిగి ఉండడంవంటివి జీవన నైపుణ్యాలు.జీవన నైపుణ్యాల ఆధారిత విద్య (ఎల్ఎస్‌బిఈ) అనేది స్వీయ ప్రతిబింబం,విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కారం మరియు వ్యక్తుల మధ్య సంబంధాలు,వ్యక్తిగత జీవిత నైపుణ్యాలను పెంపొందించిన పై దృష్టి సారించేది.

శారీరక విద్య క్రీడలు, కుటుంబం, తోటి వారితో సామాజిక సంబంధాలు బలోపేతం చేయడం ద్వారా సామాజిక శ్రేయస్సుకుతోడ్పడతాయి సానుకూల సామాజిక దృక్పథాలు అభివృద్ధి చెందుతాయి. ఓటమిని కూడా తట్టుకొని నిలబడటానికి స్ఫూర్తి పొంది విజేతలుగా నిలుస్తారు. ఒత్తిడిలో సరైన నిర్ణయాలు తీసుకుంటారు. ఆత్మహత్యలు తగ్గుతాయి. ఆరోగ్యవంతమైన శరీరంలోని ఆరోగ్యవంతమైన మనసు ఉంటుంది.నైతిక విలువలు ఒక వ్యక్తికి మంచి చెడు అని తేడా గుర్తించడానికి సమాజంలోని వ్యక్తులందరూ జీవించడానికి అనుసరించాల్సిన ఆమోదయోగ్యమైన ప్రవర్తన నియమావళిని అందిస్తుంది.సమాజంలో ప్రబలుతున్న హింస, అవినీతి, అక్రమాలు, నిజాయితీపై విద్యార్థులకు అవగాహన కోసం,వాటికి ప్రభావితం కాకుండా విద్యార్థులను సిద్ధం చేస్తుంది. మానసిక సంఘర్షణతో కూడిన పరిస్థితుల్లో సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంచడంతో విద్యార్థులకు నైతిక విలువలు ఎంతో ఉపయోగపడుతాయి.

జీవన నైపుణ్యాలు రోజువారి సవాళ్లను మరింత సులభంగా అర్థం చేసుకోవడానికి, విమర్శనాత్మక ఆలోచన, సమస్యా పరిష్కార సామర్థ్యాలను ప్రోత్సహించేలా చేస్తాయి. వ్యక్తిత్వ వికాసానికి జీవన నైపుణ్యాలు దోహదపడతాయి.కంప్యూటర్ విద్యతో డేటా మేనేజ్ మేనేజ్మెంట్, కమ్యూనికేషన్ రీసెర్చ్, ప్రజెంటేషన్ వంటి పనులు వేగంగా సమర్థవంతంగా చేయగలం.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యక్తులతో కమ్యూనికేషన్స్ సమాచారం మార్పిడి సులభతరం అవుతుంది. సాంకేతిక పరిజ్ఞానంలో నూతన ఒరవడులను అందు కోగలుగుతాము.విద్యార్థుల ఉల్లాసం కోసం మాత్రమే కాదు శారీరక మానసిక వికాసంలో సహ పాఠ్యాంశాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. నాయకత్వం, ఆత్మవిశ్వాసం, సాంఘికీకరణం పెరుగుతుంది.పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులకు పర్యావరణాన్ని విద్య ఆవశ్యకత. పర్యావరణాన్ని మనం కాపాడుకోగలిగితే మానవాళిని ప్రకృతి కాపాడుతుంది.

> క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే సహ పాఠ్యాంశాలు, జీవన నైపుణ్యాలు బోధించడానికి ప్రాథమిక, సెకండరీ స్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల బోధన నామమాత్రంగా కొనసాగుతుంది.వ్యక్తి జీవితంలో అతి ముఖ్యమైన ఈ అంశాలు నేర్పడానికి పాఠ్యపుస్తకాలు రూ పొందించి, విధిగా ఉపాధ్యాయ నియామకాలు చేయాలి. ప్రతి తరగతి ప్రగతి నివేదనలో ఈ అంశాలను చేర్చాలి. భావి భారత పౌరులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి ఈ సహ పాఠ్యాంశాలు ఎంతో ఉపయోగపడతాయి. అందువల్ల వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టి సహ పాఠ్యాంశాల బోధన జరిగేలా చర్యలు తీసుకుంటే సత్ఫలితాలు సాధించవచ్చు. వ్యక్తుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది.

క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే సహ పాఠ్యాంశాలు, జీవన నైపుణ్యాలు బోధించడానికి ప్రాథమిక, సెకండరీ స్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల బోధన నామమాత్రంగా కొనసాగుతుంది.వ్యక్తి జీవితంలో అతి ముఖ్యమైన ఈ అంశాలు నేర్పడానికి పాఠ్యపుస్తకాలు రూ పొందించి, విధిగా ఉపాధ్యాయ నియామకాలు చేయాలి. ప్రతి తరగతి ప్రగతి నివేదనలో ఈ అంశాలను చేర్చాలి.

భావి భారత పౌరులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి ఈ సహ పాఠ్యాంశాలు ఎంతో ఉపయోగపడతాయి. అందువల్ల వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టి సహ పాఠ్యాంశాల బోధన జరిగేలా చర్యలు తీసుకుంటే సత్ఫలితాలు సాధించవచ్చు. వ్యక్తుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. పాఠశాల స్థాయిలో సంగీతం, నాట్యం కలలు క్లబ్ లు (సైన్స్ క్లబ్ మాథ్స్ క్లబ్) టాలెంట్ షోలు, డ్రాయింగ్ కాంపిటీషన్లు డిబేట్లు, సెమినార్లు, కథలు, కవితలు, పాటలపై వర్క్‌షాప్‌లు ప్రదర్శనలు, ఎగ్జిబిషన్లు, క్రీడా పోటీలు, కంప్యూటర్ పరిజ్ఞానం, యోగా, వ్యక్తిత్వ వికాస శిక్షణలు, క్షేత్రస్థాయి పర్యటనలు, విజ్ఞాన వినోదాన్ని పెంచడానికి విజ్ఞాన యాత్రలు వంటివి నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం, శ్రమ విలువ, క్షేత్రస్థాయి అనుభవాలు, సమన్వయం క్రీడాస్ఫూర్తి సృజనాత్మకత,, వినోదాత్మకత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ పరిరక్షణలపై అవగాహన పెరిగి నవభారత నిర్మాణంలో క్రియాశీల పాత్ర పోషించగలరు. వ్యక్తిత్వ వికాసానికి సహ పాఠ్యాంశాలు జీవన నైపుణ్యాలు ఎంతో ఉపయోగపడతాయి.

పరిపూర్ణమైన వ్యక్తులుగా రూపొందాలంటే విద్యార్థి దశలోనే పాఠ్యాంశాలతో పాటు, సహ పాఠ్యాంశాల బోధన, జీవన నైపుణ్యాల అభివృద్ధి తప్పనిసరిగా జరగాలి. ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యవంతమైన మనసు ఉంటుంది అన్నట్లుగా నేటి బాలలను శారీరక, మానసిక ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్ది ఉత్తమ పౌరులుగా తయారు చేయాల్సిన బాధ్యత మనందరిది.

2022-2023 హైడ్రోలాజికల్ సంవత్సరానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం ప్రకారం గత రెండేళ్లలో ప్రపంచ వ్యాప్తంగా హిమానీనదాలు వాటి మిగిలిన పరిమాణంలో పదిశాతం కోల్పోయాయి. పశ్చిమ ఉత్తర అమెరికా 2023లో రికార్డు స్థాయిలో హిమానీనద ద్రవ్యరాశి నష్టాన్ని చవిచూసింది. యూరోపియన్ ఆల్ప్స్ , స్విట్జర్లాండ్‌లో హిమానీనదాలు గతం కంటే ఎక్కువగా కరిగాయి. ఇది 2000-2019 మధ్య కాలంలో కొలిచిన రేట్ల కంటే ఐదు రెట్లు ఎక్కువ. పశ్చిమ ఉత్తర అమెరికాలోని హిమానీనదాలు 2020-2023 కాలంలో వాటి 2020 వాల్యూమ్‌లో 9శాతం కోల్పోయాయి.

భూతాపం పెరుగుతోంది.. మంచు కరుగుతోంది..!



జనక మోహన రావు
8247045230

మార్చి23న ప్రపంచ వాతావరణ దినోత్సవం సందర్భంగా ప్రపంచ వాతావరణ సంస్థ మార్చ్19న స్టేట్ ఆఫ్ ది గ్లోబల్ క్లైమేట్ నివేదిక విడుదల చేయబడింది. ప్రపంచ వాతావరణ సంస్థ అనేది ఐక్యరాజ్యసమితి పత్యేక ఏజెన్సీ. కోపెన్‌హాగన్‌లో మార్చి 21-22 తేదీలలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వాతావరణ నాయకులు, మంత్రులు కాప్(సిఓపి)28 తర్వాత మొదటిసారిగా సమావేశమవుతారు. వాతావరణ సంక్షోభమనేది మానవాళి ఎదుర్కొంటున్న సవాలు, అసమానత సంక్షోభంతో ముడిపడి ఉంది పెరుగుతున్న ఆహార అభద్రత, జనాభా స్థానభ్రంశం, జీవవైవిధ్య నష్టం వంటివి వీటికి నిదర్శనాలు. వీటిని పరిశీలిద్దాం.

భూవాతావరణాన్ని వేడెక్కించే కార్బన్డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ అనే మూడు ప్రధాన గ్రీన్‌హౌస్ వాయువుల సాంద్రతలు 2022లో రికార్డు స్థాయికి చేరుకున్నాయి. కార్బన్డయాక్సైడ్ స్థాయిలు పారిశ్రామికీకరణ కాలం (1850-1900) ముందరికంటే 50శాతం ఎక్కువకు చేరుకున్నాయి. 2023 లో ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 1.45 డిగ్రీల సెల్సియస్ అనేది పారిశ్రామికీకరణ కాలం ముందరి సగటు కంటే ఎక్కువగా ఉంది. 2016లో సగటు 1.29 డిగ్రీల, 2020లో 1.27 డిగ్రీల సెల్సియస్గా ఉన్న మునుపటి వెచ్చని సంవత్సరాల రికా ర్డును బద్దలు కొట్టింది. పదేళ్ల ప్రపంచ ఉష్ణోగ్రత సగటు 1.20 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా ఉంది. 174 సంవత్సరాల పరిశీలనా రికార్డులో 2023 అత్యంత వెచ్చని సంవత్సరం. సెప్టెంబరు 2023లో మునుపటి ప్రపంచ రికార్డును విస్తృత మార్జిన్‌తో (0.46 డిగ్రీల సెల్సియస్ నుండి 0.54 డిగ్రీల సెల్సియస్)అధిగమించింది. ఇది 2023 మధ్యలో లానినా నుండి ఎల్‌నినో పరిస్థితులకు మారడం 2022 నుండి 2023 వరకు ఉష్ణోగ్రత వేగంగా పెరగడానికి దోహదపడింది. గ్లోబల్ సగటు సముద్ర-ఉపరితల ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పెరిగి ముందరి రికార్డును బద్దలుకొట్టింది. 2023లో సముద్రపు వేడి అత్యధిక స్థాయికి చేరుకుంది.

గత రెండు దశాబ్దాల్లో వార్మింగ్ రేట్లు కంటే పెరుగుదలను చూపుతున్నాయి. కార్బన్‌డయాక్సైడ్‌ను గ్రహించడం వల్ల సముద్రపు ఆమ్లీకరణ పెరిగింది. 2023లో ప్రపంచ సగటు సముద్ర మట్టం ఉపగ్రహ రికార్డులో (1993- 2002) రికార్డు స్థాయికి చేరుకుంది. నిరంతర సముద్ర వేడికి హిమానీనదాలు, మంచు పలకల కరుగుతాయి. గత పదేళ్లలో (2014-2023) ప్రపంచ సగటు సముద్ర మట్టం పెరుగుదల రేటు ఉపగ్రహ రికార్డు మొదటి దశాబ్దంలో సముద్ర మట్టం పెరుగుదల రేటు కంటే రెండింతలు ఎక్కువగా ఉంది. గ్రీన్‌ల్యాండ్ ఐస్ షీట్ , అంటార్కిటిక్ ఐస్ షీట్ అనేవి రెండు ప్రధాన మంచు పలకలు కరిగాయి. 1992-1996 నుండి 2016-2020 వరకు ఏడాదికి వరుసగా 105 నుండి 372 గిగాటన్‌లకు సామూహిక నష్టం సగటు రేట్లు పెరిగాయి. 2022-2023 హైడ్రోలాజికల్ సంవత్సరానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం ప్రకారం గత రెండేళ్లలో ప్రపంచ వ్యాప్తంగా హిమానీనదాలు వాటి మిగిలిన పరిమాణంలో పదిశాతం కోల్పోయాయి. పశ్చిమ ఉత్తర అమెరికా 2023లో రికార్డు స్థాయిలో హిమానీనద ద్రవ్యరాశి నష్టాన్ని చవిచూసింది. యూరోపియన్ ఆల్ప్స్ , స్విట్జర్లాండ్‌లో హిమానీనదాలు గతం కంటే ఎక్కువగా కరిగాయి. ఇది 2000-2019 మధ్య కాలంలో కొలిచిన రేట్ల కంటే ఐదు రెట్లు ఎక్కువ. పశ్చిమ ఉత్తర అమెరికాలోని హిమానీనదాలు 2020-2023 కాలంలో వాటి 2020 వాల్యూమ్‌లో 9శాతం కోల్పోయాయి.

విపరీతమైన వాతావరణ సంఘటనలు అన్ని జనావాస ఖండాలపై ప్రధాన సామాజిక-ఆర్థిక ప్రభావాలను చూపాయి. వీటిలో పెద్ద వరదలు, ఉష్ణమండల తుఫానులు, తీవ్రమైన వేడి, కరువు, అడవి మంటలు ఉన్నాయి. మధ్యధరా



తుఫాను వలన డేనియల్ గ్రీస్, బల్గేరియా, టర్కియే, లిబియాలలో వరదలు వచ్చాయి. లిబియాలో భారీ ప్రాణనష్టం జరిగింది. ట్రాపికల్ సైక్లోన్ మోచా శ్రీలంక, మయన్మార్, భారతదేశం, బంగ్లాదేశ్‌లలో 1.7 మిలియన్ల స్థానభ్రంశాలను కలిగించడమే కాక తీవ్రమైన ఆహార అభద్రతను మరింత దిగజార్చింది. ఇటలీ, ట్యునీషియా, అగాదిర్ (మొరాకో), అల్జీర్స్ (అల్జీరియా)లలో వరుసగా 48.2 డిగ్రీల, 49.0 డిగ్రీల, 50.4 డిగ్రీల 49.2 డిగ్రీల సెల్సియస్ల రికార్డు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వాతావరణ మార్పు వలన సముద్రపు వెచ్చదనం, హిమానీనదం తిరోగమనం, అంటార్కిటిక్ సముద్రపు మంచు నష్టం వంటివి ప్రత్యేక ఆందోళన కలిగిస్తున్నాయి. 2023లో సగటున ఒక రోజున ప్రపంచ మహాసముద్రంలో దాదాపు మూడింట ఒక వంతు సముద్రపు హీట్‌వేవ్‌లో చిక్కుకుంది. ఇది ముఖ్యమైన పర్యావరణ వ్యవస్థలు మరియు ఆహార వ్యవస్థలకు హాని కలిగిస్తుంది. 2023 చివరి నాటికి, సముద్రంలోని 90శాతం పైగా ఏడాదిలో ఏదో ఒక సమయంలో హీట్‌వేవ్ పరిస్థితులను ఎదుర్కొంది. కోవిడ్-19 ముందు 149 మిలియన్ల ప్రజల నుండి 2023 నాటికి 333 మిలియన్ల మందికి (ప్రపంచ ఆహార కార్యక్రమం ద్వారా పర్యవేక్షించబడే 78 దేశాలలో) ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన ఆహార భద్రత లేని వారి సంఖ్య రెండింతలు పెరిగింది. వీటికి వాతా వరణం, వాతావరణ తీవ్రతలు మూల కారణం కాకపోవచ్చు కానీ అవి తీవ్రతరం చేసే కారకాలు. ఆర్థిక మాంద్యం, అధిక ఆహార ధరలు, సంఘర్షణల కారణంగా వ్యవసాయ వ్యయాలు పెరిగాయి. వాతావరణ తీవ్రతల ప్రభావాల వల్ల ఇది తీవ్రతరం అవుతుంది. వరదలు విస్తారమైన వ్యవసాయ ప్రాంతాలను ముంచెత్తాయి. పంటలు, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర నష్టాన్ని కలిగించాయి.తీవ్రమైన వాతావరణం సామాజిక-ఆర్థిక అభివృద్ధిని దెబ్బతీస్తుంది.

పునరుత్పాదక శక్తి వనరులైన సూర్యరశ్మి, గాలి, నీరు ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే గణనీయమైన శక్తి పరివర్తన జరుగుతోంది. 2023లో పునరుత్పాదక సామర్థ్యం జోడింపులు 2022 నుండి 510 గిగావాట్లు అనగా దాదాపు 50శాతం పెరిగాయి. ఇటువంటి వృద్ధి గత రెండు దశాబ్దాలలో గమనించిన అత్యధిక రేటును సూచిస్తుంది మరియు కాప్(సిఓపి)28 వద్ద నిర్దేశించబడిన స్పష్టమైన శక్తి లక్ష్యాన్ని 2030 నాటికి 11,000 గిగావాట్లుకు చేరుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా మూడు రెట్లు పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించగల సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది.